ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

#

*Ðèþ$…VæüâæýÐéÆæÿ…, Ðèþ*Ça 27, 2001*

వాల్యూం -- **V** నంబరు -- **2**

శకసంవత్సరము - **1923,** చైత్రం **-6**

***TUESDAY, THE 27TH MARCH, 2001***

VOL-- V No. 2
6 - CHAITRA , 1923 - S.E.

**#**

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః ఇరవై ఆరవరోజు )

## మంగళవారము, మార్చి 27, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్న
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ

7. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

8. ప్రభుత్వ బిల్లులు

1. 2001, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యాపార సంస్థల డిపాజిట్ దారుల పరిరక్షణ (సవరణ) బిల్లు
2. 2001, ఆంంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను (సవరణ) బిల్లు

9. 2000-2001 సం .నకు వ్యయపు అనుబంధ అంచనాలు

10. 1990-91 నుండి 1996-97 సం . లలో అధిక వ్యయానికిగాను
గ్రాంట్ల కొరకు అభ్యర్థన

11. 2001-2002 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XXI -- వైద్యం, ఆరోగ్యం
అభ్యర్థన నెం . XXII -- ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం
అభ్యర్థన నెం . XXIII -- వైద్య విద్య

12. 304వ నయమము క్రింద ప్రస్తావించబడిన అంశము
రాష్ట్రంలో చేనేత కార్మికులకు సంబంధించిన సమస్యలను గురించి

13. ప్రభుత్వ బిల్లులు

1. 2001, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థాన రుసుములు మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లు14/2001)
2. 2001, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి మరియు ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లు 20/2001)
3. 2001, ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లు19/2001)
4. 2001, ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చారిత్రక స్మారక చిహ్నలు, పురావస్తు స్థలములు, అవశేషముల (సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లు18/2001)

14. సభా కార్యక్రమము

15. హోం శాఖామంత్రి స్టేట్మెంటు
అనంతపురం జిల్లా, పెద్దపావూరు మండలం చిన్న ముక్కలూరు గ్రామంలో జరిగిన హత్యల గురించి

16. 2001-2001 సం .నకు ఆదాయ వ్యయ పట్టిక
గ్రాంట్ల కొరకు అభ్యర్థన
సాంఘిక సంక్షేమం మరియు తదితర అభ్యర్థనలపై చర్చ
(కొనసాగింపు)

--------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇద్దరు కాంగ్రేస్ కార్యకర్తలను హత్య చేశారు. అనంతపురం జిల్లాలో తాడిపత్రి మండలంలో చిన్న ఎక్కలూరు గ్రామంలో ఇద్దరు కాంగ్రేస్ కార్యకరల్తను హత్య చేశారు. మొన్న మాచర్లలో 10 మంది కాంగ్రేస్ కార్యకర్తలను చంపారు. 8 మందికి తీవ్రమైన గాయాలు అయ్యాయి.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం మొత్తం కాంగ్రేస్ కార్యకర్తలను ఎలిమినేట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) : అధ్యక్షా, ఎప్పటిలోగా మొత్తం కాంగ్రేస్ కార్యకర్తలను ఎలిమినేట్ చేస్తారో ప్రభుత్వాన్ని డేట్ చెప్పమనండి. హిట్లర్ కంటే హీ నంగా ప్రవర్తిస్తునారు హోం మంత్రిగారు.

MADAM SPEAKER: The first Adjournment Motion given notice of by Sri J.C.Diwakar Reddy and others regarding brutal killing of two Congress workers Sri Golla Chowdappa (22) and Sri Chinna Narayana (21) at Chinna Ekkaluru village, Pedda Pappuru mandal, Guntur district by the TDP workers on mid- night of 24th March, 2001 thereby creating law and order problems has been dis-allowed.

The second Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and another regarding custodial death in Afzal Gunj Police Station which is second death in a month has also been dis-allowed.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Let the Home Minister give a statement.

MADAM SPEAKER: Please come in another form. I will definitely allow to discuss.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, హోం మంత్రిగారిని స్టేట్‌మెంటు ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్: మీరు రూలు 304 క్రింద కాని 74 క్రింద కాని ఇస్తే రేపు నేను ఎలౌ చేస్తాను. నేను అడ్మిట్ చేస్తాను కదా? స్టేటుమెంట్ అయినా కాని మీకు క్లారిఫికేషన్సు ఉండవు. నేను చెప్పింది దయచేసి అర్ధం చేసుకోండి. ఇంకో ఫార్మ్‌లో రండి. నేను ఎలౌ చేస్తాను కదా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, మేము స్టేట్‌మెంటు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. టైమ్ ఈరోజా రేపా మీరు చెప్పండి because I have to get information. టైమ్ స్పేర్ చేస్తే రేపు ఇవ్వమంటే రేపు ఇస్తాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రిజిస్ట్రేషన్ స్టాంపుల జారీలో అవకతవకలు

ప్ర. నెం.211(2558)

S/SRI K. HARI BABU (Visakhapatnam) , N.INDRASENA REDDY (Malakpet) , D .GOPAL (Suryapet) AND M.S.PARTHASARTHI (Kadiri) : Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that many irregularities have taken place in issuance of registration of stamps in Konaseema area in East Godavari district

b) If so, the action taken thereon.

MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU) :

a) Yes, Madam. Preliminary enquiry revealed that stamps with back dates were circulated in some places in East Godavari and West Godavari districts with Amalapuram as its centre of origin.

b) Government entrusted the case to the C.B.C.I.D. for investigation. Departmental action has also been initiated against in-service and retired officials of the Department and Stamp vendors.

శ్రీ కె. హరిబాబు: అధ్యక్షా, మీకు సభలో ఉన్న అందరి గౌరవ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ నూతన సంవత్సరంలో మొట్టమొదట ప్రశ్న వేసే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ యొక్క స్టాంపుల విక్రయంలో అవకతవకలు చోటు చేసుకొన్నాయి . వెనుకటి తేదీలతో ఈ స్టాంపులు మంజూరు చేయడం మా దృష్టికి వచ్చింది. మేము ఈ కేసును సిబిసిఐడికి అప్పగించామని విచారణ జరిగిన తరువాత శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని మంత్రిగారు నివేదించారు. ప్రభుత్వం వారు ఈ విచారణను ఎప్పుడు వేశారు? ఈ విచారణక ు ఎన్ని రోజులు టైము తీసుకుంటారు? ఎప్పటిలోగా ఈ విచారణ పూర్తి చేస్తారు? ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ దృష్టికి

వచ్చిన దృష్ట్యా రాబోయో రోజులలో ఇటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వారు ఆలోచన చేస్తున్నారా? ఈ యొక్క స్టాంపులు జారీలో కొన్ని అవకతవకలకు కారణం అవసరాలకు సరిపడినన్ని స్టాంపులను ముద్రించి వివిధ రిజిస్ట్రార్ ఆఫీసులలో అందుబాటులో ఉంచకపోవడం మూలంగా ఈ రకమైనటువంటి అవకతవకలకు ఆస్కారం ఏర్పడుతుంది . నిజమే ఒకవేళ అటువంటి పరిస్థితి ఉన్నట్లయితే ఈ రిజిస్ట్రేషన్‌కు అవసరమైన స్టాంప్పును అన్నీటిని కూడా ముద్రించి కావలసినటువంటి అన్నీ స్టాంపులను రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉంచడం కోసం ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నది.

ఉ.8.40

మనందరికీ తెలుసు, ఏదైనా భూమియొక్క క్రయవిక్రయ లావాదేవీలు జరగాలంటే గ్రామీణ ప్రాంతాల్లో 10%, పట్టణ ప్రాంతాల్లో 12% స్టాంప్‌డ్యూటీ పేచేసి , స్టాంపులపై ఒప్పందాలు వ్రాసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కాని అనేక రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో రూ.10,000 స్టాంప్స్ పెట్టవలసినచోట స్టాంప్స్ లేకపోవటంవల్ల, స్టాంప్స్ కొరతవల్ల రూ.1,000 స్టాంప్స్ మాత్రమే పెట్టి దాని వెనుక నగదు రూ.9,000 ఫీజుగా స్వీకరించబడినదని వ్రాసి ఇవ్వటం జరుగుతోంది. రిజిస్ట్రేషన్ శాంక్టిటీ కొరకు స్టాంప్ పేపర్‌మీద వ్రాసుకుంటున్నాము. కాదనుకుంటే మొత్తం తెల్లకాగితం మీదే వ్రాసుకుంటే ప్రభుత్వానికి స్టాంప్స్ ముద్రించే ఖర్చు అయినా తగ్గుతుంది. ఈవిధమైన ఆలోచన ఏమైనా చేస్తున్నారా? ఈ విధానాన్ని మార్చే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదా? లేక స్టాంప్ డ్యూటి ఎంతైతే ఉన్నదో అంత విలువైన స్టాంప్స్ తీసుకుని వాటి మీదే వ్రాయాలనే నిబంధనలు గట్టిగా అమలుచేస్తూ క్రయవిక్రయ లావాదేవీలకు ఒక శాంక్టిటీ ఏర్పాటుచేసే ఆలోచనేమైనా ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, ఇక్కడ ఒక సమస్య వచ్చిన మాట వాస్తవమే. అది మా దృష్టికి రాగానే యాక్షన్ కూడా తీసుకోవటం జరిగింది. మా ఇన్‌స్ట్రక్షన్స్ నూటికి నూరుపాళ్లు పాటించినట్లయితే ఈ సమస్య వచ్చేది కాదు. ఇన్‌స్ట్రక్షన్స్ నుండి డీవియేట్ అయినందువల్లే ఈ సమస్య వచ్చింది. So, we are taking care to ensure that the instructions are followed scrupulously in all places in order not to recur any such problem of this sort. .

Then shortage of stamps గురించి పెద్దలు మాట్లాడారు. మన ఇండెట్స్ పూర్తిగా నాసిక్ సెంట్రల్ ప్రెస్‌నుండి వస్తాయి. అన్ని రాష్ట్రాలకు అక్కడ నుండే స్టాంప్స్ వస్తాయి. మేము అడిగిన స్టాంప్స్ సంఖ్యకు అక్కడనుండి వచ్చే సంఖ్యకు కొంత డిఫరెన్స్ ఉంది కాబట్టి అప్పుడప్పుడు షార్టేజ్ రావటం జరుగుతోంది. So, we are trying to encourage alternate means like Franklin Machine in order to overcome this problem. We are also encouraging payment of cash instead of stamps అనే విషయాన్ని తమరిద్వారా గౌరవసభ్యుల దృష్టికి తీసుకెళుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఇన్‌స్ట్రక్షన్స్ పాటించటంలేదని అన్నారు. ఇన్‌స్ట్రక్షన్స్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారు పాటించకపోవటం జరుగుతోందా, లేక మన డిపార్ట్‌మెంట్‌లో వీటిని పాటించకపోవటం జరుగుతోందా? దీనికి ఎవరు బాధ్యులు? ఇదంతా చూడవలసినది మీరే కదా? డూప్లికేట్ స్టాంప్ పేపర్స్ కూడా వస్తున్నాయి. ఈ విషయం పేపర్లలో కూడా వచ్చింది. ఈ డూప్లికేట్ స్టాంప్ పేపర్స్ వచ్చిన చోట మీరేమి చేశారు? దీనిని మీరు ఏవిధంగా అరికడుతున్నారు? రిజిస్ట్రేషన్ ద్వారా మన రాష్ట్రానికి చాలా డబ్బు వస్తుంది. అయితే అనేక ప్రాంతాల్లో మొత్తం రిజిస్ట్రేషన్ ఆపమని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడలలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు అనుమతి మంజూరు చేసిన తరువాత కూడా రిజిస్ట్రేషన్స్ చేసుకోకుండా ఆపేయటంవలన ప్రభుత్వానికి నష్టం వస్తోంది. ఎన్ని సంవత్సరాలు వెనక్కుపోతుంటే ప్రభుత్వానికి అంత నష్టం వస్తుంది. కాబట్టి దీనిని మీరు ఏవిధంగా చేస్తారు? కలెక్టర్‌కు చెబుతారా లేక రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారికి చెబుతారా? దీనివల్ల కోట్లాది రూపాయల నష్టం వస్తోంది. దీనిని ఏవిధంగా చేస్తారో చెప్పండి.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) : గత సంవత్సరం రంగారెడ్డి జిల్లాలో ఫేక్ ఎడ్వకేట్ వెల్ఫేర్ స్టాంప్స్, ఫేక్ స్టాంప్ పేపర్స్ కనుక్కోవటం జరిగింది. ఒక వెండార్‌ను కూడా పట్టుకోవటం జరిగింది. కాని కింగ్‌పిన్ ఎవరో ఇంతవరకు దొరకలేదు? ఎంక్వయిరీ ఎంతవరకు వచ్చింది? కింగ్‌పిన్ ఎవరో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, there are some problems here. ఈ ప్రత్యేకమైన కేసులో నిర్లక్ష్యంవల్లనే ఈ సమస్య వచ్చింది. Hence action was taken against the officers as also against the stamp vendors. CBCID was entrusted with this case on19-2-99. They were arrested subseqently and the process of law takes its own course. This problem was one angle.

తరువాత పెద్దలు డూప్లికేట్ స్టాంప్స్ గురించి అడిగారు. Strictly speaking, it is a separate question However, I would like to inform that this Government has taken up this issue with the Government of India and if the Government of India acts on it immediately, it will be helpful to us.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: డూప్లికేట్ స్టాంప్స్ విషయానికి, దీనికి సంబంధం లేదంటే ఎట్లా? గవర్నమెంట్‌కు కోట్లాది రూపాయల నష్టం వస్తున్నప్పటికీ దీనికి సంబంధం లేదని ప్రక్కనపెడితే ఎట్లా? అవును, ఇది వాస్తవం, జరిగిందని వారు అన్నారు. అయినప్పుడు దానిపై యాక్షన్ ఏమి తీసుకున్నారు? సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేశామన్నారు. ఎవరినైనా సస్పెండ్ చేశారా? ఒకవేళ దోషులు రిటైర్ అయితే వారి పెన్షన్ ఆపేశారా? డూప్లికేట్ స్టాంప్స్ తయారవుతున్నాయని చెప్పిన తరువాత సంబంధం లేదని తప్పించుకుంటే ఎట్లా? ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పండి. దీనిని అరికట్టటానికి ఏమిచేయాలో చెప్పండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, మనం ఈ యాంగిల్‌లో కూడా యాక్షన్ తీసుకున్నాము. Retirement benefits were withheld in respect of those who have retired from service and licences were cancelled in respect of Stamp Vendors in so far as this case is concerned. There is no problem as already action has been taken.

With regards the duplicate stamps and fake stamps, I feel that this is a separate issue. But it will have an effect on the revenue of the whole country. There is no doubt about it. These stamps are printed in Nasik Press for the whole country. As far as we are concerned, we made a request to the Government of India to step up the security arrangements and also to ensure elimination of duplicate and fake stamps. All the State Governments are concerned in this matter and the Government of India has to act on it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నేను అడిగింది చెప్పటంలేదు. వారు ప్రింటింగ్ గురించి చెబుతున్నారు. నేను అడిగేది ప్రింటింగ్ గురించి కాదు. డూప్లికేట్ స్టాంప్స్ ఎవరు అమ్మారు? వారి మీద ఎటువంటి యాక్షన్ తీసుకున్నారు? స్టాంప్ డూప్లికేట్‌దా, కాదా అనే విషయంలో స్టాంప్ కొనేవారిని ఏవిధంగా గైడ్‌చేస్తారు?

శ్రీ పి. అశోకగ జపతిరాజు: మనం ప్రెస్‌లో పబ్లిక్‌కు ఇన్ఫర్మేషన్ ఇస్తూ వస్తున్నాము. మన ఆఫీసులోనే స్టాంప్ వెండార్స్‌వద్ద కొనమని ప్రజలకు చెబుతున్నాము. ఫేక్ స్టాంప్ పేపర్స్, ఫేక్ కరెన్సీస్ వస్తున్నాయి. ఈరోజులకు అనుగుణంగా సెక్యూరిటీ ఫీచర్స్ పెంచవలసిన అవసరమున్నది. మన రాష్ట్రంతోటు ఇతర రాష్ట్రాలు కూడా ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. That is why, we requested Government of India to take certain measure in this regard.

SRI N. INDRASENA REDDY: You have given instructions for stopping the registration. రిజిస్ట్రేషన్ చేయకపోవటంవలన కోట్లాది రూపాయల నష్టం వస్తోంది. ఎందుకు ఈ రిజిస్ట్రేషన్ ఆపేశారో చెప్పండి. చాలా ప్లేసెస్‌లో

రిజిస్ట్రేషన్స్ చేయకూడదని మీ వారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. విశాఖపట్నం, హైదరాబాదులలో ఇటువంటి కేసులు వందలకొలది ఉన్నాయి.

SRI P. ASHOK GAJAPATHIRAJU: Madam, we don't stop the registration. But if somebody-else tries to register the property which is not of his own, how can it be registered.

SRI N. INDRASENA REDDY: This is a mis-leading statement. He is mis-leading the House.

ఉ.8-50

శ్రీ కె.హరిబాబుః మేడమ్ స్పీకర్, విశాఖపట్నంలో దసపల్లాహిల్స్‌లో రిజిస్ట్రేషన్ ఆపేశారు. ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఉడా ల్యాండ్స్‌లోనే రిజిస్ట్రేషన్ ఆపేశారు. గవర్నమెంటు, ఉడా లేఔట్ చేసి అమ్మిన భూముల్లోనే రిజిస్ట్రేషన్స్ ఆపివేస్తే ఎలా? దాని వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. అదేవిధంగా గవర్నమెంటుకు, ఉడాకు కూడా ఆదాయం తగ్గిపోతుంది కదా.

శ్రీ పి.అశోక గజపతి రాజుఃఅధ్యక్షా, గౌ.సభ్యులు దసపల్లా హిల్స్ భూముల రిజిస్ట్రేషన్ ఆగిపోయినట్లు చెప్పారు. దానికి సంబంధించిన సమాచారం తెప్పించిగౌ.సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

## రాజమండ్రి సమీపంలోని పిచ్చుకలంకను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

ప్ర. నెం .212 ( 2784-హెచ్)

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : గౌరవనీయులైన పర్యాటన, చక్కెర శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజమండ్రి దగ్గర పిచ్చుక లంకను పర్యాటన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

ఆ) అయితే వాటి వివరాలు ఏమిటి?

**పర్యాటన, చక్కెర శాఖ మంత్రి(శ్రీ ఇ.పెద్ది రెడ్డి)ః**

మేడమ్ స్పీకర్, అ.ప్రశ్నకు సమాధానం అవునండీ.
ఆ. ప్రశ్నకు సమాధానం- ధవళేశ్వరం బ్యారేజి ఎగువ ప్రవాహం వైపున పిచ్చుక లంక భూమి 45 ఎకరాల విస్తీర్ణం ఉన్నది. ఆ ప్రాంతాన్ని ప్రయవేటు రంగం క్రింద పర్యాటక కేంద్రంగా అభి వృద్ధి చేయడం జరుగుతున్నది.

జాతీయ వార్త పత్రికలో ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ అంశంగా ఒక ప్రకటనను జారీ చేసిన తరువాత ఈ ప్రాజెక్టును మెస్సర్స్ ఎం .ఆర్.పి.ఐ.యన్.సి., యు.ఎస్.ఏ.కు అప్పగించడమయింది.

ఈ ప్రాజెక్టు అంశాలుః

1) రివర్‌సైడ్ రిసార్ట్
2) వాటర్ పార్క్, అమ్యూజ్‌మెంట్ పార్కు
3) ఫుడ్ కోర్ట్సు
4) వాటర్ స్పోర్ట్సు

5) రాజమండ్రి–కూనవరం మధ్య క్రూయిస్ లాంచి

ఈ ప్రాజెక్టు అంచనా ఖర్చు రు.150–00 కోట్లు. డిసెంబర్,2002 నాటికి ఈ ప్రాజెక్టును ప్రారంభించడం అవుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః ప్రకృతి సహజమైన అందాలకు నెలవైన గోదావరీ తీర ప్రాంతంలో ముఖ్యంగా కోనసీమ ప్రాంతాన్ని కూడా మ్యాచ్ చేస్తూ ఈ ప్రాజెక్టును నిర్మించవలసిన అవసరముంది. 45 ఎకరాల అప్‌స్ట్రీమ్ తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతున్నది. అక్కడ పిచ్చుక లంకతో పాటు ఇంకా మద్దూరు లంక, బొబ్బర్లంకలు కూడా ఉన్నాయి. కృష్ణరాయ సాగర్, మెట్టూరు డ్యామ్, తుంగభద్ర డ్యాముల దగ్గర ఏవిధంగా టోటల్ ప్రాజెక్టును బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి యాత్రికులను ఆకర్షించడం జరుగుతున్నదో అదేవిధంగా ఈ పిచ్చుకలంక మొదలైనమూడు లంకలే కాకుండా డౌన్‌స్ట్రీమ్‌లో ఇంకా 34 ఎకరాలు ఉంది. దానిని కూడా ఈ ప్రాజెక్టు క్రిందకు తీసుకువచ్చే ఆలోచన ఏమైనాప్రభుత్వం చేస్తుందా? అదేవిధంగా రాజమండ్రి దగ్గర 48 ఎకరాల విస్తీర్ణంలో గోదావరి తీరంలోపుష్పాలపేట అనే ఒక లంక ఉంది. వీటన్నింటినీ కలిపి ఒక సమగ్రమైన ప్యాకేజిగా ఉపయోగించుకుంటే ప్రకృతి సహజమైన అందాలకు మరిన్ని అందాలు దిద్దినట్లుంటుంది. అదేవిధంగా ప్రకృతి అందాలకు నెలవైన పాపి కొండల దగ్గర పేరంటాలపల్లి అనే దేవాలయం ఉంది. ఖమ్మం జిల్లాలోని అక్కడివరకు కూడా ప్యాకేజ్ టూర్లను నిర్వహించి అక్కడి గిరిజనుల ప్రొడక్ట్స్ ను అమ్మడానికి కూడా ఏదైనా ఏర్పాటు చేసినట్లయితే పర్యాటకులను ఆకర్షించడానికి అవకాశముంటుంది. కాబట్టి వీటితోపాటు కోనసీమను బేస్‌గా చేసుకుని పిచ్చుకలంక కేంద్రంగా చేసుకుని ఉభయగోదావరి జిల్లాల కేంద్రంగా ప్యాకేజి టూర్స్ ఏర్పాటు చేయడానికి ఏవిధమైన చర్యలు చేపడతారో తెలియజేయాలని మంత్రిగారిని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఇ.పెద్దిరెడ్డిః మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు బుచ్చయ్య చౌదరి గారు చెప్పినట్లు ఈ మధ్య కాలంలోనే మనకున్న సహజసిద్ధమైన ప్రకృతి వనరులను వీలైనంత మేరకు ఉపయోగించుకొని టూరిస్ట్ స్పాట్స్ క్రింద డెవలప్ చేయాలనే ప్రయత్నంలో భాగంగా ఈ పిచ్చుల లంక, హోప్ ఐలెండ్స్, అదేవిధంగా భవాని ఐలెండ్స్ ఇంకా ఆ ప్రాంతాలలో ఉన్న పిచ్చుక లంక మొదలైన వాటిని ఈ ప్రాజెక్టును ఫేజ్–1 క్రింద 45 ఎకరాలలో ఈ ప్రాజెక్ట్‌ను డెవలప్ చేయడం జరుగుతుంది అదేవిధంగా ఫేజ్–2 క్రింద రిమైనింగ్ ల్యాండ్‌లో ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఆ ప్రాజెక్ట్ క్రింద డెలప్ చేయాలనే ఉద్దేశంతో ఇంటరెస్ట్ ఉన్న పార్టీల కొరకు ప్రయత్నం చేయడం జరిగింది. ఈ కోనసీమ ప్రాజెక్టు అంతా కూడా ఒక సర్క్యూట్ క్రింద డెవలప్ చేయాలనే ఆలోచనతో విజయవాడ, గుంటూరు, ఈస్ట్ మరియు వెస్ట్ గోదావరి జిల్లాలలోని అన్ని ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకుని ఒకే సర్క్యూట్ క్రిందకు తీసుకురావడం జరుగుతుంది. అదేవిధంగా రాజమండ్రి నుండిఖమ్మం జిల్లా వరకు వ్యాపించివున్న పాపి కొండల వరకు గల ఆ స్ట్రీమ్‌ను బోట్ షికారు చేసే విధంగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా ఉందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి.సత్యానంద రావు (కొత్తపేట) : అధ్యక్షా, ప్రకృతి అందాలకు ముఖద్వారంగా ఉన్నటువంటి మా కొత్తపేట నియోజకవర్గంలో పిచ్చుకలంక ఉంది. ఈ పిచ్చుక లంక, మద్దూరు లంక, ప్రకాశం బ్యారేజి క్రింద డెల్టా మెయిన్ కెనాల్ వంటి ఎన్నో అందమైన ప్రదేశాలు ఈ పిచ్చుక లంకకు దగ్గరలోనే ఉన్నాయి. వాటిని కూడా కలుపుకొని కేరళలో ఉన్నటువంటి బోట్ షికారు వసతులతో కూడిన ప్యాకేజిని కూడా ఏర్పాటు చేయవలసిన అవసరముంది. అందువల్ల ఎంతోమంది పర్యాటకులను ఆకర్షించవచ్చును. కాబట్టి ఈ దిశగా ఏమైనా ఆలోచనలు చేస్తున్నారా అని గౌ.మంత్రి గారిని తెలియజేయవలసిందిగా కొరుతున్నాను. అదేవిధంగా మైసూర్‌లోని బృందావన్ గార్డెన్స్ తరహాలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారా అని మంత్రి గారికితమరి ద్వారా విన్నవిస్తున్నాను. ఎప్పటి నుండో అంటే దాదాపు పదిహేను సంవత్సరాల నుండి ఆ ప్రాంతంలో పర్యాటక కేంద్రం వస్తుందని అక్కడి ప్రజానీకం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఆ ప్రాంతం సినిమా షూటింగులకు కూడా ఎంతో అనువుగా ఉంటుంది. కాబట్టి అక్కడి ప్రజానీకం యొక్క ఆశల మేరకు సినిమా షూటింగులకు కాని, అదేవిధంగా టూరిస్టులకు కాని

ఉపయోగపడేవిధంగా ఆ ప్రాంతంలో ఒక స్టార్‌హోటల్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా ఏదైనా ఉందేమో తెలుపవలసిందిగా గౌ.మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి (బాల్కొండ) : మేడమ్ స్పీకర్, గౌ.మంత్రి గారు ఈ గోదావరి తీర ప్రాంతంలో టూరిజమ్స్ స్పాట్స్‌ను, డెవలప్ చేయడానికి ప్రయివేట్ రంగంలో ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ గోదావరి తీర ప్రాంతాలలో ఇంకా ఏమైనా టూరిజమ్ స్పాట్స్‌ను ఐడెంటిఫై చేశారా? ఈ గోదావరి నది పోచంపాడు దగ్గర స్టార్ట్ అవుతుంది. ఆ ప్రాంతంలో కుడా వాటిని డెవలప్ చేసే ఆలోచన ఏమైనా చేస్తున్నారా? ఈరోజున ప్రభుత్వం టూరిజమ్ గురించి ఎక్కువగా ఫోకస్ చేయాలనే ఉద్దేశంలో ఉన్నట్లు ప్రభుత్వం చెబుతున్నది. రాష్ట్ర బడ్జెట్‌లో పోయిన సంవత్సరం టూరిజమ్ డెవలప్‌మెంట్ కోసం కేటాయించిన డబ్బు ఎంత? అందులో ఎంత ఖర్చు చేయడం జరిగింది? ఈ టూరిజమ్ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం ఎక్కువ ఖర్చు పెడుతున్నట్లు చెబుతున్నది. మరోవైపు ప్రయివేట్ రంగాన్ని ఎక్కువగా ప్రోత్సహించడం జరుగుతుందని చెబుతున్నారు. అందువల్ల ఈ టూరిజం రంగానికి పోయిన సంవత్సరంలో, ఈ సంవత్సరంలో ఎంత కేటాయించారు, ఎంత ఖర్చు చేశారో చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :అధ్యక్షా, రాజమండ్రి నుండి కూనవరం మధ్యలో గల గోదావరి పరీవాహక ప్రాంతంలో పేరంటాలపల్లి అనే గిరిజన ప్రాంతంలో దేవాలయం ఉంది. ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం ఈ టూరిజమ్ ప్యాకేజి క్రింద డెవలప్ చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదేమో తెలుపవలసిందిగా గౌ.మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు (కాకినాడ) : అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలోనే ఎక్కడా లేనటువంటి విధంగా తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడ సమీపంలో సముద్రం మధ్యలో ఒక హోప్ ఐలెండ్ ఉంది. దానిని ఒక మంచి టూరిజమ్ కేంద్రంగా డెవలప్ చేయడానికి ఎన్నో అవకాశాలున్నాయి. ఆ ప్రాంతాన్ని మన శాసన సభ కమిటీలు కూడా కొన్ని చూసిరావడం జరిగింది. కాని దానిని సరియైన విధంగా డెవలప్ చేసినట్లయితే అది రాష్ట్రంలోనే ఒకమంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశముంది. కాబట్టి ఆ ప్రాంతాన్ని డెవలప్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా గౌ.మంత్రివర్యులను తమ దారా కోరుతున్నాను.

ఉ 9.00

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) : అధ్యక్షా, గౌరవసభ్యులు బుచ్చయ్య చౌదరి మరియు రాజయ్యగార్లు అడిగిన విషయం గురించే చెబుతున్నాను. పాపికొండల దగ్గర పేరంటాలపల్లి అనే గ్రామం ఒకటి వుంది. అక్కడ ఒక సాధువు నివశించి ఆ ప్రాంత ప్రజలను డెవలప్ చేయడానికి ప్రయత్నం చేశారు. అక్కడ శివాలయం నిర్మించారు. ఇటు రాజమండ్రి నుంచి అటు భద్రాచాలం వరకు అక్కడికి పర్యాటకులు ఎక్కువగా వస్తుంటారు. కాబట్టి దాన్ని పర్యాటక కేంద్రంగా డెవలప్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? అదేవిధంగా నా నియోజకవర్గంలో మారేడుపల్లి అటవీ ప్రాంతం వుంది. దాన్ని కూడా పర్యాటక కేంద్రంగా డెవలప్ చేయాలని గతంలో కోరడం జరిగింది. దాన్ని పర్యాటక కేంద్రంగా చేస్తున్నారా? లేదా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, నేనుం ఇంతకుముందే స్పెసిఫిక్‌గా చెప్పాను. రాజమండ్రి తీరంలో పుష్పాలపేట అనే లంక వుంది, దాన్ని టూరిజం క్రింద టేకప్ చేస్తారా? అని అడిగాం . ఈ లంక ప్లస్ 18మీటర్స్ ఎత్తులో వుంది. సేఫ్ సైడ్‌గా వుండడం కోసం దాన్ని ప్లస్ 20 మీటర్స్ వరకు ఆ బండను ఎత్తు చేయవలసిన అవసరం వుంది, గతంలో కొంతవరకు పని జరిగి ఆగిపోయింది. ఆ బండను 20 మీటర్స్ వరకు ఎత్తు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఇ .పెద్దిరెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు సత్యానందరావుగారు కొన్ని సూచనలు చేస్తూ బోట్ హౌస్‌ను ప్రవేశాపెడతారా? అని అడిగారు. బోట్ హౌస్ ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో వుంది. అలాగే గౌరవసభ్యులు సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, బడ్జెట్‌లో చాలావరకు కేటాయింపులు చేస్తున్నారు, ఈ ప్రాజెక్టులకు ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? గత సంవత్సరంలో ఎంత ఎలోకేట్ చేశారని అడిగారు. వీలైనంత వరకు డబ్బులను ఎన్విరాన్‌మెంట్, ఎంటర్‌టైన్‌మెంట్ లకు సంబంధించిన టూరిజం ప్రాజెక్టులకే కాకుండా, తక్కువ ఖర్చుతో ప్రైవేటు పార్టిసిపేషన్‌తో ఈ ప్రాజెక్టులను టేకప్ చేయాలని అనుకుంటున్నాం . ఇందులో ఎలాంటి గవర్నమెంట్ గ్యారంటీస్, గవర్నమెంట్ రెస్పాన్సిబిలిటీ లేకుండా మనకున్న ల్యాండ్స్‌ను ఒక లీజు పాలసీ ద్వారా ఇచ్చి గవర్నమెంటుకు రెవెన్యూ వచ్చే సిస్టంను చేస్తున్నాం . గత సంవత్సరం రూ.15కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అది కూడా కేవలం సెంట్రల్ గవర్నమెంట్, అదేవిధంగా స్టేట్ గవర్నమెంట్ల మ్యాచింగ్ గ్రాంట్లతో టేకప్ చేసిన ప్రాజెక్టుల్లో మాత్రమే రూ.8కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన డబ్బు ప్రైవేటైజేషన్ పాలసీలో పబ్లిసిటీ తదితర అంశాలకు ఖర్చు చేయడం జరిగింది. ప్రాజెక్టులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్‌కు సంబంధించి నంతవరకు ప్రభుత్వపరంగా ఎలాంటి డబ్బును ఖర్చు చేయడం జరుగలేదు.

గోదావరి ఎగువ, దిగువ ప్రాంతాలకు సంబంధించి టూరిజం ప్రాజక్టులను ఐడెంటిఫై చేశారా అని గౌరవ సభ్యులు అడిగారు. పోచంపాడు చాలా పెద్ద ప్రాజెక్టు, అది నేషనల్ హై వే ప్రక్కన వుంది. ప్రాజెక్టు మధ్యలో ఒక మంచి ఐలాండ్ వుంది. దాన్ని డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో కన్‌సల్టెంట్స్‌ను ఎపాయింట్ చేయడం జరిగింది. ఇంట్రస్ట్ వున్నవారికి దాన్ని ఇచ్చి ప్రైవేటైజేషన్‌లో డెవలప్ చేయాలని అనుకుంటున్నాం . అదేవిధంగా మానేరు డ్యాంను కూడా చేయవలసివుంది. రాజయ్య గారు మాట్లాడుతూ, వీలైనంతవరకు టూరిజం ను డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో అడిగారు, చాలా సంతోషం . వారు చెప్పినట్లుగా అటవీ ప్రాంతంలో టూరిజంను ఎక్కువగా ప్రమోట్ చేయాలని అనుకుంటున్నాం . ఈస్ట్‌గోదావరిలో వున్న హోప్ ఐలాండును టూరిజంలో ఒక మెగా ప్రాజెక్టు క్రింద ప్రమోట్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. అయితే దానికి సంబంధించి ఇంతవరకు ఎటువంటి నిర్ణయం జరుగలేదని మనవి చేస్తున్నాను. శీతంశెట్టి వెంకటేశ్వరావుగారు మాట్లాడుతూ, పాపికొండలు(భద్రాచలం)-రాజమండ్రి ల మధ్య బోట్ నడపాలని, పేరంటాలపల్లి అటవీ ప్రాంతాన్ని టూరిజ కేంద్రంగా డెవలప్ చేయాలని అడిగారు. ఆ ప్రాంతాన్ని ఒక పర్యాటక కేంద్రంగా చేయాలని ప్రభుత్వ పరిశీలనలో వుంది, అదేవిధంగా బోట్ నడపాలనే ఆలోచన కార్పోరేషన్ పరిశీలనలో వుంది. ఇప్పటికే గవర్నమెంట్-ప్రైవేటు జాయింట్ వెంచర్‌ను టేకప్ చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాం . బుచ్చయ్య చౌదరిగారు చెప్పినట్లుగా ఆ బండను రెయిజ్ చేయడానికి, వరదలు వచ్చినపుడు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడడానికి, ఆ బండ తీరాన్ని టూరిజం కేంద్రంగా డెవలప్ చేయడానికి ఇప్పటికే కొంత డబ్బును ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం మిగిలిన పనిని పూర్తి చేయడం జరుగుతుంది. ఈవిధంగా బిట్ సైజ్‌గా, ఒక్కరికే అన్ని ప్రాజెక్టులు ఇవ్వకుండా డిఫరెంట్ కాన్‌సెప్ట్స్‌తో, వెరైటీ ఆఫ్ ప్రోగ్రామ్స్‌తో ఆ ప్రాంతాన్ని ఫేజ్డ్ మేనర్‌లో డెవలప్ చేయాలని నిర్ణయాలు తీసుకుని ముందుకు పోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## విజయనగరం జిల్లాలోని జంఝావతి సాగునీటి ప్రాజెక్టు

ప్ర. నెం . 213(1643-ఎల్)

డా. పి. జగన్‌మోహన్‌రావు (బొబ్బిలి) , శ్రీ ఎం . శివన్నాయుడు (పార్వతీపురం) : గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయనగరం జిల్లాలో చాలా కాలం నుంచి పెండింగులో వున్న జంఝావతి సాగునీటి ప్రాజెక్టు విషయాన్ని పరిష్కరించడం కోసం శ్రీ అశోక్‌గజపతిరాజు నాయకత్వాన ఒక ప్రత్యేక ప్రతినిధి బృందాన్ని ఒరిస్సాకు పంపండమవుతుందని 12వ విడత జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ప్రతినిధి బృందం ఒరిస్సాను సందర్శించి ఈ విషయాన్ని చర్చించిందా?

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి(శ్రీ ఎం . వెంకటేశ్వరరావు)**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) శ్రీ ఎం .వెంకటేశ్వరరావు, భారీ మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి, శ్రీ పి .అశోక్‌గజపతిరాజు, రెవెన్యూ శాఖా మంత్రి, శ్రీ కె. ఎర్రన్నాయుడు, శ్రీ జివిజి శంకరరావు, శ్రీకాకుళం, పార్వతీపురం నియోజకవర్గాల పార్లమెంటు సభ్యులతో గల ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక మినిస్టీరియల్ ప్రతినిధి వర్గం 15.2.2001 తేదీన భువనేశ్వర్ సందర్శించింది. జంఝావతి ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ సమ్మతిని తెలియజేయవలసిందిగా ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రాంతానికి ప్రక్కనే వున్న 5 అటవీ బ్లాకుల విషయంలో గల అంతర్‌రాష్ట్ర సరిహద్దు వివాదాంతో ఈ ప్రాజెక్టుకు ఆమోదం ఇచ్చే విషయాన్ని ముడి పెట్టవద్దని ఈ ప్రతినిధి వర్గం కోరింది. ప్రస్తావనలోని ప్రాజెక్టు క్రిందకు వచ్చే ప్రాంతం విషయంలో అంతర్‌రాష్ట్ర వివాదం ఏదీ లేదు. గరిష్ట వరదల సందర్భంగా బ్యాక్ వాటర్ అధ్యయనాన్ని కూడా కేంద్ర జల సంఘంతో సంప్రదించి ఖరారు చేయడమైందని ప్రతినిధి వర్గం తెలియజేస్తూ దాని ప్రతినొక దానిని ఒరిస్సా ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్టు క్రింద షెడ్యూల్డు ప్రాంతంలోని పది గిరిజన గ్రామాలు నష్టపోతున్నాయని షెడ్యుల్డు ప్రాంతాలలో భూమి కేటాయింపుకు సంబంధించి ఇటీవలే చేసిన రాజ్యాంగ సవరణను అనుసరించి నష్టపోతున్న గిరిజనుల సమ్మతిని పొందవలసి వుంటుందని ఒరిస్సా ప్రభుత్వం ఆ సమావేశంలో తెలియజేసింది. వివాదాస్పద సరిహద్దుల ఉమ్మడి సర్వే, బ్యాక్ వాటర్ అధ్యయనాల పరిశీలన గిరిజనులతో సంప్రదించే ప్రక్రియ వంటి విషయాలను అతి త్వరగా చేపట్టగలమని ఒరిస్సా ప్రభుత్వం మినిస్టీరియల్ ప్రతినిధులను తెలియజేసింది.

డా. పి . జగన్‌మోహన్‌రావు: అధ్యక్షా, ఈ జంఝావతి ప్రాజెక్టు విషయం గురించి ప్రతి అసెంబ్లీ సమావేశంలో చర్చ జరుగుతోంది. కాని పని విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు జరుగలేదు. 12 వ విడత జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు, యధాతధంగా ఆ ప్రాంత వాసులు ప్రతి మంత్రిని, ప్రతి ముఖ్యమంత్రిని, ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అడిగిన రీతిలోనే ఆయనను కూడా ఈ ప్రాజెక్టు విషయం గురించి అడిగారు. అపుడు ముఖ్యమంత్రిగారు కొత్త తరహాలో ఒక ప్రకటన చేశారు. ఈవిషయానికి సంబంధించి ఒక ప్రత్యేక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందులో ఇరిగేషన్ మంత్రి, రెవెన్యూ మంత్రి వీరిద్దరూ మన రాష్ట్రం నుంచి వెళ్లే ప్రతినిధి వర్గాన్ని లీడ్ చేస్తారని చెబితే, నాలాంటి వారు నిజంగా తప్పకుండా ఈ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వస్తుందని ఆశపడ్డాం . అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టుకు తప్పకుండా కేటాయింపులు చేసి , ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతుందని అనుకున్నాం . కాని దురదృష్టవశాత్తు 2000-2001 సంవత్సరంలో కేవలం ఒక కోటి రూపాయలు మాత్రమే నిధుల కేటాయింపులు చేశారు, అది ఎస్టాబ్లిష్‌మెంట్‌కే సరిపోయింది. 2001-2002 సంవత్సరంలో కూడా కేటాయింపులు అంతంత మాత్రంగానే వున్నాయి. ఇది చాలా కాలం నుంచి పెండింగులో వున్న ప్రాజెక్టు, దీని చరిత్ర ఒకసారి పరిశీలించవలసిన అవసరం వుంది. 1975లో ఈ ప్రాజెక్టు గురించి మొట్టమొదటిసారి ఆలోచన చేశారు. 1978లో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎఫ్‌ఆర్‌ఎల్‌కు సంబంధించి ఒక అగ్రిమెంటుకు వచ్చారు. ఒక్క రివర్ గ్యాప్ తప్ప మిగతా కార్యక్రమాలు చేసుకోవచ్చని, రివర్ గ్యాప్ పనులు చేసేటపుడు సబ్‌మెర్జెన్స్ ఎంత అనేది నిర్ణయించడం జరుగుతుందని 1980లో చెప్పడం జరిగింది. మంత్రిగారు తన సమాధానంలో చాలా

ముఖ్యమైన పాయింట్స్ చెప్పారు. ఈ డెలిగేషన్ వెళ్లి బోర్డర్ ఇష్యూను డీలింక్ చేయాలని చెప్పారు. అప్పటి ప్రస్తావనలో దాని విషయమే రాలేదు. మంత్రిగారు ఒకసారి పూర్తి వివరాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 9.10

అధ్యక్షా, ఆ రోజున ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని ఆలోచన చేసినప్పుడు ఆ ప్రస్తావన రాలేదు. ఇప్పుడెందుకు వచ్చింది? ఫారెస్ట్ కన్‌సర్వేషన్ యాక్టు వచ్చిన తరువాత ఫారెస్ట్ బ్లాక్స్ మనకు సంబంధం లేదు. స్టేట్ గవర్నమెంట్ హాజ్ నో రూల్ ఇన్ ది ఫారెస్ట్ . నేను కూడా ఫారెస్ట్ మంత్రిగా పని చేశాను. మనం చేయగలిగింది ఉజుటల్టి గురించి , వాటి అనుభవం గురించి తాపత్రయం పడ్డారు. అదీ మధ్యలో తాపత్రయం పడ్డారు. కొత్తగా గిరిజనుల వివాదం ఉంటే, వారి యొక్క కాన్‌సెంట్‌తో చేయాలన్నారు. ఒరిస్సా అసెంబ్లీలో మరొక ప్రకటన వచ్చింది. జంఝావతి నిర్మాణానికి సంబంధించి అనుమతించే ప్రసక్తే లేదని, ఒరిస్సా రెవిన్యూ మంత్రిగారు స్పష్టం చేశారు. దీనిలో మూడు అటవీ సబ్ డివిజన్‌లను రాష్ట్రానికి అప్పగించే వరకు, రెండు రాష్ట్రాల మధ్య గల సమస్యల పరిష్కారానికి తలొగ్గేది లేదని మంత్రిగారు చెప్పారు. ఒక ప్రక్క మన వాళ్లు నెగోషియేట్ చేస్తున్నారు. ఇంకొక ప్రక్క డీలింక్ చేయాలంటున్నారు. లేనిపోనివి తెచ్చి పెడుతున్నారు. మన ప్రభుత్వం కూడా రివర్ గ్యాప్ వదలిపెట్టి స్పిల్ వే రెగ్యులేటరీ కెనాల్స్‌కు కొంత డబ్బు కేటాయించమని మంత్రిగారిని కోరుతున్నాను. రెండున్నర, మూడు సంవత్సరాల వరకు దాని పని పడుతుంది. ఆ సర్కిల్‌లో ఉన్న ఎస్‌సి, ఇఇలు పనులు సరిగా చేయడం లేదని, పత్రికలలో కూడా ఆరోపణలు వస్తున్నాయి. లేటెస్ట్‌గా వచ్చిన ఆరోపణల మీద కూడా శ్రద్ధ తీసుకోవడం లేదు. ఇన్ ఛార్జ్ ఇ.ఇ.తో మద్దివలస ప్రాజెక్టు ఇఇ పనిచేయడం లేదని, ముఖ్యమంత్రిగారు టెలికాన్ఫరెన్సులోనే ఇఇని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎస్‌ఇ డీలింక్ చేసి మద్దివలస ప్రాజెక్టు చేయాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. మంత్రిగారు కొంచెం పట్టించుకుంటే బాగుంటుంది. టెండర్సు విషయంలో, వెంగళరాయ సాగర్ అక్విడెక్ట్ విషయంలో, అక్కడ జరుగుతున్న పనుల విషయంలో త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అవినీతి అధికారులకు సహకరించేది లేదని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల బెనిఫిట్ పొందే ఎమ్‌పిలతో, ఎమ్.ఎల్.ఎలతో, స్టేట్ లెవెల్ రెవిన్యూ, ఫారెస్టు, ఇరిగేషన్ ఆఫీసర్స్‌తో, ఫీల్డ్ లెవెల్ ఆఫీసర్లతో ఒక మీటింగ్ పెడితే బాగుంటుందని తెలియచేస్తున్నాను. స్పెషల్ మీటింగ్ కన్వీన్ చేస్తారా? దానిలో మమ్ములను పిలిచి చర్చిస్తారా? అవినీతి అధికారుల మీద చర్య తీసుకుంటారా? లేదా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఫారెస్ట్ ల్యాండ్ డిస్ప్యూట్ ఉంది. ఈ డిస్ప్యూట్ ఉన్నప్పటికీ రెండు, మూడు మీటింగ్‌లలో ఈ ప్రస్తావన రాని మాట వాస్తవం . అయినప్పటికీ అంతర్ రాష్ట్ర సమస్యలు కాబట్టి డెలికేట్ అయిన విషయం . కాబట్టి గౌరవ సభ్యులకు నేను చెప్పవలసిన అవసరం లేదు. అయినప్పటికీ మొన్న జరిగిన మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారు స్పష్టంగా విడమరచి చెప్పడం జరిగింది. దానికి సంబంధించి సర్వే సెటిల్‌మెంట్ మ్యాప్స్‌తో సహా, రిపోర్ట్సుతో సహా ముఖ్యమంత్రిగారికి మీటింగ్ సందర్భంగా సమర్పించాము. ఫారెస్ట్ డిస్ప్యూట్‌ను, బౌండరీ డిస్ప్యూట్‌ను డీలింక్ చేయవలసిందిగా కోరడం జరిగింది. దీనిని పరిశీలించి పాజిటివ్‌గా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఫారెస్టు ల్యాండ్, ఆ రాష్ట్రానికి, మనకు గాని పెద్దగా ఉపయోగౌదు కాబట్టి, దానిని ఏ విధంగాను ముడిపెట్టకూడదని వారికి ప్రత్యేకించి చెప్పడం జరిగింది. దానికనుగుణంగా స్పందించడం జరిగిందని తెలియచేస్తున్నాను. రీసెంట్‌గా జరిగిన అమెండ్‌మెంట్‌ను వారు ఉదహరించి డీలింక్ చేయవలసిందిగా ప్రత్యేకంగా కోరడం జరిగింది. డీలింక్ చేయడానికి చర్యలు తీసుకుంటామని వారు చెప్పడం జరిగింది. వారు ప్రత్యేకంగా ఈ రోజు అసెంబ్లీలో జరిగిన దాని చదివి చెప్పారు. డీలింక్ చేయవలసిందిగా కోరడం జరిగింది. ప్రత్యేకగ్రా డీలింక్‌తోబాటు, ల్యాండ్ సబ్‌మెర్జ్ విషయంలో గిరిజనులకు సంబంధించినదయితే, వారి కాన్‌సెంట్ తీసుకోవలసి ఉంది. దానిలో భాగంగా ఫారెస్టు ప్రాంతంలో మీటింగ్ పెట్టి పాజిటివ్‌గా చర్యలు తీసుకుంటామని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. అలాగే సంబంధిత ప్రజాప్రతినిధులతో మీటింగ్ పెట్టమని అడిగారు.

అది మన పరిధిలోనిది కాబట్టి నెక్స్ట్ మంత్‌లో కండక్ట్ చేస్తాము. వారు స్పందిస్తారనే ఆశతో ఉన్నామని మీద్వారా తెలియచేస్తున్నాను. త్వరలోనే ఆ ప్రాజెక్టుకు సంబంధించి ఎమ్.ఎల్.ఎలను పిలిపించి మీటింగ్ పెడతామని తెలియచేస్తున్నాను.

డా.పి.జగన్మోహన్ రావు : అధ్యక్షా, నేను చెప్పినటువంటిదానికి మంత్రిగారు పాజిటివ్‌గా స్పందించామని అంటున్నారు. 16-3-2001లో ఈ ప్రకటన అసెంబ్లీలో ఇచ్చారు. స్పిల్‌వే రెగ్యులేటరీ పనులు, కెనాల్ ఎక్స్‌కవేషన్ పనులు మీరు చేస్తున్నారా? కేటాయింపు చేస్తారా? ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ముఖ్యమంత్రిగారి ఉదేశ్యమని తెలిసింది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, దాదాపు రు.25కోట్లతో పనులు జరిగాయి, జరుగుతున్నాయి. రివర్ గ్యాప్ ఇంటర్ స్టేట్ కాన్‌సెంట్ లేకుండా చేయడం వల్ల కాంట్రవర్సీ వస్తుందని గౌరవసభ్యులకు తెలుసు. పాజిటివ్‌గా వస్తుంది కాబట్టి ఇప్పటివరకు జరిగిన విషయం మీకు తెలియంది కాదు. ఈ స్టేజ్‌లో వారి కాన్‌సెంట్ లేకుండా చేయడం భావ్యం కాదు. వారు కన్‌సెంట్ త్వరగా ఇస్తారని గట్టి నమ్మకము. అసెంబ్లీలో ఏమి జరిగిందనే దానికి జాయింట్ సర్వే చేయడానికి టీమ్‌ను పంపడానికి సర్వే సెటిల్‌మెంట్ వారిచ్చిన మ్యాప్‌తో సహా వారికి అందచేయడం జరిగింది. త్వరగా ఈ సమస్య పరిష్కారమౌతుందని సభ్యులకు సమాధానం చెబుతున్నాను.

శ్రీ ఎస్.విజయ రామరాజు (నాగూరు) : అధ్యక్షా, ఈ ప్రాజెక్టు నా నియోజకవర్గంలో ఉంది. నేను 1978లో మొదటిసారి శాసనసభ్యుడు అయినప్పటి నుండి, ఈ ప్రశ్న వస్తుంది. కాని అప్పటి కాంగ్రెసు మంత్రులు కాని, ఇప్పుడున్న తెలుగుదేశం మంత్రులు ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప పని జరగడం లేదు. ముఖ్యమంత్రిగారి హామీ మేరకు ప్రతినిధి బృందం ఒరిస్సా ప్రభుత్వంతో చర్చలు జరిపింది. చాలా సంతోషము. పేపర్‌లో ప్రకటన చూశాము. సంబంధిత ప్రతినిధి వర్గంతో సూచనలను అంగీకరించింది. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ కరెంట్ సెషన్‌లో అక్కడున్న రెవిన్యూ మంత్రిగారు క్యాటగారికల్‌గా రిప్లై ఇవ్వడం జరిగింది. ఒరిస్సాకు సంబంధించి ఈ ప్రాజెక్టు వల్ల ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్ ముంపుకు గురి అవుతుంది. దానిని చేయడానికి లేదని అన్నారు. ఈ జంఝావతి ప్రాజెక్టుకు పర్మిషన్ ఇచ్చే పని లేదని చెప్పడం జరిగింది. ఫీల్డ్ బ్యారేజెస్ కడుతున్నారు. బొబ్బిలి మిగతా నియోజకవర్గాలలో దానివల్ల నీరు పోతుంది. అది కూడా నా నియోజక వర్గంలోనే ఆ ప్రాజెక్టు నిర్మాణం అవుతుంది.
ఉ.9 .20

ఒరిస్సా ప్రభుత్వం తరపున ఫారెస్టు సబ్‌మెర్జ్ అయిందని చెప్పారు. కనీసం ఎత్తును తగ్గించి అయినా వాటర్‌ను పార్వతీపురం, పరిమితం చేయవలసిందిగా ప్రతిపాదన ఏమైనా వుందా?

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) : అధ్యక్షా, రాజ్యలక్ష్మిపురం దగ్గర వుంది. ఇది పూర్తి అయితే 24 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇద్దరు ముఖ్యమంత్రులు మాట్లాడుకోనీయండి - పని అంతా చేసిన తరువాత కూడా రివర్ గ్యాప్ వివరంగా మాట్లాడాలని కండిషన్ వుంది. 25 - 30 కోట్లు కూడా ఖర్చుచేయడం జరిగింది. ప్రస్తుతానికి పార్వతీపుర, రూరల్ ఏరియా మండలానికి ఒక కాలువను మనం తీసుకెళ్తే 11 వేల ఎకరాలు ఆయకట్టు రావడానికి అవకాశం వుంది. ఎవరితో సంబంధం లేకుండా వున్న ఈ కాలువ మాత్రం చేస్తే పార్వతీపురం రూరల్ మండలానికి 11 వేల ఎకరాలు నీరు అందుతుంది. ఈ లోపల ఇది అయినా పూర్తి చేసే ఆలోచన వుందా?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, మంత్రివర్యులు అశోకగజపతిరాజుగారు ఎంపిలతో డెలిగేషన్ వెళ్లడం చాలా సంతోషం. జంఝావతి, వంశధార, మహేంద్రతనయ కూడా డిస్కషన్ చేయడం జరిగింది. నేను ఒకటి అడుగుతున్నాను. ఈ ఇంటర్ డిస్ప్యూట్ వల్ల మరియు ఇది సెటిల్మెంటు కాకపోవడం వల్ల ఉత్తరాంధ్రలో వాటర్ వినియోగించుకోలేకపోతున్నాము. వంశధార వాటర్ క్లియర్ కాకున్నా కూడా ఇంటర్నల్ ఎడ్జస్టుమెంటు చేసుకుని ఇవ్వడానికి అవకాశం వుంది. ఆర్ఎంసి కింద – ఇప్పుడు ఇది ప్రశ్న కాదు అనుకోండి – ఇది డిస్కషన్లో వుంది కాబట్టి, ఈ విషయం లో కూడా చర్య తీసుకుని వాటర్ ఇస్తారా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు : పార్వతీపురం కాలువ ద్వారా సాగు అయ్యే ఆవకాశం వుంది అని సూచనచేశారు. తొందరలోనే సంబంధిత గౌరవసభ్యులతో మీటింగు పెట్టుకోవాలని చెప్పడం జరిగింది. తప్పకుండా ఎర్లీగా వచ్చే అవకాశాలు వుంటె, ఇరిగేషన్కు అవకాశం వుంటె, వారు చెప్పిన ప్రతిపాదన పరిశీలించడం జరుగుతుంది. శ్రీ విజయరామరాజుగారు చెప్పినట్లుగా 15 రోజులలో మీటింగు పెట్టుకుంటాము. మీరు చెప్పిన సూచనలు డిస్కషన్చేయడం జరుగుతుంది. వంశధార విషయం చెప్పారు. దానికి సంబంధించి కూడా 105 ఎకరాలు సబ్మెర్జ్ అవుతుందని ఒక విషయం వచ్చింది. దానికి వాల్ కట్టుకుంటామని సూచనచేయడం జరిగింది. 1985 – 86లో వచ్చిన ఫ్లడ్ వల్ల పట్టణానికి ఏర్పడిన ఇబ్బంధిని దృష్టిలో పెట్టుకుని, ఒక మాడల్ స్టడి చేసి, కాన్సెంటు ఇస్తే, మళ్లీ స్టడి చేయడానికి దొందరగా టీమ్ వేస్తామనే మాట ఒరిస్సా ప్రభుత్వం నుంచి చెప్పారు – ఆ దిశలో వంశధార విషయంలో వారు చర్య తీసుకుంటారని చెప్పారు అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## గుంటూరు జిల్లాలో నల్లపడ డ్రెయిన్పై కొత్త వంతెన నిర్మాణం

ప్ర. నెం. 214(2784–ఎస్)

సర్వశ్రీ ఎం. ఆనంతవర్మ (బాపట్ల), కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : గౌరవనీయులైన రోడ్లు, భవనాలు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. గుంటూరు జిల్లా, బాపట్ల నియోజక వర్గంలోని బాపట్ల, అప్పికట్ల మధ్య వున్న నల్లమడ డ్రెయిన్ పై ప్రస్తుతమున్న ఇరుకు వంతెన స్థానంలో ఒక కొత్త వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?
ఆ. అయితే, ఈ వంతెనను ఎప్పటిలోగా నిర్మిస్తారు?

**రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. విజయరామరావు)**

అ. అవునండి.
ఆ. 2002 జూన్ నాటికి ఈ వం తెనను నిర్మించడమవుతుంది.

## హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల మతేరియా కార్యాలయాలలోని క్షేత్ర సిబ్బందికి జీతముల చెల్లింపు

ప్ర.సెం. 215(2786-ఎన్)

S/SRI ASADUDDIN OWAISI, SYED SAJJAD (Karwan) AND MUMTAZ AHMED KHAN (Yakutpura) : Will the Minister for Medical and Health be pleased to state:

a) whether it is a fact that the superior field workers and field workers working in the District Malaria Office, Hyderabad (Urban) and Ranga Reddy District are not being paid their monthly salaries regularly;
b) whether it is also a fact that the Andhra Pradesh Public and Hospital Employees Union had been representing this issue from time to time with the Government; and
c) if so, when the salaries will be paid?

**MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE(DR.S.ARUNA):**

a) Yes Sir. However, an amount of Rs.7.91 lakhs has been released for the year 2000- 2001 for payment of wages for superior field workers and field workers.
b) Yes Sir.
c) Wages will be paid by the end of March, 2001.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister as to the reasons for dealy in paying salaries to these employees. They have been put to hardship by releasing their salaries in March 2001. I would also like to know as to the steps they are going to take in future in order to avoid the delay.

DR.S.ARUNA: Respected Madam Speaker, the salaries of regular Government employees working in District Malaria Offices are being paid regularly except few. The services of the workers or the NMRs working on daily wages who have completed five years of service as on 25-11-1993 have been regularised and such employees are continued in Government services in Hyderabad and Ranga Reddy Districts. 21 NMRs are working as Supervisors; filed officers and field workers on daily wages since 1990 at the rate of Rs.150/- and Rs.100/- per day respectively. These workers are continued on court orders. Actually they have not completed even five years of service. Due to non receipt of Budget under wages, and non receipt of Budget under National Anti Malarial Programme, Plan Wages, payment is pending since April 2000. An amount of Rs.7.91 lakhs under wages has been allotted to Hyderabad and Ranga Reddy districts. The same has been presented to District Treasuries on 19-3-2001. The wages of these workers will be cleared and paid by the end of March 2001. As these are pending in the court, future decision will be taken according to the court orders.

### విజయనగరం జిల్లా పెద్దతరమి గ్రామంలో ఎస్.సి.లకు భూమిని తిరిగి ఇప్పించుట

ప్ర.సెం.216(2787-ఇ)

SARVASRI P.SAMBASIVA RAJU (Sathivada), P.SANYASI APPALA NAIDU (Gajapathinagaram) , V.VARADA RAMA RAO (Therlam) , B.SATYA RAO (Chodavaram) : Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that lands under lease of Scheduled Castes at Pedatharimi village of Nellimarla Mandal of Vizianagaram District were grabbed by high caste people; and
b) If so, the action taken to restore the land to Scheduled Castes?

SRI P.ASHOK GAJAPATHI RAJU :

a) Smt.Suvvada Varahalamma, W/o Late Suvvada Satyanarayana tried to grab Government land in Sy.No.84, Pedatharimi Village, Nellimarla Mandal of Vizianagaram District on the plea that her predecessors purchased the above land by registered sale deed dated 4-3-1947.

b) The Government land to an extent of Ac.27.80 cents was given on lease to 49 S.C. beneficiaries on 7-2-1992 and possession was also given to them. The land is in the possession of the lessees, i.e. S.C. beneficiaries as per revenue records. But there is no cultivation in the said land. Smt.Suvvada Varahalamma filed a W.P.No.3520/92 before the High Court of A.P. The Court disposed of the Writ Petition at the admission stage, directing not to interfere with the possession and enjoyment of the petitioner except in accordance with the law. Subsequently, she has also filed W.P.No.3201/2001. The High Court in W.P.M.P.No.4065/2001 in the above W.P. passed interim orders on 20-2-2001 to the respondents to maintain status quo till the disposal of the main Writ Petition. Necessary action has been taken to protect the interests of the Government and S.C. beneficiaries in the Court of Law. Any Suo-motu action by Government is subjudice till the Writ Petition is disposed of.

శ్రీ పి . సాంబ శివరావు : అధ్యక్షా, మంత్రిగారు 1992వ సంవత్సరంలో 27 ఎకరాలు 80 . సెంట్ల భూమి హరిజనులకు కౌలుకు ఇవ్వడం జరిగింది అన్నారు . ఆ భూములను వారికి హాండ్ఓవర్అ చేసినట్లుగా – ఆ భూమి వారి అధీనంలో వున్నట్లుగా మనవి చేయడం జరిగింది . ఆనాటి నుండి నేటి వరకు కూడా వారికి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు . ఈ రికార్డులను కొందరు రెవిన్యూ అధికారులు తారుమారు చేశారని మాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది . వారి మీద చర్యలు తీసుకుంటారా? పట్టాలు ఎప్పుడు మంజూరు చేస్తారు?

శ్రీ పి . అశోకగజపతి రాజు : అధ్యక్షా, పట్టాలు ఎప్పుడు ఇస్తారని గౌరవసభ్యులు అడిగారు . రిట్పిటిషన్ డిస్పోజ్ కాగానే , దానిని ఎగ్జామిన్ చేసి, వీలుంటె ఖచ్చితంగా పట్టాలు ఇస్తామని మనవిచేస్తున్నాను . అయితే, రికార్డ్సు తారుమారు అయ్యాయని చెప్పారు . అందుకు చట్టరిత్యా చర్యలు తీసుకుంటాము .
ఉ. 9.30

మేడమ్ స్పీకర్:– నౌ ఆన్వర్డ్స్ సింగిల్ సప్లమెంటరీస్.

శ్రీ వి. వరద రామారావు:– గౌరవ మంత్రి గారు 1947 లో ఈ భూమి కొన్నట్లుగా వారు చూపించినట్లుగా చెబుతున్నారు. కానీ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో ఈ భూములు అందులో చూపించారా? లేదా? అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జి. సన్యాసి అప్పల నాయుడు:– వరహాలమ్మ గారు హైకోర్టులో అప్పీల్ చేశారని మంత్రి గారు చెప్పారు. హైకోర్టులో అపీల్ చేసినందుకు మనం శాఖా పరంగా ఎస్సి లబ్దిదారుల తరఫున ప్రభుత్వం ఏమైనా కౌంటర్ హైకోర్టులో ఫైల్ చేయడం జరిగిందా? దీని పైన ఇంకా ఏమైనా చర్యలు తీసుకోబడ్డాయా?

శ్రీ పి. అశోకగజపతి రాజు:– అధ్యక్షా, మన రికార్డులు చూసినట్లయితే వారు ల్యాండ్ రీఫారమ్స్ ట్రిబ్యునల్ అండర్ ది ఎ.పి ల్యాండ్ రీఫారమ్స్ యాక్ట్ క్రింద, ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రింద ఫైల్ చేయలేదు. ఈనామ్ ల్యాండ్స్ క్రింద ఫైల్ చేయలేదు అని రికార్డులలో ఉంది. ఇది రికార్డుల ప్రకారం చూస్తే గయాలు అని ఉంది. 1978–79 లో ఫైనల్ చెక్ ఆపరేషన్స్లో కూడా ఇది గవర్నమెంటు భూమిగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ రిట్ పిటిషన్ కాగానే తప్పకుండా చర్య తీసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఆనాడు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము.

## కృష్ణా జిల్లాలోని గుండేరు మధ్యతరహా నీటిపారుదల డ్రైనుకు మరమ్మత్తులు

ప్ర. నెం. – 217(2785-వి)

శ్రీమతి జి. మరియ కుమారి (నిడుమోలు) ః గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) కృష్ణా జిల్లా, నిడుమోలు నియోజక వర్గం, ఘంటసాల మండలంలో ప్రవహిస్తున్న గుండేరు మధ్యతరహా సాగునీటి డ్రెయినుకు గత 15 సంవత్సరాలుగా మరమ్మత్తు పనులను చేయని విషయం నిజమేనా?

(ఆ) అయితే, సదరు డ్రెయినును తక్షణమే మరమత్తు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:**

(అ) లేదండి.

(ఆ) సిఇఆర్పి, ఎపిఇఆర్పి రెండింటి క్రింద వరుసగా రు. 697.13 లక్షలు, రు.324.04 లక్షల వ్యయంతో డ్రెయిన్లను అభివృద్ధి పరచడమయింది.

శ్రీమతి జి. మరియకుమారి:- మేడమ్ స్పీకర్, కృష్ణా జిల్లా నిడుమోలు నియోజక వర్గం చల్లపల్లి మండలం ఘంటశాల మండలాల ద్వారా గుండేరు ప్రవహిస్తున్నది. దీని క్రింద 15 వేల ఎకరాలు ఆయకట్ ఉంది. గత 15 సంవత్సరాల నుంచి ఎటువంటి మరమత్తులు జరగలేదు. దుమ్ము ధూళితో పేరుకుపోయి దాదాపు రోడ్ లెవల్కు వచ్చింది. దీని మీద గుర్రపు డెక్క, తూటుకాడ తో దట్టంగా అల్లుకు పోయింది. చల్లపల్లి మండలంలో ప్రవహిస్తున్న చిల్లలవాగు పరిస్థితి కూడా అలాగే ఉంది. మాది పల్లపు ప్రాంతం. ఏమాత్రం వర్షం వచ్చినా, పూర్తిగా నష్టపోయి, పై నుంచీ వచ్చే నీరు స్టాగ్నేట్ అయ్యి చిట్టచివరలో ఉన్న 20, 25 గ్రామాలలో నీరు పొంగి పొర్లుతూ ఉంటుంది. గత సంవత్సరం ఆగస్టులో కురిసిన వర్షం వల్ల రైతాంగం తీవ్ర నష్టానికి, ఆందోళనకు గురయ్యారు. కనీసం ఈ సంవత్సరం వేసవిలోనైనా మరమత్తులు చేపట్టవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. మా ప్రాంతం పాడి పంటలతో ప్రశాంతంగా ఉండే ప్రాంతం. పైన చెప్పిన ఒకే ఒక ముఖ్యమైన సమస్య మా రైతాంగం ఎదుర్కుంటున్నారు. కాబట్టి దానిని తీర్చ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, 15 సంవత్సరాల నుంచీ ఏమీ చేయలేదు అన్నది సత్య దూరం. దాదాపు 61.6 కి.మీ ఉన్నటువంటి లెంగ్త్లో జీరో నుంచి 18/24 వరకు డ్రెడ్జింగ్ అదీ కూడా 15.28 లక్షల క్యూబిక్ మీటర్లు పూడిక కూడా తీయడం జరిగింది. దీనికి సుమారు రు.3,35,56,000 లు వ్యయం జరిగింది. మరొకటి 18/24 నుంచి 61/0 వరకు కూడా సుమారు 11.44 లక్షల క్యూబిక్ మీటర్లు పూడిక తీయడం జరిగింది. దీనికి కూడా దాదాపు రు.26.72 లక్షల క్యూబిక్ మీటర్లు క్రింద తీయడం జరిగింది. మొత్తం కలిపి రు.6.90 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు గుర్రపు డెక్క, మిగతా పనులు చేయడానికి ఎపిఇఆర్పి క్రింద అలాగే రెగ్యులర్ ఒ అండ్ ఎఫ్ క్రింద వాటర్ వర్క్స్ వారికి ప్రత్యేకమైన నిధులు ఇస్తున్నాము. వారు చెప్పిన దానిని దృష్టిలో పెట్టుకుని వచ్చే రోజులలో ఉన్న మిగతా హర్డిల్స్ను తీసి వేయడానికి పూర్తి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## బాపట్ల పురపాలక సంఘంలోని ఆర్ అండ్ బి రోడ్డును వెడల్పు చేయుట

ప్ర. సెం. 218(2785-సి)

శ్రీ ఎమ్. అనంతవర్మ : గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) బాపట్ల మునిసిపాలిటీలోని రోడు, భవనాల రోడ్డును వెడల్పుచెసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

(ఆ) అయితే, ఆ పనులను ఎప్పటిలోగా ప్రారంభించి, పూర్తి చేస్తారు?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి (శ్రీ కె. విజయరామారావు)**

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో ప్రధాన రహదారి జిబిసి రోడ్డు . గుంటూరు తెనాలి రహదారి బాపట్ల టౌన్ మధ్యలో పాత బస్ స్టాండ్ నుంచి శ్రీనివాస థియేటర్ వరకూ కూడా ఆక్రమణ చేశారు. చాలా న్యారోగా ఉంది. అక్కడ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతున్నది. మీరు లేదు అంటున్నారు. ఆ రోడ్డు విస్తరణ పనులు పొన్నూరు వరకు పూర్తి చేశారు. కనుక బాపట్ల మధ్యలో వెడల్పు చేసే కార్యక్రమం అమలు చేస్తారా, లేదా? ఇందాకు నల్లమడ డ్రెయిన్ మీద బ్రిడ్జిని టేకప్ చేస్తాము అన్నారు. చాలా సంతోషం. అంతే కాకుండా కొల్లిమెర్ల డ్రెయిన్ మీద పురాతనమైన వంతెన ఉంది. అది కూడా కూలిపోతున్నది. ఈ కొలమెర్ల వంతెన బాపట్ల పట్టణం మధ్యలో నుంచి వెళుతున్నది. ఈ రహదారి విస్తరణ పనులు చేపడతారా, లేదా?

శ్రీ కె. విజయరామా రావు:- గుంటూరు, చీరాల రోడ్డు ప్రధానమైన రహదారి. గౌరవ సభ్యులతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే బాపట్ల టౌనులో 3 కి. మీ రోడ్డు. This road passes through the Bapatla Town. అయితే దీని వెడల్పు యూనిఫారమ్ గా లేదు. ఒకచోట 10 మీటర్లు ఒకచోట 7 మీటర్లు ఉంది. ఒకచోట 9 మీటర్లు, 6 మీటరు, 15 మీటర్లు 11.70 మీటర్లు ఉంది. ఆ విధంగా 2, 3 కి. మీ ఒక చోట వెడల్పుగా, ఒకచోట సన్నగా ఉంది. అక్కడ ఇప్పటి వరకు ఏదైతే రహదారి ఉన్నదో దానిని స్ట్రెంగ్తనింగ్ ప్రోగ్రామ్ చేపట్టి ఉన్న దానిని సరిచేయడానికి యాక్షన్ ఎపిఇఆర్‌పి క్రింద తీసుకోబడుతున్నది. ఆ పనులు మొదలయ్యాయి. 900 మీటర్లు మటుకు రెండు లేన్స్ ఉంది. మిగతా రెండు లేన్లు చేయడానికి ఆర్ అండ్ బి శాఖకు అభ్యంతరం లేదు. అక్కడున్నటువంటి ఇరుకు పోర్షన్సు కూడా యూనిఫారమ్‌గా వెడల్పు చేసి మునిసిపల్ వారు హేండోవర్ చేసినట్లయితే దానిని తప్పకుండా 4 లేన్లుగా చేయడానికి అవసరం ఉంది. తప్పకుండా ఏపిఇఆర్‌పి క్రింద పూర్తి చేస్తాము అని గౌరవ సభ్యులకు తెలియజేసన్నాను. అదే విధంగా కొల్లిమెర్ల డ్రెయిన్ రు.2.8 కోట్లతో శాంక్షన్ అయింది. అప్పికట్ల దగ్గర ఉంది. ఇంతకు ముందు ఈ ప్రశ్నకు జవాబు చెప్పాను. నల్లమడ డ్రెయిన్ గురించి చెప్పాను. వారు అడిగారు. కొల్లిమెర్ల డ్రెయిన్ ఆ రోడ్ క్రింద ఉంది. అది కూడా రు.2.8 కోట్లతో తప్పకుండా టేకప్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 9.40

## రైతులనుండి మార్కెట్ యార్డ్ సెస్సు వసూలు

ప్ర. సెం.219 (2783-యు)

సర్వశ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి (రాయదుర్గ్) , కె.ఆర్. సురేష్‌రెడ్డి, బొమ్మ వెంకటేశ్వర్ (ఇందుర్తి) , ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట) ః గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈక్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని రైతులనుండి మార్కెట్‌యార్డు సెస్‌ను వసూలు చేస్తున్న మాట వాస్తవమేనా?
ఆ) ఆవిధంగా వసూలుచేసిన మొత్తాలను వ్యవసాయ ప్రయోజనాల కోసం వినియోగించవలసి ఉన్న మాట కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, గత మూడు సంవత్సరాలుగా వసూలుచేసి ఖర్చుచేసిన మొత్తాలు ఎంత?
ఈ) ఆవిధంగా వసూలు చేసినట్టి మొత్తాలను ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్న మాట వాస్తవమేనా?

**ముఖ్యమంత్రి తరపున వ్యవసాయశాఖా మంత్రి ( శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు):**

అ) మార్కెట్ చట్టం యొక్క 2:2 విభాగాన్ని అనుసరించి ప్రకటిత వ్యవసాయ ఉత్పత్తి కొనుగోలుదారు మార్కెట్ రుసుమును చెల్లిస్తున్నారు. కొనుగోలుదారుని గుర్తించని సందర్భాలలో మాత్రమే రుసుమును విక్రయదారు చెల్లిస్తున్నారు. అందుచేత, మామూలు సందర్భాలలో రైతులు మార్కెట్ రుసుమును చెల్లించరు. అయితే, మార్కెట్ కమిటి లైసెన్సులు పొందినట్టి వర్తకులు / కమీషన్ ఏజంట్లు మార్కెట్ రుసుములను చెల్లిస్తారు.
ఆ) చట్టంయొక్క 15వ విభాగం మార్కెట్ రుసుమును ఖర్చు చేయాల్సిన వివిధ కార్యక్రమాల జాబితాను రూపొందిస్తుంది. రైతుబంధు పథకంతోపాటు స్థలాల సేకరణ, భవనాలు మరియు గోదాముల నిర్మాణం, ఎస్టాబ్లిష్‌మెంట్, నిర్వహణ, మార్కెట్లలో మౌళిక సదుపాయాల అభివృద్ధి, సిబ్బంది జీతాలు, మార్కెట్ సమాచార వ్యవస్థలు, వ్యవసాయ ఉత్పత్తులను మరియు పశుగణాన్ని అభివృద్ధిపరచడం, వ్యవసాయ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలు పెరగడానికి సంబంధం ఉన్న కార్యక్రమాలవంటి వాటి కోసం ఈ రుసుమును ఖర్చుచేయడమవుతుంది.
ఇ)

| సంవత్సరం | వసూలైన మర్కెట్ రుసుం (రూ. కోట్లలో) | మొత్తం రాబడి ( రూ. కోట్లలో) | వ్యయం (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 1997-98 | 134.12 | 174.41 | 118.48 |
| 1998-99 | 138.50 | 172.05 | 141.04 |
| 1999-2000 | 167.34 | 200.82 | 175.95 |

ఈ) లేదండీ.

శ్రీ పి.వేణుగోపాల రెడ్డిః అధ్యక్షా, మార్కెట్ యార్డ్ కమిటీ వారు మార్కెట్ సెస్ కాని, సెస్ రూపేణా చేసిన డబ్బును మార్కెట్ యార్డు దగ్గర లేకుండా మనం ఆ డబ్బును గవర్నమెంట్ ట్రెజరీలో ఉంచిన మా ట వాస్తవమేనా? ఆ విధంగా వసూలు చేసిన మొత్తాన్ని రైతులు ప్రయోజనాల కోసం కాకుండా రైతు బంధు పథకానికి అనే మాట చెబుతున్నారు. అంటే కనీసం రైతుల కోసం ఇప్పటి వరకు పండించిన పంట గిట్టుబాటు ధర విషయంలోనూ, ఇచ్చే విషయంలోనూ ఈ రకమైన వాటికి డబ్బు ఖర్చు చేసిన సంధర్భాలు ఎక్కడైనా ఉన్నాయా? కమీషన్ ఏజంట్లు దివాళా తీసి, రైతులకు డబ్బు చెల్లించకుండా పోయిన వారి పైన ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? అది జరగకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారు? రైతులను ఏ విధంగా కాపాడుతారు? మంత్రిగారు అంకెలు తెలిపారు. సెస్ అనేది ఒక కమీషన్ ఏజంట్లు వల్ల కాకుండా రైతుల నుండి వసూలు చేస్తున్నారు. వాస్తవమా, కాదా? మార్కెట్ యార్డ్సు కాకుండా వెహికిల్సుతో పొలాలకు పోయి, ఎక్కడెక్కడ రైతులు మార్కెట్సుకు తరలిస్తున్నారో అక్కడికి వెళ్లి బలవంతంగా డబ్బులు వసూలు చేసిన మాట వాస్తవమా, కాదా? అది మీ దృష్టికి వచ్చిందా? లేదా? ఆ విధంగా వసూలు చేసిన డబ్బులు మీరు అంకెలలో చదివారు. ఆ డబ్బును ఏ విధంగా ఖర్చు పెట్టారు? You said that Section 15 lists out various purposes. We are very happy. ఆ విధంగా ఖర్చు పెడితే చాలా సంతోషము. ఆ విధంగా కాకుండా వేరే రకంగా రైతులు కష్టపడి చెమటోడ్చి సంపాదించిన దానిని, వారు ఇష్టానుసారంగా వేరే రకంగా మార్కెట్ సెస్‌కు అకౌంట్సు లేకుండా ఇష్టానుసారంగా డైవర్ట్ చేసిన మాట వాస్తవమేనా? ఆ విధంగా దానిని విదేశీ యాత్రలకు ఉపయోగించిన మాట వాస్తవమా, కాదా? దీని విషయమై ఏమి చర్యలు తీసుకున్నారు? దయచేసి వేరే రకంగా అకౌంట్సు లేకుండా కష్టపడి చెమటోడ్చి కూడపెట్టిన డబ్బును ఇష్టానుసారంగా వేరే వాటికి అనుమతించిన మాట వాస్తవమా, కాదా?అలంపూర్ మార్కెట్ యార్డులో రైతుల సెస్‌ను యానిమల్ హజ్‌బెండరీ డిపార్ట్‌మెంట్ వారికి డైవర్ట్ చేసి జీతాలు ఇచ్చిన మాట వాస్తవమా, కాదా? ఈ విధంగా వారికి అన్యాయం జరుగుతుంది. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందంటారు. కాని వారికి కనీస సదుపాయాలు లేవు. రైతుల మీద కనికరం లేదు. రైతులకు అది చేస్తాము, ఇది చేస్తామంటున్నారు. దీనికి సంబంధించి సరైన జవాబు ఇవ్వాలి. దీని గురించి సభాసంఘాన్ని వేస్తే వాస్తవాలు బయటకు తీయటానికి నేను రెడీగా ఉన్నానని తెలియచేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావుః అధ్యక్షా తమరి ద్వారా ఇంతకు ముందే మనవి చేశాను. సెక్షన్ 15 ప్రకారంంగా కొన్ని కార్యక్రమాలకు ఈ నిధులను ఏ విధంగా ఖర్చు పెట్టవచ్చునేది తెలియపరిచాము. సెంట్రల్ మార్కెట్ ఫండ్ ఉంటుంది. దానిని కూడా ఏ రకంగా ఖర్చు పెట్టవచ్చుననే విషయం క్రిందటి ప్రశ్నల సమయంలో చెప్పడం జరిగింది. మార్కెట్ సెస్ ద్వారా చేకూరిన నిధులను రైతుల ప్రతినిధులు, వ్యవసాయ మరియు లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ కోసం ఖర్చు పెడుతున్నాము. రైతు బంధు పథకం క్రింద 99-2000లలో రు. 16కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2000-01లో రు.100కోట్లు కేటాయించాము. వాటిలో రు.15.50కోట్లు ఉపయోగించుకోవడం జరిగింది. వాటిలో కమర్షియల్ క్రాప్స్‌కు 75 పర్సెంట్ ఆఫ్ ది ప్రొడ్యూస్ పెట్టిన దానిలో ఇవ్వడానికి అవకాశం కల్పించడం జరిగింది. పాడీ క్రాప్స్‌కు రు.50 వేలకు అవకాశం కల్పించడం జరిగింది. ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివద్ధి కోసం 1999-2000లో రు.57కోట్లు శాంక్షన్ చేశాము. 2000-01లో రు.49.26కోట్లు శాంక్షన్ చేశాము. లింక్ రోడ్సుకు 1999-2000లో రు.48.86కోట్లు శాంక్షన్ చేశాము. నీరు మీరు పథకంలో పడిన రెయిన్ వాటర్‌ను కన్‌సర్వ్ చేసి స్టోర్ చేసి వ్యవసాయోత్పత్తులను, ఉత్పాదకాలను పెంచడానికి ఉపయోగపడుతుంది. ప్రత్యేకంగా మీ జిల్లాలకు సంబంధించినది. అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలకు చాలా అవసరమైనటువంటిది. రు.33కోట్లు చెరువులలో పూడికలు తీయడానికి. కోకోనట్ చెట్లకు యుప్తైఫిక్ మైట్ తెగులు వస్తే దానికి రు.15లక్షలు ఖర్చు పెట్టాము. అలాగే పశువులు మరింత ఎక్కువ పాలు ఇచ్చే విధంగా అప్‌గ్రేడేషన్ చేయడం కోసం ఎపిఎల్‌టిఎ వారికి రు.5కోట్లుఇచ్చాము. కడప జిల్లాలో కెపి ఒనియన్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ మార్క్‌ఫెడ్‌కు రు.50లక్షలు ఫైనాన్సు ఇచ్చాము. రైతుల శిక్షణా తరగతుల కోసం రు.2.77కోట్లు కేటాయించి, ఖర్చు పెట్టాము. అలాగే మార్కెట్ కమిటీలలో మెరుగైన నాణ్యతతో కూడిన ఎరువులు, విత్తనాలు , క్రిమిసంహారక మందులను డైరెక్టుగా కంపెనీల నుండి కొని రైతులకు అంధించడం కోసం రు.24కోట్లు ఇవ్వడం జరిగింది. కోల్డ్ స్టోరేజిల విషయంలో చెప్పాము. ఇరవై

యూనిట్లకు రు.6.48కోట్లు సబ్సిడీ ఇచ్చాము. ఇప్పటికి దాదాపు రు.474కోట్లు ట్రెజరీలలో ఉంది. భవిష్యత్తులో సి.ఎమ్.గారు కెయు బ్రాండును ప్రారంభిస్తారు. రైతులతో ఇంటరాక్ట్ అవుతూ, శాస్త్రజ్ఞులు, అధికారులతో వారి సమస్యలను నివృత్తి చేసుకోవడానికి టువే ఇంటరాక్షన్ అవకాశం ఉంటుంది. ఆ ప్రతిపాదనను పరిశీలిస్తున్నాము. అక్కడ ఒక టివి సెట్‌ను, సెట్ ఆఫ్ బాక్సు పెట్టి మార్కెట్ కమిటీలలో రైతులకు శిక్షణా తరగతులలో పాల్గొనే వారికి యూనివర్సిటీవారితో కాని, రిసెర్చ్ స్టేషన్సుతో అనుసంధానం చేసి మోస్ట్ అఫెక్టివ్‌గా ఈ ఎక్స్‌టెన్షన్‌ను, వారి డోర్ స్టెప్స్‌కు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాము.వేణుగోపాల్ రెడ్డిగారు చెప్పినట్లుగా పొలాల్లో సెస్ వసూలు చేసే విషయం నాకు తెలిసినంతవరకు ఆ సమాచారం లేదు. అటువంటి సమాచారం ఉంటే, నాకు ఆ విధంగా నియమాలను అతిక్రమించిన వారి మీద తగు చర్యలు తీసుకుంటాము. విదేశీ యాత్రలకు సంబంధించి నాకు తెలిసినంత వరకు ఖర్చు చేయలేదు. ఏడెనిమిది సంవత్సరాల క్రితం చేశారేమో నాకు తెలియదు. ఆ విషయం తెలుసుకొని తెలియచేస్తాను. అలంపూర్ మార్కెట్ యార్డుకు సంబంధించి యానిమల్ హజ్‌బెండరీ డిపార్ట్‌మెంట్ వారికి శాలరీస్ ఇచ్చారనేది వాస్తవం కాదు. నాకు ఇచ్చిన ప్రశ్నలో ఆ సమాచారం తెలుసుకునే అవకాశం లేకపోయింది. దానిని తెలుసుకొని గౌరవసభ్యులకు తెలియచేస్తాను.

ఉ.9.50

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, తమ వద్ద సమాచారం లేదన్నారు. సమాచారం తెప్పించుకొని , సరైన సమాధానం ఇస్తారేమో అనుకొన్నాం . ఎందుకంటే ఆయన కూడ ఒక మంచి రైతు కాబట్టి. రైతుల నుండి వసూలు చేసే సెస్‌ను ఆ మార్కెట్ యార్డు చుట్టుప్రక్కల ఉండే ప్రాంతాల్లో ఉండే రై తుల ఉపయోగం కోసం, ఆ ప్రాంతాల్లో రోడ్లను అభివృద్ధిపరచడానికి ఉపయోగించాలి. కాని మీరు ఆ డబ్బును డైవర్టు చేసి, ఇప్పుడు రకరకాల సమాధానాలిస్తున్నారు. ఈ సెస్ డబ్బును నీరు–మీరు కార్యక్రమం కోసం డైవర్ట్ చేస్తూ, దాని వల్ల రైతుకు ఇన్‌డైరక్టుగా ఎప్పుడో ఉపయోగం ఉంటుందనే పద్ధతిలో సమాధానం ఇస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నీరు మీరు కార్యక్రమం చేపట్టాలంటే, మీకు అనేక రకాల కార్యక్రమాలున్నాయి. చెక్‌డ్యామ్స్, వాటర్‌షెడ్స్ కార్యక్రమాలు ఉన్నాయి కదా! నీరు – మీరు కార్యక్రమం ఫేయిల్ అయిందని ముఖ్యమంత్రిగారే చెప్పారు. మరి అటువంటి కార్యక్రమం రైతులకు ఎట్లా ఉపయోగపడుతుంది? రైతుల నుండి వసూలు చేయబడే సెస్‌ను ఆయా మార్కెడ్‌యార్డ్ అజమాయిషీలోనే ఉంచి, ఆ డబ్బును రైతులకు ఋణాల రూపంలో సహాయం చేయడం కాని, విత్తనాలు కొనుగోలుకు అప్పులు ఇవ్వడం కాని, గిట్టుబాటు ధరలు ఇచ్చేందుకు గాని ఉపయోగించాలి. అటువంటి డబ్బును మీరు గవర్నమెంట్ ట్రెజరీలో ఉంచవలసిన అవసరం ఎందుకు వచ్చింది? మార్కెట్ కమిటీల పవర్స్ మీరు తీసేసుకొంటున్నారు. అంతేకాకుండా రైతుల నుండి సేల్స్ ట్యాక్స్ కూడ వసూలు చేస్తున్నారు. దానిని కూడ మీరు ఇతరత్రా కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు. దాని వల్ల మార్కెట్‌యార్డ్‌ల వారు తమ గోడౌన్లకు సున్నం కూడ వేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. నేను చెప్పిన అంశాలన్నింటికి నిర్దిష్టమైన సమాచారాన్ని మంత్రిగారికి పంపుతాను. దాని మీద విచారణ జరిపించమనండి. మీరు హౌజ్ కమిటీని వేయండి, నేను అన్ని విషయాలు బయటపెడతాను. నేను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను. మంత్రిగారు సమాధానం చెపుతూ, ఎప్పుడో ఏడెనిమిది సంవత్సరాల క్రిందట విదేశయాత్రలు చేసి ఉండవచ్చు అన్నారు. మేమయితే ఎవ్వరం పోలేదు. అందుకనే మీరు హౌజ్ కమిటీని వేయండి . నేను ఈ విషయాలన్నీ నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాం . రైతుల నుండి సెస్ రూపంలో వసూలు చేస్తున్న డబ్బును దుర్వినియోగపరచడం అన్యాయం . సహించరానిది. ఒకవైపున ఈ విధంగా రైతుల డబ్బును దుర్వినియోగపరుస్తూ, మరోవైపు రైతులను ఆదుకొంటామని ప్రభుత్వం చెప్పడం

హాస్యాస్పదంగా ఉంది. మరో వైపు గోడౌన్స్‌లో సపోర్టింగ్ ప్రైజ్ లేక సరుకుల నిల్వలు పెరిగిపోతూ ఉన్నాయి. సెస్‌ను మీరు సక్రమమైన పద్ధతిలో ఉపయోగించడం లేదు. కాబట్టి హౌజ్ కమిటీ వేయవలసిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, గౌ.సభ్యులకు నేను మళ్లీ వినయంగా మనవి చేస్తున్నాను. ఎక్కడ కూడ రైతుల నుండి వసూలు చేయబడిన సెస్‌ను ఇతరత్రా కార్యక్రమాలకు డైవర్ట్ చేయలేదు. ఎక్కడైనా ఆ విధంగా స్పెసిఫిక్‌గా జరిగినట్లుగా మా దృష్టికి తీసుకొని వస్తే, ఎంక్వయిరీ చేయిస్తాను. మీరు చెప్పిన అంశాలపై విచారణ జరిపి, తిరిగి మీకు తెలియపరుస్తాను. దీనికి హౌజ్ కమిటీని వేయవలసిన అవసరం లేదు. రెండవ అంశం ఏమిటంటే, నీరు–మీరు కార్యక్రమానికి సెస్ నిధులు ఉపయోగిస్తున్నారని, అది రైతులకు ఉపయోగపడని కార్యక్రమమని అనే భావనతో మాట్లాడుతున్నారు. వారికి ఎందుకు ఆ భావం కల్గిందో ప్రత్యేకంగా అనంతపురం జిల్లాకు చెందిన వారు ఎందుకు అనుకొంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వెనుకటి రోజుల్లో కొన్ని లక్షల చెరువులు త్రవ్వారు. ఆ చెరువుల యొక్క నీటి నిలువ సక్రమంగా లేక , చెరువులు పూడిపోతుంటే, వాటి యొక్క వాటర్ హోల్డింగ్ కెపాసిటీ తగ్గిపోయి, దాని క్రింద ఉండే ఆయకట్టుకు నీరు సరిగ్గా అందక, ప్రత్యేకంగా క్రిటికల్ టైమ్‌లో నీరు లేక పంట ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల, రైతులు ఇబ్బంది పడే పరిస్థితిని చూసి, గౌ.ముఖ్యమంత్రిగారు పరిస్థితిని అర్థం చేసుకొని, రైతు పండించే పంట ఉత్పత్తి అధికంగా ఉండాలంటే ఇటువంటి ఫ్లక్చ్యుయేషన్స్ తగ్గించుకోవాలని, దానికి గాను చెరువుల్లో పూడికను తీయవలసిన అవసరం ఉందని తలంచి, ముఖ్యంగా రేయిన్–ఫెడ్ ఏరియాల్లో ఈ నీరు –మీరు కార్యక్రమాన్ని చేపట్టి, తద్వారా అక్కడి చెరువుల నుండి పూడికను తీయించడం జరుగుతున్నది. ఇది రైతులకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమం . కాబట్టి దయచేసి మీ అభిప్రాయాన్ని సవరించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. మూడవది, వారు ఇప్పుడు ప్రస్తావించిన అంశాలన్నింటిని మళ్లీ పరిశీలించి, మళ్లీ వారికి సమాచారాన్ని కూడ తెలియపరుస్తాను.

డా.ఎం .వి.మైసూరారెడ్డి (కమలాపురం) : సెస్ ఈజ్ లోకల్....

శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి : నేను మంత్రిగారిని చాల స్ట్రేయిట్‌గా అడుగుతున్నాను. మీరు మార్కెట్ యార్డ్ కమిటీలకు అధికారం లేకుండా చేసి, సెస్ డబ్బును ట్రెజరీలో పెట్టుకున్న మాట వాస్తవమేనా? ఆ డబ్బును మీరు ఇతర కార్యక్రమాలకు డైవర్ట్ చేసిన మాట కూడ వాస్తవమేనా?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, ఆర్థిక క్రమశిక్షణ మరియు నిధుల సద్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని సెస్ డబ్బును ట్రెజరీలో పెట్టిన మాట వాస్తవమే అయినా.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి షేమ్ షేమ్ అన్నారు )

ప్లీజ్ హియర్ మీ. ఏ గవర్నమెంట్ ఉన్నా, జరిగేది అదే. నేను అనేది రైతుల యొక్క అవసరాలకు, ఆ ప్రాంతంలో గల రైతలు ప్రయోజనాల్ని ఇనుమడింప చేసే దానికి ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇమ్మిడియేట్‌గా ప్రభుత్వ పక్షంగా ఇస్తున్నాం . గౌ.ముఖ్యమంత్రిగారు కూడ గౌ.సభ్యులు చెప్పిన అంశాలపైనే దృష్టి కేంద్రీకరించి, సెంట్రల్ గవర్నమెంట్ వారితో మాట్లాడి, ఎప్పటికప్పుడు రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నారు. ఇప్పుడున్న గోడౌన్స్ యొక్క స్టోరేజ్ కెపాసిటీ సరిపోవడం లేదనే ఉద్దేశ్యంతో, కొన్ని లక్షల టన్నుల స్టోరేజ్ కెపాసిటీని పెంచేందుకుగాను కొన్ని చోట్ల 30 సంవత్సరాలకి గోడౌన్స్‌ను లీజుకు తీసుకునే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దాని కొరకు అప్లికేషన్స్ ఇన్‌వైట్ చేశాం . ఎక్కడయినా సరే రైతుల యొక్క ప్రయోజనాల్ని కాపడటానికి, వ్యవసాయం, పశు పోషణ ఈ రెండు రంగాలకు నిధులు ఖర్చు పెట్టడంలో మేము ఏ మాత్రం వెనుకాడబోమని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, హౌజ్ కమిటీని వేయమంటున్నాను.....

మేడమ్ స్పీకర్ : ఎన్నిసార్లు అడుగుతారండీ....

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి) : మేడమ్ ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి. ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్..

మేడమ్ స్పీకర్ : ఇప్పుడాండీ పోస్ట్‌పోన్ చేయమని అడిగేది . అరగంట అయింది క్వశ్చన్ తీసుకుని, అరగంట చర్చ తరువాత పోస్ట్‌పోన్ అంటే ఎట్లా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : రైతుల డబ్బుని ట్రెజరీలో పెట్టుకోవడం క్షమించరాని నేరం ...

SRI D.SRINIVAS (Nizamabad) : I would like to make a suggestion to the Government

మేడమ్ స్పీకర్ : కూర్చోండి శ్రీనివాస్‌గారు ..

శ్రీ డి. శ్రీనివాస్ : మంచిమాట కూడ చెప్పనీయరా మేడమ్? రాష్ట్రానికి ఉపయోగపడేది కూడ చెప్పవద్దా?

## సింగరేణి బొగ్గుగని కార్మికుల బకాయిల నుండి ఐ.టి. మినహాయింపులు

ప్ర. నెం. 220 (2784–ఎక్స్)

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు) , శ్రీమతి పాటి సుభద్ర (అసిఫాబాద్) , శ్రీ మతి పాల్వాయి రాజ్యలక్ష్మి (సిర్పూరు) , శ్రీ ఆర్.ప్రకాష్‌రెడ్డి, శ్రీ కొండబాల కోటేశ్వరరావు (మధిర) , శ్రీ డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) : గౌ.ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) డ్యూటీ పే, అదనపు ఉత్పత్తి నిమిత్తం బకాయిల చెల్లింపుపై ఆదాయపన్ను మినహాయింపు విషయమై సింగరేణి బొగ్గు గనులలో పనిచేస్తున్న ఒక లక్ష పది వేల మంది వర్కర్లు ఆందోళన చెందుతున్న విషయం నిజమేనా?
(ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**ఇంధనశాఖ మంత్రి (శ్రీ కె.సుబ్బారాయుడు ):**

(అ) (ఆ) ఆదాయపన్ను చట్టంలోని నిబంధనల ప్రకారం చట్టపరంగా విధించే ఆదాయపన్నును ఆదాయంపై చెల్లించాల్సి ఉంటుంది. బకాయిలు వంటి వాటిని చెల్లించినపుడల్లా ఆదాయాన్ని పొందిన ఎవరేని ప్రజలను లేదా ఉద్యోగులను ఆదాయపన్ను చెల్లింపు నుండి మినహాయించడానికి వీలుపడదు.

శ్రీ బి. జనార్దన్ : అధ్యక్షా, గౌ.మంత్రిగారు సమాధానం చెపుతూ, ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి ఎవరు వచ్చినా పే చేయవలసిందే అని చెప్పారు. నా ఉద్దేశ్యం ఏమిటంటే, మీరు ప్రొడక్షన్ టార్గెట్ పెట్టడం వల్ల, ఆ టార్గెట్ అచీవ్ చేసిన వాళ్లకు మీరు అదనంగా డబ్బు ఇస్తున్నారు. వారికి నెల జీతం అయిదారు వేల రూ.లకు తోడు ఈ డబ్బు కలుపుకొంటే, నెలకు పది వేల రూ.ల వరకు అవుతున్నది. దాని వల్ల వాళ్ల ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకొని రాబడుతున్నారు. ఆ విధంగా ఉత్పత్తి పెంచడానికి గాను మీరు టార్గెట్ ఫిక్స్ చేసిన మాట వాస్తవమేనా? టార్గెట్ ఫిక్స్ చేసినందువల్ల సింగరేణి కార్మికులను ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకొని వస్తున్న మాట వాస్తవమేనా? సింగరేణి కాలరీస్‌కు చెందిన లక్షా పది వేల మంది కార్మికుల్లో ఎంత మంది ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలో ఉన్నారు?

ఉ.10.00

ఏదయితే మీ సంస్థ టార్గెట్ ఫిక్స్ చేసిన కాస్ట్ బట్టి పని చేసే టార్గెట్ అచ్చీవ్ చేసిన కార్మికులను ప్రోత్సహించాలి గానీ ఇన్‌కమ్ టాక్స్ పరిధిలోకి తెచ్చి, ఐ.టి కట్ చేస్తున్న సంగతి వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఈ నాలుగు ప్రశ్నలు అడిగాను. ఈ ప్రశ్నలకు క్లియర్ ఆన్సర్ యివ్వమనండి . లేకపోతే పోస్ట్‌పోన్ చేయండి. రేపుగానీ, ఎల్లుండి గానీ ఆన్సర్ చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బా రాయుడు :- అధ్యక్షా, సింగరేణి కాలరీస్ లో లక్షా 6 వేల 986 మంది ఉద్యోగులు గానీ, కార్మికులు గానీ వున్నారు. అందులో ప్రత్యేకంగా 2,361 వేల మంది ఉద్యోగులు ఉంటే కార్మికులు 1,0 4,625 మంది వున్నారు. అదేవిధంగా మిత్రులు ఎంత ఐ.టి పే చేసే వారు దానిలో వున్నారని అడిగారు. మీ ద్వారా మనవి చేసేది 18,726 మంది మాత్రమే ఐటి పే చేసిన విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇక్కడ మనం చూస్తే గౌరవ సభ్యులు రూ. 5 వేలు వచ్చే వాళ్లకు కూడా ఐటి వుంటుంది అని వాళ్లు ఆందోళన పడుతున్నారు. అది వాస్తవం కాదు. ఎందుకంటే ఈనాడు మామూలుగా ఈ కార్మికులకు వున్నటువంటి 92,000 వరకు కూడా ఐటి రావడానికి అవకాశం లేదు. అదేవిధంగా అండర్ గ్రౌండ్‌లో పనిచేసే వారు ఒక లక్షా 2వేలు వున్నారు. వారు ఐటి పే చేయవలసిన అవసరం లేదు. గౌరవ సభ్యులు ఎలాంటి ఆం దోళనా పడవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు మనం సింగరేణి కాలరీస్ గతంలో మొన్నటి వరకు మొత్తం నష్టాలలో వుంది అన్నది మీకు తెలుసు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు మానిటరింగ్ చేయడం మూలంగా యిప్పుడు లాభాలు రావడం జరుగుతున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా లాభాలు వచ్చిన దానిలో 10 శాతం ఈ సంవత్సరం ఆ కార్మికులకు బోనసు యివ్వడం జరిగింది అదే విధంగా కమ్యూనిటీ డెవలప్‌మెంట్స్ అన్నీ కూడా మనం ఇతర చోట్ల లేని విధానాలను , ఎడ్యుకేషన్, హెల్త్ విషయాలలో అమలు పరుస్తూ, ఎడ్యుకేషన్, హెల్త్, శానిటరీ విషయాలు అన్ని రాకాలుగా ఎఫెక్టివ్‌గా వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. కనుక కార్మికులకు ఎంత వరకు చేయగలిగితే అంతవరకు దేశంలో ఎక్కడా లేని విధంగా , మిగిలిన కాలరీస్‌లో ఎక్కడా లేని విధంగా సదుపాయాలు వీరికి కల్పించడం జరుగుతోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. జనార్దన్ :- అధ్యక్షా,నేను అడిగేది ఉత్పత్తిని పెంచడానికి టార్గెట్ పెంచిన విషయం వాస్తవమా కాదా? ఈ ఉత్పత్తిని పెంచడం వల్ల దాదాపు 85 వేల కార్మికులకు ఐటి కటింగ్ వస్తున్నది మీరు అవసరం అయితే రికార్డులు తెప్పించుకోండి. ఎందుకంటే ప్రతినెలా జీతములో వారికి ఐటి కటింగ్ వస్తున్నది. ప్రొడక్షన్‌ను పెంచాలని మీరు చెప్పారు. టార్గెట్ యివ్వడం వల్లనే వస్తున్నదని నేను వస్తున్నదని అన లేదు. మీరు వాస్తవ మన్నారు . దీనిపైన మీరు ఆన్సర్ యివ్వాలి. లాభాలు, నష్టాల గూర్చి నేను అడగటం లేదు. ప్రశ్నించలేదు. దీని పైన ఐటిఏ మేరకు జరుగుతున్నది, తగ్గిస్తారా? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బా రాయుడు :- అధ్యక్షా,నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. మనకు కేవలం 18 వేల మంది కార్మికులు వున్నారు. 18 వేల మంది ఐటి పే చేస్తున్నారు. అది మీకు తెలుసు. ఐ.టి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం .దీనిని గౌరవ సభ్యులు తెలుసు కోవాలి అది ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుంది. దీని గురించి మేము చాలా క్లియర్‌గా చెప్పాము. అదేవిధంగా అటువంటి విషయాలను మిగిలిన విషయాలలో మనం కార్మికులను ఏవిధంగా ఎడ్యుకేషన్ ఏవిధంగా చేస్తున్నాము. బోనసులు యిస్తున్నాము. హెల్త్ విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. సానిటేషన్ విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. మన పరిధిలో వున్న విషయాలను మనం, దేశంలో మిగిలిన ఏ కాలరీస్ లోని కార్మికులకు యివ్వలేని సౌకర్యాలు మనం మన సింగరేణి కాలరీస్ వారికి యిస్తున్నామని మీ ద్వారా తెలియజేస్తున్నా. ఐటి విషయంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న విషయమని గౌరవ సభ్యులు తెలుసుకోవాలని తెలియజేస్తున్నాను.

## అసిఫాబాద్‌లోని సామాజిక ఆసుపత్రికి కొత్త భవనాన్ని నిర్మించుట

స్వల్ప వ్యవధి ప్ర. నెం. 220 –ఎ(2791–ఎల్)

శ్రీమతి సుభద్ర, శ్రీ కె. వెంకట రావు (మల్లేశ్వరం) , శ్రీ కె.దయాకర్ రెడ్డి (అమరచింత) : గౌరవనీయులైన ఆరోగ్మ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అసిఫాబాద్ నియోజకి వర్గం, అసిఫాబాద్ ప్రధాన కార్యస్థానంలో ఉన్న కమ్యూనిటీ ఆసుపత్రి భవనం చాలా
పాతదిగా ఉండి, ఏ సమయంలో నైనా పడిపోయేట్లు ఉన్న విషయం నిజమేనా?
ఆ) క్రొత్త భవనానికి నిధుల ను విడుదల చేసిన విషయం నిజమేనా?
ఇ) ఎప్పటిలోగా ఆభవన నిర్మాణ పనులను ప్రారంభిస్తారు ?
ఈ) ఆ ఆసుపత్రికి రెగ్యులరు డాక్టరు ఎవ్వరినీ నియమించని విషయం, డెప్యుటేషన్‌పై మాత్రమే ఒక డాక్టరు పనిచేస్తున్న విషయం కూడా నిజమేనా?

**డా. ఎస్. అరుణ :-**

అ ) ఆ కమ్యూనిటీ ఆసుపత్రి భవనం ఒక పాతభవనం కాని అది కూలిపోయే దశలో లేదు.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.
ఈ ) లేదండి.

శ్రీమతి పి.సుభద్ర :- అధ్యక్షా, అసిఫాబాద్ నియోజక వర్గంలో హెడ్ క్వార్టర్స్‌లో అసిఫా బాద్‌లో వున్నటువంటి హాస్పటల్ అది. చాలా పురాతనమైన భవనంలో హాస్పటల్ వుంది. అది నిజాము కాలపు భవనము. మంత్రి గారు సమాధానం చెపుతూ కూలిపోయే పరిస్థితి లేదు అన్నారు. కానీ నేను మన హెల్త్ మినిష్టరు గారిని ఒక రిక్వెస్టు చేస్తున్నాను. ఒకసారి మా నియోజక వర్గానికి వచ్చి హాస్పటల్ భవనాన్ని చూడవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఆ హాస్పటల్ ఒక వైపు నుంచి కూలి పోతున్నది దాని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. రిపేర్స్ చేయడానికి కూడా ఇంతవరకూ ఎలాంటి నిధులు మంజూరు చేయడం జరగలేదు. ఈ హాస్పటల్ ఏప్రిల్ 1999 లో వైద్య విద్యా పరిషత్తు వారికి హ్యాండోవర్ చేయడం జరిగింది ఇంతవరకు ఎలాంటి ఇన్‌ఫ్రాక్స్‌ట్రక్చరుకు నోచుకో లేదు. 30 పడకల హాస్పటల్‌ను 50 పడకల హాస్పటల్‌గా పెట్టాలని వున్నప్పటికీ ఎటువంటి ఇన్‌ఫ్రా

స్ట్రక్చర్ యివ్వలేదు. బిల్డింగ్ డెవలప్ చేయలేదు. నిధులు మంజూరు చేయలేదు. అక్కడ 6 గురు డాక్టర్స్ sanctioned strength వున్నప్పటికీ , ఒక్క లేడీ డాక్టరు ఈ మధ్యనే మెటర్నిటి లీవ్‌నుండి తిరిగి వచ్చారు. మంత్రిగారు ఆన్సర్‌లో అలాంటిదేమీ లేదన్నారు. ఇది నిజం. ఎందుకంటే ఆ ఒక్క లేడీ డాక్టర్ రెగ్యులర్‌గా డ్యూటీకి రావటంలేదు. బెల్లంపల్లి నుండి ఒక డాక్టరు 2, 3 రోజులకు డెప్యుటేషన్ మీద ఈ హాస్పటల్‌కు వచ్చి వెళుతున్నారు. ఆ హాస్పటల్ క్రింద దగ్గరదగ్గర 100, 120 గ్రామాలు ఉన్నాయి. సీరియస్ కేసు వచ్చినా, డెలివరీ ప్రాబ్లం అయినప్పుడు దాదాపు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాలకుగాని లేక కాగజ్‌నగర్‌కుగాని వెళ్లవలసిన పరిస్థితి ఉన్నది. ఈమధ్య సరైన టైమ్‌లో మెడికల్ ఎయిడ్ లేక ఒక మహిళ చనిపోయింది. ఈ హాస్పటల్ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది.

అధ్యక్షా, అక్కడ హాస్పటల్ నీట్‌గా లేదు. లెట్రిన్స్, బాత్రూంలు బ్లాక్ అయి చాలా అధ్వాన్నంగా ఉన్నది. కరెంట్ ప్రాబ్లం ఉన్నది. డ్రగ్స్ సరిపోయినన్ని అందటంలేదు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మీద్వారా ఈ హాస్పటల్ రిపెయిర్ కొరకు నిధులు మంజూరుచేయాలని అలాగే క్రొత్త హాస్పటల్ బిల్డింగ్ కొరకు ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరుచేయాలని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణ: రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు చెప్పినట్లు ఆసిఫాబాద్ కమ్యూనిటి హాస్పటల్‌ను డైరెక్ట్‌గా ఎ.పి.వి.పి. క్రింద తీసుకోవటం జరిగింది. యాక్చ్యువల్‌గా ఈ హాస్పటల్‌ను ఆంధ్రప్రదేశ్‌లో 1986లో నెలకొల్పారు. దేశంలోనే ఇది మొట్టమొదటి ఎగ్జాంపుల్. అదేవిధంగా 150 హాస్పటల్స్ మనం కన్‌స్ట్రక్షన్ కోసం తీసుకున్నాము. అవన్నీ ప్రపంచబ్యాంకు లోను క్రింద కంప్లీట్ చేయటం జరుగుతోంది. అవి కంప్లిషన్ స్టేజ్‌లో ఉన్నాయి. ఒక 52 హాస్పటల్స్‌కు ఎక్స్‌ట్రా ఎయిడ్ చేయటం జరిగింది. ఈ 52 హాస్పటల్స్‌కు క్రొత్త బిల్డింగ్ కట్టడం నిమిత్తం ఋణసౌకర్యం అడిగినప్పటికీ 10 హాస్పటల్స్‌కు మాత్రమే ప్రపంచబ్యాంకు ఆమోదం ఇచ్చింది. 42 హాస్పటల్స్‌ను వారు ఆమోదించలేదు. ముఖ్యంగా మన ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రతి హాస్పటల్‌కు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ 42 హాస్పటల్స్‌కు క్రొత్త బిల్డింగ్స్ కట్టడం కోసం మరలా వి.ఎఫ్.ఐ.డి.ని అప్రోచ్ అవ్వటం జరిగింది. ఆసిఫాబాద్‌నుండి నకిరేకల్‌వరకు 42 హాస్పటల్స్‌కు క్రొత్త బిల్డింగ్స్ కొరకు ప్రపోజల్స్ పెట్టాము.

ఉ. 10 . 10

వీటిని కూడా అతిత్వరలో ఇ ఎఫ్ ఐ గ్రాంటు వస్తే కనస్ట్రక్ట్ చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది . స్పెసిఫిక్‌గా అసిఫాబాద్‌కు సంబంధించి భవన నిర్మాణం కోసం ఖచ్చితంగా వరల్డ్‌బ్యాంకు నుండి కొంతవరకు నిధులు రిలీజ్ చేసి కొత్తభవనం కట్టేలోపల రిపేర్లు చేయడానికి ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ నుండి వరల్డ్ బ్యాంకు నుండి, వైద్య ఆరోగ్య శాఖ నుండి నిధులు రిలీజ్ చేసి తప్పకుండా సరిచేయడానికి ప్రయత్నం చేస్తాము . సిబ్బందికి సంబంధించి ఒక డాక్టరు రెగ్యులర్‌గా పనిచేస్తున్నారు . ఇంకొక డాక్టరు కంటిన్యూయస్‌గా గైరుహాజరులో ఉండడం వలన ఆయనను ఏపి వివిపి టెర్మినేట్ చేస్తే, టెర్మినేషన్ ఆర్డరు ఇచ్చిన తరువాత మళ్లీ వర్క్ చేస్తానని చెప్పినా, జాయిన్ కాలేదు . ఆ విధంగా డా . పవన్‌కుమార్‌ను పర్మినెంట్‌గా టెర్మినేట్ చేశాము . ఖాళీగా వున్న పోస్టులను ప్రమోషన్ ద్వారా అతిత్వరలో భర్తీచేయడానికి, సిబ్బందిని కంట్రాక్టు పద్ధతి ద్వారా తీసుకుంటామనీ, అసిఫాబాద్ హాస్పిటల్ పరిస్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో నిధుల దురపయోగం

స్వల్పవ్యవధి ప్ర. నెం .220-బి (2788)

శ్రీ వి. వరద రామారావు : గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ . విజయనగరం జిల్లా, సహకార కేంద్రబ్యాంకు ఒకవ్యక్తికి రు 8 లక్షల మొత్తానికి బ్యాంకు పూచీని ఇచ్చిన విషయం నిజమేనా ?

ఆ . అయితే, గ్యారంటీ ఇచ్చిన మొత్తానికి గాను రు 8 లక్షల ( ఎనిమిది లక్షలు ) మొత్తాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎక్సైజ్ శాఖకు చెల్లించిన విషయం కూడా నిజమేనా ?

ఇ . అయినట్లయితే, పైన పేర్కొన్న వ్యక్తి నుండి ఆ మొత్తాన్ని రాబట్టుకునేందుకు తీసుకున్న చర్య ఏమిటి ?

**సహకార శాఖ మంత్రి (శ్రీ చిక్కాల రామచంద్ర రావు)**

అ,ఆ, ఇ . ఫిక్స్‌డ్ డిపాజిట్లు, అదనపు సెక్యూరిటీరి గాను ఎక్సైజ్ శాఖ పేరిట 1985 వ సంవత్సరంలో 4 కేసులలో బ్యాంకు పూచీని ఇవ్వడం జరిగింది . ఆ వ్యక్తులు చెల్లించని సందర్భంలో ఫిక్సడు డిపాజిట్లను మొత్తం సర్దుబాటు చేసిన తరువాత , బ్యాంకు ఎక్సైజుశాఖకు మొత్తాన్ని చెల్లించింది . అంతేకాకుండా చట్టపరమైన చర్య ప్రారంభించి ఆవార్డులను పొందడం జరిగింది . ఈ విషయం విజయవాడలోని సహకార శాఖ ట్రిబ్యునల్ వద్ద పెండింగ్‌లో వుంది .

శ్రీ వి . వరదరామారావు : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 1985 లో ఇండివిడ్యుయల్ ఆరక్ డీలర్స్‌కు కావలసిన బ్యాంకు గ్యారంటీ ఇవ్వడం జరిగింది . పర్సన్ ఇన్‌చార్జిగా కలక్టరు ఉన్నారు . ఉన్నప్పుడు సహకార శాఖ అధికారులు బ్యాంకు సిబ్బంది కలిసి స్మశానం భూముల డాక్యుమెంట్లు తీసుకుని ఆ అవార్డు పాస్ చేయని భూములు స్మశానభూములనేది వాస్తవమా ? ఈ డబ్బు ఇచ్చి 16 సంవత్సరాలు అవుతోంది . ఇప్పటివరకు ఒక్కరూపాయి కూడా వసూలు చేయలేదు . ఆ రు . 8 లక్షలకు వడ్డీతో సహా రు 10 లక్షలు అయివుంటుంది . దానికి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ బ్యాంకులో కట్టారు . వసూలుచేయడానికి జిల్లా సహకార అధికారి డైరెక్టరుగా వున్నారు . దీనిపై ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకున్నారు ? ఆ భూములు ఆవార్డు పాస్ కాని భూములనేది వాస్తవమేనా ?

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : విజయనగరం జిల్లాలో నలుగురు వ్యక్తులు ఎన్ గోపాల రావు, భాస్కర రావు, రమణమూర్తి, సత్యనారాయణ రావులకు భూములు వున్నాయి . వీటి విలువ కూడా రు 14,45,600 లు, స్మశానభూములు కావు . వీటి విలువ మాగాణిభూమి 18 ఎకరాల 28 సెంట్లు విలువ రు 4,99,000 లు . ఖాళీస్థలం విలువ రు 1,38,000, ఇల్లు రు 8,08,000 మొత్తం రు 14,56,600 . ఇచ్చిన గ్యారంటీ రు 8,78,000 . ఇందుకు పే చేసింది రు 1,76,000 దీనికంటే సెక్యూరిటీ విలువ మూడు నాలుగు రెట్లు ఎక్కువ ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము -1)

## జీరో అవర్

SRI N. KIRAN KUMAR REDDY (Vayalpad) : I had given a privilege Motion. What happened to that Madam?

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి : ఇచ్చి కూడా ఇప్పటికి 15 రోజులయింది .

మేడమ్ స్పీకర్ : ఈ సెషన్ లోపల చెబుతాము .

శ్రీమతి ఎన్ రాజ్యలక్ష్మి (వెంకటగిరి) : అధ్యక్షా, మన రాష్ట్రంలో సంక్షేమ శాఖద్వారా ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు మున్నెన్నడూ లేనివిధంగా కళాశాలల్లో ఇబ్బందులకు గురై, కొంతమంది చదువులు మానుకునే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించందనే విషయం మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచాను . మెట్రిక్ దాటి కళాశాలల్లో చదువుకోడానికి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ కేంద్రప్రభుత్వం భరిస్తుందనేదీ, ఆ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వానికి ఇస్తుందనే విషయం అందరికీ తెలిసినదే . కేంద్రం ఇచ్చే నిధులు విద్యార్థులకు కళాశాలల ద్వారా అందకుండా నెలల తరబడి, కొన్ని ప్రాంతాల్లో సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఉండే పరిస్థితి ఎందువలన ఏర్పడింది . దానికి కారణం ఎవరు ? పేద పిల్లల చదువు గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా లేదా ? వారి ఎకడమిక్ యియర్ వేస్ట్ అవుతోంది . ఈ పరిస్థితి వెంటనే చక్కదిద్దడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా అనే విషయాన్ని ఈ సభకు తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ ఎన్ నరసింహా రావు : గౌరవ సభ్యురాలు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది . తగినచర్యలు తీసుకుంటాము .

شری پریم سنگھ راتھوڑ- ادھیکش مہادیومیرے ودھان سبھاشیتر میں دھول پیٹ ایک ایسا پرانت ہے جہاں پر لودھے شترے جاتی کے لوگ رہتے ہیں- ادھیکش جی پچھلے ستر میں نے آپ کے دورا پرارتھنا کی تھی کہ ان کو بیکورڈ کلاس (B.C.) کے اندر، پچھلی جاتی کے اندر شامل کیا جائے- ادھیکش مہادیو گورنمنٹ آف انڈیا نے اس کے پرتی کلیر بنس دے دیا ہے اور پوروا مکھیا منتری ادرنیی این.ٹی. آر.جی نے بھی سہمتی پردان کی تھی- یہاں تک کہ ابھی کے مکھیا منتری ادرنیی چندرا بابو نائیڈو جی بھی اسکو کرنے کے لئے خوش ہیں، اور جسٹس پٹو سوامی جی نے بھی پہلے نمبر پر اس کا Recommendation کیا ہے- ادھیکشا میں چاہتا ہوں کے اس کے اوپر جلد سے جلد غور کیا جائے- یہاں تک کے ادھیکشا یہ جاتی بہادر جاتی ہے، سوتنترا سنگرام میں انہوں نے بڑھ چڑھ کر حصہ لیا- کئی ویر سینانی وہاں پر رہتے ہیں- آج ان کی پرستھتی کافی دیانی ہے- یہاں تک کے Seasonal کاروبار کرتے ہے - پتنگ بنانے کا، چھوٹے چھوٹے مورتیاں بنانے کا، گنیش کی مورتیاں بنانے کا کام کررہے اوراپنا گزارا کررہے ہیں- اور جب Season نہیں ہوتا تو ادھیکشا معمولی پیٹ بھرنے کے لئے دارو کا دھندا بھی کرتے ہیں- میں آپ کے دوراپرارتھنا کرتا ہوں کہ ایسی جاتی کی رکشھا کر کہ انکو پچھڑی جاتی ورگ میں ترنت سے ترنت لیا جائے- یہاں تک کہ وہ اتنا Co-operate کررہے ہیں کہ وہاں روڈ وائینڈنگ میں انہوں نے اپنی طرف سے Co-operationدیا ہے - تھوڑا سا کام بچا ہوا ہے- گھوڑے کی قبر سے جمعرات بازار کی روڈ وائینڈنگ اور نیا پل سے جمعرات بازار ہوتا - پرانے پل کی اگر ہو جائے تو وہاں وہ جاتی کے پرتی ہو تو جائے تو بہت بہت آپ کا ابھار پرکٹ میں بھی کرتا ہوں سبھی کریں گے -

శ్రీ ఎన్ నరసింహా రావు ః గౌరవసభ్యులు తెలియజేసిన విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది . చర్యలు తీసుకునేదానికి ప్రయత్నం చేస్తాము .

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, on 28-8-1998 the Anti Corruption Bureau had arrested one Sub Inspector viz., Mr. Valluru Srirama Murthy who was working at Ongole Police Station. He was caught red-handed by ACB while accepting bribe of Rs.10,000/- on the complaint given by one Mr. Veeraiah. The ACB in his report observed that this SI was indulging in un-authorised activities such as threatening and implicating the innocent people in false cases and demanding money. After investigation this SI Murthy was arrested and placed under suspension by the Government. A GO bearing No. 333 dt. 23-10-99 was also issued giving permission for prosecution of the said SI under Prevention of Corruption Act.

However, to my utter surprise, a GO was issued on 13-2-2001 by the Home Department withdrawing the case against the said SI. I wish to bring this to the notice of this august House. When the SI had been caught red-handed accepting bribe of Rs.10,000/- and when the Government had given permission to prosecute him under PC Act how the Government could withdraw the case against him? Moreover, he was posted again at the same place. What sort of confidence the Government is reposing in the complainant? What sort of confidence the Government will repose in the ACB. Why

there is a need for special court? Let the Government scrap Special Court. Let the Government scrap ACB and all the Government employees to accept bribe. Let the Home Minister give reply.
ఉ.10.20

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్ గారూ, ఇది జీరో అవర్. టు ది బెస్టాఫ్ మై నాలెడ్జ్, నేనైతే చూడలేదు. ఇంతవరకూ వున్న పరిస్థితి ఏమిటంటే, యాంటీ కరప్షన్ కేసులను విత్‌డ్రా చేసే ప్రసక్తే లేదు. I will go through it. ఒకసారి చూసి దానిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. I have never withdrawn even a single case. I will verify. If it is a fact, I will take action.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః అధ్యక్షా, 23-3-01 రాత్రి సమయంలో నక్రేకల్లు నియోజక వర్గంలోని కట్టమూరు, నార్కెట్‌పల్లి,చిట్యాల మండలాలలో వడగండ్ల వాన కురిసి విపరీతమైన పంట నష్టం జరిగింది. చేతికందవలసిన పంట నేలపాలైంది. అసలే కరువు. ఒక ఎకరం, అర ఎకరం పొలాలలో సేద్యం చేసుకునే వారికి కూడా ఈ వడగండ్ల వాన కురిసి పంట నష్టం జరగడంవల్ల రైతాంగానికి కోలుకోలేని నష్టం జరిగింది. జిల్లా యంత్రాంగం స్పందించవలసిన పద్ధతిలో స్పందించలేదు. వారు తగు విధంగా స్పందించేందుకు ప్రభుత్వం తగు విధంగా ఆదేశాలను ఇవ్వకపోయినట్లయితే, రైతాంగం ఏ విధంగానూ కోలుకోలేని పరిస్థితి వుంటుంది, వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది.

తాము పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతాంగం ఆందోళనలకు గురవుతున్నారు. అందుచేత వారికి పంటల భీమా పథకాన్ని వర్తింపజేయడం కోసం ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకోవాలి. ప్రభుత్వం ఇవ్వవలసిన రాయితీలు కాని, ఎక్స్‌గ్రేషియా కాని వెంటనే చెల్లించాలి. పంట నష్టం జరిగిన ప్రాంతాలలో జిల్లా అధికారులెవరూ తిరగకపోవడంవల్ల రైతాంగం ఎంతో ఆందోళనగా వున్నారు. ప్రభుత్వం దీనిని తీవ్రమైన సమస్యగా తీసుకోవలసిన అవసరం వుంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు ః గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలించి తగు చర్య తీసుకుంటాము.

శ్రీమతి పి.జె.అమృత కుమారి (పాలకొండ) ః అధ్యక్షా, నేను ప్రస్థావించబోయే సమస్య ఆర్ అండ్ బి శాఖామంత్రిగారికి సంబంధించింది. నా నియోజక వర్గమైన పాలకొండలో, మెయిన్ రోడ్డు మీద, ఊరికి ఎంట్రెన్స్‌లో, 100 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారి కాలంలో నిర్మించిన బ్రిడ్జ్ వుంది. ఇప్పుడు అది బాగా పాడైపోయి, పూర్తిగా శిధిలావస్థలో వుంది. ఆ బ్రిడ్జి మీదుగానే పాలకొండ--పార్వతీపురం, పాలకొండ--విశాఖపట్నం వెహిక్యులర్ ట్రాఫిక్ రాకపోకలు జరుగుతూ వుంటాయి. నేను గత అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని ప్రస్థావించడం జరిగింది. ప్రభుత్వం రు.80.00 లక్షలు గతంలో ఆ బ్రిడ్జికి మంజూరు చేయడం జరిగింది. కాని ఆ నిధులను ఇంతవరకూ రిలీజ్ చేయలేదు. ప్రభుత్వం వెంటనే ఆ నిధులను రిలీజ్ చేసి ఆ బ్రిడ్జ్ నిర్మాణానికి పూనుకోవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి ః గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి పంపించడం జరుగుతుంది.

శ్రీమతి పి.సాయి కల్పన (గిద్దలూరు) ః మేడమ్, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను అడగవలసిన ప్రశ్న డ్వాక్రా మహిళలకు సంబంధించింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహం వల్ల డ్వాక్రా మహిళలు సామాజికంగా ఒక గుర్తింపును పొంది, ఆర్థికంగా అభివృద్ధిని చెందారు. నా నియోజకవర్గమైన గిద్దలూరు

ప్రకాశం జిల్లా కేంద్రానికి దూరంగా వున్నప్పటికీ, అక్కడ 646 డ్వాక్రా మహిళా గ్రూపులున్నాయి. 594 పొదుపు గ్రూపులున్నాయి. వారిలో 100 గ్రూపులకు పైగా రివాల్వింగ్ ఫండ్ రాలేదని అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వారికి ఆ రివాల్వింగ్ ఫండ్‌ను ఇప్పించినట్లయితే, వారిని చూసి మిగతా మహిళలు కూడా స్పందించి, ఉత్సాహాన్ని చూపిస్తారని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. వారు తమ ఉత్పత్తులను డ్వాక్రా బజార్ల ద్వారా విక్రయించుకునేందుకు వీలుగా బాంకుల ద్వారా రుణాలను మంజూరు చేయించగలిగినట్లయితే, వారిని ప్రోత్సహించిన వారమవుతామని మంత్రిగారికి మీద్వారా విన్నవించుకుంటున్నాను.

మొన్న మీరు కూడా 'బోధన అభ్యాస' అనే తెలుగు సాఫ్ట్‌వేర్‌ను అక్కడ ప్రారంభించినపుడు డ్వాక్రా మహిళలను ఎంతో ప్రోత్సహిస్తూ మాట్లాడారు. తెలుగు పంచాంగం ప్రకారం ఈ సంవత్సరం మహిళలకు ఎంతో ప్రోత్సాహకరంగా వుంటుందని తెలుస్తోంది. అందుకని మా నియోజక వర్గంలోని డ్వాక్రా మహిళలకు ఈ సంవత్సరం ఎంతో మంచి అవకాశాలుంటాయని నేను ఆశిస్తున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే తగు చర్యలు తీసుకుంటాము.

డా. డి.శివరామ్ (కందుకూరు) : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం మీద అగ్రికల్చర్ మినిస్టర్ గారూ, ముఖ్యమంత్రిగారూ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అధ్యక్షా, 9 జిల్లాలలో పొగాకు రైతులందరూ ముందుకు వచ్చి, ప్రభుత్వ అనుమతితో ఈ సంవత్సరం పొగాకు క్రాప్ హాలిడేను పొందడం జరిగింది. రమారమి 98% పొగాకు రైతులలందరూ ఓటింగ్‌లో పాల్గొని, క్రాప్ హాలిడే కావాలని కోరుకున్నారు. దానికి స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ యాక్సెప్టెన్స్ తెలియజేస్తూ, ఎవరైనా ఆ అనుమతిని అతిక్రమిస్తే, వారిమీద యాక్షన్ తీసుకుంటామని చెప్పడం జరిగింది.

అయితే ఇటీవల మేము పేపర్లలో చూస్తున్నాము. ఒకటిన్నర శాతం మంది అనధికారికంగా వేసుకున్న పొగాకు పంటను టొబాకో బోర్డు కొనడానికి చర్యలు తీసుకుంటుందని మేము పేపర్లలో చూసాము. ఆ వార్త రైతులందరికీ ఆందోళన కలిగిస్తున్నది. చట్టానికి అనుగుణంగా నడుచుకుంటున్న రైతులందరూ కూడా ఈవాళ ఆందోళన చెందుతున్నారు. ఆ విషయంపై రేపో, మాపో, సెంట్రల్ మినిస్టర్‌గారు గుంటూరు వచ్చి యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు. దీని మీద కాని సరియైన యాక్షన్ తీసుకోకపోతే, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వచ్చే అవకాశం వుంది. ఒకటిన్నర శాతం మంది చట్టాన్ని అతిక్రమించి పొగాకు పంట వేసుకుంటే, దానిని పొగాకు బోర్డు కొంటే, చట్టానికి అనుకూలంగా, క్రాప్ హాలిడేలో వున్న 98 శాతం మంది రైతులకు అన్యాయం జరుగుతుంది.

మా దగ్గర 11 మంది శాసన సభ్యులున్నారు. అక్కడ 9 జిల్లాలలో కూడా లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వచ్చే అవకాశం వుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి, టొబాకో బోర్డు, అనధికారికంగా పొగాకును పండించిన వారి పంటను కొనుగోలు చేయకుండా తగు ఉత్తర్వులను ఇవ్వాలి. లేనట్లయితే ఈ ప్రభుత్వం యొక్క ఉత్తర్వులను రైతులెవరూ కూడా ఫాలో కారు.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనను, ఆవేదనను, అర్థం చేసుకున్నాను. తప్పనిసరిగా ఇది ఆందోళన కలిగించే అంశం, ఇంపార్టెంట్ ఇష్యూ. దానిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# అర్జీల సమర్పణ

శ్రీ సత్యనారాయణ గౌడ్ (చొప్పదండి) : నా నియోజక వర్గంలోని చొప్పదండి, రామడుగు, గంగాధర, కరీంనగర్ మండలాలలోని రైతులు, తమ పంటలు వడగండ్ల వానకు గురికావడంవల్ల చాలా నష్టపోయారు. వారు ఇచ్చిన పిటిషన్‌ను తమరి ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను. నష్టపరిహారం ఇప్పించి, రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, హైదరాబాదు మహానగరంలోని 75,000 మంది జీవనానికి సంబంధించింది. ఆటో కార్మికుల సంఖ్యను తగ్గించాలని .........

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

ఉ. 10 . 30

శ్రీ టి వెంకట రమణా రెడ్డి (మెట్‌పల్లి): మేడమ్, మెట్లచిట్టాపూర్ గ్రామంలో పట్టాలు వున్నా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారి హెరాస్‌మెంట్ జరుగుతోంది . వెంటనే ఆదుకోవాలని కోరుతున్నాను .

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) : మేడమ్, కృష్ణపట్నం ఓడరేవు, థర్మల్ పవర్ స్టేషన్ వద్ద నాలుగులైన్ల ట్రాక్ రోడ్డు వేస్తున్నారు . హరనాథపురం వద్ద 30 అడుగుల వంతెన ఉంది . దానిని వెడల్పు చేయాలని కోరుతూ ఈ పిటీషన్ ఇస్తున్నాను .

( పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు )

డా . ఎం . వి మైసూరా రెడ్డి : మేడమ్ గ్రూప్ 1 సర్వీసెస్‌కు సంబంధించి 256 మందికి ఇంటర్వ్యూలు జరిగాయి . వెంటనే ఆ పోస్టులు భర్తీ చేయవలసిందిగా రిప్రజెంటేషన్ ఇస్తున్నాను .

( పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు )

శ్రీ వి వరద రామారావు : మేడమ్, రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ అండ్ కాండక్టాఫ్ బిజినెస్‌కు సంబంధించి 144 రూల్ ప్రకారం అప్పారావు అనే వ్యక్తికి ఇచ్చిన బొబ్బిలి సర్కిల్‌లోని పార్వతీపురం వర్క్స్‌లో రు 1 కోటి 50 లక్షలు దుర్వినియోగం జరిగింది . దానిపై ఎంక్వయిరీ చేయించవలసిందిగా పిటీషన్ ఇస్తున్నాను .

( పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు )

శ్రీ బి గోవర్ధన్ : మేడమ్, నిజామాబాద్ సోషల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ సిబ్బందికి గత సంవత్సరం నుండి జీతాలు లేవు . ఇప్పించవలసిందిగా కోరుతున్నాను .

( పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, హైకోర్టు ఆర్డరు ఇంప్లిమెంట్ చేయాలనీ, డెప్యూటీ తహసీల్దారులకు నిర్దిష్టంగా ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాను .

( పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు )

శ్రీ డి నాగేందర్ : మేడమ్ స్పీకర్, ఈ పిటీషన్ వీకర్ సెక్షన్స్ కాలనీకి సంబంధించింది . దీనిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను . మన సభ్యులకు, మీకు రాష్ట్రప్రజలకు, పాత్రికేయులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను .

( పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు )

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : మేడమ్, చాలా ముఖ్యమైన విషయం . ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది గానీ క్యాబినెట్ మంత్రులు ఎవరు స్పందిస్తారో నాకు తెలియదు . మన రాష్ట్రహైకోర్టు రాష్ట్రంలోని వెనుకబడిన కులాల సంఖ్య, జనాభాపై సర్వే చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది . నాకు ఒక విషయం అర్థం కావడంలేదు . నిన్న మొన్న రెండు రోజులు నా కానిస్టిట్యుయెన్సీలో ఉన్నాను . చాలా కంప్లయింట్లు వచ్చాయి . ఇది వాస్తవం . నా నియోజకవర్గంలో ఉదాహరణకు చెబుతాను . ఉగ్రేపల్లి గ్రామంలో మొత్తం బిసి కులానకి చెందినవారే ఉన్నారు . కాని అధికారులు దురదృష్ట వశాత్తు కేవలం నలుగురిని బిసిలుగాను, మిగిలిన అందరినీ ఒసిలు ఇంకొకటిగా రాయడం జరిగింది . ఇదేవిధంగా మిగిలిన చాలాచోట్ల అవకతవకలు జరుగుతున్నాయని మీదృష్టికి తెస్తున్నాను . విఏవోలు, స్థానిక నాయకులు కూడా ఒక మ్యాచ్ ఫిక్సింగ్‌గా ఫలానావారిని సర్పంచ్‌గా చేయాలనో, ఎంపిటిసిగా చేయాలనో ప్రయత్నానికి అనుగుణంగా సంఖ్యను తారుమారు చేసే పరిస్థితి ఉంది . కొన్ని చోట్ల ఓసిల ను బిసిలుగా రాసిన పరిస్థితి ఉంది . ఈ సర్వేను కూడా మల్టీ పర్పస్ కార్డులు ఆధారంగా రాసే పరిస్థితి ఉంది . మల్టీపర్పస్ కార్డులను మనం సైంటిఫిక్‌గా చేయలేదు . అధికారులు ఇంటింటికీ వెళ్లి వారు ఏ కులం వంటి వివరాలను తెలుసుకోవలసి ఉండగా, ఆ విధంగా జరగడంలేదు . ఒక ఫార్స్ నడుస్తున్నది . చాలా అన్యాయంగా ఉంది . హైకోర్టు ఇచ్చిన ఆదేశాల స్పిరిట్‌ను మార్చివేయడం జరుగుతోంది . దీనిని అర్థం చేసుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాను . సరిగా జరగడంలేదు . ఇప్పుడు న్యాయం జరిగితే, భవిష్యత్తులో కూడా న్యాయం జరుగుతుంది . కొందరు రాజకీయ లబ్ధి పొందడానికి దీనిని డైవర్ట్ చేసుకుంటుంటే, అధికారులు చిత్తశుద్ధి లేకుండా చేస్తుంటే, కొంతమంది మోటివ్ యాట్రిబ్యూట్ చేస్తుంటే సర్వేచేసి ఉపయోగం ఏమిటి ? బిసి జనాభా తెలుసుకునేందుకు గాను కోట్లు ఖర్చు చేస్తున్నారు . దీనిపై కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప ఆపుదల చేయలేము . ఈ విధంగా చెబుతూ పోతే చాలా వుంది . దీనిపైన ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పవలసి ఉంది . ఇంతకు ముందు ఉన్న బిసిలలో ఒకరు ఎక్కువ వద్దు, ఒకరు తక్కువ వద్దు యాక్చుయల్ సంఖ్యను ప్రస్తుతం గ్రామాలవారీగా తేల్చవలసి ఉంది . దీనిపై ఏమిచర్యలు తీసుకుంటారో చెప్పవలసిన అవసరం ఉంది .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు లేవనెత్తిన అం శం చాలా సీరియస్ అంశం . న్యాయంగా ఎంతమంది బిసిలు ఉన్నారనే విషయాన్ని సర్వే చేయవలసి ఉంది . దీనిని ఎవరయినా బ్రీచ్ చేస్తే ఆ అధికారులపై

తీవ్రమైన చర్యలు తీసుకుంటాము . గవర్నమెంట్ స్పెసిఫై చేసిన ప్రొసీజర్ ప్రకారం చేయాలని, దీనిని లోకల్‌గా గానీ , అధికారులు గానీ అతిక్రమిస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదు . దీని ప్రొసీజర్ మేము కూడా చూస్తాము. How are they adopting ? ఇందులో తగ్గించి గానీ, సంఖ్యను పెంచి గానీ it is only a census ఖచ్చితంగా ఎంతమంది ఉన్నారో ఆ విధంగానే చేయాల్సిన అవసరం ఉంది we will see that it will be looked into.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : జరుగుతోందని చెబితే మంత్రిగారు సులభంగా చెబితే ఎట్లా ? నేను హోంమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను . చాలా సీరియస్ ఇష్యూ . ఇంత సామాన్యంగా చెబితే ఎట్లా నండీ ? సెన్సెస్ జరుగుతుంటే ప్రతిఇంటికీ వెళతారు . సెన్సెస్‌లో వున్న విషయాలు తీసుకుని ఇంటి యజమాని సంతకం తీసుకుంటారు . ఆ విధంగా చేయడంలేదు . ప్రతి ఇంటికి వెళ్లాలి . ఏది వాస్తవం, ఎంతమంది ఉన్నారు ఏ కులం అనేది తెలుసుకుని సంతకం తీసుకోవాలి . వివోలు మల్టీ పర్పస్ కార్డులు ఆధారంగా రాస్తున్నారు . దయచేసి దీనిపై ఆల్‌పార్టీ మీటింగ్ లేకపోతే ఫ్లోర్ లీడర్లను ఈరోజు పిలిపించండి . సెన్సెస్ అధికారులను పిలిపిస్తే ఎటువంటి ల్యాప్సెస్ వున్నాయో మీకు తెలుస్తుంది . ఒకసారి చేసిన తరువాత మళ్లీ మళ్లీ సర్వే చేయడం సాధ్యం కాదు . కోట్ల రూపాయలకు సంబంధించింది . దీనికి ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టండి, లేకపోతే ఫ్లోర్ లీడర్లను పిలవండి . అక్కడ అవకతవకలు జరుగుతున్నాయి, బిసిలకు అన్యాయం జరుగుతోంది . చేయకపోయినా నష్టం లేదు గానీ చేసి నష్టం చేస్తున్నారు .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : ఇది సీరియస్ ఇష్యూ సభ్యులు లేవనెత్తారు . We are also more concerned about it. I am also totally not aware of the facts, ఎట్లా జరుగుతోందో చూస్తాము . చూచిన తరువాత అవసరం అయితే ఫ్లోర్‌లీడర్లను పిలవడానికి ఎటువంటి అభ్యంతరం లేదు . First of all we will satisfy as to how it is going on. ఎట్లా జరుగుతోంది ., it is a clear cut High Court Judgment హైకోర్టు ఆదేశం ప్రకారం ఎంతమంది బిసిలు వున్నారనేది లెక్కలు సేకరించాలి . దీనిపైన అవకతవకలు జరగడానికి వీలులేదు . ప్రొసీజర్ చేస్తున్నారంటే, డెలిబరేట్‌గా కావాలని చేస్తే ఖచ్చితంగా వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది . వదిలిపెట్టే ప్రసక్తి లేదు . ప్రొసీజర్ ఏదయితే ఎడాప్ట్ చేస్తున్నారో అది కరక్టుగా ఉందా లేదా అనేది ఒకసారి చూస్తామని తెలియజేస్తున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెందల) : అధ్యక్షా, గవర్నమెంటాఫ్ ఇండియా సెన్సెస్ కార్యక్రమం జరుగుతున్నది . దాని ప్రకారం ప్రతి ఇంటికి వెళ్లి ఆ క్రైటీరియా ప్రకారం ఆ వివరాలు సేకరించవలసి ఉంటుంది . ఇంటి యజమాని సంతకంతో రికార్డు నమోదు అవుతుంది . ఆ ప్రకారంగా ఇంటికి వెళ్లి బిసి అవునా కాదా అయితే ఏ గ్రూపుకు చెందినవారు, పర్టిక్యులర్ క్యాస్ట్ రికార్డు చేసుకోవాలి . నేను కోరేది ఏమిటంటే, ఫ్లోర్‌లీడర్స్ మీటింగ్‌కు గానీ, ఆల్‌పార్టీ మీటింగ్‌కు గానీ పిలవండి . ఏ విధమైన క్రైటీరియా ఎడాప్ట్ చేస్తున్నారో చెప్పండి . లోటుపాట్లు ఉంటే సర్దుకుందాము . ఇది ప్రతిసంవత్సరం జరిగేది కాదు, ప్రతి పది సంవత్సరాలకు జరిగేది కూడా కాదు .

ఉ.10.40

ఒకసారి రిపోర్టు వస్తే అది పర్మనెంట్ రిపోర్టు అవుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను లోటుపాట్లు జరుగకూడదు. Govt. should have come forwarded in a transparent way, in the interest of the State as a whole.

SRI P.ASHOKGAJAPATHI RAJU: The Government is interested in this matter. The Census Department of Government of India should it take it in their survey. But, there are some court judgments which we have to follow. There are certain procedures involved in it. The Minister concerned has already assured that he will look into it. Any violation of the procedure, will be attended

to. Whatever is possible in accordance with the High Court judgment, we will definitely interact with you and we will take your valuable suggestions in this regard.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, సెన్సస్ విషయమై గత ఫిబ్రవరి 11 నుండి 25వ తేదీ వరకు ప్రొఫార్మా ప్రకారముగా, సిగ్నేచర్స్ అన్నీ తీసుకొన్నాము. సర్వే నిర్వహించిన సమయంలో కొంత మంది అపార్టుమెంట్స్‌లో ఉండే 40,50 కుటుంబాలకు ఒకటో రెండో కుటుంబాలను లెఖ్ఖలో తీసుకొన్నారు. మిగతావి వ్రాసుకోకుండా ఎగ్గొట్టారు. వీరి పైన ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. హై కోర్టు ఆర్డరు ప్రకారముగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాలంటే బి.సి. ల రిజర్వేషన్ తీసుకొని చేయాల్సి ఉంది. కాబట్టి క్రొత్తగా ప్రొఫార్మా తీసుకోవాల్సి వచ్చినప్పుడు ఆల్ పార్టీల వారిని కానీ, ఫ్లోర్ లీడర్స్‌ని గాని పిలిచి వారి సజషన్స్ తీసుకోని ఒక మంచి ప్రొఫార్మా తయారు చేయడం లేదు. ప్రొఫార్మాలో ప్రొబ్లమ్స్ రాకూడదని మా అభిప్రాయము.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Everybody is concerned about this issue. It is not that we are concerned less and they are concerned more. The High Court has given directions and we are working at it. As I have already stated the Government will definitely look into the matter.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, గవర్నమెంట్‌కి, హై కోర్టు రూలింగ్‌కి, జడ్జిమెంట్ వ్యతిరేకముగా మేము చెప్పడం లేదు. మనము తీసుకొన్న ప్రొసీజరేదైతే ఉందో, దాని వలన కరక్ట్ స్టాటిస్టిక్స్ రావాలన్నదే మా ఉద్దేశ్య ము. మీకు అధికార్లు ఒక లైనులో చెప్పవచ్చు. మాకున్న ఎక్స్‌పీరియన్స్ మాకుంటుంది. ఒకసారి కూర్చొని ఇప్పుడున్న ప్రొసీజరు how best we can process, ఇప్పుడున్న దాన్ని ఆపు చేసి మరో విధంగా వెళ్లండని చెప్పడం లేదు. మీరు వెళుతున్న ప్రొసెస్‌లో కొన్ని ల్యాకునాలు ఉన్నాయి. మా సజషన్స్ తీసుకోండి. దాని గురించి ఇబ్బంది లేదుకదండి.

SRI ASADUDDIN OWAISI: What the Hon'ble Leader of the Opposition has stated, I fully agree with him. High Court decision is a different one. We are talking about it. If the mistakes are not rectified, what about the representation of the backward classes in the elections. Because once census process is finished, it will become benchmark for all the elections in the state. Same is the case, when it comes to the minorities. According to the suggestion of the Leader of the Opposition, you please call for a meeting of all the Floor Leaders and take their suggestions.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, నిర్ధేశించిన, రిజర్వు చేయబడిన గ్రామ పంచాయితీల్లో పర్టిక్యులర్ క్యాటగిరీలు లేవని చెప్పడం వల్లే హై కోర్టులో రిట్ స్టాండ్ అయ్యిందని హోం మంత్రి గార్కి తెలుసు. స్పెసిఫిక్‌గా ఒక అంశాన్ని రఘువీరారెడ్డి గారు చెప్పారు. దాని గురించి హై కోర్టు డైరెక్షన్ గానీ, మరొకటి కానీ అడ్డంకి కాదు. బి.సి. జనాభా లెఖ్ఖించే విషయంలో సరైన పద్ధతులు అవలంబించడం లేదు. అఖిల పక్షం కానీ, ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో కానీ సమావేశము పెట్టండి. ఇబ్బంది లేదు. మైనారిటీలకు సంబంధించి సెన్సస్ ఎట్లాగూ ఉంటుంది, కాబట్టి ఆలోచించడంలో తప్పులేదు కదా.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మేము ఏది ప్రస్తావించినప్పటికీ అది ప్రభుత్వానికి వ్యతిరేకమనే భావనను వారు పెట్టుకోవడం మంచిది కాదు. మంత్రి గారిచ్చిన సమాధానాన్ని చూస్తే అట్లా ఉంది. we are not attributing anything to the Government. We are more concerned about it. అది చెపుతున్నాము. వాటిని ఇప్పుడు రెక్టిఫై చేయలేకపోతే భవిష్యత్తులో చేయలేము. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాము. కాబట్టి దీనికి సంబంధించిన ఆఫీసర్లను పిలవండి, ఇప్పుడు దీనిని రెక్టిఫై చేయండి. ఇప్పుడు రెక్టిఫై చేయకపోతే ఎప్పుడు చేస్తారని అడుగుతున్నాను.

SRI P.ASHOKGAJAPATHI RAJU: We have no objection to interact with anybody. We will definitely interact with everyone concerned. The overall objective of the Government is to address the problems of the backward class people in the state. We will act at it.

DR. M.V.MYSOORA REDDY: You fix some time.

SRI P. ASHOKGAJAPATHI RAJU: I don't think it is right. When I say interaction, it is an interaction. But, fixing time is ★★*.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ★★ అంటున్నారు.

MADAM SPEAKER: I am expunging his remarks from the records.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, గవర్నమెంట్ ఇంటెన్షన్ క్లియర్‌గా చెప్పడం జరిగింది. జనాభా ఎంత ఉందన్నది ప్రధానమైన సమస్య. అక్కడక్కడ కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయని గౌరవ సభ్యులు చెప్పారు. వారి సజెషన్స్ ఇస్తాము. ఒక సమావేశము ఏర్పాటు చేసి పిలవమన్నారు. శాసన సభ సమావేశాలు ముగిసిన మరుసటిరోజున కానీ, లేక మరో రోజు కానీ as early as possible, immediate గా meeting పెడతాము. మీరు సూచనలు ఇవ్వండి we also participate in the meeting. Either tomorrow or day after tomorrow, let us have a meeting on this issue. అంటే నేడు, రేపు సభ ఉదయం, సాయంత్రం సమావేశమవుతుంది, కాబట్టి కష్టమౌతుంది. అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన వెంటనే మరుసటిరోజు ఈ అంశంపై సమావేశం పెట్టుకొందాము. It is a very serious issue. పొరపాట్లు ఉంటే రెక్టిఫై చేద్దాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అంత వరకు సర్వేని ఆపుచేస్తారా ?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- రెండు, మూడు రోజులేగా ఉంది. సమావేశాలు అయిన వెంటనే తీసుకొందాము.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, కనీసం వారం రోజుల ముందైనా ఎ.జి రిపోర్టు సభలో పెట్టాలి. ఇంత వరకు పెట్టలేదు. శాసనసభ సమావేశాలు ముగిసిన తరువాత పెడితే లాభమేముంటుంది. మేము గత సంవత్సరం కూడా చెప్పాం. ఎ.జి. రిపోర్టు ఇంతవరకు పెట్టలేదు. కనీసం వారం రోజుల ముందైనా పెట్టాలి.

SRI Y. RAMAKRISHNUDU: It is under process. Once the process is completed, we will place it before the House.

SRI ASADUDDIN OWAISI: Let the facts come out.

SRI Y. RAMAKRISHNUDU: It is a constitutional obligation. I don't quite understand as to why the Hon'ble Members are demanding for it. There is a need to complete the entire process and once it is completed, we will definitely place it on the Table of the House.

MADAM SPEAKER: All papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

---

* Expunged as ordered by the Chair

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of Report of the A.P.Public Service Commission for the period from 1st April, 1989 to 31st March, 1990 along with Memorandum, in compliance with Article 323(2) of the Constitution of India.

2. A copy in each of the following Notifications with which certain amendments issued to the Rules made under A.P.Excise Act, 1968, as required under Section 72(4) of the said Act:

| Sl.No. | G.O.Ms.No. & Date |
|---|---|
| 1. | G.O.Ms.No.97, Rev.(Ex.III) Dept., dt. 3-2-1999. |
| 2. | G.O.Ms.No.98, Rev.(Ex.III) Dept., dt.3-2-1999. |
| 3. | G.O.Ms.No.206, Rev.(Ex.III) Dept., dt.15-3-1999. |
| 4. | G.O.Ms.No.351, Rev.(Ex.III) Dept., dt.22-4-1999. |
| 5. | G.O.Ms.No.352, Rev.(Ex.III) Dept., dt.22-4-1999. |
| 6. | G.O.Ms.No.367, Rev.(Ex.III) Dept., dt.30-4-1999. |
| 7. | G.O.Ms.No.368, Rev.(Ex.III) Dept., dt.30-4-1999. |
| 8. | G.O.Ms.No.609, Rev.(Ex.III) Dept., dt.15-8-1999. |
| 9. | G.O.Ms.No.543, Rev.(Ex.III) Dept., dt.2-8-2000. |
| 10. | G.O.Ms.No.544, Rev.(Ex.III) Dept., dt.2-8-2000. |
| 11. | G.O.Ms.No.801, Rev.(Ex.III) Dept., dt.13-11-2000. |

3. A copy in each of the following Notifications with which certain amendments issued to A.P.Minor Mineral Concession Rules, 1966 and rules issued in relation to Section 23(c) of A.P.Mineral Dealers' Act, 1957 as required under Section 28(3) of Mines & Minerals (Development and Regulation) Act, 1957:

| Sl.No. | G.O.Ms.No. & Date |
|---|---|
| 1. | G.O.Ms.No.331, Ind.&Com.Dept., dt.21-6-2000. |
| 2. | G.O.Ms.No.466, Ind.&Com.Dept., dt.24-8-2000. |
| 3. | G.O.Ms.No.537, Ind.&Com.Dept., dt.11-1-2000. |
| 4. | G.O.Ms.No.1, Ind.&Com.Dept., dt.1-1-2001. |
| 5. | G.O.Ms.No.121, Ind.&Com.Dept., dt.24-2-2001. |

## ప్రభుత్వ బిల్లులు

### (1) 2001, ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యాపార సంస్థల డిపాజిట్‌దారుల పరిరక్షణ (సవరణ) బిల్లు

SRI Y.RAMAKRISHNUDU : Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## (2) 2001, ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను (సవరణ) బిల్లు

SMT.J.LAKSHMI PADMAVATHI : Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2001."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## 2000 – 2001 సంవత్సరమునకు వ్యయపు అనుబంధ అంచనాలు

SRI Y.RAMAKRISHNUDU : Madam Speaker, I beg to present:

" The Supplementary Estimates of Expenditure for 2000-2001."

MADAM SPEAKER: Supplementary Estimates of Expenditure for 2000-2001 presented.

## 1990 – 91 నుండి 1996 – 97 సంవత్సరములలో అధిక వ్యయానికిగాను గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI Y.RAMAKRISHNUDU, (Minister for Finance & Legislative Affairs): Madam Speaker, I beg to present:

"The Demands for Grants for Excess Expenditure for the years 1990-91, 1991-92, 1992-93, 1993-94, 1994-95,1995-96 and 1996-97."

MADAM SPEAKER: The Demands for Grants for Excess Expenditure for the years 1990-91, 1991-92, 1992-93, 1993-94, 1994-95,1995-96 and 1996-97 are presented."

## 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XXI -- వైద్యం, ఆరోగ్యం

అభ్యర్థన నెం . XXII -- ప్రాధమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం

అభ్యర్థన నెం . XXIII -- వైద్య విద్య

DR. S.ARUNA : Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.360,70,38,000/- under Demand No.XXI - Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs.851,40,26,000/- under Demand No.XXII - Primary Health and Family Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.259,96,88,000/- under Demand No.XXIII - Medical Education."

MADAM SPEAKER: Demands moved. Cut Motion Nos.650 to 707 are deemed to have been moved.

MADAM SPEKER: Now, it is a tea break for fifteen minutes.

(Then the House adjourned at 10.54 a.m. for a tea break .)

సభ తిరిగి గం.11.19 నిముషములకు సమావేశమైనది.
( డా. ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
రాష్ట్రంలో చేనేత కార్మికులకు సంబందించిన సమస్యల గురించి

శ్రీ ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట) :అధ్యక్షా, ఇది చేనేత కార్మికులకు , సంస్థలకు సంబంధించినటువంటి 304. గతంలో కూడా ఈ సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం 11 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టుగాను చెప్పి ఇప్పుడు 15 కోట్ల

రూపాయలు విడుదల చేసినట్టు గాను చెప్పి ఆ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేశామని చెప్పారు. ఇంతవరకు ఎక్కడ కూడా ఆ డబ్బు విడుదల కాలేదు.

ఉ.11.20

ఇది మంత్రులవల్ల అయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుంటుంది. చాలా తీవ్రమైన సమస్య ఇది. చనిపోయేవారి సంఖ్య వదులు దాటిపోయింది. గతంలో తీసుకున్న నిర్ణయాలు అమలుకాలేదు. చాలా ముఖ్యమైన సమస్య ఇది. కనీసం ఇది ఈ రోజైనా పరిష్కరించబడాలి. ముఖ్యమంత్రిగారు సభలో ఉండి స్పందించినట్లయితే సమస్యకు పరిష్కారం దొరకవచ్చును.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: అగ్రికల్చర్ తరువాత రాష్ట్రంలో చేనేత పరిశ్రమ చాలా పెద్దది. కనుక దీనిపై చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఉంటే సభలో ఉంటే బాగుంటుంది. చాలామంది ఆకలి చావులు చస్తున్నారు.

శ్రీ పి. అశోకగజపతిరాజు (మునుగోడ్) : ఇది వాయిదా పడుతూ, వాయిదా పడుతూ నేడు చర్చకు వచ్చింది. కనుక నేడైనా దీనిపై చర్చ ప్రారంభిస్తే బాగుంటుంది. సమస్యలు లేవని ఎవరూ అనటంలేదు. ఈ సమస్యలు పట్టించుకోలేదని మనం ఒకప్పుడు అనుకున్నాం. దయచేసి అవన్నీ వదిలిపెట్టి చర్చ ప్రారంభించండి. Whole Ministry is collectively responsible to the people of the State through this House.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇంతకుముందు చెప్పిన మాట లు అమలుకాలేదు. గతంలో ఎనౌన్స్ చేసిన రూ.11 కోట్లు ఇప్పటివరకు రిలీజ్ కాలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మేము ఈ సమస్యను వాయిదా వేయమని కోరుతున్నట్లు మంత్రిగారి వైఖరి ఉన్నది. ఈ సమస్య ఎజెండాలో వచ్చినప్పటికీ అనేక కారణాలవల్ల గడచిన కొన్ని రోజులుగా వాయిదాపడుతూ వచ్చింది. కనీసం ఇప్పటికైనా వచ్చింది. రాష్ట్రంలో వ్యవసాయదారుల తరువాత అధిక సంఖ్యను కలిగిన చేనేత కార్మికుల ఈరోజు ఆత్మహత్యలు చేసకుంటున్నారు. ఆప్కో, ఇవ్వవలసిన బకాయిలు గడచిన 22 సంవత్సరాలుగా ఇవ్వకుండా ఉన్నది. దానివల్ల ఈ ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్నాయి. సంబంధిత మంత్రిగారికి, మిగిలిన మంత్రివర్యులకు కలెక్టివ్ రెస్పాన్సిబులిటి ఉన్నది, కాదని అనటంలేదు. సమస్య చాలా గంభీరమైనది. సమస్య తీవ్రతను గుర్తించి ముఖ్యమంత్రిగారిని సభకు రమ్మని మెస్సేజ్ పంపించండి. ఆయనగారు వస్తే బాగుంటుంది. ఈ లోపు చర్చ మొదలుపెడతాము. ముఖ్యమంత్రిగారికి ఒక మెస్సేజ్ పంపించండి. వారు సభకు వచ్చి దీనిపై ప్రాపర్‌గా రెస్పాండ్ అయితే బాగుంటుంది. ఃజ్ఝ్బట్ఛ ఛ్ఠొ' జౌ జౌట ఇట్ఛ్టట్జీబ్ఛ్ఛ్ ఛజూజూ. సమస్యలు తీరాలి, సమస్యలు పరిష్కరించబడాలనేదే మా ఉద్దేశ్యం. గతంలో రూ.11 కోట్లు రిలీజ్‌చేస్తామని చెప్పారు, ఈ రోజువరకు రిలీజ్ కాలేదు. ఈ లోపల చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. With all sincerity at our command, we are requesting to please ensure the presence of the Chief Minister and come with plausible solution. ఆ రకమైన సొల్యూషన్‌కు రావాలని మనవిచేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHIRAJU: With all humility at my command, through you, I request the August House to take up this. People are concerned with this. Let us go ahead. Let us not insist on the presence of Chief Minister. Let us go ahead and see what emerges.

శ్రీ ఎమ్. హనుమంతరావు (మంగళగిరి) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది చేనేత కార్మికులకు సంబంధించిన చర్చ ఇది. దాదాపు 15 రోజులనుండి ఇది వాయిదాపడుతూ వచ్చింది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది చేనేత కుటుంబాలవారు ఈ చర్చ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ చర్చ ముగిసిన తరువాత చేనేత కార్మికులకు న్యాయం జరిగేవిధంగా ఈ ప్రభుత్వం దయచేసి వ్యవహరించాలని ముందుగా నేను మనవిచేస్తున్నాను. చేనేత పరిశ్రమ చాలా ప్రాచీనమైన పరిశ్రమ. బట్ట తయారుచేసే ప్రతి కార్మికుడు దానిపైననే ఆధారపడి జీవిస్తున్నటువంటి పరిశ్రమ ఇది. ఇది చాలా కళాత్మకమైన పరిశ్రమ. స్వాతంత్ర్యం రాకముందునుండి ఈనాటివరకు కూడా చేనేత కార్మికులు ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నటువంటి పరిశ్రమ ఇది. రాష్ట్రంలోని చేనేత కార్మికులు, వారి కుటుంబాలు మొత్తం ఇది పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వంపై ఏ రకమైన బర్డెన్ పెట్టకుండా వారి పిల్లలకు కూడా అదే పనిని అలవాటుచేసి జీవిస్తూ గత ఎన్నో సంవత్సరాలనుండి ప్రభుత్వానికి ఏకొంచెమైనా ఇబ్బందిలేకుండా లక్షలాది చేనేత కుటుంబాలు ఈ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయి. అటువంటి ఈ పరిశ్రమ ఈనాడు ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల లక్షలాదిమంది చేనేత కార్మికులు ఆకలిచావులకు బలైపోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో చేనేత కార్మికులు గత 22 మాసాలనుండి ఉన్న బకాయిలు చెల్లించకపోవటంవల్ల, తయారుచేసినటువంటి బట్ట రిలీజ్‌కాక, ఆప్కో సంస్థ అమ్మకంలేక, సొసైటీలలో స్టాక్ నిల్వఉండి ప్రాథమిక సొసైటీలన్నీ పనిచేయలేని పరిస్థితులు ఈనాడు ఉన్నాయి. ఆప్కోకు ఉన్న బకాయిలు ఈనాటివరకు రిలీజ్‌చేయకపోవటంవల్ల చేనేత కార్మికులు ఆకలితో నకనకలాడుతున్న పరిస్థితులను మేము పరిశీలించాము. శ్రీకాకుళంనుండి కృష్ణా, గుంటూరు, చిత్తూరు మొదలగు రాయలసీమ జిల్లాలలోని సొసైటీలు అన్నీ కూడా పని కల్పించలేని పరిస్థితుల్లో నేడు ఉన్నాయి. ప్రాథమిక సంఘాలన్నీ ఈనాడు మూతపడి ఉన్న పరిస్థితిని మేము గమనించాము. చీరాల, రేపల్లె, భట్టిప్రోలు, ఐలవరం, మంగళగిరి, పొన్నూరు మొదలగు గుంటూరు జిల్లా ప్రాంతాల్లో పరిశీలన చేయటం జరిగింది. ఒక్కొక్క చేనేత కార్మికుని కుటుంబం ఎన్ని రకాలైన దీనావస్థతో ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నారో ఒక్కసారి నేను వివరిస్తాను. 60 సంవత్సరాలనుండి 70 సంవత్సరాల వయసు ఉన్న కార్మికులు ఇంకా మగ్గాలమీద పనిచేస్తున్నారు. వారికి పనిచేద్దామంటే కొన్నికొన్నిసార్లు పనికూడా దొరకటంలేదు. తినటానికి తిండి కూడా లేదు. కుటుంబం మొత్తం పనిచేస్తుంది. అయినప్పటికీ వారు మూడు రోజులు పనిచేస్తే మూడు రోజులు పని ఉండటంలేదు. మూడవ రోజు వచ్చేసరికి పనికొరకు ఎదురుచూసే పరిస్థితి నెలకొని ఉన్నది. సొసైటీలకు ఇవ్వవలసిన బకాయిలు మొత్తం ప్రభుత్వం ఇస్తున్నామని గత 22 మాసాలనుండి చెప్పటమే తప్ప రిలీజ్ చేయలేదు. ఒక్క ప్రైమరి సొసైటీకి కూడా ఈనాడు ఆప్కో ఒక్క రూపాయి చెల్లించలేదు. రూ.26 కోట్లు బకాయిలలో ఉన్నది. చేనేత కార్మికులందరూ ఎన్నో రకాలైన ఇబ్బందులుపడుతున్నారు. ఈ వృత్తిలో ఉన్న కార్మికులు కుటుంబంతో సహా ఏనాటినుండో ఇదే వృత్తిలో ఉండటంమూలంగా వేరే పనిలోకి వారు వెళ్లలేకుండా ఉన్నారు. ఎండాకాలంలో వారికి పని ఉండటం కష్టం. ఎండలకు బట్ట తయారవ్వదు. వర్షాకాలంలో కూడా వారికి పని ఉండటం కష్టమౌతోంది. బట్ట మగ్గం మీద నేసిన తరువాత సగం రోజులు బయట, సగం రోజులు లోపల ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. కనుక వారికి మూడు మాసాలు పని ఉంటే మరొక మూడు మాసాలు పని ఉండక ఆకలితో నకనకలాడుతున్నారు.

ఉ.11-30

ఈ చేనేత రంగ సంక్షోభానికి రకరకాలైన కారణాలున్నాయి. ఈ చేనేత పరిశ్రమకు సంబంధించిన చిలప నూలు రేట్లు బాగా పెరిగిపోయాయి.రేట్లు పెరిగిపోయిన తరువాత ప్రయివేటు రంగంలోని వారు చేనేత కార్మికులకు ఇళ్లకు బట్టలు ఇచ్చి నేయించుకునే పరిస్థితి ఇప్పుడు కనపడడం లేదు. కాబట్టి వీరిని ఆదుకోడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వాన్ని ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇక ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న చేనేత కార్మికుల పరిస్థితి ఏవిధంగా ఉందని ఒకసారి ఆలోచిస్తే వారు పదివేల రూపాయలు పెట్టుబడి పెట్టినప్పటికీ వారికి ఒక రూపాయి కూడా లాభం లేని విధంగా వారు పని చేసుకొని వారి కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిల్లో ఈ వారు పెట్టుబడి లేకుండా ఆ పెట్టుబడినే వాడుకొని తినే పరిస్థితి ఈనాడు వారికి దాపురించింది.కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చాలా జాగ్రత్తగా వారి పట్ల ఒక సరియైన నిర్ణయం తీసుకోవలసిన ఆవశ్యకత ఉందని మనవి చేస్తున్నాను. ఈ చేనేత కార్మికుల కు గత 22 మాసాల నుండి కూడా వాళ్లకు డబ్బు రిలీజ్ చేయకపోతే

ఆ చేనేత సొసైటీలకు వారితో పని చేయించుకునే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఆప్కో ప్రస్తుతం ఎలా ఉందంటే ఆప్కోలో బట్ట పర్చేజింగ్‌లు లేక ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాయి. ఆప్కో ప్రక్కనే ఉన్న ప్రైవేట్‌వ్యాపారస్తులు చక్కగా వ్యాపారాలు చేసుకుంటూ బ్రహ్మాండంగా ఉన్నారు. అదే ఆప్కోలో అయితే సరియైన పర్చేజింగులు లేక డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. దానికి కారణం ఆప్కోలో పనిచేసే స్టాఫ్ కావచ్చు లేక ప్రభుత్వ నిర్ణయాలు కూడా కావచ్చు. కాని దాని వల్ల ఇబ్బందులు పడుతున్నది మాత్రం చేనేత కార్మికులు. ప్రస్తుతం ఆప్కోలో ఒక కండువా కొనాలన్నా లేక ఒక చీర తీసుకోవాలన్నా మంచివి దొరకడం లేదు. పైగా ధరలు కూడా హెచ్చుగా ఉంటాయి. అదే ప్రైవేటు షాపులలో అంతకంటే మంచివి, అంతకంటే తక్కువ ధరకు దొరుకుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఎవరు మాత్రం ఆప్కోలో కొనడానికి ముందుకొస్తారు? దానికి కారణం ఆయా చేనేత సొసైటీలకు బకాయిలు లేకుండా డబ్బులు చెల్లిస్తే వాళ్ళు కూడా నాణ్యమైనవి ఉత్పత్తి చేసి ప్రైవేటు రంగంతో పోటీపడి తమ తమ అమ్మకాలను పెంచుకోగలరు. కాబట్టి ఈ విషయాన్ని ఆలోచించివలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రకాలైన పద్దతుల వల్ల చేనేత కా ర్మికులు చాలా నష్టపోతున్న మాట వాస్తవం గతంలో ఆప్కోలో రిబేటు 20 శాతంగా ఉండేది. అందువల్ల రిబేటు ఉన్నప్పుడే కొనుగోలు దారులు వస్త్రాలను ఆప్కోలో కొనుగోలు చేసేవారు. ఆ విధమైన రిబేటు పద్ధతికి వారు అలవాటు పడ్డారు. అటువంటిది గత రెండు సంవత్సరాల నుండి రిబేటు పద్ధతి రద్దు చేయడం వల్ల అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయన్న వాస్తవాన్ని ప్రభుత్వం గమనించవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాలు కాని, సంస్థలు కాని అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థుల యూనిఫామ్స్, నాలుగో తరగతి ప్రభుత్వోద్యోగుల యూనిఫామ్స్ కాని తప్పనిసరిగా ఆప్కో ఉత్పత్తులనే కొనుగోలు చేయాలన్న పద్ధతిని ఖచ్చితంగా అమలు చేసినట్లయితే దాదాపు 20 కోట్ల రూపాయల బట్ట అమ్మడయ్యే అవకాశముంది. దేవిధంగా ఎస్జీఓస్‌కు అరువు పద్ధతిలో ఆప్కో వస్త్రాలు కొనుగోలు చేసే సదుపాయం గతంలో ఉండేది. కాని దానిని కూడా తీసేశారు. మళ్లీ దానిని ఇప్పుడు పునరుద్ధరించినట్లయితే వాళ్లకు ఇంకా ఎక్కువ అమ్మకాలు జరిగి తద్వారా వాళ్లకు మరింత పని దొరికే అవకాశముంది కాబట్టి ప్రభుత్వం వాటి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.ఆ విధంగా చేయడం వల్ల చేనేత సొసైటీలు ఆప్కో ద్వారా తీసుకున్నటువంటి నూలు సబ్సిడీ ఇవన్నీ ఆప్కో చెల్లించకుండా ఉన్నందువల్ల 50 కోట్ల రూపాయల వరకు చేరుకున్న బకాయిలు తీరిపోయే అవకాశమున్నది. ప్రస్తుతం ఆప్కో దగ్గర పర్చేజింగ్ పవర్ లేకపోవడ వల్ల నిస్తేజంగా, నిర్వీర్యంగా మారిపోయే పరిస్థితి ఏర్పడినందువల్ల ను, 22 మాసాలుగా చేనేత కార్మికులకు జీతాలు లేకపోవడం వల్లనూ ఈ ప్రైమరీ సొసైటీలు క్యాష్ క్రెడిట్ మీద వడ్డీని భరించవలసి వస్తుంది కాబట్టి తప్పనిసరిగా ఆ వడ్డీని ప్రభుత్వమే భరించేవిధంగా నిర్ణయం తీసుకోవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా వంద ఆప్కోషాపులను మూసివేయడం జరిగింది. ఆ షాపులు ప్రైమరీ సొసైటీల ద్వారా తయారైన బట్టను కొనుగోలు చేసి అమ్మడం జరుగుతున్నందువల్ల ఆ ప్రైమరీ సొసైటీలకు పనిలేకుండా పోయే పరిస్థితి ఏర్పడినందున ఆ సొసైటీలకు అవసరమైన పని కల్పించవలసిన అవసరముంది.

ఆప్కోలో వీఆరెస్‌ను ప్రవేశపెట్టి దాదాపు 525 మంది కార్మికులను తీసివేయడం జరిగింది. వారికి 17 మాసాలు గడిచిపోయినా ఇంతవరకు చెల్లించవలసిన బెనిఫిట్స్ చెల్లించనందువల్ల ఆ కార్మికుల పరిస్థితి గురించి ఆలోచించవలసిందిగా గౌ.మంత్రివర్యులను కోరుతున్నాను.ఆప్కో దగ్గర ఉన్నటువంటి బట్ట ఖర్చు కావాలంటే11 రకాలైన రిజర్వేషన్‌వస్త్రాలు కంపల్సరీగా ప్రభుత్వం ఏ రకంగానైనా పవర్‌లూమ్స్‌లో తయారు కాకుండా చేనేత కార్మికులకే తప్పనిసరిగా నేయడానికి అప్పచెప్పినట్లయితే కనీసం వాళ్లకు ఆ మేరకు పని దొరుకుతుంది. ఆ రిజర్వేషన్ విధానం ఈనాడు అమలు జరగడం లేదు కాబట్టి ఆ 11 రిజర్వేషన్ వస్త్రాలను చేనేత కార్మి కులకే తప్పనిసరిగా నేయడానికి ఇవ్వవలసిన అవసరముందని మవిచేస్తున్నాను.

అదేవిధంగా ఈనాడు చేనేత కార్మికులకు అవసరమైన నూలు, రంగులు, రసాయనాలు తదితర ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్లను, మరోవైపు పని దొరకకపోవడం వల్లనూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న కారణంగా వాళ్లలో ఆకలి చావులు సంభవిస్తున్నాయి. మెదక్ జిల్లాలోని దుబ్బాకలో దాదాపు 17 మంది చేనేత కార్మికులు ఆకలిచావులకు గురికావడం జరిగింది. అలాగే గుంటూరు జిల్లాలో 16 మంది ఈ సంవత్సరంలో ఆకలి చావులకు గురయ్యారు. వాళ్ల పేర్లు కూడా నా దగ్గరున్నాయి. దీనికి అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. వారు నిన్న, మొన్న బియ్యం తీసుకున్నారు కాబట్టి అవి ఆకలి చావులు కాదని అంటున్నారు. వారికి పని లేకుండా, వాళ్ల సమస్యలు తీరకుండా నానా ఇబ్బందులకు గురైదిన దినానికి క్షీణించి ఆకలి చావులకు గురైన కార్మికులను ఒక్క రోజ అన్నం తినకపోవడం వల్ల చనిపోయారని చెప్పడం సరియైన విధానం కాదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ విషయంలో వాస్తవాలను పరిశీలించి ఆ రకమైన పరిస్థితి ఎందుకు ఎందుకు కలిగిందోనన్న విషయాన్ని ఆలోచించవలసిన అవసరముందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ. 11.40

ఆపోకు చెల్లించవలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి వారు పనిచేసేలా చూడాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆప్కో పని చేసే విధంగా వారికి పెట్టుబడులు కల్పించినట్లయితే తద్వారా చేనేత కార్మికులకు సరైన పని వుంటుంది కాబట్టి ఆప్కోను నడిపించే విధానాన్ని తప్పని సరిగా ప్రభుత్వం అమలు చేయాలని మనవి చేస్తున్నాను. చేనేత కార్మికులందరికీ కూడా గుర్తింపు కార్డులు ఇవ్వాలి. చేనేత కార్మికుల్లో రైస్ కార్డులు లేని వారు సగం మంది వున్నారు. దాదాపు నాలుగు లక్షల కుటుంబాల్లో సగం మంది కార్మికులకు రైస్ కార్డులు లేవు. ఇంతకన్నా పేదవాళ్లు ఎవరైనా వుంటారా? అని అడుగుతున్నాను. కాబట్టి వారికి కూడా రైస్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా పదకొండు వస్త్రాలకు సంబంధించిన విషయంలో నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది, ఆవిధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, దానివల్ల చేనేత కార్మికులకు మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాను. 60 సంవత్సరాల చేనేత వృద్ధులందరికీ, గ్రూప్ ఇన్సూరెన్స్‌లో మెంబర్స్‌గా వున్న వారందరికీ ఇన్సూరెన్స్ డబ్బు చెల్లించాలి. వీళ్ల డబ్బు చెల్లించినప్పటికీ, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్‌లూమ్స్ వైపు నుంచి డబ్బు చెల్లించక ఈ చేనేత కార్మికులను నానా ఇబ్బందుకు గురి చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలన చేయాలని కోరుతున్నాను. చేనేత పరిశ్రమలో వున్న ప్రైవేటు కార్మికులందరికీ తక్షణమే రూ.10వేలు లోను క్రింద ఇవ్వాలి. ఈమేరకు ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ఈనాడు చేనేత కార్మికులు చాలా సంక్షోభంలో వున్నారు, ఆకలి చావులకు గురవుతున్నారు. ఇన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా పని, తిండి కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొని వుంది. అటువంటి పరిస్థితులు కార్మికులకు కలుగకుండా సరైన నిర్ణయాలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఆపోకు చెల్లించవలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి వారు పనిచేసేలా చూడాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆప్కో పని చేసే విధంగా వారికి పెట్టుబడులు కల్పించినట్లయితే తద్వారా చేనేత కార్మికులకు సరైన పని వుంటుంది కాబట్టి ఆప్కోను నడిపించే విధానాన్ని తప్పని సరిగా ప్రభుత్వం అమలు చేయాలని మనవి చేస్తున్నాను. చేనేత కార్మికులందరికీ కూడా గుర్తింపు కార్డులు ఇవ్వాలి. చేనేత కార్మికుల్లో రైస్ కార్డులు లేని వారు సగం మంది వున్నారు. దాదాపు నాలుగు లక్షల కుటుంబాల్లో సగం మంది కార్మికులకు రైస్ కార్డులు లేవు. ఇంతకన్నా పేదవాళ్లు ఎవరైనా వుంటారా? అని అడుగుతున్నాను. కాబట్టి వారికి కూడా రైస్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా పదకొండు వస్త్రాలకు సంబంధించిన విషయంలో నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది, ఆవిధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, దానివల్ల చేనేత కార్మికులకు మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాను. 60 సంవత్సరాల చేనేత వృద్ధులందరికీ, గ్రూప్ ఇన్సూరెన్స్‌లో మెంబర్స్‌గా వున్న వారందరికీ ఇన్సూరెన్స్ డబ్బు చెల్లించాలి. వీళ్ల డబ్బు చెల్లించినప్పటికీ, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్‌లూమ్స్ వైపు నుంచి డబ్బు చెల్లించక ఈ చేనేత కార్మికులను నానా ఇబ్బందుకు గురి చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలన చేయాలని కోరుతున్నాను. చేనేత పరిశ్రమలో వున్న ప్రైవేటు కార్మికులందరికీ తక్షణమే రూ.10వేలు లోను క్రింద

ఇవ్వాలి. ఈమేరకు ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ఈనాడు చేనేత కార్మికులు చాలా సంక్షోభంలో వున్నారు, ఆకలి చావులకు గురవుతున్నారు. ఇన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా పని, తిండి కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొని వుంది. అటువంటి పరిస్థితులు కార్మికులకు కలుగకుండా సరైన నిర్ణయాలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా .కె .లక్ష్మణ్ (ముషీరాబాద్) : అధ్యక్షా, చేనేత కార్మికులయొక్క సమస్య ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అందరినీ కూడా ఆందోళనకు గురి చేస్తున్న విషయం మనకందరికీ తెలిసిందే . మన భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు రెండు కళ్ల వలె వున్న రంగాలలో మొదటిది వ్యవసాయ రంగం అయితే, రెండవది చేనేత పరిశ్రమ అన్న విషయం మనకందరికీ తెలిసినటువంటిదే . ఆనాడు గాంధీజీ సైతం స్వాతంత్ర్యోద్యమ సమయంలో రాట్నంతో నూలు వడకడం చేపట్టి స్వదేశీ స్వావలంబనే స్వాతంత్ర్యమనే స్ఫూర్తిని కోట్లాది ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లినటువంటి ఆ స్వదేశీ విధానం, చేనేత పరిశ్రమ ఈరోజు పూర్తిగా సంక్షోభంలోకి నెట్టివేయబడిన విషయాన్ని మనం తీవ్రంగా పరిగణించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే వంశపారంపర్యంగా సంక్రమించిన ఈ కళా కౌశల్యంతో, ఆ పరిశ్రమను ఆధారంగా చేసుకుని తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు ఎంతోమంది ప్రజలు . గతంలో జరిగిన విషయాలు మనకు తెలుసు, మన దేశ చేనేత కార్మికులు తయారుచేసిన ఢక్కా, మజిలీ ల లాంటి వస్త్రాలు అందరినీ ముగ్ధులను చేయడమే కాకుండా, అగ్గిపెట్టెలో సైతం పట్టే ఎనిమిది గజాల చీరెలు తయారుచేసిన నైపుణ్యంను ప్రదర్శించిన ఘనత మన చేనేత కార్మికులకు దక్కిందంటే అది అతిశయోక్తి కాదు. అటువంటి ఉన్నతమైన నైపుణ్యంగల కళాకారుల పరిస్థితి ఈరోజు దయనీయంగా మారడం, రసాయనాలు, రంగుల ధరలు పెరగడం, అదేవిధంగా వారు నేసిన వస్త్రాలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లభ్యం కాకపోవడం, పవర్ లూమ్స్‌తో పోటీ పడలేక, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు సైతం గురవుతున్న సంఘటనలు అందరినీ కలవరపరుస్తున్న విషయాన్ని ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రధానంగా ఈ ఆప్కో సంస్థ, సహకార , సహకారేతర రంగాలలో వుండే దాదాపు అయిదు లక్షల మంది కార్మికులు, వారిపై ఆధారపడిన సుమారు 30లక్షలకు పైగా వున్న వారి పరిస్థితి ఈరోజు దీనంగా మారింది. వాస్తవంగా ఈరోజు దేశం మొత్తం మీద ఈ జౌళి మిల్లుల్లో పనిచేసే 40లక్షల మందికి సరిగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే, చేనేత రంగంలో దేశ వ్యాప్తంగా అయిదుకోట్ల మందికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉపాధి కల్పించే అవకాశం వుంది కాబట్టి ఈ చేనేత పరిశ్రమ గురించి ప్రభుత్వం ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈరోజు జౌళి పరిశ్రమ, చేనేత పరిశ్రమ ఈ రెండింటినీ మిళితం చేయడం వల్ల, ఒకే మంత్రివర్గంలో కొనసాగిస్తు న్నందువల్ల పరిస్థితి ఏవిధంగా వుందంటే, పులి మరియు మేకను ఒకే బోనులో వేసినట్లుగా పరిస్థితి కొనసాగుతోంది. జౌళి పరిశ్రమతో ఏమాత్రం సారూప్యత లేని చేనేత పరిశ్రమన జత చేసి ఒక జౌళి విధానం రూపొందించడం ఏమాత్రం భావ్యం కాదు. యావత్ ప్రాథమిక రంగంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించవలసిన పరిస్థితిని మనం గమనించవలసిన అవసరం వుంది. ఈరోజు పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో చేనేత పరిశ్రమకు దాదాపు రూ. 300 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే, మన రాష్ట్రప్రభుత్వం కేవలం నామమాత్రంగా రూ.13 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఆప్కోకు బకాయి వున్నటువంటి రూ.26కోట్లను చెల్లించడానికి ప్రభుత్వం రూ. 15కోట్లు నిధులు విడుదల చేస్తున్న విషయాన్ని చూస్తే, అవి పెండింగు అప్పులకే సరిపోతోంది గాని మౌళిక సమస్యలను పరిష్కారం చేయడానికి ఏమాత్రం దోహదపడవు . సహకార రంగంలో, ప్రైవేటు రంగంలో ఎవరైతే పని చేస్తున్నారో వారి ఉత్పత్తులకు సరైన ధరలు నిర్ణయించి, సకాలంలో చెల్లింపులు చేసినట్లయితే అది ఉపయోగకరంగా వుంటుంది. ఈరోజు కేవలం రూ.15కోట్లు విడుదల చేస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదు, ఏడాదికి రూ.13కోట్లు కేటాయించినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. లక్షలాది మంది చేనేత కార్మికులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆధారపడి తమ జీవనోపాధిని కొనసాగిసున్నటువంటి ఆప్టెక్స్ సంస్థకు రూ.60లక్షలతో సొంత భవనాన్ని నిర్మించినా, దాన్ని ఉపయోగంలోకి తీసుకరాకుండా రూ.30వేలు చెల్లిస్తూ అద్దె భవనంలో కొనసాగిస్తూ లాభాల్లోకి తీసుకురావాలంటే అది ఏవిధంగా సాధ్యపడుతుంది.

ఉ. 11.50

ఈ విధంగా తప్పుడు విధానాల వల్ల నష్టాల ఊబిలోకి నెట్టబడడం వల్ల చివరకు మూసివేసే పరిస్థితికి వచ్చిందని తెలియచేస్తున్నాను. ఈరోజు ఆప్కో దేశ వ్యాప్తంగా 350 విక్రయ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రధాన పట్టణాలైన బొంబాయి, బెంగుళూరు, మద్రాసు లాంటి పట్టణాలలో వ్యాపారం కొనసాగుతూ రు.100కోట్లకు వ్యాపారం సాగే ఆప్కో సంస్థ, ఈనాడు రు.10 లేక 15 కోట్లు వ్యాపారం చేసే స్థితికి రావడానికి గల కారణాలు ఒకసారి ఆలోచన చేయాలి. నష్టాల ఊబిలోకి నెట్టబడుతుందనే దాని గురించి ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలి. 90పైగా విక్రయ కేంద్రాలను మూసి వేస్తారనే వాతావరణం నెలకొని ఉంది. దాదాపు 500 మందిని వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ క్రింద వారికి స్వస్తి పలకడం జరిగింది. రెండవ దశలో 500 మందికి స్వస్తి పలుకుతారనే వదంతులున్నాయి. ఆప్కోకు సంబంధించిన జీడిమెట్లలో ఉన్న స్థలాన్ని రు.4.50కోట్లకు అమ్మివేసి రు.15కోట్ల బకాయిలలో చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతుంది. అదెంతవరకు భావ్యమని అడుగుతున్నాను . ఆప్కో ప్రాథమిక సంఘాలు 1600వరకు ఉంటే ఈ రోజు 600వరకు పని చేస్తున్నాయి. వ్యాపారం రు.100కోట్ల నుంచి కేవలం రు.10లేక 20కోట్లకు దిగిపోయిందనే విషయం గమనించాలి. ప్రతి సంవత్సరం ప్రభుత్వ రంగ సంస్థలు, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఇతరత్రా కార్పోరేషన్, ఆర్‌టిసిలు ద్వారా ఆప్కోకు కొన్ని కోట్ల రూపాయలు వ్యాపారం వచ్చే దానికి స్వస్తి పలికి, నామ మాత్రంగా అప్కో కొనసాగడానికి మార్కెటింగ్ అవకాశం లేకుండా చేయడం ఎంతవరకు భావ్యమని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. చేనేతకు ఆప్కో ద్వారా ఇచ్చే నాబార్డు డబ్బులు తగినంత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో ఎన్‌టిఆర్‌గారి ప్రభుత్వ హయాంలో చేనేత చీరలు, ధోవతులు ప్రవేశపెట్టి, కార్మికులను ప్రోత్సాహపరిచిన పథకాలకు స్వస్తి పలుకుతున్నారు. పవర్‌లూమ్స్ ధాటికి ఇవి తట్టుకోలేకపోవడం జరుగుతుంది. నూలు కూడా సకాలంలో వారికి లభ్యం కావడం లేదు. అందువల్ల వారు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. చేనేత పరిశ్రమలు దాదాపు ఆరు నెలల నుంచి నూలు ధర రు.80 నుంచి రు.100లకు, సిల్క్ ధర రు.500 నుంచి రు.600లకు దొరికి కార్మికులకు తీవ్ర ఇబ్బంది గురి చేసింది. ఈ విధంగా సహకార, సహకారేతర సంఘాలలో ఉన్న ఐదు లక్షల మంది కార్మికులను, పరోక్షంగా ఉన్న 30 లక్షల మందిని ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేస్తున్నాను.ఆప్టెక్స్‌ను తెరిపించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. లేపాక్షి హస్త కళా సంస్థలను మూసి వేస్తారనే వదంతులు వస్తున్నాయి. దాని గురించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. జౌళి పరిశ్రమ నుండి చేనేత పరిశ్రమను కాపాడాలంటే ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. 50శాతం హాంక్ యార్న్‌ను నూలు మిల్లులో తయారుచేసేట్టుగా తగు చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు కేవలం 20 శాతం మాత్రమే తయారు చేయడం జరుగుతుంది. రా మెటీరియల్ యొక్క కొరత స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంతకు ముందు చేసినట్లుగా సాంఘిక సంక్షేమ శాఖ, పోలీసు, ఆర్‌టిసి, వైద్యశాలలు ఇతరత్రా డిపార్ట్‌మెంట్సుకు, ఫ్యాక్టరీలకు కావలసిన వస్త్రాలు చేనేతకు కేటాయించి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం దీన్‌దయాళ్ తత్కాల్‌ప్రోత్సాహక యోజన అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ రాష్ట్రానికి సంబంధించి చేనేత కార్మికులను ఆదుకోవడానికి రు.4వందల కోట్లు 50 శాతం సబ్సిడీ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి అటువంటి ప్రాజెక్టును ఈ కార్మికుల ఉపాధికోసం రు.200కోట్లకు పైగా ఈ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం రూపకల్పన చేసింది. దానిని కూడా రాష్ట్రంలో అమలు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సిల్క్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నూల్ ధర ఒక బేల్‌కు రు.2వేలు, సిల్క్ ధర ఒక కిలో రు.400లు పెరగడం దీని కి ప్రధానమైన కారణంగా పేర్కొనడం జరిగింది. కేవలం పోష్ నూలును మాత్రమే తయారు చేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో ఉన్న 12 సహకార స్పిన్నింగ్ మిల్స్‌లో మూడు మిల్లులు మాత్రమే పనిచేస్తున్నాయి. మూత పడిన సహకార స్పిన్నింగ్ మిల్సును తెరిపించడానికి, నూలును విక్రయించడానికి వీరికి దోహదపడాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను. పూలు అమ్మే చోట్ల కట్టెలు అమ్మే పరిస్థితి నేత కార్మికులకు వచ్చింది. వారు ఉత్పత్తి చేసిన బట్టలకు సరైన రేటు లేకపోవడం వల్ల చీరాల, రేపల్లె, మంగళగిరి, గుంటూరు, మెదక్, కరీంనగర్‌లలో వారి యొక్క పరిస్థితి దయనీయంగా మారిన విషయాన్ని గమనించాలి.కేవలం రు.15కోట్లువిడుదల చేసినంత మాత్రాన వారి సమస్యలు

పరిష్కారం కావని తెలియచేస్తున్నాను. ఈ యొక్క బడ్జెట్‌లో రు.13కోట్లు సంవత్సరానికి కేటాయిస్తే సరిపోదు. చేతి వృత్తుల మీద ఆధారపడిన ప్రధానమైన రంగం చేనేత రంగాన్ని కాపాడడానికి గ్రామీణ ప్రాంతాలలో వారికి ఉపాధి లేక పట్టణాలకు వలస వచ్చి రోజు కూలీలుగా మారుతున్న పరిస్థితి ఉందని ప్రభుత్వం గమనించాలి. వీరికి ప్రత్యేకంగా ప్రయివేట్ ప్యాకేజెస్ తయారుచేస్తామంటున్నారు. వాటి విషయంలో కాని, కార్మికులకు ఇన్స్యూరెన్సు కల్పించాలి. ఈ పరిస్థితిని మంత్రిగారు గమనించాలి. ప్రత్యేకమైన ప్యాకేజెస్ ద్వారా ఈ రంగంలో వారిని ఆదుకోవడానికి అన్ని విధాల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. చేనేత కార్మికులకు ఆదుకోవడానికి , వీరికి ప్రభుత్వం అండగా నిలవడానికి తగు కార్యక్రమాలను రూపొందించే విధంగా ప్రభుత్వం ముందుకు రావలసిందిగా మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా , చేనేత కార్మికుల పరిస్థితి రాష్ట్రంలో దయనీయంగా ఉన్న పరిస్థితి ప్రభుత్వానికి తెలియనిది కాదు. మంత్రిగారు ఇంతకుముందు శాసనసభలో చెప్పారు. వారికివ్వవలసిన డబ్బు రు.26కోట్ల చిల్లర ఉంటే ఇరవై నెలల బకాయిలు పడి ఉంది. అంటే రు.15కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగారు ప్రకటించారని అన్నారు. అది నిజమేమోనని పరిశీలన చేస్తే ఇంతవరకు విడుదల చేయలేదని, పేపర్ మీద మాత్రమే ఉన్నాయని తెలిసింది. దీని విషయం మరీ లోతుకు వెళ్లి చూస్తే మరీ అధ్వాన్నంగా ఉంది. మంత్రివర్గం ఉపసంఘం మినిట్సును ఒకసారి చూడండి. ప్రభుత్వం చూపకుంటే, నేను చూపించడానికి సిద్ధంగా ఉన్నాను. గాంధీగారు స్వాతంత్ర్యం నడిపిన రోజులలో విదేశీ వస్తువులను బహిష్కరించాలని ఇది ప్రారంభించారు. మన దేశంలో తయారైన బట్ట అమ్ముడు పోక అనేక ఇబ్బందులకు గురౌతున్న సందర్భంలో దీనిని ఆదుకుంటామని అన్నారు. ఇన్ని చెప్పినా పాలకుల పరిస్థితి గమనిస్తే ప్రభుత్వం 20 శాతం రిబేటు సొసైటీలకు ఇవ్వకుండా ఆగిపోయింది. గవర్నమెంట్‌కు ఆఫీసులకు సంబంధించిన ఆర్డర్సు ఆప్కోకు ఇవ్వకుండా, ప్రయివేటు వ్యక్తులకు ఇస్తుంది. ఇంతకుముందు ఎన్‌జిఒలకు సంబంధించిన ఒక స్కీమ్ పెట్టి ఆప్కోలో కొనుక్కోవడానికి ప్రభుత్వం అరువు ఇచ్చేది. ఆ అరువు కూడా లేకుండా చేసింది. దీనికి సంబంధించి ఒక తప్పిదం ఉంటే, కష్టాలలో ఉన్న సంస్థలను మెర్జ్ చేయడం వల్ల కూడా ఈ పరిస్థితి ఏర్పడింది.
మ.12.00

సిక్ యూనిట్స్‌ని మెర్జ్ చేయడంవల్ల రు.11.84 లక్షలు వారు చేసుకున్నది కాదు. పాలకులుగా మనం ఆలోచించి వృద్ధి చేస్తామని చెప్పాము. అదేకాకుండా, డిస్కౌంట్‌కి సంబంధించి ఆప్కో ఇవ్వవలసిన జనతా వస్త్రాలకు సంబంధించి 89 నుండి 2000 వరకు రు.32 కోట్ల 44 లక్షలు. యార్న్‌కి సబ్సిడి ఇవ్వడంవల్ల వచ్చిన మొత్తం నష్టాలు, మిగిలిన నూలుకు సంబంధించి మొత్తం రు.52 కోట్లు నష్టం జరిగింది. అసలు ఈ నష్టాన్ని ప్రభుత్వం భరించవలసిన భాధ్యత ఉంది. అలా చేయకుండా, ఈ ఎన్‌జివోలు కొనుక్కోవడానికి అరువు ఇచ్చేవారు. మళ్లీ ఎన్‌జీవోలే ప్రభుత్వానికే డబ్బులు కడతారు. ప్రభుత్వం చేనేత కార్మికులను రక్షించాలన్నా, ప్రోత్సహించాలన్నా ఇటువంటి చర్యలు తీసుకోవాలి. అసలు ఇటువంటి చర్యలు తీసుకుంటుందా? తమిళనాడు జనవరిలో రు.12 కోట్ల పైచిలుకు బట్టను నేత కార్మికుల నుండి ఖరీదు చేసి అక్కడున్న ప్రజలకు పంపిణీ చేసింది. మనం మాత్రం ఆ రకమయిన ఆలోచనతో లేము. ఈ సహకారం రంగం నుండి కొన్ని డబ్బులు వారి డబ్బులే వారికి ఇవ్వడానికి కూడా ఆప్కో సిద్ధంగా లేదు. అది అంతో, ఇంతో వస్తే, దానిని బేరం చేసుకొని వారి జీతాలు పూడ్చడానికే సరిపోతుందితప్ప వేరేది లేదు. ఈ పరిస్థితిలో చేనేత రంగాన్ని ఆదుకోవడానికి ఎవరు వస్తారు. ఈ ప్రభుత్వం ముందుకు వచ్చే పరిస్థితి లేదు. వారికి ఇచ్చే డబ్బు వారికి ఇవ్వాలి. అలా లేదు. ఈ ప్రభుత్వం తీసుకునే చర్య లేదు.

అందుకుగాను చేనేత కార్మికుడు తమది తమకు ఇవ్వమని అంటున్నారు. ఒక పూజ చేసుకునే వ్యక్తి, తనకు అన్నీ రావాలని చెప్పి పూజ చేస్తాడు. ఈయన దగ్గర ఉన్నవి కూడా ఖాళీ అయ్యాయి. నావన్నా నాకు ఇవ్వు రాజన్నదేవుడా అన్నట్లు ఉంది. వారిది వారికి ఇవ్వాలని అంటున్నారు. ప్రభుత్వం ఆ విధంగా ఆలోచించటేదు. అవినీతి చూస్తే, అనేక రకాలుగా చేనేత

రంగం నుండి వస్తోంది. నేను చెప్పే పరిస్థితి కాదు. ఆప్కోకి సంబంధించి వారే ముఖ్యమంత్రికి అందరికి ఇచ్చిన కంప్లయింట్. జిల్లాల్లో సంఘాల నుండి ఖరీదు చేసిన వస్త్రాలు ఎన్నడూ లేని విధంగా నూటికి రెండు శాతం చొప్పున డబ్బులు వసూలు చేస్తే, సంఘాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ఇక ఎన్‌హెచ్‌డిసి నుండి ఖరీదు చేయబడే నూలు పేరుతో అవినీతికి పాల్పడుతున్నారు. విక్రయశాలలకు అనువైన క్యారియింగ్ బ్యాగ్స్‌కి సంబంధించిన బిల్లులలో 50 శాతం అవి లేకుండానే బోగస్ బిల్లులను పెడుపతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీనిని రక్షించాలంటే, ప్రభుత్వం విచారణ చేయాలి. విచారణకు సిద్ధంగా లేదు. ఒకవైపు అవినీతి, మరొకవైపు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల చేనేత కార్మికులు కోలుకోలేని విధంగా నష్టపోతున్నాడు.

ఎప్పటికప్పుడు ఆపద మొక్కులు మొక్కుతూ, ఉప ఎన్నికల సందర్భంగా అంతకుముందు ప్రజల వద్దకు ప్రభుత్వం పోయిన సంధర్భంగా ఇస్తామని చెప్పిన డబ్బుల విషయంలో ఒక్కసారి ఆలోచిస్తే, ఆ మినిట్స్‌చూసినట్లయితే, తెలుస్తుంది. సభ ఆర్డర్‌లో లేదు. నోరులేని చేనేత కార్మికుల వ్యథలు పాలకపక్ష సోదరులు వినాలి. ఈ విషయంలో పార్టీలకు అతీతంగా పాలకపక్షం మీద వత్తిడి తీసుకురావాలి. ప్రభుత్వం ఆలోచించి రు.15కోట్లకు సంబంధించి మినిట్స్‌లో ఉంది. గౌరవ మంత్రిగారు విద్యాధరరావుగారూ, అందులో, సభ్యులు అందులో వ్రాసింది ఏమంటే, APCO has proposed to dispose of the land at Jeedimetla for which approximate value is Rs.4.50 crores. The Chief Minister has desired that necessary clearance by the Pollution Control Board be released expeditiously so as to ensure immediate disposal of the land. Amount so received by APCO should be used for clearing dues of the weavers by directly releasing the funds to the PWCS. ప్రభుత్వం ఏదో రూపంగా ఇవ్వవలసిన సబ్సిడీ 20 శాతం కట్ చేసింది ఇచ్చేటట్లు లేదు. వీరి భూములు అమ్మి ఇవ్వమంటున్నారు. మరొక విషయం In all, the pooling of the funds as indicated above and by utilising the same proceeds to be released by APCO, the amount of Rs.15.00 crores will be cleared by the month-end which will benefit the weavers directly. ఇంత దయనీయ పరిస్థితిలో ప్రభుత్వం ఉంటే, పైకి మాత్రం గంభీరంగా పలుకుతోంది. నడుస్తోంది. మేము విడుదల చేసామని అంటోంది. నోరులేని ఆకలితో అల్లాడుతున్న కార్మికులని ఇంతకన్నా మోసం చేసే పరిస్థితి మరొకటి ఉందా? వారి భూములు అమ్ముకొని వారిని కట్టమంటున్నారు. ఆ వచ్చే డబ్బుతో వారిని క్లియర్ చేయమంటున్నారు. రు.52 కోట్లు ప్రభుత్వం తప్పిదం ద్వారా వారి నష్టపోయారనే పరిస్థితి ఉంది. ఈ విషయంలో ఆలోచించమనండి. రు.15కోట్లు ఇచ్చామని ఒకసారి, రు.11 కోట్లు ఇచ్చామని ఒకసారి , వారి భూములు అమ్ముకుని తినమనే చెప్పే పరిస్థితి ఉంది. స్వతంత్ర్య భారతదేశంలో వీరి వ్యథలు వినేవారు లేరా? పాలకులు వారి ఓట్లు చూస్తారు. ఆపద మొక్కులు మొక్కుతున్నారు. ఓడ దాటే అప్పుడు ఓడ మల్లయ్యాఅనీ, ఓడ దాటిన తరువాత బోడి మల్లయ్యాఅనేటట్లు ఉంది. ఆ తరువాత కనీసం వీరిని చూసే పరిస్థితి లేదు. ఇందుకు సంబంధించి ప్రభుత్వంలో పెద్దలు పేర్లు చెప్పరాదు. పీలాబేడిగారి విధానాల వల్ల చేనేత రంగం సంక్షో భంలో కూరుకుపోయింది. వాస్తవాలు అందరికి తెలుసు. ప్రత్యక్షంగా, పెద్దలకు కట్టుబడడం కోసం చేనేత కార్మికులు ఆకలిచావులతో చచ్చినా ఫరవాలేదుఅని ఈ ప్రభుత్వం దయనీయ పరిస్థితిలో చేనేత కార్మికుల మీద సవతి ప్రేమను చూపుతోంది. వారిని ఆదుకునే పరిస్థితి ప్రభుత్వానికి ఉందా?

వారి కేటాయింపులు చూసినట్లయితే, 2001-02లో రు.46.93 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా కేవలం రు.12.47 కోట్లు, మిగిలిన రు.34 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చేది మనం ఏమి చేస్తున్నట్లు? చేనేత కార్మికుడు మనం వేసే భారాలన్నీ మోస్తున్నాడు. ఆంధ్ర దేశంలో ఇబ్బందులకు గురయి పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నాడు. తాను బట్టనేస్తున్నాడు, మనకు ఇస్తున్నాడు. అతను అర్థాకలితో, అర్థనగ్నంగా ఉంటున్నాడు. ఇంతకన్నా ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకునే విషయం ఏమిటి? ఇంతకన్నా దయనీయమయిన పరిస్థితి ఉందా?ముఖ్యమంత్రిగారు వారిని ఆదరిస్తున్నామని అంటున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు నాసిరకం దుప్పట్లు సరఫరా చేస్తున్నారు. ఇంతకన్నా దయనీయమయిన పరిస్థితి ఏమిటి? అది వీరు తయారుచేసిన బట్ట కాదు. కేంద్రప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు విధించింది. కానీ చేనేత కార్మికుల నోట్లో మట్టి కొట్ట మద్రాసు, బెంగుళూరు, ఇతర ప్రాంతాలలో తయారుచేసిన నాసిరకం బట్టలు అత్యధిక ధరలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరఫరా చేస్తున్నారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి కూడా ఈరకమయిన సప్లయి చేస్తున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, చేనేత కార్మికులను ఆదుకోవాలనే ఆలోచన ఉంటే ప్రభుత్వానికి అవసరమయిన బట్టని ప్రభుత్వం ఎలాగు డబ్బు ఇస్తుంది, దానిని కనీసం కొనడానికి సిద్ధంగా ఉందా? ఈ ప్రభుత్వానికి సమస్యలు అర్థం కాక కాదు, అర్థం అయ్యింది. నోరు లేకుండా అర్థాకలితో చేనేత కార్మికులు చనిపోతున్నారు.

మ. 12.10

ఇప్పటికి ఎంతో మంది చనిపోయారు. కాబట్టి జిల్లాల వారీగా పరిశీలన చేస్తే అర్థాకలితో చనిపోయిన వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. వీరిని అందరినీ ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దీనిలో చేతి మగ్గాల మీద నేసే వారికి రిజర్వేషన్స్ కొన్ని ఉన్నాయి. దానికి కూడా ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. కనీసం అజమాయిషీ చేసి నేత కార్మికులను ఆదుకోవడానికి సిద్ధంగా లేకుండా ఉంది. ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి మెదక్ జిల్లా దుబ్బాకలో 19 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ప్రభుత్వానికి ఇంతకంటే ఏమి చెప్పాలి? ఈ ప్రభుత్వానికి తెలియకా? అన్నీ తెలుసు. నేను అందరినీ ఆదుకుంటున్నాను అంటున్నది కానీ వీరిని ఆదుకోవడానికి సిద్ధంగా లేదు. వీరికి డబ్బు కేటాయించడానికి సిద్ధంగా లేదు.

చివరగా తమరి ద్వారా మనవి చేసేది నల్గొండ జిల్లా మునుగోడు గ్రామానికి వెళితే అక్కడ ఎంతో మంచి బట్ట తయారు చేస్తారు. ఆ ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు అందరూ పని చేస్తారు. పాఠశాలకు వెళ్లే పిల్లలు కూడా ఆగి ఇంటిలో పని చేస్తాడు. 85 సంవత్సరాల ముసిలి వారు కూడా పని చేస్తే కాని పూట గడవని పరిస్థితి ఉంది. 15 రోజులు నేస్తే రు.1000 లు వస్తాయి. నెల మొత్తం పని చేస్తే రెండు వేలు కూడా రాని పరిస్థితి. అర్థాకలితో ఉన్న పరిస్థితి. మొత్తం వారి వృత్తిని మానివేసి మరొక వృత్తిలోకి వెళ్లిపోతున్నారు. ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదు. ఏ రకంగా చెప్పినా ప్రభుత్వానికి అర్థం కావడం లేదు. ఒక్కటి మాత్రం చెబుతున్నాను. ఈ ప్రభుత్వం అన్ని తప్పిదాల వల్ల చేనేత రంగం మునిగి పోయింది. వీరిని ఉద్ధరిస్తాము అని చెబుతున్నది. ఒక చిన్న ఎక్జాంపుల్ తమరి ద్వారా చెప్పదలచుకున్నాను. ఒకడు తల్లిని, తండ్రిని చంపేశాడట. కోర్టులో విచారణ పూర్తి అయ్యాక జడ్జి గారు 313 ఎక్జామినేషన్‌లో నీవు ఏమి చెప్పుకుంటావు అంటే అయ్యా అమ్మా లేని వాడిని నన్ను కాపాడాలి అన్నాడట. అలాగ ఈ ప్రభుత్వం అన్ని తప్పిదాలు చేస్తున్నది. చేనేత కార్మికులను భ్రష్టు పట్టించింది. వారి వృత్తి కోల్పోయేట్లు చేసింది. పైకి కంటితుడుపులాగా మాట్లాడుతున్నారు. చేనేతకు మేము చేశాము అంటున్నారు. ఇప్పుడు తమ ముందు మినిట్స్ ఉంచాను. వారి ఉపసంఘం తయారు చేసిన మినిట్సే. మంత్రి గారి దగ్గర లేవూ అంటే నేను ఇవ్వగలను. మీరు ఇచ్చిన మినిట్స్‌లోనే రాసుకున్నారు. ఇది కూడా మోసం చేసుకోకండి. ఈ రు.15 వేల కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారు? ఆస్తులు అమ్ముతారా? లేకపోతే అప్పులు చేస్తారా? ఎట్లా చేస్తారు? మంత్రి వర్గ ఉప సంఘం ద్వారా ఉద్ధరిస్తారు అనుకుంటే మొత్తం చూసి పరిశీలన చేసి దీనికి ఒక్కటే మార్గం ఆపరేషన్ సక్సెస్ కాదు అని చెప్పి పోస్ట్‌మార్టం చేశారు. దీనిని పూర్తిగా రద్దు చేశారు. చేనేత కార్మికులను ఆంధ్రదేశంలో లేకుండా తీసి వేస్తారా? లేకపోతే మరొక రకంగా మీరు బిల్‌క్లింటన్ వచ్చినప్పుడు ఆయనకు కనపడకుండా బిచ్చగాళ్లను లేకుండా చేసినట్లుగా వీరిని కూడా ఆంధ్ర దేశం నుంచి లేకుండా తీసి వేస్తారా? ఒకసారి ఆలోచించండి. తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. తీవ్రమైన సమస్య ఉంది కాబట్టి అన్ని వివరాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. మీరు మీ మినిట్స్‌లోనే చెప్పారు. రు.15 వేల కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారు? మీ పేపర్ మీద ఉంటే సరిపోదు. వివరంగా చెప్పవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావు:- అధ్యక్షా, చేనేత కార్మికుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది. ఎందుకంటే కుటుంబం అంతా రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నటువంటి, ఇంటిల్లిపాదీ పని చేస్తేనే కానీ గడవని పరిస్థితి ఉంది. దానికి తోడుగా వారు ఎవరైతే కార్మికులుగా పని చేస్తున్నారో వారికి కనీసం నెలకు రు.1500 కూడా గిట్టుబాటు లేని పరిస్థితి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వారి వరకూ పని చేస్తున్నా వారికి కుటుంబం గడిచే పరిస్థితి లేదు. ఈ విధంగా ఈ రాష్ట్రంలో 600 సొసైటీలకు పైన ఉన్నాయి. సుమారు 2 లక్షల కుటుంబాలు చేనేత మీద ఆధారపడి కుంటుంబం గడుపుకుంటున్నారు. కో ఆపరేటివ్ లో ఉన్న వారు దాదాపు లక్ష కుటుంబాలు ఉన్నాయి. మాస్టర్ వీవర్స్ దగ్గర పని చేసే వారు సుమారు లక్ష కుటుంబాలు ఉన్నాయి. వారంతా తయారు చేసిన షర్టింగ్ క్లాత్ కాని, టవల్స్ కానీ, చీరలు కానీ ఈనాడు ఓపెన్ మార్కెట్లోకి పోతే కొనుగోలు పరిస్థితి చాలా తక్కువగా ఉంది. డబ్ల్యు టి ఓ కూడా దీనిలో ఒక భాగంగా ఈ రోజున ఇంటర్నేషనల్ మార్కెట్లో కూడా కొనుగోలు చేయడానికి కష్టంగా ఉంది. ఈ రాష్ట్రంలోతయారు చేసిన వస్తువులు మార్కెట్లో పోటీ పడలేని పరిస్థితి ఉంది. అయితే ప్రభుత్వం కూడా కొన్ని నిర్ణయాలు తీసుకుని సహాయసహకారాలు అందిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. అయినప్పటికీ ఇప్పటి వరకూ ఈనాడు ఆప్కోలో ఉన్నటువంటి బాకీలు చెల్లించలేదు. సుమారు 599 సొసైటీలలో ఇంకా 200 సొసైటీలకు సుమారు రు.26 కోట్లు చెల్లించవలసిన పరిస్థితి ఉంది. ఇక్కడ ఏదైతే ఆప్కో ద్వారా కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వస్త్రాలు ఉన్నాయో వాటికి అన్నిటికీ ఇన్ టైమ్‌లో బకాయిలు చెల్లించినట్లయితే ఆ సొసైటీలు సక్రమంగా నడుచుకునే విధంగా ఉంటుంది. ఒక సంవత్సరంలోనే అని కాకుండా రెండు, మూడు సంవత్సరాల నుంచీ కూడా నిలువ ఉండి సొసైటీలు అన్నీ మూత పడే పరిస్థితి వచ్చింది. దానికి ఈ రోజున ప్రభుత్వం నిర్ణయం తీసుకుని కొంత పేమెంట్ చేసినా ఇంకా పేమెంట్ రిలీజ్ చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా మార్కెట్లో ఉన్న వస్తువుల కొనుగోలు విషయంలో ఈ నాడు ప్రభుత్వం కూడా కొంత సహాయ సహకారాలు అందించవలసిన అవసరం ఉంది. యార్న్ విషయం , రంగుల విషయం లో పూర్తిగా సబ్సిడీ ఇస్తేనే వారు ఈ రోజు వస్తువులు తయారు చేసుకునే అవకాశం ఉంది. సిల్క్ వస్త్రాల విషయంలో కొంత నిలదొక్కుకున్నప్పటికీ ఇంకా నిలదొక్కుకోవలసిన అవసరం ఉంది. సిల్క్‌లో రకారకాలు ఉన్నాయి. దానికి ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరం ఉంది. దానికి ప్రభుత్వం మంత్రి గారు కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఈరోజున ఉన్న పరిస్థితులలో రెడీమేడ్ వస్తువులకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. చేనేత వస్తువులు వీటితో పోటీ పడలేని విధంగా ఉన్నాయి. దానికి కావలసిన నిర్ణయం తీసుకుని వారికి కూడా కొన్ని మౌలిక సదుపాయాలు తీసుకుంటే తప్ప వీరు తయారు చేసిన వస్తువులకు మార్కెట్లో సరసమైన రేటు రావడం లేదు. గిట్టుబాటు ధర రావడం లేదు. కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. కుటుంబాలను కూడా పోషించుకోలేని పరిస్థితి ఉంది. వారికి అమ్ముకోవడానికి స్థిరాస్థులు కూడా లేవు. పొలాలు లేవు. కూలికి వెళ్లే పరిస్థితి లేదు. పూర్తిగా చేనేత మీద ఆధారపడిన కుటుంబాల గురించి మార్పులు చేస్తేనే ఏదైనా ఫలితం ఉంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని చేయాలని చెబుతున్నాను. ఈరోజున డిజైన్స్ కానీ, మోడరనైజేషన్ గానీ, డైయింగ్‌లో కానీ మార్పు తీసుకు రావలసిన అవసరం ఉంది. రంగుల విషయంలో కానీ, యార్న్ విషయంలో కానీ ట్రైనింగ్ సెంటర్స్ పెట్టి ఆ విధంగా వారికి శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేసినట్లయితే వారు తయారు చేసిన వస్తువులకు మెరుగులు దిద్దినట్లయితే వాటికి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇస్తే తప్ప వారు తయారు చేసిన వస్తువులకు గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదు. ఆ విధంగా కావలసిన మార్పులు తీసుకు రావలసిన అవసరం ఉంది. చేనేత రంగం విషయంలో మార్పులు తీసుకు రావడం ద్వారా వారి పేదరికాన్ని నిర్మూలించి, వారిని ఆదుకోగలుగుతాము. వారి వెల్ఫేర్ విషయంలో పూర్తిగా సహాయసహకారాలు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఎందుకంటే అనేక రకాలుగా వృద్ధాప్యపు పెన్షన్లు ఇస్తున్నాము. అగ్రికల్చర్ పెన్షన్స్ ఇస్తున్నాము.

మ.12.20

మనం రకరకాల పెన్షన్స్ యిస్తున్నాము. పేదరికంలో వున్న వారికి పెన్షన్స్ అవకాశం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. పేదరికంలో మగ్గుతున్న ప్రత్యేక వర్గం వారికి వేరే సోర్స్ ఏదీ లేనందున, వారికి వృద్ధాప్య పెన్షన్స్ యివ్వవలసిన అవసరం వుంది. మంత్రివర్యులు మంచి మనసుతో మంచి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు అనేక వర్గాలకు సంబంధించి అనేక మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ వర్గానికి సంబంధించి కూడా మంచి నిర్ణయాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ యొక్క చేనేత కార్మికులకు సంబంధించి యిన్సూరెన్సు పథకం చేపడితే బాగుంటుంది. ఇన్సూరెన్స్ పథకం వర్తింపచేయడం ద్వారా ఆయా కుటుంబాలకు సహాయం అందజేసినట్లవుతుంది. లక్షలాది చేనేత కుటుంబాలకు సంబంధించి కుటుంబ భారం భరించలేని పరిస్థితి వుంది. వీరికి చేయూతనివ్వవలసిన అవసరం ఎంతయినా వుంది. రెడీమేడ్, మరమగ్గాల మీద తయారయిన వస్త్రాలతో చేనేత వస్త్రాలు పోటీపడలేని పరిస్థితి వుంది. లేటెస్ట్ టెక్నాలజీ వచ్చింది. కర్మాగారాలలో, చేనేత మగ్గాల మీద తయారయిన వస్త్రాలకు చాలా తేడా వుంటోంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో మరమగ్గాలు, బట్టల కర్మాగారాలు చాలా తక్కువ. ఉన్నవాటిలో నాణ్యత మెరుగుపర్చి ఆ రంగంలో కూడా వీరికి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలి. ఈ సూచనలను అన్నింటిని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం రాబోయే రోజుల్లో చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను.

(బెల్)

చాలామంది చేనేత వృత్తిమీద ఆధారపడినందున వారి విషయంలో తగు నిర్ణయాలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చేనేత బట్టలు ఎక్కువగా వాడడం ద్వారా వాటిని ప్రోత్సహించాలి. వీరి నెలసరి నికరాదాయం రు. 1200 మించడం లేదు. వారి నికరాదాయం పెంచడం ద్వారా వారి పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించుకోవడానికి, కుటుంబ పోషణ చేసుకోవడానికి అవకాశవం కల్పించాలి. భవిష్యత్తులో వారి కుటుంబాలను ఆదుకోవడం కోసం మంచి నిర్ణయాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మొదటి నుంచి మనం చేనేత వృత్తికి అధిక ప్రాధాన్యత యిస్తున్నాము. ఈ వృత్తిని మెరుగుపర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. వీరి విషయంలో మంచి నిర్ణయాలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్: మినిస్టర్ ఫర్ హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ . . . .

(శ్రీ పి. భూమన్న లేచి నిలబడ్డారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు (తన స్థానంలో కూర్చునే): ★★• ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పమనండి

( శ్రీ యన్. చంద్రబాబు నాయుడు లేచి నిలబడ్డారు )

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పడానికి లేచినందుకు చాలా సంతోషం . అధ్యక్షా, మాది ఒక రిక్వెస్ట్.

( మైక్ యివ్వలేదు )

అపోజిషన్‌లో వున్నంత మాత్రాన ముఖ్యమంత్రిగారికి అపీల్ చేయకూడదా? మాకు మైక్ ఇవ్వండి. ఇది చాలా కీలకమైన యిస్యూ.

• Expunged as ordered by the Chair.

(మైక్ యివ్వడం జరిగింది )

రాష్ట్రంలో హ్యాండ్‌లూమ్ వీవర్స్ పరిస్థితి గమనిస్తున్నాము.

చైర్మన్: డోంట్ గో ఇన్ టు సబ్జెక్ట్ .

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) : మా వైపు నుండి హనుమంతరావు గారు మాట్లాడారు. సత్యనారాయణగౌడ్ కొన్ని యిస్యూస్ గురించి మాట్లాడాలని ప్రిపేర్ అయినారు. మాకు అరగంట సమయం యివ్వండి. ఇది చాలా వైటల్ యిస్యూ. సమయం యిస్తే చాలా కృతజ్ఞులము. అరగంటే అడుగుతున్నాము. మా వైపు నుండి మాట్లాడనీయండి.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) : అధ్యక్షా, అందరికీ ఆదుర్దా వుంది. ఆదుకోవాలనే యాంబిషన్ వుంది. ఇందాక వారు ముఖ్యమంత్రి చెప్పాలని రిక్వెస్ట్ చేశారు. ఆయన వచ్చారు. ఆయన వచ్చి కూర్చోగానే, జవాబు చెప్పడం కోసం లేచి నిలబడిన మంత్రిగారిని గురించి "★★ ముఖ్యమంత్రిగారిని జవాబుచెప్పమనండి" అనడం జరిగింది. అందువల్ల ముందు వారిని ఆ మాటలు విత్‌డ్రా చేసుకోమనండి. గౌరవమంత్రిగారిని పట్టుకొని అంటారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేను క్లారిఫై చేస్తాను.

చైర్మన్: ఆ రిమార్క్ విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: తమకు నా ఆవేదన అర్థం కావడం లేదు. గత హౌస్‌లో చర్చించిన అనంతరం రు . 11 కోట్లు రిలీజ్ చేశామని చెప్పారు. కాని ఒక్క పైస కూడా రిలీజ్ కాలేదు. ఈ మంత్రిగారి నుండి యింకా ఏమి ఎక్స్‌పెక్ట్ చేయాలంటారు? ఏమిటి ప్రయోజనం అంటున్నాను. చేనేత కార్మికులు పేదవారు. వారిపట్ల యింత నిర్లక్ష్యం ఎందుకు?

CHAIRMAN: No. No. There is no need for the Government to take advice from you. According to their convenience, they will give answer.

శ్రీ కాగిత వెంకట్రావు: అధ్యక్షా, చాలామంది మాట్లాడడానికి తమరు అవకాశం యిచ్చారు. ముఖ్యమంత్రిగారిని రమ్మంటే వారు లోపలికి వచ్చారు. మంత్రిగారు లేస్తే ★★ అనడం ఎంతవరకు సమంజసం ? అందరూ మర్యాద పాటించాలి. వారు అన్న దానికి అపాలజీ చెప్పాలి. ఈ రకం ప్రవర్తన మంచిది కాదు.

(ఇంటరప్షన్స్ )

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సంబంధిత మంత్రి ఆ పరిస్థితిలో వున్నారు. జవాబు చెప్పవలసింది ముఖ్యమంత్రి. మంత్రిగారిని అడిగితే కలెక్టర్‌ను అడగమంటారు. ఇలాంటి పరిస్థితిలో మంత్రివర్గం వున్నందుకు తలదించుకుంటున్నాము. శాసనసభ్యులకు చిన్నతనంగా వుంటోంది. నేను రికార్డులోకి పోనే లేదు సర్. మంత్రిగారు చెప్పినా అమలు జరగదు. ప్రయోజనం లేదు అనేది నా మాట సారాంశం .

(ఇంటరప్షన్స్)

వీవర్స్ చస్తూ వున్నారు. ఇక్కడ కూర్చోని చర్చించుకుంటే ప్రయోజనం ఏమిటి?

చైర్మన్: మీ వర్డ్ విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ కాగిత వెంకట్రావు: మంత్రిగారు మాట్లాడనేలేదు. మాట్లాడిన దానిలో బేధాభిప్రాయం వుంటేఅప్పుడు ఆలోచించవచ్చు. మంత్రిగారు జవాబు చెప్పకుండానే ★★ అనడం పొరబాటు. వారు ఆ వర్డ్ విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ ,దర్మాన ప్రసాదరావు: బడ్జెట్ వైండింగ్ స్పీచ్‌లో కూడా చెప్పాను. ఇది లక్షలాది చేనేత కార్మికుల కుటుంబాలకు సంబంధించిన సమస్య.

( మైక్ తొలగించడం జరిగింది )

చైర్మన్: కూర్చోండి.

మ.12.30

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఒక్క చిన్న క్లారిఫికేషన్. నా అభిప్రాయాన్ని కూడ వినండి.

CHAIRMAN: If you want to withdraw those words, I will give you the opportunity.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నాకు మళ్లీ అవకాశం ఇవ్వాలి.

CHAIRMAN: The remarks of Dharmana Prasada Rao are expunged.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : రికార్డుల్లోకి వెళ్లలేదండి.

శ్రీ పి. రామారావు (చీరాల) : అధ్యక్షా, చేనేత రంగం, చేనేత సమస్యల గురించి ఎప్పుడు చర్చ వచ్చినా మగ్గం నేసేటటువంటి కార్మికులకు సంబంధించిన సమస్యల గురించి, చేనేత కార్మికుల యొక్క సమస్యల గురించి ఇక్కడ చర్చిస్తాం . నూలు మిల్లు నుండి బయటకు వచ్చిన తరువాత డయింగ్ చేయవలసి ఉంటుంది. ఆ విధంగా డయింగ్ కార్మికుల కూడ పరోక్షంగా చేనేత రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు.అదే మాదిరిగా పొడుగులు చేసే కార్మికులు కూడ ఈ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఆ తరువాత నూలు మగ్గం మీదకు వస్తుంది. అయితే ఆ తరువాత కూడ ఒక కార్మికుడు మగ్గం మీద పనిచేస్తూ ఉంటే, మిగతా కుటుంబ సభ్యులు కండెలూడ్చడం, ఆ కార్మికుడికి అసిస్టెన్స్ ఇవ్వడం , ఆ విధంగా మొత్తం కుటుంబం ఇన్‌వాల్వ్ అవడం జరుగుతుంది. ఈ విధంగా అన్ని దశల్లోనూ తయారయిటేవంటి నూలు దగ్గర నుండి వస్త్రం తయారయ్యే వరకు అన్ని వర్గాల ప్రజలు దీని మీద ఆధారపడి జీవిస్తున్నారు. అయితే చివరకు బట్ట తయారయిన తరువాత, మిల్లు నుండి కాని పవర్‌లూమ్ నుండి కాని తయారయ్యే వస్త్రాలు తక్కువ ధరకు తయారుకావడం వల్ల , మగ్గాల మీద కార్మికుడు నేసిన బట్ట ధర ఎక్కువ కావడం వల్ల , చేనేత బట్టలకు మార్కెటింగ్ లేని పరిస్థితి ఈవేళ ఉంది. అందువల్ల 1985-86 సంవత్సరంలో చేనేత

పరిశ్రమ కోసం దాదాపు 22 రకాల అంశాలను రిజర్వు చేయడం జరిగింది. ఎందుకంటే మిల్లు నుండి చేనేత వ్యవస్థను రక్షించడం కోసం ఆ నిర్ణయం తీసుకొన్నా, దానిని ఇంతవరకు అమలు జరపలేదు. ఆ తరువాత 1995 సంవత్సరంలో 11 అంశాల్ని రిజర్వు చేయడం అయింది. ఇందులో లుంగీలు, చీరలు, ధోవతులు, టవల్స్, దుప్పట్లు, డ్రెస్ మెటీరియల్స్, కంబళ్లు, జంఖానాలు వంటి 11 రకాలను రిజర్వు చేసినా, ఈ రోజు వరకు ఆ అన్ని రకాలు మిల్స్, పవర్‌లూమ్స్ ద్వారానే తయారవుతున్నాయి. దానివల్ల వీటి పోటీని తట్టుకొనేందుకు చేనేత పరిశ్రమ కూడ జాకార్డ్ సారీస్, లుంగీలను గతంలో ఎక్స్‌పోర్టు చేసిన విధంగా నైజీరియా, సౌత్ ఆఫ్రికా వంటి దేశాలకు ఎక్స్‌పోర్టు చేయడం వల్ల కొంతవరకు చేనేత పరిశ్రమ ఈనాడు పవర్‌లూమ్స్ యొక్క పోటీని తట్టుకొని నిలబడగలుగుతున్నది. అయితే ఇప్పుడు ఉన్న సమస్య ఏమిటంటే, ఎక్స్‌పోర్ట్సు రకాలను నేయలేని కార్మికుడు అనేక అవస్థలకు గురవుతున్నాడు. కేంద్రప్రభుత్వం నుండి వచ్చే సహాయం సొసైటీ సభ్యులకు అందుతున్నప్పటికీ, సొసైటీ బయట ఉండే కార్మికుడు 40వ నంబరు, 60వ నంబరు చీరలు, ధోవతులు నేసే కార్మికుడు పెద్ద రకాలను నేయలేక ఈ రోజు అవస్థలపాలవుతున్నారు. అయితే కేంద్రం నుండి వచ్చే ఏ స్కీమ్ అయినా ఒక్క సొసైటీ ద్వారానే ఆ సభ్యులకు అందుతున్నది. సొసైటీ బయట ఉన్న కార్మికులకు ఏలాంటి సహాయం అందడం లేదు. వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి, మాస్టర్ వీవర్స్ మీద ఆధారపడకుండా జీవించడానికి అవకాశం లేకుండా పోతున్నది. బయట మార్కెటింగ్‌ను తట్టుకోలేక, బ్రతకలేని పరిస్థితి ఏర్పడుతున్నది. ఎక్స్‌పోర్ట్సు క్వాలిటీ , పెద్ద పెద్ద రకాలను నేయగల్గిన వారు మాత్రమే జీవించగల్గుతున్నారు. ఎక్స్‌పోర్ట్సు క్వాలిటీ నేయలేని కార్మికులు ఈ రోజున పేదరికం కానివ్వండి, దారిద్ర్యం కానివ్వండి అనుభవిస్తున్నారు. అదే విధంగా కొన్ని సందర్భాల్లో ఆకలి చావులకు గురవుతున్నారు అని ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అయితే నేను ఇప్పుడు ప్రభుత్వ దృష్టికి ప్రధానంగా తీసుకొని వచ్చేది ఏమిటంటే, ప్రభుత్వం నుండి వచ్చే సహాయం ఏదైనా సొసైటీ సభ్యులకే వస్తున్నది కాబట్టి సహకారేతర రంగంలో ఉన్న కార్మికులకు కూడ ఉపయోగపడే విధంగా స్కీమ్స్ తయారుచేయవలసిందిగా కోరుకొంటున్నాను. అంతకంటె ముఖ్యంగా సత్యం కమిటీ కూడ తన రిపోర్టులో ఒక మంచి సూచన చేయడం జరిగింది. ఈ కమిటీ చేనేత కార్మికులను మూడు రకాలుగా విభజించింది. పెద్దరకాలను, ఎక్స్‌పోర్ట్సు క్వాలిటీ గల నైపుణ్యం గల్గిన రకాలను తయారుచేసే కార్మికులు, మధ్య రకం వస్త్రాలు నేసే కార్మికులు , ఎక్కువ మార్కెటింగ్ లేని వస్త్రాలను నేసే కార్మికులు అని మూడు రకాలుగా విభజించింది. కమిటీ రికమెండ్ చేసింది ఏమిటంటే, తక్కువ నాసిరకం వస్త్రాలను నేసే కార్మికులను మధ్యరకం వస్త్రాలు నేసే కార్మికులుగా మార్చేందుకు వారికి ట్రైనింగ్ ఇప్పించడం, మధ్య రకం వస్త్రాలను నేసే వారిని ఎక్కువ రకాలైన ఎక్స్‌పోర్ట్సు రకం నేసే కార్మికులుగా తీర్చిదిద్దడానికిగాను ట్రైనింగ్ ఇప్పించాలని రికమెండ్ చేయడం జరిగింది. దాని కోసం కేంద్రప్రభుత్వం దగ్గర ఏమైన ప్రతిపాదన ఉందా? వారితో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపి అలాంటి స్కీమ్స్‌ను సహకారేతర రంగంలో ఉన్న కార్మికులకు కూడ ఉపయోగపడేటట్లుగా ఏమైన చర్యలు తీసుకొంటారా? నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే విషయం ఏమిటంటే, ఈ రోజున మనమందరం కూడ కార్మికుల యొక్క పేదరికం గురించి, దారిద్ర్యం గురించి మనం బాధపడుతూ ఉన్నాం . అయితే ఎక్స్‌పోర్టు క్వాలిటీ గల వస్త్రాలను నేసే కార్మికుల గురించి మనం పెద్దగా బాధపడవలసిన పని లేదు. అయితే బయట పోటీని తట్టుకోలేక ఆకలిచావులకు గురవుతున్న చేనేత కార్మికుల గురించి మనం ఆలోచించాలి. డ్వాక్రా గ్రూపు మహిళలు పొదుపు చేసుకొని, అట్లా పొదుపు చేసుకొన్న అమౌంట్‌కు మనం మ్యాచింగ్ గ్రాంటు ఇస్తున్న మాదిరిగానే చేనేత కార్మికులకు ఐడెంటిటీ కార్డ్సు ఇచ్చి వాళ్ల చేత సేవింగ్స్ చేయించి, దానికి మ్యాచింగ్ గ్రాంటు ఇచ్చే చేనేత బ్యాంకును ఒక దానిని ఏర్పాటు చేసినట్లయితే బాగుటుంది. ఇటీవల మా చీరాలలో అసిస్టన్స్ ఇండియా వారు ఏర్పాటు చేశారు. అది సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. కాబట్టి చేనేత కార్మికుల కొరకు ప్రత్యేకంగా చేనేత బ్యాంక్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అదే విధంగా ప్రభుత్వం ఏవైతే 11 అంశాల్ని చేనేత రంగం కోసం రిజర్వు చేసి పెట్టిందో, అవి ఖచ్చితంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడానికి ఒక విజిలెన్స్ కమిటీని వేసి, కఠిన చర్యలు తీసుకొంటూ, చేనేత రంగాన్ని రక్షించవలసిందిగా కోరుకొంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఈ 304 ద్వారా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసిన ముఖ్యమైన తక్షణమైన కొన్ని చర్యలు గురించి సమాధానం కావాలని చెప్పి ప్రస్తావనకు తీసుకొని రావడం జరిగింది.

మాకు ఒక అనుమానం వస్తున్నది . మొట్టమొదట ముఖ్యమంత్రిగారు ఒక విషయాన్ని క్లారిఫై చేయాలి. చేనేత పరిశ్రమను , దానికి సంబంధించిన సంస్థల్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు ఇప్పటికే తీసుకొందని మేము అర్థం చేసుకొంటున్నాం . అంటే చేనేత పరిశ్రమను రాష్ట్రంలో పూర్తిగా నిర్మూలించాలనే అభిప్రాయానికి వచ్చారా? దానిని క్లారిఫై చేయాలి. రెండవది, మీరు తీసుకున్న నిర్ణయాల పరంపర చూస్తే, చేనేత పరిశ్రమను పూర్తిగా ఎత్తివేయాలనే ఆలోచనకు వచ్చినట్లుగా మాకు అర్థం అవుతున్నది. ఈ పరిశ్రమ మీద ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని 30 లక్షల మంది బ్రతుకుతున్నారు. మీరు తీసుకున్న చర్యలను ఒక్కొక్క దానిని చూస్తే, ఇప్పటికే ఆప్కో సేల్స్ తగ్గించివేశారు. పారిశ్రామిక మార్పుల వల్ల కలిగే నష్టం కొంత కాగా, మీరు చేపట్టే చర్యల వల్ల పరిశ్రమ పూర్తిగా మూతపడే ప్రమాదం ఏర్పడుతున్నది. దాని గురించి సమాధానం చెప్పండి. అదే విధంగా ఆప్కో అవుట్‌లెట్స్ మూసివేస్తున్నారు. ఆప్కో సంస్థ యొక్క వ్యాపార పరిధిని తగ్గించి వేస్తున్నారు. గతంలో ప్రభుత్వోద్యోగులకు ఆప్కో బట్టలు కొనుగోలు చేసేందుకుగాను లోన్స్ మంజూరు చేసే వాళ్లు. దానిని తీసివేశారు. 11 అంశాల్ని చేనేత రంగాన్నికి రిజర్వు చేశామని గతంలో చెప్పారు. దానిని పాటిస్తున్న దాఖలాలు ఎక్కడా లేవు. అదే విధంగా చేనేత కార్మికులను ఆదుకొనే నిమిత్తం 11 కోట్ల రూపాయాలు రిలీజ్ చేస్తామని గతంలో హౌజలో అస్యూరెన్స్ ఇచ్చారు. ఇంతవరకు ఒక్క పైస కూడ రిలీజ్ కాలేదు. ఇప్పుడు మళ్లీ 15 కోట్ల రూ.లు శాంక్షన్ చేయడానికి చర్యలు తీసుకొంటామని చెప్పడం కేవలం ఈ సెషన్ అయ్యేవరకు గొడవ లేకుండా ఉండేందుకు మాత్రమే మాయమాటలు చెప్పే ప్రయత్నంగా మాకు కనిపిస్తున్నది.

మ 12.40

జీడిమెట్లలో వున్నటువంటి భూమి అమ్మేసి ఆ డబ్బు ఆప్కోకు యిస్తే సంఘానికి చెల్లిస్తాము అంటున్నారు. 22 నెలలుగా ఈ ఆప్కోకు మార్కెట్ ఫెసిలిటీస్ కల్పించే అవకాశాలు లేకుండా, సంఘాలకు డబ్బు ఇవ్వకుండా ఉంటే, ఆ సంఘాలు ఇప్పటివరకు 21 నెలలకు సంబంధించినటువంటి వడ్డీ , ఏదైతే ఉందో దానిని చెల్లించే పరిస్థితి లేదు. దీనికి 21 నెలలకు వచ్చే వడ్డీ ఎంత అవుతుంది? ఆ వడ్డీ చెల్లిస్తారా? పేదలకు సంబంధించిన సంఘాలు ఎలా సస్టైన్ అవుతాయి? గత ప్రభుత్వంలో వీరికి ఇన్స్యూరెన్స్ వుండేది. ఈ ప్రీమియమ్ కూడా కట్టలేరా? ప్రీమియమ్ కట్టే పరిస్థితి కూడా ప్రభుత్వానికి లేదా? ఈ పద్ధతేమిటి? ఆప్కో ఉద్యోగులను 500 మందిని తీసి వేస్తాము అంటున్నారు. విఆర్ఎస్ అప్లై చేశారు. గత 8 నెలలుగా ఆ ఫైలు పెండింగులో వుంది. దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఏమిటీ చర్య? తక్షణం మీరు చేయవలసిన కార్యక్రమాలు వున్నాయి. ఇతర విషయాల గురించి తరువాత చూద్దాము. ఆప్కో కార్మికులకు మీరు రూ. 50 కోట్లు చెల్లించండి. మీరు ఈ సంస్థను మూసివేస్తే , తదుపరి చేనేత పరిశ్రమ ఈ రాష్ట్రంలో లేదంటే దీనికి ప్రత్యామ్నాయంగా మీరు ఏమైనా అవకాశాలు చూస్తున్నారా? ఏ కార్యక్రమాలను చేపట్టబోతున్నారు? అది లేకుండా చేసినట్లయితే సాఫీగా వుంటున్న వారి జీవనం కుంటు పడుతుంది. వారి కళ్లలో నెత్తురు పడుతున్నది. రోజు రోజూ పదుల సంఖ్యలో ఈ జిల్లాలో చనిపోతున్నారు. సంఘాలకు పూర్తిగా యాక్టివిటీ లేకుండా పోయింది. మీ కార్యక్రమం ఏమిటి? మీరు ఏమి చేయదలచుకున్నారు? కార్మికులు పేదవారు. వారు గట్టిగా అడగలేరు. యాజిటేషన్ చేస్తే దాని ద్వారా మీలో కరుడు కట్టిన మానవత్వం కరుగుతుందనుకుంటే, మీరు తుపాకులతో వారిని చంపుతున్నారు. వెంటపడుతున్నారు. కొడుతున్నారు. వారు ఎలా మీకు చెప్పుకుంటారు? శాసన సభ్యులను చెప్పుకోనివ్వరు. మీరు చెప్పిన సమాధానాన్ని అమలు చేసే పరిస్థితి లేదు. ఏ విధంగా మీరు నిలబడదలచుకున్నారు? ఏ విధంగా దానికి ప్రత్యామ్నాయం చేస్తారు? ఉపసంఘాలు కూడా అక్కడక్కడ యాజిటేషన్ చేస్తూ వుంటే కాంగ్రెసు పార్టీ నాయకులు వాళ్లను ఊరడించడానికి వెళితే, వారి సమస్యలను తెలుసుకోవడానికి వెడితే అర్జంటుగా ఉపసంఘాన్ని కాంటాక్ట్ చేశారు. ఆ ఉప సంఘం యొక్క మినిట్స్ నేను చూశాను. తక్షణం వారిని ఆదుకోవడానికి సరైన చర్యలు తీసుకునే ఆలోచన వుందా? ఆ ఆలోచన చేయండి. అలా చేయక పోవడం తప్పు కాదా? వ్యవసాయ కార్మికులకు సంబంధించి చూసినట్లయితే, ఇప్పుడు చేనేత కార్మికులు పోనీ వ్యవసాయానికి వెళదామనుకుంటే , యిక్కడి కంటే గడ్డు కాలం అక్కడ దాపరించే పరిస్థితి వుంది. ఇది చాలా

దురదష్టకరం . 1994–95 తరువాత ఈ రాష్ట్రంలో చేనేత పరిశ్రమను పద్ధతి ప్రకారం, కుట్ర చేసి దానికి సంబంధించిన ఆస్తులను అన్నింటినీ అమ్మేస్తున్నారు. పరిశ్రమలను అమ్మడం ధర్మం కాదు. ముఖ్యమంత్రి గారు దయతో పేదల పట్ల ఆలోచన చేయండి . అనేక కార్యక్రమాలకు రూ. వందలాది కోట్లు ఖర్చు చేస్తున్నారు. మరి దీనికి రూ. 50 కోట్లు రిలీజ్ చేయండి. 21 నెలలుగా పెండింగులో వున్న సంఘాలకు ఆ డబ్బు యిచ్చి వెంటనే వాటిని ప్రారంభించండి. జనతా బట్ట అనే పథకం వుండేది. దానిని పెట్టండి . ప్రక్కన వున్న తమిళనాడులో రూ.200 కోట్లు పెట్టుబడి పెట్టి ఆ కుటుంబాలను వారు ఆదుకుంటూ వుంటే , ప్రధానమైన ఈ పరిశ్రమ వర్థిల్లుతున్న పరిస్థితిని మీరు ఈ 5 సంవత్సరాలుగా నిర్వీర్యం చేస్తున్నారు. దీనిని గురించి ఆలోచన చేయండి. మీరు ఈ సభలో , ఇప్పుడు స్పష్టమైన విధంగా వారికి ఆత్మ విశ్వాసం కల్పించే విధంగా హామీని యివ్వండి. అప్పుడే మేము ఈ పరిశ్రమలో మనగలుగుతాము. ప్రభుత్వానికి కొంతమందికి ఆబ్లిగేషన్ అవుతుంది. పరిశ్రమ కష్టాలలో వుంది. ఆ పరిశ్రమను మూసి వేసే పద్ధతి మంచిది కాదు. కొన్ని నిర్ణయాలు చేయాలి. సోషల్ ఆబ్లిగేషన్ అయినప్పటికీ, కష్టాలలో వుండే పరిశ్రమలను ఆదుకోవలసిన పరిస్థితి, నిర్ణయాలు చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా వుంది. ఈ304 ద్వారా వెంటనే ప్రభుత్వం రూ. 50 కోట్లు వెంటనే యివ్వాలి. విఆర్ఎస్ ప్రకటించిన వారికి చెల్లించడం కోసం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడ్డంకులు తొలగించండి. ఇతర సమస్యల గురించి ప్రతిపక్షాలు చెప్పాయి ఈ సమస్యపై స్పష్టమైన విధంగా కనీస నిర్ణయాలను మేము ఆశిస్తున్నాము.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, వ్యవసాయం తరువాత దాదాపు 8 లక్షల కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడుతున్న పరిశ్రమ చేనేత పరిశ్రమ. ఈ రంగం యొక్క సమస్యల మీద మనం చర్చిస్తున్నాము. ఇది అత్యంత బాధాకరంగా వుంది . ఈ చేనేతల కార్మికుల సమస్యలకు కారణాలు ఏమైనా చేసే వృత్తి మీద ఆధారపడిన వారు ఈ రోజు పడుతున్న బాధలు వర్ణించనలవి కానివి. అందుకు కారణాలు పెరుగుతున్న మెకనైజేషన్, మోడ్రనైజేషన్‌లకు అనుగుణంగా చేనేత కార్మికులకు తర్ఫీదు పొంది నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయలేకపోవడం వల్ల , అధునాతనమైన డిజైన్స్ లేకపోవడం వల్ల, క్వాలిటీ డయింగ్ అందుబాటులో లేకపోవడం వల్ల మార్కెటులో తట్టుకోలేకపోతున్నారని సభ ద్వారా సభ్యుల దృష్టికి తెస్తున్నాను. కనుకనే దీర్ఘకాలికం అయిన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారి సారధ్యంలో గతంలో ఈ రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం తీసుకున్న కార్యక్రమాలను సక్రమంగా అమలు జరిగేలా చూడ వలసిన అవసరం వుంది . ఒక వైపు రాష్ట్రంలో చేనేత కార్మికులు కేవలం జనతా బట్టల మీద ఆధారపడినపుడు ఈ రోజున కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకాన్ని దాదాపుగా ప్రక్కకు వేయడం, ఆనాడు నేయబడిన బట్ట ఉచితంగా యిచ్చినా ఎవరూ తీసుకోలేని పరిస్థితి ఈ రోజు రాష్ట్రంలో వచ్చింది. సగం ధరకు యిచ్చినా, ఉచితంగా యిచ్చినా తీసుకోక పోవడానికి కారణం నాణ్యతలోని లోపమే. కొంతమంది స్వార్థపరులు ప్రవేశ పెట్టిన ఆ బట్ట నాణ్యతా లోపం వల్ల ఈ రోజు ఈ పరిస్థితి వచ్చింది . నేను స్పష్టంగా కోరేది ఒక్కటే, ఎపెక్స్ బాడీ ఏదయితే వుందో దాని పని తీరులో లోపం వుంది. అక్కడ పని చేస్తున్న సిబ్బంది విధానాలు సరిగా లేవు. ముందుగా ఆప్కోను పటిష్టం చేసి మార్కెటింగ్ సౌకర్యాలని పెంచవలసిన అవసరం వుంది . ఆప్కో సకాలంలో ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు డబ్బు చెల్లించలేని పరిస్థితులు వుండటం వల్ల ఆ సహకార సంఘాలు చేనేత కార్మికులకు నూలు లేక, అప్పు యివ్వలేని పరిస్థితి వల్ల ఈనాడీ పరిస్థితి వుంది. ఈ మధ్య నేను చేనేత కార్మికుల సమస్యలను చూడాలన్న ఉద్దేశ్యంతో కొన్ని గ్రామాలకు వెళ్లినప్పుడు చేనేత కార్మికుల దగ్గర నిల్వలు వుండి పోయాయి. ఏమీ చేయలేని అగమ్యగోచర స్థితిలో వారున్నారు. కనుక నేను ఒకటే స్పష్టంగా మనవి చేస్తున్నాను. సహకార రంగంలో మనకు ఒక లక్షా 60 వేల మగ్గాలున్నాయి, మిత్రులు రామారావు గారు చెప్పినట్లు ఇతర రంగంలో ఒక లక్షా 47 వేల మగ్గాలు వున్నాయి. అంటే మొత్తం మూడు లక్షల మగ్గాలు ఈ రోజు రాష్ట్రంలో వున్నాయి. చేనేత సహకార సంఘాల పరిస్థితులు యిలా వుంటే, సహకారేతర రంగంలో చేనేత పరిశ్రమ పరిస్థితి యిలాగే వుంది. అలాగే పవర్ లూమ్స్ మన రాష్ట్రంలో చాలా తక్కువగా వున్నాయి. కాబట్టి కంపేరిటివ్‌గా యితర రాష్ట్రాలను చూసినట్లయితే తమిళనాడులో 2 లక్షల 35 వేలు వుంటే, మహారాష్ట్రలో 5 లక్షల 50 వేలు, గుజరాత్‌లో 3 లక్షల 3 వేలు వున్నాయి. కానీ మనకు 43 వేల 440 పవర్ లూమ్స్ మాత్రమే వున్నాయి. ఆ రాష్ట్రంలో పవర్ లూమ్స్ ద్వారా నేసిన బట్టతో మన చేనేత

బట్టకు పోటీ కావడంతో , మన చేనేత బట్ట మార్కెటింగ్ చేయలేని పరిస్థితిలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం 11 రకాలైన వస్తువులను చేనేత రంగానికి రిజర్వు చేస్తే, దానిని ఖచ్చితంగా మనం అమలు చేయలేక పోతున్నాము. ఈ విషయాన్ని నేను స్పెసిఫిక్‌గా చెపుతున్నాను. ఆ 11 రకాల బట్టలను రిజర్వు చేయకుండా ప్రక్క రాష్ట్రంలో పవర్ లూమ్స్ తయారుచేసి చేనేత క్రిందకు తీసుకు రావడంతో చేనేత కార్మికుల పరిస్థితి దయనీయంగా వుంది. కనుక రిజర్వు చేసిన వస్తువులను తప్పనిసరిగా అమలు అయ్యేలా చేసినప్పుడే చేనేత కార్మికులకు కొంతైనా మేలు జరుగుతుంది.

ముఖ్యంగా వారి ఆరోగ్య పరిస్థితులు చాలా బాధాకరంగా వున్నాయి. ఆస్తమా, టిబి, ఉదరకోశ వ్యాధులు వచ్చి చాలా మంది బాధలు పడుతున్నారు. కాబట్టి వీరిపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది . చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ఈ రోజు డబ్ల్యుటిఓ నిర్ణయాల తరువాత మనం మార్కెట్‌లో కాంపిటీషన్ ఎదుర్కోబోతున్నాము. చేనేత కార్మికులకు కామన్ వర్క్ షెడ్స్ ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వుంది. ప్రాథమిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఏర్పాటు చేయాలి. నేత ప్రాసెసింగ్ కానీ, రంగుల అద్దకం గాని, డిజైన్ వేయడంలో నైపుణ్యాలను పెంచడానికి శిక్షణా కార్యక్రమాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయవలసి అవసరం వుంది . కామన్ వర్క్ షెడ్స్ తప్పక ఏర్పాటు చేయాలి. ఈరోజు సింథెటిక్ వస్త్రాల మీద మోజు తగ్గుతున్నది. యూరోపియన్ కంట్రీలు కూడా నేత బట్టపై మోజు చూపిస్తున్నారు. ఈ పరిస్థితులలో చేనేత కార్మికులు అధునాతనమైన డిజైన్స్ , క్వాలిటీ క్లాత్‌ను యివ్వడానికి మనం కార్యక్రమాలను తీసుకోవలసిన అవసరం వుంది. అదే విధంగా ప్రభుత్వం బట్టవిషయంలో కూడా సకాలంలో బకాయిలు చెల్లించాలి. దుర దృష్టవశాత్తు రూ. 26 కోట్లు బకాయిలు వున్నాయి. ఇప్పటివరకు వారికి యిచ్చింది చాలా తక్కువగా వుంది . ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించడమే కాకుండా వారికి వాటా ధనంగా యిస్తున్న రూ.15 కోట్లు సరిపోదు. దానిని కనీసం రూ. 50 కోట్లుగా పెంచవలసిన అవసరం ఏర్పడుతున్నది. మార్జిన్ మనీ గానీ, ఇతరత్రా మార్కెటింగ్ కి కూడా మనం ధనాన్ని పెంచాలనీ, అలాగే ఇస్తున్న సబ్సిడీ ని డైరెక్టుగా వీవర్స్‌కే యివ్వవలసి వుంది. మనం 10 శాతం, 20 శాతం, 30 శాతం యిచ్చినా కూడా చేనేత కార్మికులకు నేరుగా వెళ్లే లాగా చూడవలసిన అవసరం వుంది. మ. 12 .50

గతంలో తీసుకున్న నిర్ణయాలు ఏమి అయితే వున్నాయో – ట్రయినింగ్‌గాని, హాండ్లూమ్ డెవలప్‌మెంటు సెంటర్సుగాని, క్వాలిటి డయింగు యూనిట్స్‌గాని, ఎంకరేజ్‌మెంటు ఆఫ్ హాండ్లూమ్ విలేజ్ డెవలప్‌మెంటు గాని, వీటినన్నిటిని కూడా సక్రమంగా చూడవలసిని బాధ్యత ప్రభుత్వం మీద వుంది . డెవలప్‌మెంటు ఆఫ్ ఎక్సుపోర్టు ప్రాజెక్టు మరొక స్కీమును పెట్టాలి . ఈరోజు అడ్వర్టయిజ్‌మెంటు చాలా ముఖ్యం . అడ్వర్టయిజ్‌మెంటు లేని రోజు లేదు . చేనేత పరిశ్రమకు మంచి మార్కెటింగు కల్పించాలి . మంచి పబ్లిసిటి ఇవ్వాలి . సకాలంలో వారికి బకాయిలు ఇచ్చే విధానం వుండాలి . టైమ్ బౌండు లో వారికి బాకాయిలు వెళ్లే లాగా చూడాలి అని ముఖ్యమంత్రిగారితో కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

(అంతరాయం )

శ్రీ సత్యనారాయణ గౌడ్ః నాకు అవకాశం ఇవ్వండి? ...ఇది ఏమి సిస్టమ్ ....

ఛైర్మన్ ః మీకు అర్థం కాదు ... అర్థం చేసుకుంటె అర్థం అవుతుంది ....

శ్రీ ఆర్ . పాపారావు ః వ్యవసాయం తరువాత పెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమ . దానితోబాటు పవర్‌లూమ్స్ పరిశ్రమ ఏది అయితే వుందో ఆ పరిశ్రమపై ఆధారపడిన అనేక మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటూ చనిపోతున్నారు . నేను శాసనసభ్యుడిగా అయిన తరువాత గత సంవత్సరం నర కాలంలో నా నియోజకవర్గం అయిన సిరిసిల్ల లో దాదాపు

50 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు . వాటిపై ఈ మధ్య హిందూ పేపరుకు సంబంధించిన జర్నలిస్టు సిరిసిల్లకు వచ్చి వివరంగా విషయాలను సేకరించి నిన్న రాత్రి అంతా స్టార్ టివి .లో ప్రసారం చేశారు . అంటె, ఈ హత్యల గురించి, సిరిసిల్ల గురించి దాని యొక్క ఇన్‌టెన్సిటి గురించి మనం, యావత్ ప్రపంచం చూసే పరిస్థితి ఉత్పన్నం అయింది . ముఖ్యంగా, మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రిగారు, మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా పయనింపచేయాలని, ఆరకంగా 2020లో అనేక కార్యక్రమాలు చేపట్టి ఆ విధంగా ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న తరుణంలో ఈ విధంగా కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా విచారించదగిని విషయం . ప్రభుత్వం అనేది తల్లిదండ్రుల పాత్రగా బాధ్యత వహించవలసి వుంది . అన్ని వర్గాల ప్రజలను, ముఖ్యంగా చేనేత కార్మికులు, పవర్‌లూమ్ కార్మికులుగాని ఎందుకు చనిపోతున్నారు అనేది ప్రభుత్వం తెలుసకోవలసిన బాధ్యత వుంది . ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం వుంది . కారణాలు కూడా వెతుక్కోవలసిని అవసరం వుంది . ముఖ్యంగా అఆగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసే కార్మికులు సిరిసిల్లలో వున్నారు . వారు దానిని తీసుకువచ్చి ముఖ్యమంత్రిగారికి కూడా చూపారు . స్పీకరుగారికి కూడా చూపడం జరిగింది . ఇవాళ ప్రభుత్వ పరంగా ఎన్నో సొసైటీలకు రాయితీలు కల్పించడం జరుగుతున్నది . బోగస్ సొసైటీలకు రాయితీలు కల్పిస్తున్నారు . అసలైన కార్మికులకు ఆటంకాలున్నాయి . నా నియోజకవర్గంలో, ఈ కమ్యూనిటి వున్నారు . ముఖ్యంగా మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో చేనేత పరిశ్రమ గురించి ఇచ్చారు తప్ప పవర్‌లూమ్స్ గురించి ఏమీ చెప్పలేదు . ఆంధ్రప్రదేశ్‌లో 43 వేల కార్మికులు వుంటె, సిరిసిల్లలో 12 వేల కార్మికులు వున్నారు . 20 వేల మరమగ్గాలున్నాయి . ఆంధ్రప్రదేశ్‌లో సగ భాగం కార్మికులు ఇక్కడ వున్నారు . వారు ఉత్పత్తి చేసిన బట్టలకు మార్కెట్‌లో గిట్టుబాటుధరలు లేక వారి యజమానులు లే ఆఫ్ ప్రకటించడం వల్ల విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . కాబట్టి, వారికి ప్రభుత్వపరంగా ఏదైనా ఇన్‌స్యూరెన్సు స్కీముగాని, ఒక్కొక్క కుటుంబానికి, పేదవారికి లక్షరూపాయలు ఎక్సుగ్రేషియా ప్రభుత్వం తరపున ప్రకటించాలని నేను కోరుతున్నాను . ఈ పద్మశాలి కమ్యూనిటి వుందో చాలా సున్నితమైన మనస్కులు వారు . వారు పని దొరుకనప్పుడు దొంగతనాలకుగాని, ఎక్స్ట్రీమిస్టు వైపుగాని పయనించకుండా కేవలం ఆత్మహత్యలకు పాలుపడుతున్నారు . కాబట్టి, కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని, బాధ్యత వహించి, వారికి ఆల్టర్‌నేటివ్‌గా ఏమిచేయగలుగుతామని ఆలోచించాలి . అందుకు అధికారులను అక్కడికి ముఖ్యమంత్రిగారు పంపించి సిరిసిల్ల సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని నేను కోరుతున్నాను . ఈవిషయాన్ని ఎన్నోసార్లు గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి చెప్పడం జరిగింది . వారిని పిలిపించి కౌన్సిలింగు ద్వారా మాట్లాడి వారు ఎందుకు ఈవిధంగా చేసుకుంటున్నారని కోరవలసి వుంది . ఉత్పత్తి చేసిని బట్టకు ఫ్యాషన్ టెక్నాలజి ద్వారా మరియు డబ్లుటిఓ ప్రపంచ మార్కెట్‌లో బయట దేశాలో డిమాండు వున్న బట్టను ఉత్పత్తి చేసేవిధంగా డైవర్సిఫికేషన్ చేస్తే గిట్టుబాటుధర పొందే అవకాశం వుంది . పవర్‌లూమ్‌కు సంబంధించి ఎలక్ట్రిసిటి ఛార్జి వాటి వల్ల కూడా లేఆఫ్ ప్రకటించడం జరుగుతున్నది . పాతసామానులకింద పవర్‌లూమ్‌లను – విడిభాగాలను అమ్ముతున్నారు . కాబట్టి, ఆత్మహత్యలు చేసుకునే కుటుంబాలకు సంబంధించి మహిళలకుగాని, పిల్లలకుగాని, వారికి హాస్టల్స్‌ను ఏర్పాటుచేసి, వారిని చదివించాలి . అంతేకాకుండా, వారి భార్యలకు ప్రత్యేకంగా ఆల్టర్‌నేటివ్ సోర్సు చూపాలి . సిరిసిల్లలో పవర్‌లూమ్స్ కార్మికులు పొద్దున 5 గంటలకు లేచి రాత్రి 12 గంటలవరకు కూడా పనిచేసుకుంటున్నారు . రాట్నాలను త్రిప్పుతుంటారు . పిల్లలకు పాలు ఇస్తుంటారు . ఒకవైపు వంటచేస్తుంటారు . భర్తలు తాగి వచ్చి తంతూ వుంటె పడుతుంటారు . ఈవిధంగా వారు బాధలుపడుతున్నారు . తప్పకుండా, ఈ విషయంలో జిల్లా అధికారులను, రాష్ట్ర అధికారులను పంపించి, వారి పరిస్థితిని గమనించాలి . ఎన్నిసార్లు డైరెక్టరును కోరడం జరిగింది . ఇప్పటికైనా ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని, వారిని ఎట్లా, ఆదుకోవాలి, ఆత్మహత్యలు చేసుకోవడాన్ని ఎట్లా ఆపగలుగుతామని ఆలోచించాలి . దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ పి . భూమన్న ః అధ్యక్షా, చేనేత కార్మికుల సమస్యల గురించి ఏది అయితే చర్చకు వచ్చిందో అది గత 19 తారీఖు నుంచి అజెండాలో వస్తున్నది కాని నేడు చర్చకు వచ్చింది . ఈ సందర్భంగా కాంగ్రెసు గౌరవసభ్యులు చేసిన రిమార్కు మీద వివరిస్తున్నాను . వారి సంస్కృతికి విడిచి పెడుతున్నాను . అయితే, ఇది సీరియస్ ఇష్యూ . వారు కూడా సీరియస్ ఇష్యూ అనుకుంటున్నారు . ఇటువంటి వ్యక్తులు కార్మికుల గురించి ఈవిధంగా మాట్లాడుతున్నారు . అయితే, 5 రోజుల నుంచి, ఈ సమస్యను చర్చించకుండా అడ్డుకున్నది కాంగ్రెసు సభ్యులే ....

మ.1.00

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

DR.Y.S.RAJASEKHAR REDDY: He is speaking irrelevant things.

SRI T.JEEVAN REDDY (Jagtial) : Let him withdraw.

శ్రీ పి.భూమన్న ః అధ్యక్షా, మొన్న 23వ తారీఖు నాడు, అక్కడ వున్న వారు ధర్నా చేసిన రోజున, తెలుగుదేశం సభ్యులు చేనేత కార్మికుల గురించి చర్చించుకుందామని అన్నారు. అదే విధంగా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు కూడా మనం చేనేత కార్మికుల గురించి మాట్లాడుకుందామని అపీల్ చేసారు.

DR.Y.S.RAJASEKHAR REDDY: This is not correct. He cannot speak like this.

శ్రీ పి.భూమన్న ః అయితే ఈ చర్చను రానీయకుండా సస్పెండ్ అయి, మార్షల్స్ చేతుల మీద కిలకిలా నవ్వుకుంటూ బయటకు వెళ్లిపోయారు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

DR.Y.S.RAJASEKHAR REDDY: No, this is not correct. He is speaking all irrelevant things. He wanted to divert the issue. Ask him to speak on the subject. He should confine himself to subject only. అధ్యక్షా, గత 5 రోజులుగా ఈ చర్చ జరుగకుండా ఆపింది మేమే అంటున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి 'ఎస్' అని బిగ్గరగా వినవచ్చింది)

దయచేసి గుర్తుకు తెచ్చుకోమని చెబుతున్నాను. పూర్తిగా పనికిమాలిన విషయాలను అన్నిటినీ సభ దృష్టికి తీసుకొచ్చి, వారి ప్రభుత్వం అధికారంలో వుందనే విషయం కూడా మరచిపోయి ..........

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

మీ ప్రభుత్వాన్ని అభిశంసించుకోడానికి మీరే ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చుకున్నారు, నిర్లజ్జగా, నిస్సిగ్గుగా. మీరా సభా సమయాన్ని వృధా చేసింది, మేమా? మేము కాదు. We are never a party to it. అర్ధరాత్రి అయినా కూడా ఒక్కొక్క రోజు, మేము చర్చించడానికి సిద్ధంగా వున్నామని చెప్పాము. సభను అర్ధాంతరంగా .........

(మైకు కనక్షన్ తొలగించబడింది)

అధ్యక్షా, ఇదేమి పద్ధతండీ, నేను పూర్తి చేయనే లేదు, మీరు మైకు కట్ చేసారు.

CHAIRMAN: I have given you mike. You have already told. You have made your point very clear.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మినిస్టర్‌గారు సమాధానం చెబుతున్నారు. వారు చెప్పిన తరువాత నేను సప్లిమెంట్ చేస్తాను.

DR.P.SHANKAR RAO (Shadnagar) : He is not speaking on the subject. ఇర్రిలవెంట్‌గా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేనైతే భూమన్న గారికి సబ్జక్టే మాట్లాడమని చెప్పాను. మీకైతే నేను చెప్పలేను కాని, మా మినిస్టర్ గారికి సబ్జక్టే మాట్లాడమని చెబుతున్నాను. మీ మాదిరిగా సబ్జక్ట్ లేకుండా మాట్లాడే పరిస్థితి వుండదు. అందుచేత సబ్జక్టే మాట్లాడమని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : మీరు మాట్లాడమన్న సబ్జక్ట్ అదేనా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : వారు ఏమి మాట్లాడుతున్నారో చూసే పరిస్థితిలో కూడా లేరు. మీరు మాట్లాడితే అది మొత్తం సబ్జక్ట్. వేరేవారు మాట్లాడితే అది సబ్జక్టే కాదని అనే పరిస్థితి వుండకూడదు. వారిని చెప్పనివ్వండి, ఇంకా ఏదైనా సప్లిమెంట్ చేయమంటే నేను చేస్తాను.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, What is this? ముఖ్యమంత్రిగారు విన్నారో లేదో, వారు మాట్లాడిన విషయం. ......

CHAIRMAN: No, no. Please take your seat. మంత్రిగారిని మాట్లాడనివ్వండి.

SRI D.SRINIVAS: I would like to bring to the notice of the Hon'ble Chief Minister as to what the Minister has just spoken. ముఖ్యమంత్రిగారు అన్నారు, ఆయన సబ్జక్టే మాట్లాడుతున్నారని.......

CHAIRMAN: The Leader of the Opposition has already brought it to the notice of the House. Please resume your seat.

శ్రీ డి.శ్రీనివాస్ : మా వారికి మేము చెప్పుకోగలుగుతామని ముఖ్యమంత్రిగారే అన్నారు. ..........

CHAIRMAN: The Leader of the Opposition has already spoken about this. Please resume your seat.

శ్రీ పి.భూమన్న ః  అధ్యక్షా, 1987లో 529 లూమ్స్ వున్నాయి. కోపరేటివ్ సెక్టార్‌లో 324, అవుట్‌సైడ్ కోపరేటివ్ సెక్టార్‌లో 205 వున్నాయి. 1990 వ సంవత్సరం వచ్చేసరికి, అవి ఎంతకు దిగజారాయంటే, 203కు. కోపరేటివ్ సెక్టార్‌లో అయితే 109, అవుట్‌సైడ్ కోపరేటివ్ సెక్టార్‌లో అయితే 94 కు వచ్చాయి. ఈ విధంగా 1987లో 529 లూమ్స్ వుంటే, 1990 వచ్చేసరికి 203కు వచ్చాయి. 300 మంది కార్మికులు వృత్తిని ఒదిలిపెట్టి పోయారు. చేనేత కార్మికులు పవర్ లూమ్స్ పోటీని తట్టుకోలేక వృత్తిని విడిచిపెట్టి వెళ్లిపోయారు.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, ఇంకొక విషయం కూడా చెప్పాలి. ఈ పవర్ లూమ్స్ పోటీని తట్టుకోలేక, 1990-91లో గుంటూరు, ప్రకాశం, క్రృష్ణ జిల్లాలలో 110 సూయిసైడ్స్, 52 సూయిసైడ్స్ – ఆ విధంగా జరిగాయి. గత ప్రభుత్వ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు పవర్ లూమ్స్ పోటీకి తట్టుకునే విధంగా, మొత్తం భారత దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా మొత్తం నేత కార్మికుల లూమ్స్‌ను మాడర్‌నైజ్ చేసారు. వారికి మాడర్న్ టెక్నిక్స్‌లో ట్రైనింగ్ ఇప్పించారు. వీవింగ్, డైయింగ్‌లో ట్రైనింగ్ ఇప్పించారు. అదే విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ను కల్పించారు. నేను ఉదాహరణలు ఇస్తున్నాను. ఏ రాష్ట్రంలో ఎంతెంత ........

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ (డోర్నకల్) ః ఎక్కడెక్కడ ఎంతెంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారో కూడా చెప్పండి.

ఛైర్మన్ ః రెడ్యానాయక్‌గారూ, ప్లీజ్ ..................

శ్రీ పి.భూమన్న ః ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విధంగా పవర్ ప్రాజెక్ట్ స్కీమ్, హాండ్‌లూమ్ డవలప్‌మెంట్ సెంటర్స్, క్వాలిటీ డైయింగ్ యూనిట్స్, ఇంటిగ్రేటెడ్ హాండ్‌లూమ్ విలేజ్ డవలప్‌మెంట్ స్కీమ్, వర్క్ షెడ్ స్కీమ్, హెల్త్ ప్యాకేజ్ స్కీమ్, త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ వంటి స్కీమ్‌లను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది.

గత 6 సంవత్సరాలలో, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో , మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రు.29.19 కోట్లు ఖర్చు చేస్తే, కర్ణాటకలో రు.31.00 లక్షలు, కేరళలో రు.15.00 కోట్లు, తమిళనాడులో 13.00 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా హాండ్‌లూమ్ డవలప్‌మెంట్ సెంటర్స్, క్వాలిటీ డైయింగ్ యూనిట్స్, ఏ విధంగా చేసారంటే, ఆంధ్ర ప్రదేశ్‌లో రు.20.00 కోట్లు ఖర్చు పెట్టాము, కర్ణాటకలో రు.1.45 కోట్లు, కేరళలో రు.5.13 కోట్లు, తమిళనాడులో రు.19.00 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ హాండ్లూమ్ విలేజ్ డవలప్‌మెంట్ స్కీమ్‌లో ఒక విలేజ్‌ను ఎడాప్ట్ చేసుకుని, ఇటువంటి స్కీమ్స్‌ను ఇతర రాష్ట్రాలు ఏ విధంగా డవలప్ చేసాయంటే, ఆంధ్ర ప్రదేశ్‌లో రు.7.00 కోట్లు, కర్ణాటకలో రు.41.00 లక్షలు, కేరళలో అయితే రు.1.00 కోటి, తమిళనాడులో రు.2.00 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

మొత్తం వీవర్స్ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, పవర్‌లూమ్స్‌ను పోటీని తట్టుకునే విధంగా, వారి ప్రొడక్టివిటీ పెంచాలనీ, ప్రొడక్షన్ ను పెంచాలనీ, ఆదాయాన్ని పెంచాలనీ, మొత్తం లూమ్స్ అన్నీ మాడర్‌నైజ్ చేసారు.
మ 1.10

ఈ సందర్భంగా సత్యం కమిటి రిపోర్ట్ చెప్పాలి. ఆంధ్రప్రదేశ్‌లో మాడ్రనైజేషన్ పథకాలు ఏ విధంగా చేపట్టారంటే, మిగతా రాష్ట్రాలతో చూసినట్లయితే, ఉదాహరణ చెబుతాను. వారు వ్రాసింది తమకు చదివి వినిపిస్తాను. " The Andhra Pradesh lanuched crash programme for assisting the handloom weavers in modernizing their existing looms and also for acquiring modern looms under the " Programme Modifications, Additional Attachment Changes" in the looms developed by the Weavers Service Centres which proposes to be popular. The other State Governments may also emulate the example of Andhra Pradesh Government by encouraging the setting up of Weaver Service Centres to bring about the effective changes or adopt the Andhra Pradesh technology which may increase the productivity for the weavers. " వాస్తవాలు ఈ విధంగా ఉంటే, వారు దీనిని వక్రీకరించి మాట్లాడుతున్నారు. 5 రోజుల క్రిందట వారంతా స్పీకర్‌గారిచే సస్పెండ్ అయి కిలకిలా నవ్వుతూ బయటకు వెళ్లారు. అదంతా ప్రజలు చూస్తూనే ఉన్నారు. వారు నవ్వుతూ ఉన్నారు. ఇది మా కోసం చేయలేదు, వారి కోసం చేసుకున్నారని ప్రజలు అలా అర్థం చేసుకున్నారు. సదరన్ స్టేట్స్ హ్యాండ్‌లూమ్స్ మీటింగ్ చెన్నైలో ఫిబ్రవరి 14వ తేదీన జరిగింది. దానికి తమిళనాడు, కర్ణాటక, కేరళ నుండి హ్యాండ్‌లూమ్ మినిస్టర్స్ హాజరయ్యారు.......

డా.యం .వి.మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్. తమ దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే, చేనేత పనివారి సమస్యలు చెప్పాలి. వారు పవర్ లూమ్స్ గురించి చెబుతున్నారు. కర్ణాటకకి, తమిళనాడుకి వెళుతున్నారు. నేను అడిగేదేమంటే, వారు ఈ రాష్ట్ర ప్రజా ప్రతినిధులా లేక గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ప్రజాప్రతినిధా అనేది మాకు అర్థం కావడం లేదు.

శ్రీ పి. భూమన్న : నేను చేనేత కార్మికుల సమస్యలు చెబుతున్నాను. తమిళనాడు హ్యాండ్‌లూమ్స్ మినిస్టర్‌గారు చెప్పింది చెప్పాలనుకున్నాను. మొత్తం భారతదేశంలోని చేనేత కార్మికులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన రిపోర్ట్స్ వేరే రాష్ట్రంలో ఉన్నాయి. అక్కడ లేనివి మన వద్ద ఉన్నాయి. ప్రక్క రాష్ట్రాల పవర్‌లూమ్స్ మనం చూసినట్లయితే, ఉదాహరణ చెబుతాను. తమిళనాడులో 3,20,000 పవర్‌లూమ్స్ ఉన్నాయి. మహారాష్ట్రలో లేటెస్ట్ ఫిగర్ 8,00,000 ఉన్నాయి. కర్ణాటకలో 2,00,000 ఉన్నాయి. వారు ఏమి చేస్తున్నారో చెబుతాను. మనం హ్యాండ్‌లూమ్ వీవర్స్‌ని కాపాడడానికి పవర్‌లూమ్స్‌ని ఎన్‌కరేజ్ చేయడం లేదు. పవర్‌లూమ్స్ మీద ఉన్న 11 ఆర్టికల్స్‌ని రిజర్వ్ చేసి ఉంచాము. వాటిని ప్రతిసారి చెక్ చేస్తున్నాము. ఈ విధంగా, 672 కేసులు ఎఫ్ఐఆర్‌లో బుక్ చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలతో ఈ విషయంలో పోల్చినట్లయితే, తమిళనాడులో 3,20,000 పవర్‌లూమ్స్ ఉంటే, వారు చేసిన తనిఖీలు 45 మాత్రమే. తమిళనాడు ప్రభుత్వంవారు ఉచిత సాడీ, ధోతి సప్లయి చేస్తున్నారు. దానిలో 35,000 మందికి పవర్‌లూమ్స్ మీద నేయించి సప్లయి చేస్తున్నారు. అంటే పరోక్షంగా పవర్‌లూమ్స్‌ని ఎన్‌కరేజ్ చేస్తున్నట్లే. ఆ ప్రభావం మన మీద పడుతుంది. పవర్‌లూమ్స్ మీద నేసిన గుడ్డ ప్రాసెస్ చేసిన తరువాత ఇక్కడికి వస్తే, దానిని చెక్ చేయడం కొంచెం అసాధ్యం . మన హ్యాండ్‌లూమ్ వీవర్స్ ఏ విధంగా ఎదుర్కొంటున్నారంటే, సెంట్రల్ గవర్నమెంట్ పాలసీ కూడా అది. సెంట్రల్ బడ్జెట్‌లో రెండున్నర లక్షల పవర్ లూమ్స్‌ని ఆటోమ్యాటిక్ లూమ్స్‌గా కన్‌వర్ట్ చేయాలని ప్రోగ్రామ్ పెట్టారు. 50,000 షెట్టర్‌లెస్ లూమ్స్‌ని దేశంలో డబ్ల్యుటివో అగ్రిమెంట్ ఉంది. జనవరి, 2000లో 85 శాతం రెస్ట్రిక్షన్స్‌కి పోతున్నది. దానివల్ల 11 ఐటెమ్స్ హ్యాండ్‌లూమ్‌లో రిజర్వ్ చేసుకున్నామో, దానికి మత్‌లబ్ ఉండదు. దీనిని దృష్టిలో పెట్టుకొని హ్యాండ్‌లూమ్స్ కార్మికుల సమస్యలని ఏ విధంగా శాశ్వతంగా పరిష్కరించాలి, వారిని ఏ విధంగా పైకి తీసుకురావాలి, వారిని ఎలా ఆదుకోవాలని అనేదానికి మొన్ననే క్యాబినెట్ కమిటిని ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేశారు. మొత్తం భారతదేశంలో చూసినట్లయితే, మన వద్ద ఉన్నట్లు ఎక్కడా నేత కార్మికుల లూమ్స్‌ని మాడ్రనైజ్ చేయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో హ్యాండ్‌లూమ్ వీవర్స్‌ని తట్టుకున్న శక్తి ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. మిగతా రాష్ట్రాలు హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను దాదాపు రు.2,000 కోట్ల వరకూ ఎక్స్‌పోర్ట్ చెస్తున్నారు. ఆ దిశలో మనం వెనుకంజలో ఉన్నాము. అది చదివి వినపిస్తాను.

భారతదేశంలో, ప్రతీ రాష్ట్రంలో పవర్‌లూమ్స్ ఉన్నా, షెట్టర్‌లూమ్స్ ఉన్నా తట్టుకునే శక్తి ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకె ఉంది. దానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు దూరదృష్టితో ఈ లూమ్స్‌ని మాడ్రనైజ్ చేసి, వారి స్కిల్స్‌ని

అభివృద్ధి చెసే విధంగా చేశారని చెబుతున్నాను. ఇందుకుగాను బాగా ఖర్చుపెట్టారు. పవర్‌లూమ్ స్పూర్తి ఇచ్చే విధంగా, చేశారు. పవర్‌లూమ్ బట్టకు, హ్యాండ్‌లూమ్ బట్టకు రేట్లు తేడా ఉన్నాయి. అది తగ్గించే దిశగా ఎవరయితే నేత కార్మికులు ఉన్నారో ఏది నేయగలిగితే అది నేశారు. ఆప్కో లో పెట్టారు. ఏదయితే మార్కెట్ చేయగలమో అది నేయవలసిన అవసరం ఉంది. దానికి మా నేత కార్మికులు సిద్ధంగా ఉన్నారు. వారిని ఇన్ని రోజులు చిన్నచూపు చూశారు. నిరక్షరాస్యులుగా వారు ఉన్నారు. కాని ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన అక్షరాస్యత కార్యక్రమంలో వారు కూడా అందరికన్నా ముందుగా వచ్చి మేమూ అక్షరాస్యులం అవుతాము. మేమూ విజ్ఞానులం అవుతామని వారు ముందుకు వెళుతున్నారు. రాబోయే రోజులలో ఒక్కటే సమస్య ఉంది. ఆప్కో నష్టాల్లోకి ఉండడానికి కారణం వ్యవస్థ కాదు. దాదిపు ఒకటిన్నర సంవత్సరాల క్రింద డబ్బులు సంఘాలకు చెల్లించలేదో, ఆప్కో ప్రైమరి వీవర్స్ ఎవరయితె ఉన్నారో వారి సంక్షేమం కోసం ఆప్కో ఆర్గనైజ్ చేసిందో రానురానూ ఆప్కో ప్రైమరి వర్కర్స్ సొసైటి గుడ్డ తీసుకువెళ్లి అమ్ముకునిపోయే ఛార్జ్ క్రింద ఆ పేరుతో ఏదయితే స్టాక్ ఎక్కువ అయిందో తర్వాత ఆదాయం తక్కువైంది. ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మంత్రిగారు చెప్పిన దానికి సప్లిమెంట్ చేయాలనుకుంటున్నాను. చేయాలా వద్దా? హ్యాండ్‌లూమ్ ఇండస్ట్రీ దేశం మొత్తం ఒక క్రైసిస్‌లో ఉంది. ఇంతకుముందు మంత్రిగారు చెప్పినట్లు ఒక రాష్ట్రానికి పరిమితం కాలేదు. దేశంలో అన్ని రకాల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. ఆ విధంగా చూస్తే, హ్యాండ్‌లూమ్ సెక్టార్‌కి చాలావరకు ఇబ్బందులు రావడమే కాకుండా, ఎవరయితే ఇక్కడి నుండి పవర్ లూమ్ సెక్టార్‌కి వెళ్లారో అక్కడా ఇబ్బందులు ఉన్నాయి. అక్కడి నుండి జెట్ లూమ్స్ వచ్చాయి. దానికన్నా పవర్‌ఫుల్‌గా రీప్లేస్ చేయడం, తరువాత మళ్లీ టెక్స్ టైల్స్ వచ్చి మిల్స్ వచ్చి ఇబ్బందులు రావడం, తరువాత డబ్ల్యుటిఓ రావడం జరిగింది.

మ. 1.20

వారు చెప్పినట్లు 2002వ సంవత్సరానికి 85 శాతం ఆ ప్రాంతాల లో లిబరలైజ్ చేయడం, 2005వ సంవత్సరానికి టోటల్‌గా లిబరలైజ్ చేయడం వంటివి వస్తున్నాయి. మనలో మనం ఒకర్ని ఒకరు క్రిటిసైజ్ చేసుకోవడం కాకుండా అందరం కలసి పాటు పడాలి. ఒకర్నొకరు క్రిటిసైజ్ చేసుకోవాలంటే డబ్ల్యు.టి.ఓ. విషయంలో కాంగ్రేస్ పార్టీ వారే సంతకం పెట్టారు. వేరియస్ రీజన్స్‌వల్ల ఇవి జరుగుతున్నాయని చెప్పడానికి సిద్ధముగా లేను. క్రొనలాజికల్‌గా చూస్తే మొత్తం ప్రపంచమంతా టెక్నాలజీ అప్‌గ్రేడ్ కావడం, ఇంటర్నేషనల్‌గా చూస్తే కంపెటీటీవ్ ఎకానమీ రావడం జరుగుతోంది. ఈ విధంగా వచ్చినప్పుడు మన రాష్ట్రం, దేశం ఈ వీవర్స్‌ని ఆ విధంగా తయారుచేస్తే తప్ప అది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. చేనేత కార్మికులను ఏవిధంగానైనా ఆదుకోవాలనే ఉద్ధేశ్యముతో చాలా స్పష్టముగా ముందుకెళ్లాల్సిన అవసరం మనందరిపైనా ఉంది. అందుకని, క్యాబినెట్ సబ్ కమిటీని నలుగురు మంత్రులతో వేశాను. ఈ సబ్ కమిటిలో సర్వశ్రీ విద్యాధరరావు గారు, పడాల భూమన్న గారు, కిష్టప్ప, మరియు బి.వి. మోహనరెడ్డి గార్లు ఉన్నారు. వీరు అందరితో మాట్లాడతారు. డిపార్ట్‌మెంట్‌ని రెవ్యూ చేసి ఏవిధంగా కార్మికులను ఆదుకోగల్గుతామో, తాత్కాలికంగా ఏమిచేయాలి, షార్ట్‌టర్మ్ మరియు లాంగ్ టర్మ్‌లో ఏమేమి చేయాలనే ఆలోచన చేయడం జరుగుతుంది. నేను రెండు మూడు పర్యాయాలు అధికార్లతో సమావేశమయ్యాను. వీవర్స్ బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని రూ.6.33 కోట్లు రిలీజ్ చేశాము. అది వెళ్లింది. మొన్న మీటింగ్స్‌లో రూ.15 కోట్లు ఈ నెలాఖరులోగా డిస్ట్రిబ్యూట్ చేయమని అన్నాము. మొత్తం రూ. 28 కోట్లలో 17 కోట్లు ఇచ్చినా ఇంకా రూ.11 కోట్లు ఉంటుంది. చేనేత కార్మికుల బకాయిలు ఏవైతే ఉన్నాయో వాటిని ఏప్రియల్ 30వ తది లోపు, ప్రతి ఒక్కరికీ, ఒక్క రూపాయి కూడా బకాయిలు లేకుండా అందరికీ చెల్లిస్తామని ఈ సభాముఖంగా హామీ ఇస్తున్నాను. ఏప్రియల్ 30 వరకు బకాయిలు ఇస్తామని తెలియజేస్తున్నాను. ఈ రోజు స్టాక్స్ ఉన్నాయి. వీటిని డిజ్‌పోజ్ చేయాల్సిన అవసరం ఉంది. అవి అమ్ముడు పోవడం లేదు.

అందుకని 30 శాతం రిబేటు ఇచ్చాము. మార్చి 7వ తేదీ నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకు అని అనుకొన్నాము. అవసరమైతే దాన్ని ఎక్స్‌టెండ్ చేస్తాము. అదే టైమ్ ఎక్స్‌టెండ్ చేసి, ఏవైతే ఆప్కో దగ్గర స్టాక్స్ ఉన్నాయో అవి పూర్తిగా డిస్‌పోజ్ అయ్యే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేస్తున్నాను. రెండు కార్యక్రమాలు కాకుండా సెంట్రల్ గవర్నమెంట్‌కి ఒక ప్రపోజల్ పంపించాము. రూ. 2107 కోట్లు మోడ్రనైజేషన్ గురించి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి, మార్కెటింగ్ అసిస్టెన్స్ ఇవ్వాలని ఒక ప్రాజక్టు రిపోర్టు తయారుచేసి, ఇవి కూడా పంపిస్తున్నాము. షార్ట్ టర్మ్‌లో ఇమ్మీడియట్‌గా చేస్తూనే, లాంగ్ టర్మ్‌లో కూడా చేస్తే బాగుంటుంది. ఈ రోజు ఆప్కాట్ వీవర్ సొసైటీకి క్యాష్ క్రెడిట్ ఇచ్చే విషయంలో పీనల్ ఇంట్రస్ట్ మూడు శాతం ఉంది. దానిని రైటాఫ్ చేస్తున్నాము. ఆ డబ్బు రాష్ట్రప్రభుత్వమే పే చేస్తుందని తెలియజేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రములో వీవర్స్ ఇబ్బంది పడుతున్నారు. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి 25 వేల మంది చేనేత కార్మికుల కుటుంబాలు ఉన్నాయో, వారికి ఓల్డేజీ పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నాము. రాబోయే రోజుల్లో జన్మభూమి కార్యక్రమము మే నెలలో ఉంది. ఆ రోజు లోపల 25 వేల మందికి పెన్షన్ ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. ఆప్కో నెట్ వర్త్ పెంచారు. నెట్ వర్త్ పెంచాలంటే రూ. 24.34 లక్షల మైనస్ ఉంది. దీని నెట్‌వర్త్ బిల్డప్ చేస్తే తప్ప మళ్లీ రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీనిని వర్కవుట్ చేస్తాను. తప్పకుండా నెట్ వర్త్ బిల్డప్ చేసి, పాజిటీవ్ చేసి ఆప్కో తరఫున ఋణాలు ఆప్పించడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను. నేడు బకాయిలు పే చేస్తేనో, 25 వేల మందికి పెన్షన్ ఇస్తేనో, నెట్ వర్త్ క్రియేట్ చేస్తేనో మూడు శాతం పీనల్ ఇంట్రస్ట్ రైటాఫ్ చేస్తేనో సమస్య పరిష్కారమౌతుందని అనుకోవడం లేదు. సమస్య జటిలమైనది. 2005వ సంవత్సరం నాటికి WTO వస్తే, మొత్తం ప్రపంచమంతా మార్కెటు వచ్చే పరిస్థితి ఉంది. హ్యాండ్‌లూమ్స్‌లో కొన్ని రిజర్వు చేసుకొన్నా, వేరే రాష్ట్రాల నుండి పవర్ లూమ్స్ వస్తున్నాయి. వినియోగదారుడు కూడ తక్కువ ధరకే వెళ్లే పరిస్థితికి వస్తున్నాడు. దీని విషయం ఆలోచించాల్సిన అవసరం ఉంది. టోటల్‌గా మోడ్రనైజేషన్ చేయడం, వీవర్స్‌కి తాత్కాలికంగా ఇవి ఇస్తూనే, మీడియం టర్మ్‌లో మార్కెటింగ్ యింప్రూవ్‌మెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆప్కో విషయానికి వస్తే కొన్ని సమస్యలు ఉన్నాయి. ఎవరి ఇష్ట ప్రకారముగా వారు ఉద్యోగస్థులను పెట్టుకోవడం జరిగింది. 1852 మంది ఉద్యోగస్థులు ఉన్నారు. అంత మంది అవసరం లేదు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ అంతా వీరి జీత భత్యాలకే సరిపోతోంది. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. వ్యాపారం సరిగా సాగడం లేదు. 538 మందికి వి.ఆర్.ఎస్. ఇచ్చాము. దాని ద్వారా వీరి నెంబరు తగ్గించడం ఫరథర్‌గా మళ్లీ 500 మందికి వి.ఆర్.ఎస్. ఇచ్చి మొత్తం 1030 మందికి వి.ఆర్.ఎస్. ఇచ్చి టోటల్ ఉద్యోగుల సంఖ్యని 812కి తెస్తున్నాము.

(అంతరాయం )

వారికి ఇవ్వాల్సిన డబ్బుని క్లియర్ చేశాను. డబ్బులు ఇస్తున్నాము. రూ. 8.84 కోట్లు కావాలంటే అ డబ్బు ప్రొవైడ్ చేయనున్నాము. We are giving them V.R.S. అన్ని టైమ్ బౌన్డ్ ప్రోగ్రాం పెట్టుకొని 812 మందికి రెడ్యూస్ చేశాము. 291 యూనిట్స్‌లో వయబిలిటీని తీసుకువచ్చాము. మళ్లీ 209కి తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అన్ వయబుల్ యూనిట్స్ ఉన్నాయి. జీడిమెట్లలో ఉన్న యూనిట్ పనిచేయడం లేదు. అక్కడున్న అసెట్స్ పనికి రాకుండా పోతున్నాయి. వాటిని డిస్‌పోజ్ చేసి, దీనికి ఖర్చుచేయాలని ఆలోచిస్తున్నాము. లాంగ్‌టర్మ్‌లో ఆలోచిస్తే, వీవర్స్ తయారు చేసే ప్రాడక్టులు ఎక్స్‌పోర్టు చేయించడానికి, డిజైన్స్ బాగా యింప్రూవ్ చేయించడానికి, మోడ్రనైజేషన్‌కి, టెక్నికాలిటీలను ఇంప్రూవ్ చేయిడడానికి చాలా వరకు అన్ని ఆలోచిస్తున్నాము. క్యాబినెట్ సబ్ కమిటీలో టైమ్ టు టైమ్ కోరుతున్నాము. రాష్ట్రములో ఉండే వీవర్స్ గానీ, అసోసియేషన్స్‌తో గానీ, మాట్లాడి, అపోజిషన్ పార్టీలతో మాట్లాడి మీ అందరూ చెప్పిన దాని ఫీడ్ బ్యాక్ తీసుకొని, దేశంలో ఎట్లా ఉందీ, డబ్ల్యు.టి.ఓ. వస్తే ఎట్లా ఉంటుంది మన రాష్ట్రములో ఉండే వీవర్స్ గురించి ఎప్పటికప్పుడు ఆలోచిస్తున్నాము. ఈ సమస్యపై మనందరమూ సమిష్టిగా రాజకీయాలకు అతీతముగా ఆలోచించాలి. వీవర్స్‌ది ఒక ప్రత్యేకమైన ట్రెండ్. వీవర్స్‌కి వీవింగ్ తప్ప వేరే పనిని నేర్చుకోలేని పరిస్థితులు ఉన్నాయి. చేనేత కార్మికులు వారికి వచ్చిన చేనేత పని తప్ప వేరే పని

చేయలేకుండా ఉన్నారు.  తిండి లేకపోయినా బాధ పడుతూ అలాగే పని చేసుకొంటున్నారు.  వీరికి నచ్చ చెప్పి , వారి జీవితాల్లో మార్పు తీసుకు రావాల్సిన అవసరం ఉంది.  ఇక్కడ రాజకీయాలు ముఖ్యం కాదు.

చేనేత కార్మికుల ఆత్మహత్యల విషయమై మాట్లాడారు.  చేనేత రంగంలోకార్మికుల నష్టాల కంటే పవర్ లూమ్స్ విషయంలోనే ఎక్కువగా నష్టపోయి చనిపోయారు.  వారు చేనేత కార్మికులే అనుకోండి.  ఎవరైతే పవర్‌లూమ్ కార్మికులు కంపీట్ చేయకుండా చనిపోయే పరిస్థితికి వస్తున్నారు.  ఇటువంటి ఇబ్బందులున్నాయి.  వీటిని క్లోజ్‌గా ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. వీటిని రివ్యూ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.  మీరూ సహకరించండి.  అందరం కలిసి చేనేత కార్మికులను ఆదుకొడానికి  ముందుకు రావాల్సినదిగా కోరుతున్నాను. ఏ సమస్య ఉంటే క్యాబినెట్ సబ్ కమిటీకి పంపి ఆ సమస్య పుర్తి అయ్యేవరకు వదిలి పెట్టాము.

మ.1.30

నేను ఈ సమస్య జటిలమైన సమస్య అని ఆలోచించి, క్యాబినెట్ సబ్ కమిటీలో ఆ ఒక్కరోజనే  కాకుండా, క్లోజ్‌గా మానిటర్ చేయాలని ఆలోచించి, సమస్య పరిష్కారం అయ్యేవరకూ క్యాబినెట్ సబ్ కమిటీ ఉండాలని పెట్టాము.  కాబట్టి తప్పకుండా అన్ని చర్యలూ తీసుకుంటామని, మీ అందరి పూర్తి సహకారం కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) :- అధ్యక్షా, వ్యవసాయ రంగం తర్వాత అంత ప్రాధాన్యత గలిగిన రంగం చేనేత రంగం.  కళాత్మకమైన రంగం.  దీని నుంచి వచ్చిన బట్ట గతంలో పాశ్చాత్య దేశాలలో మంచి గుర్తింపు పొందింది.  మరిప్పుడు నాకు ఎక్కువ టైము లేదు.  నిజానికి ఈ సబ్జెక్టు మీద బాగా ప్రిపేర్ అయి వచ్చాను.  కాబట్టి వారి డిమాండ్సు గురించి మాత్రమే అడుగుతాను.  సభ ద్వారా వారినుంచి సమాధానం ఇప్పించండి.

ఈరోజు చేనేత రంగంలో నష్టాలు రావడానికి ముఖ్య కారణం ప్రభుత్వం నుంచి 20 శాతం రిబేటు ఆపివేయడం. రెండవది, ప్రభుత్వం రివరీ ఆర్డర్సు ఆప్కోకు  ఇవ్వకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం.  ఎన్‌జీఓ లకు అరువు విక్రయ సదుపాయాన్ని రద్దు చేయడం. ప్రభుత్వమే పోటీగా ఎగ్జిబిషన్స్ నిర్వహించడం. తెలుగుదేశం పాలకవర్గం అక్రమాలకు పాల్పడటం కూడా ఒక కారణం.  నష్టాలలో ఉన్న సంస్థలపై పెట్టుబడి, ప్రజలకు ఇచ్చిన రిబేటు డబ్బు, చేనేత సబ్సిడీలు అన్నీ కలిపి రూ. 50 కోట్లు  ప్రభుత్వం ఆప్కోకు ఇవ్వకపోవడం ముఖ్యంగా నష్టాలకు దారి తీసాయి.  ఈ రోజు వారు చేస్తున్న డిమాండ్సు గ్రూప్ ఇన్సూరెన్సు కింద రూ.40 చొప్పున పేమెంట్సు చేసినదానికి ఇవ్వవలసిన  మొత్తం.  రూ.26 కోట్లు బకాయిలు వెంటనే ఇచ్చే విధంగా ముందుకు రావాలి.  నాబార్డు బ్యాంక్ క్యాష్ క్రెడిట్ పై విధించే వడ్డీకి సమంగా ఆప్కో బకాయిలపై వడ్డీ చెల్లించాలి. చేనేత రిజర్వేషను చట్టం ఖచ్చితంగా అమలు చేయాలి.  ధర్మవరం పట్టు చీరలు పవర్‌లూమ్సుపై ఉత్పత్తి కాకుండా ఎన్‌ఫోర్సుమెంటు అక్కడ కలుగజేయాలి.  రాష్ట్రంలో గత కొద్ది కాలంగా ఆత్మహత్యలు చేసుకున్న వారి , ఆకలి చావులకు గురైన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. నూలు, పట్టు, జరీ, రంగులు, రసాయనాల ధరలను తగ్గించాలి. చేనేత వస్త్రాల అమ్మకాలు పవర్‌లూమ్సు పోటీ తట్టుకునే విధంగా మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్సు కల్పించాలి.  20 శాతం రిబేటు వెంటనే అమలు చేయాలి.  ఆప్టెక్సును పునరుద్ధరించాలి.  అంత్యోదయ, అన్నపూర్ణ, వృద్ధాప్య ఫించను సౌకర్యానికి అర్హులైన చేనేత కార్మికులకు వాటిని అమలు చేయాలి.  గుర్తింపు కార్డులు ఇవ్వాలి.  ఐవైపై కింద ఇళ్లను  కేటాయించాలి.  చేనేత  కార్మికులకు పూర్తి కాలం పని కల్పించాలి.  పి.ఎఫ్. వత్తిడి లేకుండా చూడాలి.  బీజేపీ జౌళి విధానాన్ని తిప్పి కొట్టి, చేనేతకు రక్షణ కల్పించాలి.

ఇప్పుడు మినిస్టరు గారు మాట్లాడేరు. వారిని చూస్తే చేనేత రంగం ఎంత నీరసంగా ఉందో అర్థమవుతుంది. 5 రోజుల పాటు సభ కాలాన్ని దుర్వినియోగం చేశారన్నారు. మేము చేసింది కేవలం రెండు రోజులే.

CHAIRMAN: You are not expected to make any comments on Minister. You are concerned only with the subject.

శ్రీమతి కొండా సురేఖ :- ఆ రోజు మేము సభా సమయాన్ని, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశామని మాట్లాడటం జరిగింది. దీనికి సమాధానం చెప్పడానికి అప్పుడు ముఖ్యమంత్రి గారు సభలోకి రాలేదు. మధ్యలో ఒక రోజు వాళ్లు సభా సమయాన్ని వృధా చేశారు. సభలో ముఖ్యమంత్రి గారు సరైన సమాధానం ఇచ్చి, నేను చేసిన డిమాండ్సుకు వెంటనే ఒప్పుకున్నట్లు చెప్పాలని మా పార్టీ తరపున డిమాండు చేస్తున్నాను.

శ్రీ సత్యనారాయణ గౌడ్ :- అధ్యక్షా, 1986లో పెద్ద పెద్ద పెట్టుబడిదారులంతా కూడా చేనేత రిజర్వేషను చట్టానికి వ్యతిరేకంగా స్టే తెచ్చారు. దాని మీద సుప్రీం కోర్టు 1993లో తీర్పు ఇచ్చారు. చేనేత చట్టం రాజ్యాంగపరమైనది, పని హక్కు ప్రాథమిక హక్కు అని కొట్టివేశారు. అది రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కు. బలహీనవర్గాలకు కల్పించిన హక్కు. ఎన్నో కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నాము. వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం ముఖ్యమైనది. మన దురదృష్టవశాత్తు అది నిర్లక్ష్యానికి గురవుతోంది. గతంలో చేనేత కార్మికులకు 20 శాతం రిబేటు సౌకరం ఉండేది. మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్సు మీద 20 శాతం రిబేటు ఇచ్చి, కార్మికులను ఆదుకునే పరిస్థితి ఉండేది. దురదృష్టవశాత్తు దీనిని ఎత్తివేశారు. 1993-94 వరకూ లాభాలలో ఉన్న ఆప్కో ఎందుకు నష్టాలలోనికి వచ్చింది? ఈరోజు ఆప్కో షాపు మూసి వేసే ప్రయత్నం ఉంది. కార్మికులు పని కల్పించమని అడుగుతున్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిల గురించి అడుగుతున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించమని అడుగుతున్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకుని, ఆప్కో ద్వారా నేసిన బట్టకు తగిన, సరైన ధర ఇచ్చి, ఆ కుటుంబాలను ఆదుకోవలసిన అవసరం ఉంది. అవసరమైతే బట్టలను ఎక్స్‌పోర్టు చేయండి. ప్రభుత్వం ద్వారా రూ.10 కోట్లు నష్టం అయినప్పటికీ భరించవలసిన అవసరం ఉంది. చేస్తున్న వేల కోట్ల అప్పులు ఎవరి కోసం? చేనేత కార్మికులు రాష్ట్రంలో ప్రజలు కారా అని ప్రశ్నిస్తున్నాను. దయచేసి ముఖ్యమంత్రి గారు స్పందించవలసిందిగా కోరుతున్నాను. ఇది అధికారులు లోపమా లేక ముఖ్యమంత్రి గారికే మూసివేయాలని ఉందా? అర్థం కావడం లేదు. దయచేసి ముఖ్యమంత్రి గారు స్పందించి వ్యవస్థను కొనసాగేలా చూడాలి. తప్పులు జరిగితే మంచి అధికారులను వేయండి. ఈ రాష్ట్రంలో సమర్థులైన అధికారులున్నారు. ఆప్కో నష్టాల పాలవుతోంది. దానిని మూసి వేసే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి సరైన అధికారులను వేయండి. పాలకవర్గం మీద చర్య తీసుకోండి. కార్మికులకు పని కల్పించండి. నష్టం వస్తే తక్కువ ధరకు ఎక్స్‌పోర్టు చేయండి. ఆ భారం ప్రభుత్వం భరించి బాధ్యత తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, 1985లో కేంద్ర ప్రభుత్వం చేనేతకు 22 రకాల ఉత్పత్తులను రిజర్వు చేస్తే, సుప్రీం కోర్టు తీర్పుననుసరించి 11 రకాలకే పరిమితం చేసి, ఆ 11 రకాలను వారికి రిజర్వు చేయడం జరిగింది. వాటిని పకడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వ తీసుకున్న చర్యలు వివరించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1998-99 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రాజెక్టు ప్యాకేజీ కింద అనంతపురం జిల్లాకు సంబంధించి, రూ.2 కోట్ల 34 లక్షల 72 వేల పైచిలుకు నిధులను ఇంతవరకూ విడుదల చేయని మాట వాస్తవమా? వెంటనే దానికి నిధులు విడుదల చేయడానికి చర్యలు తీసుకుని, దానితో బాటు కేంద్ర ప్రభుత్వం దీన్ దయాళ్ హత్కార్ యోజన కింద ఏ పథకాన్ని ప్రవేశపెట్టిందో, దానిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

మ.1-40

డా.జి.ఉమ (తెనాలి) :అధ్యక్షా, చేనేత రంగానికి ఆయువు పట్టులాంటి చిలపల నూలు ఈ రోజు కుత్రిమ కొరతను మిల్లర్సు సృష్టిస్తున్నారు వారి మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రోజు యూరోపియన్ కంట్రీస్‌లో సింథటిక్ మెటీరియల్ కంటే హ్యాండ్‌లూమ్ మెటీరియల్‌కు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇంటర్‌నేషనల్ మార్కెట్టులో మన చేనేత రంగానికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటున్నది చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబురావు: అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు సన్న ఖాదీకు అలాగే నా నియోజకవర్గంలో పొందూరు చాలా ప్రాముఖ్యత కల్గింది అది అందరికి తెలిసిన విషయం . అట్లాగే శ్రీకాకుళం జిల్లాలో బొంతలకోడు పాట్ నూలు కి భారతదేశంలోనే ప్రసిద్ది కలిగిన గ్రామాలు. 150 కౌంట్, 200 కౌంట్ బట్టలను హొల్‌సేల్ డీలర్లు కొంటున్నారు. నేసిన వాళ్లకి ఏమీ గిట్టుబాటు కావడం లేదు. ఇప్పుడు ఉన్న సొసైటీస్ కాకుండా వేరే సొసైటీలు పెట్టి బయట అమ్మే దాంట్లో 10 శాతం తగ్గించి సొసైటీల ద్వారా కొని అది మార్కెట్ చేస్తే సన్న ఖద్దర్ నేసే కుటుంబాలు బాగుంటాయని మీ ద్వారా ఒక సూచన చేస్తున్నాను.

శ్రీ పి.రామారావు:అధ్యక్షా, మహిళా బ్యాంకుల లైన్సులో చేనేత కార్మికులను గ్రూపుగా ఫారమ్ చేసి వాళ్ల చేస్తున్నటి సేవింగ్సుకు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి చేనేత బ్యాంకును ఏర్పాటు చేసినట్లయితే స్థానికంగా వారికి ఆర్థిక పరిపుష్టి ఏర్పడే అవకశాం ఉంటుంది. చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ అంశాన్ని పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం హనుమంతరావు: అధ్యక్షా, క్యాబినెట్ సబ్ కమిటీ వేసి ఆప్కోలో కొన్ని సంస్కరణలు చేయవలసిన అవసరం ఉన్నది. ఆప్కో ప్రయిమరీ సొసైటీస్ దగ్గర కొన్నటువంటి వస్త్రాలను 40 శాతం లాభాలు కలుపుకొని అమ్ముతూవుంటే మార్కెటులో చాలా ఎక్కువ రేటు కనపడే పరిస్థితి ఉన్నది . దాని ద్వారా ఆప్కోకు చాలా నష్టం జరుగుతోంది. వ్యాపారం జరగడంలేదు. 40 శాతం లాభం తగ్గించి దానిని 20 శాతం లాభం చేసి రిబేటు 20 శాతం ఇస్తే జనరల్‌గా మార్కెటులో ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

డా.ఎం వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, మామూలుగా చేనేత వస్త్రాలకు రిబేటు ఇవ్వవలసింది ఎండిఎ 10 శాతం, ప్రభుత్వం 10 శాతం సంవత్సరం పొడుగునా ఇవ్వాలి. కాని ఏప్రియల్ వరకే ఈ సదవకాశం ఉన్నదని పాంప్లెలెట్ కూడా వేశారు. సంవత్సరం పొడుగునా ఇవ్వవలసిన ధర్మం కూడా ఉన్నది. చేనేత కార్మికులను ఆదుకొనే దానికోసం రిబేటు ఇస్తారు. ఇది సంవత్సరం పొడుగునా చేనేత కార్మికులకు మేలు జరిగే దానికి రిబేట్ ఇస్తారు. ఇది ఇప్పుడు నిలుపుదల చేశారు. వారిని ఆదుకొనే దానికి ఎక్స్‌పోర్ట్సు బొంబాయి, చెన్నై, బెంగుళూరులో ఉన్నాయి, క్లోజ్ చేసిన మాట వాస్తవమా? 90 రిటైల్ ఔట్‌లెట్‌లు మూసివేసినట్లు గా ఆర్డర్సు ఇచ్చారు వాస్తవమా? ఆప్కో సంస్థ 1995వరకు లాభాలలో ఉన్నది. 1995 నుంచి నష్టాలలో వచ్చింది. దానికి కారణం పవర్‌లూమ్ నుంచి బట్టలు కొని , అవినీతి, ఇవి అన్నీ జరిగాయని చెప్పి విజిలెన్సు ఏన్‌ఫోర్సుమెంటు డిపార్టుమెంటు వారు కూడా ఒక రిపోర్టు ఇచ్చారు. వారి మీద ఏమి చర్యలు తీసుకొన్నారు. 18 మంది డైరక్టర్లు రాతపూర్వకంగా మౌఖికంగా ఛైర్మన్‌గారి మీద అవినీతి ఆరోపణలు చేస్తూ ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దాని మీద ఏమి చర్యలు తీసుకొన్నారు.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ప్రభుత్వం మీద భారీ పడే ఏమి చెప్పడం లేదు . వీటిని అంగీకరిస్తే లాభం జరగడానికి వీలు వుంది. వీటి అన్నీటిని అంగీకరిస్తే కొంత లాభం జరగడానికి వీలు వుంది. ఎన్‌జిఒలకు బట్ట ఖరీదు చేసుకోడానికి క్రెడెట్ ఫెసిలిటీ ఇంతకు ముందు ఉన్నది. దానిని మళ్లీ అమలు చేస్తే కొంత బట్ట అమ్ముడు పోవడానికి వీలు అవుతుంది. ప్రభుత్వం హాస్పటల్సుకు కాని ఇతరత్రా కాని చేనేత రంగం నుంచి ఖరీదు చేసినట్లయితే కొంత వెసులు బాటు దొరుకుతుంది. విఆర్ఎస్ ఇచ్చారు, ఇంకా ఇస్తామని అంటున్నారు, ఇంత టైములోపల మొత్తం పేమెంటు చేస్తామని చెప్పి వాళ్లకి టైము చెప్పండి. చనిపోయిన వాళ్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా కొంత ఇవ్వడం మంచిది ప్రభుత్వ వారు ఆలోచించండి. ప్రభుత్వం వారు చెప్పినట్టు ప్రకటించినటువంటిది ఇప్పటికైనా మరొకసారి అమలు అవుతుందని తలుస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదురావు: అధ్యక్షా, గతంలో చేనేత కార్మికులకు ఇన్‌స్యూరెన్సు స్కీమ్ ఒకటి నడుస్తావుండేది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలసి చెల్లించవలసిన ప్రిమియం చెల్లించలేదు. ఇప్పుడు వారికి ఇన్‌స్యూరెన్సు క్లెయిమ్ వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి ప్రాజెక్టు ప్యాకేజి కోసం 25 కోట్లరూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లీంచేసింది. ఆ డబ్బును ఉపయోగించుకున్నారు. అది వెంటనే కేటాయిస్తారా లేదా? ప్రభుత్వం నిర్ణయం వల్ల కొంతమంది చేనేత కార్మికులు చనిపోయే పరిస్థితి ఉన్నది. మంత్రిగారి సమాధానంవల్ల మేము కూడా చనిపోయే పరిస్థితి వచ్చింది. మంత్రిగారి సమాధానంలో సరైన రిప్లయి రాలేదు. క్లారిఫై చేసేటప్పుడు అయినా స్పష్టమైన హామీ ఇవ్వండి. 25 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయండి, ఇన్‌సూరెన్సుక్లెయిమ్ ప్రభుత్వం కట్టలేదు . వెంటనే కట్టే దానికి ఏర్పాటు చేయండి. ఈ రెండు విషయాల మీద వెంటనె స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇంతకు మునుపు చాలా సమాచారం ఇచ్చాను. రిజర్వుడు ఐటమ్స్ స్ట్రిక్టుగా ఇంప్లిమెంటు చేస్తున్నారా కొంతమంది అడిగారు. హ్యాండ్‌లూమ్ చీర, ధోవతి, తువాలా, లుంగీ, బెడ్‌షీట్ , బెడ్‌కవర్స్, టై బట్ట, కంబళి, షాలువ, మఫ్లర్, ఉన్ని, షర్టర్, ఇవి అన్నీ ఐటమ్స్ చేస్తున్నాము. వేరే రాష్ట్రాల నుంచి పవర్‌లూమ్స్ వస్తుంది. ఆ క్లాత్‌వల్ల ఆప్కో దెబ్బతింటుందని మీకు తెలియచేస్తున్నాను. కొంతమంది పిపిఎస్ స్కీమ్ క్రింద డబ్బులు ఉన్నవా లేవా అని అన్నారు. 6 కోట్ల 33 లక్షల రూపాయలు వస్తే అందులో 3కోట్ల 80 లక్షల 66 వేల రూపాయలు ఈ స్కీమ్‌కు ఇచ్చాము. క్లియర్ చేస్తున్నాము ఆ డబ్బులు కూడా డిస్ట్రిబ్యూషన్ అయినది అనుకుంటాని మీకు తెలియచేసుకుంటున్నాను. ఎండిఎ చాలా వరకు గవర్నమెంటు ఆఫ్ ఇండియా 31-3-2000 తరువాత డిస్‌కంటిన్యూ చేశారు. కొత్తగా దీన్‌దయాళ్ యోజన అని చెప్పి 8 శాతం ఇస్తున్నారు. ఓవర్ పిరియడ్ ఫేజింగ్ పెట్టి తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ట్రైబల్‌వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్ ఈ సంవత్సరం కూడా 6కోట్ల 38 లక్షల విలువచేసే ఆప్కో బట్టలు కొన్నారు. ఆ విధంగా వీలైనంతవరకు ఆదుకొంటామని మీకు తెలియచేసుకుంటున్నాను. వీవర్సు కూడా ట్రైనింగ్ ఇప్పించి కొంత క్వాలిటీ నార్మ్స్ పెట్టుకొని అది కూడా తొందరగా ఒక నిర్ణయం తీసుకుంటామని మీకు తెలియచేస్తున్నాను. సబ్ స్టాండర్డ్సు వేరే డిపార్టుమెంలో ఇచ్చినా అక్కడ కూడా రెసిస్టెన్సు వస్తా ఉన్నాయి . క్వాలిటీ నార్మ్సు పెట్టి దాని ప్రకారంగా ఎక్కడైతే వస్తుందో అక్కడ డిపార్టుమెంటుని తీసుకోమని చెప్పి వారిని కూడా అడుగుతాము. ఆ విధంగా ఒక స్కీమ్ ఎస్టాబ్లిష్‌మెంటు చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇంకా చాలా ఇస్యూస్ చెప్పారు నేను ఇంతకు ముందే ఒక మాట చెప్పాను. ఈ రోజు 25 వేల పెన్షన్సు ఇచ్చాము. నెట్‌వర్కు ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. 3 శాతం పీనల్ ఇంటరెస్టు తీసివేశాము. ఇలాంటివి అన్నీ చేసి ఏ విధంగా రివైవల్ చేయాలని ఆలోచిస్తున్నాము. క్యాబినెట్ సబ్ కమిటీలో ఇంకా మిగిలిన విషయాలు ఆలోచిస్తారు. మీరు సజిషన్సు ఇవ్వగల్గితే అవి దృష్టిలో పెట్టుకొని తప్పకుండా ఎప్పటికప్పుడు ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా సూచనలు ఇవ్వవలసిందిగా మరొకసారి కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకొంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేకరరెడ్డి: అధ్యక్షా, మొత్తం మీద ప్రభుత్వం యొక్క జవాబు పరిశీలిస్తే సమస్య తీవ్రత ఏ మాత్రం అర్థం అయినట్టు లేదు. ఇప్పటకి కూడా వాళ్లు చెబుతున్నది ఏమిటంటే సంవత్సరం క్రితం ఆప్కోకు సంబంధించి బకాయిలు 11 కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పినా ఇప్పటికి రిలీజ్ కాదు. వచ్చే నెలాఖరుకల్లా మొత్తం బకాయిలు చెల్లించి వేస్తామని అంటున్నారు.
మ.1.50

బడ్జెట్‌లో దీనికి సంబంధించిన ఎస్టిమేట్స్ లేవు. ఎక్కడనుండి తెస్తారో వారే చెప్పాలి. ఆప్కోకు సంబంధించిన బట్ట అమ్మి ఇద్దామనుకున్నామంటారు. ఆప్కో యూనిట్లకు సంబంధించిన ప్రాపర్టీస్‌ను అమ్మితే వచ్చే రూ.4.50 కోట్లు దీనికి ఇప్పించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. సెంట్రల్ గవర్నమెంట్ ప్రైమరి సొసైటీస్‌కు సహాయం చేయడం కోసం రూ.6 కోట్లు ఇస్తే అది టెంపరరీగా వీరికి ఎడ్జస్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్క విషయం గమనించాలి, ఆప్కోను పూర్తిగా నూటికి నూరుపాళ్లు నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా రూ.120 కోట్ల టర్నోవర్ ఉన్న ఆప్కోను ఈరోజు రూ.20 కోట్లకు తెచ్చారు. వచ్చే సంవత్సరం రూ.10 కోట్లు మాత్రమే ఉండొచ్చు. ఉద్యోగులను ఇళ్లకు పంపిస్తున్నారు. రిటైల్ అవుట్‌లెట్స్‌ను మూసివేస్తున్నారు. చేనేత కార్మికులకు ఎట్టి పరిస్థితుల్లో , ఏవిధంగానైనా మేలుచేయాలనే ఉద్దేశ్యం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదనేది నిర్వివాదాంశం అని అర్థమౌతోంది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రత్యేకమైన చాతుర్యం ఉన్నది. ఏదో ఒకవిధంగా ప్రభుత్వానికి సంబంధించిన మొత్తం యూనిట్లను, మొత్తం కార్పొరేషన్లను, ఆప్కోవంటి సంస్థలను నిర్వీర్యం చేసి వాటిని ప్రైవేటైజ్ చేయటం లేదా మూసివేయడం చేయాలనేది ప్రభుత్వం ఉద్దేశ్యం. చేనేత కార్మికులకు ఆయువుపట్టుగా ఆప్కోను నిర్వీర్యం చేశారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. రాష్ట్రంలోని కొన్ని కోట్లాది మంది కార్మికులు గమనిస్తున్నారు. వారికి ఈనాటి చర్చ మూలంగా మేలుజరుగుతుందని ఆలోచించాము. కాని ప్రభుత్వ ఆలోచన చూస్తుంటే ఈ ప్రభుత్వం చాలా క్యాజువల్‌గా, లెక్కలేకుండా డబ్ల్యు.టి.ఓ. ఒప్పందాలు, ఇంకొకటి, మరొకటని మాట్లాడుతున్నది. ఏదో ఒకరకంగా దీనిని నిలబెట్టటానికి, బ్రతకనీయటానికి అవకాశం చూపించండంటే, కార్మికులు తమను ఆకలి చావులకు గురికాకుండా కాపాడమంటే ఆవిధంగా చేయటానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఏప్రెల్ 30వ తేదీ లోపల వీరికి సంబంధించిన బకాయిలు అందచేస్తామని అనటంలేదు. కార్మికులకు మేలు జరిగే అవకాశంలేదు. ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాల్లో ఏ కొంచెమైనా చేనేత కార్మికులకు మేలు చేద్దామనే ఉద్దేశ్యంగాని, చిత్తశుద్ధిగాని లేనట్లు ప్రవర్తిస్తున్న ప్రభుత్వ ప్రవర్తనకు వ్యతిరేకంగా మేము ఈసభనుండి వాకౌట్ చేస్తున్నాము.

( ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(Then the House is adjourned at 1.53 p.m to meet again at 4.30 p.m. on 27-3-2001)

**(The House re-assembled at 4.30 P.M.)**
**(Hon'ble Deputy Speaker in the Chair)**

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2001 ఆంధ్ర ప్రదేశ్ న్యాయస్థాన రుసుములు మరియు దావాల మదింపు (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 14/2001)

MR.DEPUTY SPEAKER: The Hon'ble Minister for Law & Courts will move the motion for taking into consideration the Andhra Pradesh Court Fees and Suits Valuation Act, 1956.

SRI P.CHANDRASEKHAR : Mr. Deputy Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2001 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved.
Now, the Minister will explain the salient features of the Bill.

శ్రీ పి. చంద్రశేఖర్ః అధ్యక్షా, విదేశాలలో సబ్‌మిట్ చేసే అఫిడవిట్స్‌గాని, డాక్యుమెంట్స్‌గాని వాటి అటెస్టేషన్‌కు సంబంధించి ప్రస్తుతం మనం కేవలం ఒక్క రూపాయి మాత్రమే అటెస్టేషన్ ఫీజు క్రింద తీసుకుంటున్నాం . ఈ అటెస్టేషన్ పనుల వల్ల కోర్టు ఆఫీసర్స్ పైన చాలా వర్క్ పడుతోంది . బయటి దేశాల్లో వాడుకునే అఫిడవిట్స్, డాక్యుమెంట్స్ అటెస్టేషన్‌కు సంబంధించి వసూలు చేస్తున్న ఫీజును ఒక్క రూపాయి నుంచి యాభై రూపాయలకు పెంచినట్లయితే గవర్నమెంటుకు కొంత ఆదాయం వస్తుంది. ఎక్స్‌ట్రా స్టాంప్ డ్యూటీ వస్తుంది కాబట్టి జీతాలు ఇచ్చే విషయంలో కూడా కొంత వెసులుబాటుకు ఆస్కారం వుంటుంది. ఇది చాలా చిన్న బిల్లు, అటెస్టేషన్ ఫీజును ఒక్క రూపాయి నుంచి యాభై రూపాయలకు పెంచుతున్నాం .

SRI D.SRIDHAR BABU (Manthini) : The Government wants to amend the A.P.Court Fees and Suits Valuation Act, 1956. We know that it is a fiscal Statute which deals with the tax on instruments. Although it is an adjective law, we know that it contains substantive provisions for punishment for breach of law. Sir, the motherly profession of the Hon'ble Minister is also law. So, I would like to specify a point over here. We are moving to an age where our vision is broad, where our goals are unlimited and we have to accomplish all these things. For that, we are seeking in all forums. ట్రాన్స్‌పరెన్సీ అనే మాట చెబుతున్నారు కాబట్టి దాన్ని నిరూపించుకోవలసిన అవసరం వుంది. అలాంటపుడు it is clearly mentioned in the objects that in view of the rapid inflation, it is proposed to enhance the fee for attestation of documents intended to be used outside India from Re.1/- to Rs.50/-. Today we can see that there is no difference between Rs.50/- and Re.1/- in the time of inflation. I would like to request the Hon'ble Minister to remove the total valuation fees as such. If we can provide free legal assistance to the people going abroad, ఈరోజు చాలా మంది విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ అయిన తర్వాత పై చదువులు చదువుకునేందు, లేకుంటే జాబ్ కోసమో బయటకు వెళుతున్న తరుణంలో వారికి ఫ్రీ లీగల్ ఎయిడ్ అసిస్టెన్స్‌ను ప్రభుత్వపరంగా అందజేయడానికి గవర్నమెంటు ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. To provide clean and transparent Government, I would like to request the Hon'ble Minister to take back this amendment. Instead of Re.1/-, if it is declared as nil, that would be good for the progressive Government, if they want to be progressive Government. ఒక డిపార్టుమెంట్ 70,80 సర్టిఫికేట్స్‌ను కూడా ట్రాన్స్‌ఫర్ చేయలేకుంటే, అది పని చేయని అడ్మినిస్ట్రేషన్ అవుతుంది. నిజంగా బయటకు వెళ్లాలనే ఉద్దేశ్యం వున్నవారే అప్లికేషన్ పెట్టుకుంటారు. If you take the competition, a month's revenue will not be more than Rs.3,000/-. So, I do not see a point in seeking the amendment to A.P.Court Fees and Suits Valuation Act, 1956. ఏవిధమైన డూప్లికసీ లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ కోర్ట్ ఫీజ్ అండ్ సూట్ వాల్యుయేషన్‌కు సంబంధించి చిన్న సవరణ చేస్తున్నామని గౌరవ న్యాయశాఖా మంత్రిగారు చెప్పారు. సవరణ చిన్నదే గాని రూ.49 లు అదనంగా అటెస్టేషన్ ఫీజు ద్వారా వస్తోంది. మీరు ఎలాగూ సూట్ వాల్యుయేషన్ యాక్ట్‌కు సంబంధించి ఒక బిల్లును తీసుకొస్తున్నారు. ఎవరైనా నిరుపేద అయిన వాడు ప్రాపర్ సూట్ వేసిన తర్వాత కోర్టు ఫీజు కలెక్ట్ చేయకుండానే సూట్ డిక్రీ అయిపోతోంది. కాని సూట్ డిక్రీ అయిన తర్వాత కోర్టు ఫీజు కలెక్ట్ చేస్తున్నారు. ప్రాపర్టీ ఎప్పటి వరకు గెలిచిన వాడికి వస్తుందో తెలియదు, ఎగ్జిక్యూషన్ ప్రొసీడింగ్స్ తదితర పనులుంటాయి. నిరుపేద అయిన వ్యక్తి కోర్టును అప్రోచ్ అయినపుడు అతనికి కోర్టు ఫీజు మినహాయింపు ఇచ్చే విషయంలో ఆలోచన చేస్తే బాగుంటుంది. ఒక్క రూపాయి నుంచి యాభై రూపాయలకు పెంచుతున్నామన్నారు, it is only attestation. అటెస్టేషన్ ఫీజు ఒక్క రూపాయి నుంచి యాభై రూపాయలకు పెంచడం వల్ల అప్లికేషన్స్‌ను తక్కువ అవుతాయని చెప్పారు. దాని కోసమే ఒక బిల్లు తీసుకరావడమన్నది ప్రాపర్‌గా వుండదు. సూట్స్ వాల్యుయేషన్‌కు సంబంధించి అనేక రకాలైన చిక్కులున్నాయి. నోషనల్ వాల్యుయేషన్ విషయంలోగాని, పార్టిషన్ సూట్స్ విషయంలోగాని కోర్టు ఫీజుకు సంబంధించి వెసులుబాటు కలుగడం కోసం సూట్ వాల్యుయేషన్‌ను బట్టి, ప్రాపర్టీని బట్టి నిర్ణయించే విషయాన్ని ఆలోచిస్తే బాగుంటుంది. ఏదేమైనా ఒక్క రూపాయి నుంచి యాభై రూపాయల వరకు అటెస్టేషన్ ఫీజు పెంచడం కోసం ఈ బిల్లును తీసుకరావడమన్నది అంత సబబుగా వుండదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా సింపుల్ ఇంజూరీస్, గ్రీవియస్ ఇంజూరీస్ కు సంబంధించి కాంపెన్జేషన్ కోసం ఎక్కడో జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో వున్న జిల్లా కోర్టుకు వెళ్లవలసి వస్తోంది, కాబట్టి ఈ విషయంలో కూడా వెసులుబాటు కల్పించి క్రింది స్థాయిలోనే కాంపెన్జేషన్ డిసైడ్ కావడానికి అవకాశం వుండేలా ఆలోచన చేస్తే బాగుంటుంది.

సా. 4.40

శ్రీ జి.అప్పల సూర్యనారాయణః ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్. Due to inflation, there is reduction in valuation of rupee pertaining to attestation of documents intended to be used outside India. ఒక్క రూపాయి నుండి రు.50 ల వరకు పెంచడం అంటే చాలా చిన్న అమెండ్‌మెంట్. దీనివల్ల రెవిన్యూ కొంత ఎన్‌హాన్స్ అవుతుంది. ఇది అటెస్టేషన్ ఆఫ్ డాక్యుమెంట్సు కోసమని తెలిసిందే. దీనిలో అభ్యంతరమేమి లేదని తెలియచేస్తున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ః ఈ బిల్‌లో అభ్యంతరకరమైనవి లేవు. శ్రీధర్ బాబు, నర్సింహయ్యగారు విత్ డ్రా చేస్తే బాగుంటుందని అన్నారు. ఒక్క రూపాయి కూడా లేకుండా చేయాలంటున్నారు. ఏ పనికైనా కొంత వాల్యూ పెడితేనే దానికి విలువ వస్తుంది. అసలే వాల్యూ లేకుండా చేస్తే దాని విలువ పోతుంది. ఆషామాషీగా అవుతుంది. బైట సబ్‌మిట్ చేయాలంటే అథెన్టిసిటీ ఉండాలి. దానికి విలువ ఉండాలి. రెండు, మూడు సార్లు బోగస్ అయితే గవర్నమెంట్ మీద అనుమానం వస్తుంది . రు.1 ఎప్పటి నుండో ఉంది. ప్రతిరోజు 70, 80 సర్టిఫికెట్సు సంతకం చేయాలంటే ఆఫీసర్‌కు కూడా చాలా కష్టం . అతను రోజంతా పని చేయవలసి వస్తుంది. తక్కువ ఫీజు కాబట్టి ప్రతీ సర్టిఫికెట్ అటెస్ట్ చేయించుకోవాలనుకుంటారు. ఆ విధంగా బర్త్ సర్టిఫికెట్ నుంచి ప్రతీ సర్టిఫికెట్ అటెస్ట్ చేయించుకోవాలనుకుంటారు. వారికి వర్క్ లోడ్ పెరుగుతుంది. ఈ బిల్ వల్ల ఎవరినీ ఇబ్బంది పెట్టాలని కాదు. వ్యాపారస్తులు, విద్యార్థులు రకరకాలుగా చాలామంది బైటకు వెళ్లి స్థిరపడాలని చూస్తున్నారు. వారందరికీ వర్తిస్తుంది. గౌరవంగా కోరుతున్నాను. డాక్యుమెంట్సుకు విలువ కల్పించడం కొరకు పెట్టిన బిల్‌ను యునానిమస్‌గా అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, నాకు తెలిసినంత వరకు ఏ ఒక్క న్యాయస్థానంలో 70, 80 అఫిడవిట్స్ అటెస్ట్ చేయడం చూడలేదు. పేద, మధ్య తరగతి కుటుంబంలోని వారు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్నారు. అటువంటి వారిపైన ఎక్కువ భారం వేస్తున్నారు. ఈ ప్రభుత్వం పారదర్శకం అని అంటున్నారు. రైట్ టు ఇన్ఫర్మేషన్. న్యాయంగా పొందగోరే వాటికి

కూడా ఇంత భారం వేయడమనేది ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయండి. దీని వల్ల సంవత్సరానికి నాలుగు లక్షల రూపాయలకు మించి ఆదాయం రాదు. ఈ బిల్ ప్రవేశపెట్టడానికి ఎంత ఖర్చు అయిందో చూడండి. దీనిని అడ్డు పెట్టుకొని ఎంత అధికార దుర్వినియోగం చేయడం జరుగుతుందో ఆలోచన చేయండి. పేదలపై ఆర్థిక భారం తగ్గించే ఆలోచన చేయండి. సామాన్య ప్రజానీకంపై 50 టైమ్స్ భారం వేస్తామంటే ఎలా? రు.1 ఉన్న దానిని రు.50లు చేశారు. అంటే 50 రెట్లు పెంచారు. 50 రెట్లు ఏ ఆదాయపు పన్నును పెంచలేదు. చంద్రశేఖర్‌గారికే ఆ క్రెడిట్ దక్కింది. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఏ శాఖలో కూడా 50 రెట్లు పన్ను పెంచిన దాఖలాలు లేవని తెలియచేస్తున్నాను. అటువంటి ప్రజావ్యతిరేకమైన బిల్లును ఇకనైనా చాలించుపకుంటే మంచిది.

శ్రీ పి.చంద్రశేఖర్ః అధ్యక్షా , వారు నెగిటివ్‌గా మాట్లాడుతున్నారు. వారికి అర్థం కావడం లేదు. దీనిలో కోర్టులు, మున్సిఫ్ మెజిస్ట్రేట్‌లని చెబుతున్నారు. గవర్నమెంట్‌లో జీఏడిలో డిప్యూటీ సెక్రటరీ పై స్థాయి అధికారి సంతకం చేయాలి. ఆ డాక్యుమెంట్‌కు విలువ ఉండాలి. శ్రీధర్‌బాబు ఎస్కలేషన్ రు.50లతో ఎంతో రాదన్నారు. జీవన్ రెడ్డి గారు 50 ఇంతలు పెంచుతున్నారన్నారు. వారిలో వారికి కాంట్రాడిక్షన్ ఉంది. దానికి శాంక్టిటీ కల్పించాలి. అన్‌నెస్సెసరీగా ఆఫీసర్లను ఇబ్బంది పెట్టకుండా ఉండడం కోసం పెట్టాము. జనియన్‌నెస్‌గా ఇచ్చే డాక్యుమెంట్సు కొరకు పెట్టాము తప్ప ఇంకొకటి కాదని తెలియచేస్తున్నాను. అందువల్ల దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డిః మీరు వేసే పన్నుల వల్ల విలువ కలుగుతుందంటే ఏమి చెప్పలేము. ఇది వాస్తవంగా ఉన్న వివరాలను రూపొందిస్తూ జారీ చేసే డాక్యుమెంటు . దానికి రు.50ల వల్ల ఏమి పెరుగుతుంది? రు.100లు చేస్తే ఎక్కువ విలువ వస్తుందా? దీనికి వచ్చే ఆదాయమెంత? రోజుకు 70, 80, చేస్తే నెలకు రు.60వేలు సంవత్సరానికి రు.7లక్షలు వస్తాయి. రు.6 లక్షలు లేక 7లక్షలకు ఇంత కక్కుర్తి పడితే ఎలా?

శ్రీ పి.చంద్రశేఖర్ః అధ్యక్షా, రూపాయి క్రింద పడితే వదలి వేస్తున్నామా? ఎవరూ చూడకుండా ఉంటే చూసి దానిని జేబులో వేసుకుంటున్నాము. రూపాయి, రూపాయి కలిపితేనే లక్షలు కోట్లు అవుతాయి. వాటి నుండి జీవన్‌రెడ్డిగారికి జీతం ఇస్తున్నాము. అందుకని మీరు జీతం మానివేస్తున్నారా? ప్రతి పైసాకు వాల్యూ ఉంది కరెన్సీకి వాల్యూ ఉంది నెగెటివ్ చేయకుండా యాక్సెప్ట్ చేయమని కోరుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఒక మాట అన్నారు. రు.50లకు పెంచడం వల్ల గౌరవం వస్తుందంట. రూపాయి అయితే సర్టిఫికెటుకు విలువ లేదా? గుర్తింపు లేదా? ఈ చట్టం తేవడానికి ఎంత ఖర్చు పెట్టారు? సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేయకుండా, ఏదైనా మంచి బిల్లులు తీసుకురండి. రు.1 నుంచి రు.50లంటే కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. ఈ విధంగా టైమ్ వేస్ట్ చేయడం మంచిది కాదు. మేమేదో బిల్లును తెచ్చామని చెప్పడం తప్ప ఇంకొకటి కాదు. ఇందులో ఏముంది? ఏమిలేదు. What for ? You please tell me. సిన్సియర్‌గా చెబుతున్నాను. ఇటువంటి బిల్లులు వస్తే జనం నవ్వుకుంటారు.

శ్రీ పి.కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్) ః అధ్యక్షా, అటెస్టేషన్ కోసం రూపాయి నుండి రు.50లకు పెంచారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పది పెంచారు. అవసరాన్ని బట్టి పెంచడం వేరు. రెవిన్యూ రావాలని పెంచడం వేరు. 50 టైమ్స్ పెంచడం సమంజసం కాదు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. కాబట్టి మంత్రిగారు దీనిని విత్‌డ్రా చేసుకోవాలి. దీన్ని ఇంకొక పద్ధతిలో తేవాలి. In the name of attestation, the Government wants to collect 50 times more. ఎంతవిచారకరమైన విషయం . అఫిడవిట్

అటెస్టేషన్ కూడా అంతలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉదు. Through you, I request the Hon'ble Minister to kindly withdraw the Bill and introduce the same in another form.

శ్రీ పి.చంద్రశేఖర్: వారి ఆర్గ్యుమెంట్‌లో బలం లేదు. కనుక దీన్ని యాక్సెప్ట్ చేయాలి. బిల్‌ను పాస్ చేయమని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2001 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

## Clauses

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

సా. 4 .50

SRI P.CHANDRASEKHAR: Mr. Deputy Speaker sir, I beg to move:

" That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2001 be passed. "

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

" That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2001 (L.A.Bill No.14/2001) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 2. 2001, ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి మరియు ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

**(ఎల్.ఎ.బిల్లు 20/2001)**

SRI P.CHANDRASEKHAR: Deputy Speaker sir, I beg to move:

" That the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2001 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. The Minister may explain the salient features of the Bill.

శ్రీ పి . చంద్రశేఖర్ : ఎడ్వకేట్సు ఫండులో ఎడ్వకేట్సుకు మరియు క్లాసు ఫోర్ ఎంప్లాయిస్‌కు ఇవ్వాలి . స్టాంప్సును ప్రింటు చేసి లా డిపార్టుమెంటు ద్వారా డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది . కస్టోడియన్‌గా ఇబ్బంది అవుతున్నది . ప్రింటింగు ప్రెస్సు దగ్గర పెట్టారు . అక్కడ నుంచి డిస్ట్రిబ్యూట్‌చేయాలని ఎమెండుమెంటు తేవడం జరిగింది .

శ్రీ డి . శ్రీధర్ బాబు : న్యాయవాదులు మరియు వారి గుమాస్తాల సంక్షేమ నిధి గురించి ఎమెండుమెంటు తె చ్చారు . బేసిక్ ఆబ్జెక్షన్ – I believe that there was a stamps scam because of not providing adequate security. The duplication of stamps, selling of duplicate stamps has really caused the State exchequer a lot of loss. I believe that keeping that in view, the Advocate General Office has recommended for these changes. That is the reason why the Government has come up with this amendment. The printing and distribution job now has been entrusted to the Commissioner and Inspector General, Registration and Stamps. అధ్యక్షా, ఇది ధర్మంగా ఎవరి దగ్గర వున్నా గాని, if some body can provide proper security then that is fine. The Law Department all these days received the stocks and distributed the same. Ultimately, the Law Department has failed to provide the security for the stamps and that is the reason why the Advocate General has really raised the objection. ఇది ఏమైనాగాని, గౌరవమంత్రిగారు వృత్తిరిత్యా ఎడ్వకేటు కనుక వారికి ప్రత్యేకంగా న్యాయవాదులు, వారి గుమాస్తాల సంక్షేమ నిధి గురించి, ఈ బిల్లులో ఎమెండుమెంటు లేకున్నా కూడా వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను . ఈరోజు కూడా న్యాయవాదుల పరిస్థితి, అదేవిధంగా న్యాయవాదుల గుమాస్తాల పరిస్థితి చాలా ధారుణంగా వుంది . 80 శాతం మంది న్యాయవాదులు మరియు వారి గుమాస్తాల గురించి ప్రత్యేకమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను . గవర్నమెంటుపరంగా ఎడ్వకేట్సు వెల్‌పేర్‌ఫండు గురించి ఆలోచన చేసి, ఈరోజు 12 రూపాయలు అయితే స్టాంపుద్వారా వస్తుందో 10 రూపాయలు న్యాయవాదికి, 2 రూపాయలు క్లర్కుకు ఇస్తామంటున్నారు . నేను ఒక ప్రతిపాదన చేయదల్చుకున్నాను . 100 రూపాయలు న్యాయవాదుల పరంగా, అదే విధంగా మ్యాచింగు గ్రాంటు వెల్ఫేర్ ఫండుకు ఇస్తే బాగుంటుంది . న్యాయ వాద వృత్తికూడా సోషల్ సర్వీసు వృత్తిలాగా నేను భావిస్తున్నాను కనుక, వారికి రిటైర్‌మెంటు స్టేజి వచ్చేవరకు – రిటైర్‌మెంటు లేకున్నాగాని, బిల్లు ద్వారా ఒక ఏజ్ నిర్ణయం చేసి, ఆ ఏజ్ తరువరి రిటైర్‌మెంటు బెనిఫిట్ స్కీము లాగా తగువిధంగా మానిటరి ఎమాల్యుమెంట్సు ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను . ఈరోజు న్యాయవాదికి కావలసిన కనీస సౌకర్యాలు సమాజంలో దొరకడం లేదు . మెడికల్ అండ్ హెల్తు ఫెసిలిటీస్ గురించి – ఇన్స్యూరెన్సు గురించి కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను . ఈవిధంగా న్యాయవాదికి కనీస సౌకర్యాలు కలుగచేస్తే తప్పకుండా తన వృత్తికి న్యాయం చేకూరుస్తాడు లేనిచో ఈరోజు మినిమమ్ మెటీరియల్ నీడు గురించి న్యాయవాది తపన పడాల్సి వస్తుంది అని మీ అందరికి కూడా తెలుసు . న్యాయవాలు చాలావరకు ప్రొఫెషన్‌లో అడుగు పెట్టుకోలేని , అన్‌సర్టెనిటితో లేకుండా వుండడానికి వారికి తగు విధమైన ప్రొఫెషనల్ సెక్యూంటి కల్పించాలి . అందుకు మంత్రిగారికి అభ్యర్థన చేస్తున్నాను . ఇవన్ని బేసికి ఫెసిలిటీస్ కల్పిస్తే, ఈ న్యాయవాదులు జస్టేషన్ పీరియడ్ ఎక్కువ గనుక సెటిల్ అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది . న్యాయవాద వృత్తిలో వచ్చిన మొదటి దశలో వున్న విద్యార్థులు కూడా తప్పకుండా మంచి ప్రమాణాలతో ఈ వృత్తిని ముందుకు తీసుకెళ్లడానికి తోడ్పాటు అవుతుందని మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను . మంత్రివర్యులు కూడా ఎడ్వకేటే కనుక తప్పకుండా తగువిధమైన న్యాయం చేస్తారని కోరుకుంటున్నాను . మ్యాచింగు గ్రాంటు ఇవ్వడానికి ఆలోచనచేయాలి .

తప్పకుండా న్యాయవాదుల సంక్షేమ నిధిని మారుస్తారని, ప్రభుత్వం ముందుకు వచ్చి, న్యాయవాదులను ఆదుకొంటారని ఆశిస్తున్నాను . ఈరోజు మీరందరు చూస్తున్నారు – లేబరుకు కూడా తగు విధమైన సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం ముందుకు నడిపిస్తున్నది . నాయ్యవాది వృత్తి అంటె, నోబుల్ ప్రొఫెషన్ – ప్రభుత్వం ముందుకు వచ్చి తగు విధమైన సహాయసహకారాలు అంధించాలని ఆశిస్తున్నాను . ఇంకొకవిధమైన ఎమెండుమెంటును తీసుకొచ్చి న్యాయవాదుల సంక్షేమ నిధికి తోడ్పడతారని నేను ఆశిస్తున్నాను . పెన్షన్ గురించి ఈరోజు అందరికి తెలుసు . అదే విధంగా తప్పనిసరిగా, ఎడ్వకేటు ప్రాక్టీసు చేస్తూ చనిపోతే తగువిధమైన ఆర్థిక సహాయం గురించి కూడా ఆలోచన చేయాలని నేను మంత్రివర్యులను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

సా 5.00

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, మంత్రి గారు ఈ బిల్లుకు సంబంధించి ఒక దానిలో నుంచి ఇంకో దానిలోకి బదిలీ చేయడమే అని చెప్పారు. గతంలో 1987 లో నిర్దేశించినటువంటి దానికి సంబంధించి వచ్చిన ఇబ్బందులు ఏమిటి? ఉదయం కూడా మనం సభలో డిస్కస్ చేశాము. నాన్ జుడీషియల్ స్టాంప్స్ బయట దొరుకుతున్నాయని చెప్పి మంత్రి గారు ఒప్పుకున్నారు. దాని వల్ల మనకు ఏమైనా ఇబ్బంది ఏర్పడిందా? దీని వల్ల మనకు నష్టం జరిగిందా? అవేమీ లేకుండా ఇది ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల సంక్షేమ నిధి నియమములు, 1989 లోని 6, 7 నియమములను నిర్దేశిస్తూ, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల మరియు వారి గుమాస్తాల సంక్షేమ నిధి స్టాంపుల ముద్రణ మరియు పంపిణీని ముద్రణ శాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు వారు చేపట్టడం జరుగుతుందని , స్టాంపుల సరఫరా కొరకైన అన్ని ఇండెంట్లను వారికే పంపుకొనవలసి ఉంటుందని ఆక్షేపణను లేవనెత్తింది. అయితే న్యాయశాఖకు స్టాంపుల స్టాకు అందుతున్నట్లు ఆ శాఖ వాటిని సరఫరా చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇలా జరగడం సదరు 6, 7 నియమములోని నిబంధనలకు విరుద్ధం అవుతుంది. ఎందుకటే it was enforced for a long time. మరి దీనిలో వచ్చిన ఇబ్బందులు ఏమిటి? Some misappropriation or some duplicity జరిగిందీ అన్నది కావాలి కదా? అదేదీ లేకుండా దీనిని మనం చేస్తున్నాము అన్నప్పుడు the Law Minister must satisfy the Hon'ble Members. ఇది జరిగిందీ, దీని వల్ల మనం ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేస్తున్నాము అని చెప్పాలి. అయితే అటు నుంచి తీసి ఇటు ఇస్తున్నాము అంటే ఒక్క మాటతో ఎట్లా సరిపోతుంది అధ్యక్షా? వారికి అన్ని విషయాలు తెలుసు. అందుకని అస్పష్టత అని కాకుండా వాస్తవం గా ఏమి జరిగింది? మీకు వాస్తవంగా వస్తున్న ఇబ్బందులు ఏమిటి అన్నది చెప్పగలిగితే ఉపయోగం జరిగేది. అది కాకుండా కమీషనర్, ఇన్‌స్పెక్టరు జనరలు, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు వారికి అప్పగించేందుకు వీలుగా ఉంది అంటే దీని మతలబు ఏమిటి అన్నది న్యాయ శాఖా మంత్రి గారు తెలియజేయాలి. ఫలానా ఇబ్బందుల వల్ల, ఫలానా హెడ్స్ క్రింద రావలసిన ఎమౌంట్ రాలేదు అని చెప్పండి. లేకపోతే ఆ అమౌంటు ప్రాపర్‌గా యుటిలైజ్ కాలేదు అని చెప్పండి. ఏమీ లేకుండా ఈ రకంగా చెప్పడం సరయిన పద్ధతిలో లేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, అడ్వకేట్స్ కానీ, క్లర్క్స్ కానీ వెల్ఫేర్ ఫండ్స్ విషయంలో ఎమెండ్‌మెంట్స్ తీసుకురావడంలో ఏ మాత్రం యాంబిగ్విటీ కనపడదు. అడ్మినిస్ట్రేషన్ సౌలభ్యం కోసం తప్ప ఇందులో ఏమీ ఆపాదించవలసిన అవసరం లేదు అని చెప్పి మీ ద్వారా మనవి చేస్తున్నాను. గతంలో కూడా అడ్వకేట్స్ చాలామంది వెల్ఫేర్ ఫండ్ కోరేటప్పుడు మీకు కూడా తెలుసు. 1987 లో ఉన్నప్పుడు వెల్ఫేర్ కోసం ఈ ఎనాక్ట్‌మెంట్ తీసుకురావడం తరువాత ఆ ఎనాక్ట్‌మెంట్‌లో ఏది ఎట్లా చేయాలి అన్న దాని మీద అన్ని రకాల సెక్షన్స్ పెట్టుకున్నాము. అదే విధంగా మళ్లీ మనం తరువాత గుమాస్తాల గురించి కూడా వారు మనలను అప్రోచ్ అయినప్పుడు ఎనాక్ట్‌మెంట్ పెట్టుకున్నాము. దానిని సక్రమంగా జరుపుకుంటున్నాము. లా డిపార్టుమెంటు దగ్గర సెక్యూరిటీ ఉండదు కాబట్టి లక్షల పైన ప్రింట్ అయిన స్టాంప్స్ అక్కడ ఉంటే బాగుంటుందీ అని ఉన్నటువంటి అబ్జర్వేషన్స్‌ను బట్టి, ఏజీ గారు అబ్జర్వ్ చేశారు కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని ఈ ఎమెండ్‌మెంట్ కమీషనర్, ఇన్స్పెక్టర్ జనరలు రిజిస్ట్రేషన్ స్టాంపుల వారికి అప్పగించేందుకు సవరణ తప్ప దీనిలో ఏమీ లేదు. అడ్మినిస్ట్రేషన్ కన్వీనియన్స్ కొరకు పెట్టిందేనని ఈ సందర్భంగా మనవి చేస్తూ, ఈ బిల్ పాస్ చేసుకుందామని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- ఇంకా మంత్రి గారు చెప్పేది ఏముంది? మినిస్టర్ గారి లాగా ఆయనే చెప్పేశారు కదా?

శ్రీ పి. చంద్రశేఖర్:- మినిస్టర్ గారు ఏమి చెబుతారు అంటే చెప్పింది విన్న తరువాత కదా – తెలిసేది. వినకుండానే ఏం చెబుతారు అంటే – ఏం చెబుతాము? వినండి తెలుస్తుంది. అతను కాదు. మీరు ఆస్థాన విద్వాంసులుగా ఉన్నారు అక్కడ. మీరు ధ్వంసం చేస్తున్నారు.

(బెల్)

శ్రీధర్ బాబు ఈ బిల్‌కు సంబంధించి లేకున్నా కొన్ని పాయింట్స్ రెయిజ్ చేశారు. ఇది కేవలం పరిపాలనా సౌలభ్యం కోసం చేసింది. ఏజి గారు అభ్యంతర పెట్టారు. డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ స్టాంప్స్ చేసినప్పుడు మళ్లీ లా డిపార్టుమెంట్ ద్వారా ఇవ్వడం ఇవన్నీ ఎందుకు అక్కడే ఇండెంట్ ఇస్తే బాగుంటుంది అని ప్రింటింగ్ ఎక్కడ జరుగుతున్నదో అక్కడే ఇస్తే బాగుంటుంది అని మా ఉద్దేశ్యం. అక్కడ ప్రింట్ చేసి మళ్లీ మాకు వచ్చి మళ్లీ ఇండెంట్ చేసినప్పుడు ఇచ్చి ఇదంతా మల్టిపుల్ యాక్టివిటీ అవుతుందీ కష్టం అని చెప్పి చేయడం జరిగింది. అడ్వకేట్స్ కూడా సెక్రటేరియట్‌లో అప్రోచ్ కాలేరు. దీనిలో పరిపాలనా సౌలభ్యం ఉంది. దీనికి యాంబిగ్విటీ లేదు. శ్రీధర్ బాబు 4, 5 పాయింట్స్ చెప్పారు. వాటిని ఇదివరకే ఇంప్లిమెంట్ చేస్తున్నాము. 1987 లో అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ యాక్ట్‌లో తీసుకువచ్చారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు చట్టపరంగా జరుగుతున్నది. ఇంతవరకూ టోటల్‌గా వారికి టికెట్‌పైన రు.12 లు వకాల్తా తీసుకుంటే ఎక్స్‌ట్రా తీసుకుంటున్నాము. దానిలో రు. 9.00 లు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్‌కు పోతుంది. రు.3.00 లు క్లర్కుల వెల్ఫేర్ ఫండ్‌కు పోతుంది. ఈ ఎమౌంట్ దాదాపు రు.9,21,35,000 లు వసూలు చేశారు. దాని ద్వారా డెత్ బెనిఫిట్ లక్ష రూపాయలు – పైల్ ఇన్ ప్రాక్టీస్ ఇస్తున్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ ఫండ్ గురించి అడిగారు. గతంలో వారి సర్వీసును బట్టి రు.1000 లు పర్ ఇయర్ ఉంది. ఇంతకు ముందు సభలో దానిని రు.2000 లకు పెంచి మాక్జిమమ్ రు.60000 లు పర్ ఇయర్ రిటైర్ అయిన అడ్వకేట్‌కు ఇచ్చే విధంగా పెట్టాము. అదే కాకుండా ఆరోగ్యం బాగోలేకపోతే మెడికల్ ఎక్స్‌పెన్సస్ క్రింద బార్ కౌన్సిల్ నుంచి అందుతుంది. మాక్జిమమ్ రు.20,000 లు ఇస్తున్నారు. ప్రభుత్వ పరంగా కూడా ఈ నిధికి రు.50 లక్షలు ఇస్తున్నాము. దానిలో రు.37.50 లక్షలు అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కి, రు.12.50 లక్షలు క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కి వెళుతుంది. ప్రభుత్వ పరంగా అడ్వకేట్ల వెల్ఫేర్ ఫండ్‌లో తగిన సహాయం జరిగింది. అక్కడ కూడా సక్రమంగా జరుపుతున్నారు. దాదాపు ఇప్పటికే డెత్ బెనిఫిట్ క్రింద 657 మంది అడ్వకేట్స్‌కు ఇచ్చారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ 640 మందికి ఇచ్చాము. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ బుక్స్ కొనుక్కోవడానికి164 మంది అడ్వకేట్లకు ఇచ్చారు. లైబ్రరీ కొరకు 208 మంది జూనియర్ అడ్వకేట్లకు ఇచ్చారు. ఇవన్నీ ఆ విధంగా వారికి కావలసిన సదుపాయాలు చేయడం జరిగింది. డూప్లికేసీ ఆఫ్ వర్క్ ఉండకుండా

వారికి ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎవరికి అవసరం ఉంటే వారికి వారు ఇండెంట్ చేసుకోవడానికిఈ బిల్ ద్వారా తీసుకు రావడం జరిగింది. దీనిలో యాంబిగ్విటీ లేదు. కనుక ఈ బిల్‌ను పాసే చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి) :– అధ్యక్షా, మేము ఈ బిల్లును అపోజ్ చేసే దానికంటే సమర్థిస్తున్నాము. కానీ ఇది ఇక్కడకు రావలసి ఉందా, లేదా అని మంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది.

ఇక్కడ ప్రత్యేకంగా లా మినిస్టర్ గారు ఏ ప్రకారంగా గవర్నమెంటు అనే దానిని ఆల్టర్ చేసి కమీషనర్ అండ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ అంటే the Government itself includes every thing. The Government is a supreme agency, an agency under which the Commission & Inspector General of Police, Stamps and Registration or the D.G.P., or the Chief Secretary have to work. They all have to work under the instructions of the Government. Are the Commissioner and I.G., above the Government or below the Government? If he is below the Government, he is not acting as per the instructions of the Government. If he is acting as per the instructions of the Government, then why the amendment is made necessary? The Government could have delegated its powers to the Commissioner of Printing, Stamps and Registration.

వేస్ట్ ఆఫ్ టైం అంటారు. ఒక్క నిముషం మాట్లాడితే ప్రభుత్వ డబ్బు ఇంత వృధా చేయవలసి ఉంటుంది ఈ హౌస్‌లో అని మాకు చెబుతుంటారు. చాలా సంతోషం. ఈ బిల్ ప్రింటింగ్ చేసి ఎమెండ్‌మెంట్ విధానం, సర్క్యులర్ విధానం, ఎనాక్ట్‌మెంట్ విధానం కోసం లక్షలు వేస్ట్ అవుతాయి. దీనిలో ఏమి జరుగుతుందో వారు చెప్పారు. పోతే 87 లో వచ్చే దానిలో కంటే ఇప్పుడు – లా మినిస్టర్ గారు ప్రాక్టీసింగ్ లాయర్ ఉండే. There is Law Department, which is supposed to catch at every stage before the introduction of any Bill. This Bill is concerned, particularly with the advocates' community, a community that is unorganized, which is not depending upon the exchequer of the Government. The advocates' clerks are considered to be unorganized sector and are in a pitiable condition. ఎవరి మీద ఎవరూ ఆధారపడం లేదు. జీతభత్యాలు ఇవ్వడం లేదు. జీవన సదుపాయాలు ఇవ్వడం లేదు. మీరు చేయడం జస్టిస్ ఉంటే అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ ఉంటే వారికి ఒపెల్ ఆస్ట్రా కారు ఇవ్వడం అది మాకు వ్యతిరేకం అని కాదు – కానీ అది ఒక్కటే ఫెసిలిటీ అని ఎంటైర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ అనుకోవడం పొరపాటు. కానీ ఇక్కడ కోర్టు అంటే the Hon'ble Court consists of prosecuting agency, defence counsel, litigant public and the presiding officer. You are not bothered about the litigant public, you are not bothered about the defence lawyers, and you are not bothered about the Advocates' Welfare Fund or pleaders' welfare fund. But now the Government has come out with a plea. I do not think that it is so helpless. It does not need this amendment at all. If they could carefully apply their mind, it never needs an amendment.

The Hon'ble Minister may be kind enough to answer as to whether the Commissioner & I.G., Stamps and Registration is working under the Government or above the Government. If he is really working under the instructions of the Government then they never need this amendment.

సా. 5.10

జీవోతో సరిపోతుంది. వారు తలచుకుంటే పవర్స్ డెలిగేట్ చేయవచ్చు. ఫర్ ఎగ్జాంపుల్ అనేక పవర్స్ చీఫ్ సెక్రటరీకి, కలెక్టర్స్‌కు డెలిగేట్ చేస్తూ వుంటారు. It is true that the representative of the Government is Collector. He has always been delegated with powers. గవర్నమెంట్ అంటే ముఖ్యమంత్రో, మంత్రులో స్వయంగా వెళ్లి పనులు చేయరు. With their delegated powers, they are even empowered to transfer the properties. Executive Engineers of R&B are also empowered with these powers. If I use the word they may get angry and say senseless, but I will use only sofisticated word i.e. 'meaningless'. సభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొంది. Are they trying to fool us.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం ఏచట్టాన్ని తెచ్చినా ప్రభుత్వానికి ఏవిధంగా ఆదాయం వస్తుందా అనే ఆలోచనతోనే తెస్తున్నట్లుగా కనబడుతుంది. అడ్వకేట్స్ వెల్‌ఫేర్ ఫండ్ యాక్ట్ క్రింద రు. 9 కోట్ల పైచిలుకు స్టాంప్ డ్యూటీద్వారా కలెక్ట్ చేసినట్లు గౌరవమంత్రిగారు యిప్పుడే చెప్పారు. ఆ రు. 9 కోట్ల నుండి అడ్వకేట్స్ వెల్‌ఫేర్ ఫండ్ ఖర్చు చేసింది ఎంత? న్యాయవాద వృత్తిలో వుండి చనిపోతే రు. 1 లక్ష వరకు యివ్వడం జరుగుతుందని అన్నారు. రిటైర్ అవుతే సంవత్సరానికి రు. 2000 చొప్పున యివ్వడం జరుగుతుందని కూడా చెప్పారు. ఇంతవరకు స్టాంప్ డ్యూటీద్వారా కలెక్ట్ చేసిన రు. 9 కోట్లలో ఖర్చు చేసింది ఎంత? చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ చట్టాన్ని మీరు అడ్వకేట్స్ వెల్‌ఫేర్ కొరకు రూపొందించారా లేక ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడానికి రూపొందించారా? ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం కొరకు రూపొందించినట్లుగా తేటతెల్లం అవుతోంది. రిటైర్ అయ్యే న్యాయవాదుల గురించి చర్యలు చేపడతామని చెప్పినందుకు సంతోషం . కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారికి ప్రోత్సాహకంగా ఏమయినా యిస్తున్నారా? తెలంగాణా ప్రాంతంలో సగం కేసులు పోలీస్ స్టేషన్స్ వద్దనే పరిష్కారం అవుతున్నాయి. ఆ విషయం దేవేందర్ గౌడ్ గారికి తెలుసో, లేదో? కోర్టు దాకా వెళ్లే కేసులు చాలా తక్కువ. సీనియర్ న్యాయవాదులకు తప్ప కొత్తగా వచ్చే వారికి కేసులు కనబడడం లేదు. కొత్తగా వచ్చే న్యాయవాదులను ప్రోత్సహించడం కోసం , ముఖ్యంగా దళితులు, బలహీనవర్గాలకు చెందిన వారిని దృష్టిలో పెట్టుకొని ఐదు సంవత్సరాల వరకు నెలకు రు. 500 చొప్పున అయినా వారికి యిప్పించండి. మీపైన దానివల్ల ఎక్కువ భారం పడదు. ఐదు సంవత్సరాలకు ఒక్క న్యాయవాదికి ఈ సౌకర్యం కల్పిస్తే మీకు రు. 30 వేల భారం పడుతుంది. అడ్వకేట్స్ వెల్‌ఫేర్ ఫండ్ యాక్ట్‌ను , అడ్వకేట్స్‌కు బెస్ట్ వెల్‌ఫేర్ లభించే విధంగా ఏవిధంగా చేయగలరో ఆలోచించి, ఆ దృక్పథంతో చేయండి. అంతే తప్ప ఏవిధంగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందా అని ఆలోచిస్తే మేము సూచనలు చేయలేము. అడ్వకేట్స్ దగ్గర పనిచేసే క్లర్క్స్ దయనీయ పరిస్థితిలో వున్నారు. వారికి ఏవిధమైన రిజిస్ట్రేషన్ లేదు. న్యాయస్థానాలలో పనిచేసే న్యాయవాదుల దగ్గర పనిచేసే క్లర్క్స్‌లో 75 శాతం మందికి రిజిస్ట్రేషన్ లేదు. దాన్ని కంపల్సరీ చేయండి. వారికి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో రిజిస్ట్రేషన్ ఫెసిలిటీ పెడితే వారు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం వుంటుంది. వారికి బెనిఫిట్స్ వచ్చే అవకాశం వుంటుంది. అందువల్ల దయచేసి వారివెల్ఫేర్‌కి సంబంధించి సరియగు ఆలోచనతో చట్టం చేయవలసిందిగా కోరుతున్నాను. చంద్రశేఖర్ గారు కూడా న్యాయవాదవృత్తి నుండి వచ్చారు. మంత్రిగా దిగిపోతే తిరిగి అదే వృత్తికి పోయే అవకాశం వుంది. దయచేసి మంచి ఆలోచనతో చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, మేము బార్ కౌన్సిల్‌లో ప్రాక్టీస్ చేసేటప్పుడు when a case is weak, the lawer will be advocated. అని చెప్పే వారు. ఇక్కడ అదే కనబడుతోంది. First of all they do not know the purpose of this Bill and they are trying to abuse the Government. వారు ఒక మాట అన్నారు. 'I don't call it senseless, but I will call it 'meaningless'" But, I call it purely as a matter of common sense. If a person has the common sense, he can understand as to what is what.

SRI BOMMA VENKATESHWAR : You cannot use that word.

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, నేను జవాబు చెప్పాలి కదా. He cannot interpret it. I have used it very politely.

(INTERRUPTIONS)

శ్రీ పి. చంద్రశేఖర్: అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పాను. దీనిలో ప్రభుత్వపరంగా అడ్వాన్స్‌గా సహాయం జరుగుతోంది. ఏవిధంగా సహాయం యివ్వాలనేది వారే నిర్ణయం చేసుకుంటారు. గవర్నమెంట్ జోక్యం చేసుకోదు. ఇది చట్టం చేయాలి. చట్టాన్ని ఎమెండ్ చేయాలంటే చట్టసభకు రావాలి. ఆఫీస్‌లో కూర్చొని డెలిగేషన్ ఆఫ్ పవర్స్ యివ్వడానికి డిపార్ట్‌మెంట్‌కు అధికారం లేదు.

ఎమెండ్‌మెంట్ తేవడంకోసం శాసనసభలో ప్రవేశపెట్టాము. ఈ విధంగా బిల్ తేకుండానే వారే చేసుకోవచ్చని కొందరు సభ్యులు చెబుతున్నారు. ఎంత ఖర్చు చేశారని జీవన్‌రెడ్డి అడిగారు. ఇప్పటివరకు ఇంచుమించు రు. 4 కోట్ల 5 లక్షలు ఖర్చు చేశారు. వాళ్లదగ్గర రు. 5 కోట్ల వరకు బ్యాలెన్స్ వుంది. ఈ డబ్బు పైన మన అజమాయిషీ వుండదు. బార్ కౌన్సిల్ అజమాయిషీ వుంటుంది. ప్రభుత్వ పరంగా రు. 50 లక్షలు యిస్తున్నట్లుగా చెప్పాను. యస్‌సి, యస్‌టి, బిసి, బలహీనవర్గాలకు చెందిన అడ్వకేట్స్ కొరకు సో షల్‌వెల్‌ఫేర్ వారు యిస్తున్నారు. ఆ డిమాండ్స్‌లో క్లియర్‌గా వుంది. స్టయిఫెండ్ రూపకంగా నెలకు రు. 2000 చొప్పున 18 నెలలు జూనియర్స్‌కు యివ్వడం జరుగుతుంది. దీనికి సంబంధించి సోషల్ వెల్ఫేర్ డిమాండ్‌లో ప్రొవిజన్ వుంది. వేరే చర్చకు పోకుండా బిల్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: ఎమెండ్‌మెంట్ అవసరమా, కాదా? డెలిగేషన్ ఆఫ్ పవర్స్ ద్వారా చేసుకోవచ్చా, లేదా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. He has more emphasised on sense and common sense. అది అవసరం లేదని నేను అంటున్నాను. I have no other intention. I have said with all my sincerity. ఈ ఎమెండ్‌మెంట్ అవసరం లేదు. డెలిగేషన్ ఆఫ్ పవర్స్‌తో చేయగలరని నేను అంటున్నాను. ఎమెండ్‌మెంట్ ఎందుకు అవసరమో చెప్పలేదు. కమిషనరేట్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వారు గవర్నమెంట్ సబార్డినేట్స్ అవుతే డెలిగేషన్ ఆఫ్ పవర్స్ ద్వారా చేయగలరు. అది సబ్జెక్ట్ మ్యాటర్. అలా కాకుండా వారు ఎబవ్ ది గవర్నమెంట్ లేదా అదర్ దేన్ ది గవర్నమెంట్ అని అనుకుంటే ఎమెండ్‌మెంట్ అవసరం . లేనట్లయితే ఈ ఎమెండ్‌మెంట్ అవసరం లేదు. It is nothing but waste of time and stationery. You please take it in a right spirit and right sense. But, if you want to show your jugglery of words, we can also play it. But, this is not correct.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవమంత్రిగారు చెప్పినట్లు అడ్వకేట్స్ వెల్ఫేర్ యాక్ట్ ద్వారా కలెక్ట్ చేసింది రు. 9 కోట్లు కాగా ఖర్చు చేసింది రు. 4 కోట్లు మాత్రమే. బెటర్ యుటిలైజేషన్ ఆఫ్ ఫండ్స్ కొరకు, మీరు క్రొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారికి ప్రోత్సాహకరంగా వుండడం కోసం యివ్వవచ్చు కదా. యస్‌సి, యస్‌టి, బిసి వారి వెల్ఫేర్ కొరకు సోషల్ వెల్ఫేర్ వారు పెట్టే ఖర్చు గురించి నేను కాదనడం లేదు. అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా వచ్చే డబ్బు నుండి కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే న్యాయవాదులకు ప్రోత్సాహకరంగా వుండడం కోసం , దళితులకు, పేదవారికి ఐదు సంవత్సరాల వరకు ప్రతి నెల రు. 1000 యిచ్చే విధంగా చర్యలు చేపట్టండి. ప్రభుత్వం తరపున రు. 50 లక్షలు మాత్రమే యిచ్చినట్లుగా చెబుతున్నారు. ఎంత మొత్తం స్టాంప్ డ్యూటీగా కలెక్ట్ చేస్తే అంత మొత్తం ప్రభుత్వం తరపున కూడా సమకూర్చండి. ఆ విధంగా జమచేస్తే అది రెట్టింపు అవుతుంది. అప్పుడు అది అడ్వకేట్స్‌కు ఎక్కువ మొత్తంలో ఉపయోగంలోకి రావడానికి అవకాశం వుంటుంది. చంద్రశేఖర్ గారు న్యాయవాద వృత్తి నుండి వచ్చిన వారు. ఈ రకంగా చేస్తే న్యాయవాదులు వారిని కలకాలం గుర్తుపెట్టుకుంటారు.

**సా.5.20**

ఇది ఒక మంచి ఆలోచన. మీరు కూడ ఆలోచించండి. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారికి ప్రోత్సాహాన్ని ఇవ్వండి. అదే విధంగా అడ్వకేట్స్ క్లర్క్స్ యొక్క రిజిస్ట్రేషన్‌ను ప్రస్తుతం కంప్లసరీ చేయకపోవడం వల్ల అడ్వకేట్స్ దగ్గర ఎవరెవరు క్లర్క్స్ పనిచేస్తున్నారో తెలియడం లేదు. దాని వల్ల క్లర్క్స్‌కు రావలసిన బెనిఫిట్స్ ఏవీ రావడం లేదు. కాబట్టి క్లర్క్స్‌కు బెనిఫిట్స్ అందాలంటే, మీరు కంప్లసరీగా అడ్వకేట్ల దగ్గర పనిచేసే క్లర్క్స్ యొక్క రిజిస్ట్రేషన్‌ను కంప్లసరీ చేయాలి.

శ్రీ పి. చంద్రశేఖర్ : అడ్వకేట్స్ దగ్గర ఏయే క్లర్క్స్ పనిచేస్తున్నదీ సంబంధిత బార్ అసోసియేషన్‌లో రిజిస్టర్ చేసి ఉంటుంది. కాబట్టి తమ దగ్గర ఏయే క్లర్క్స్ పనిచేస్తున్నది అడ్వకేట్స్ ఒక సర్టిఫికేట్ ఇస్తారు. దానిని క్లర్క్స్ తీసుకొని సబ్మిట్ చేస్తే బెనిఫిట్స్ వస్తాయి. ఎవరుపడితే వాళ్లకి బెనిఫిట్స్ రావు. ఇందులో ప్రభుత్వం 50 లక్షల రూ.లు ఎందుకు ఇస్తున్నదని గౌ.సభ్యులడిగారు. ఒక కేసును ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫైల్ చేసినపుడు ఇరువైపులా రూ.12 ల అడ్వకేట్స్ వెల్ఫేర్ స్టాంప్సు అంటిస్తారు. ఒక్కొక్కసారి ఒక వైపే ఫైల్ చేసిన కేసుకు అంటించవలసి వస్తుంది. దీనికి లిమిట్ అంటూ ఉండదు. గతంలో 20 లక్షల రూ.లు ఉండేది. దానిని ఇప్పుడు 50 లక్షల రూ.లు చేశాం . ఇంకా దానిని పెంచడానికి అవకాశం ఉంది. కాబట్టి బార్ కౌన్సిల్ నుండి ప్రపోజల్ వస్తే , గవర్నమెంట్‌కు ఎటువంటి అభ్యంతరం లేదు. We will increase it. దానిని తప్పకుండా అప్రూవ్ చేస్తాం .

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2001 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. DEPUTY SPEAKER: There are no amendments to Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: Now the Question is:

That Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand of the Bill

(Pause)

The Motion was adopted and Clauses 2 to 3, Clause 1, Enacting formula and Long Title do stand part of the bill.

SRI P. CHANDRA SEKHAR: I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2001 be passed"

MR. DEPUTY SPEAKER: The question is:

"that the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2001 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి : అధ్యక్షా, హోమ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

MR. DEPUTY SPEAKER: After the Bills.

## 2001, ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

DR. S. ARUNA: I beg to move:

"That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2001 be taken into consideration"

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the Minister should explain the salient features of the bill.

డా. ఎస్. అరుణ : యావత్ప్రపంచంలోనే మరియు యావద్భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక ఆదర్శవంతమైన హెల్త్ యూనివర్సిటీని 1986లో ఆరంభించడం జరిగింది. అందులో భాగంగా అప్పట్లో ఉన్నటువంటి మెడికల్ కాలేజీస్, డెంటల్ కాలేజీస్, టీచింగ్ హాస్పిటల్స్, నర్సింగ్ కాలేజీల నిర్వహణను ఈ యూనివర్సిటీ పర్వ్యూలోకి తీసుకొనిరావడం జరిగింది. కాని తరువాత రాను రాను, అడ్మినిస్ట్రేటివ్ డిఫకల్టీ స్ రావడం మొదలుపెట్టాయి. అందువల్ల యూనివర్సిటీ యొక్క పనిభారాన్ని మరియు యూనివర్సిటీ యొక్క ప్రధానోద్దేశాలను సమర్థవంతంగా నిర్వహించడానికి గాను కొన్ని టీచింగ్ హాస్పిటల్స్ యొక్క నిర్వహణను యూనివర్సిటీ పరిధి నుండి డీ–లింక్ చేయడం కోసం ఈ అమెండ్ మెంట్ బిల్లును తీసుకొని రావడం జరిగింది. డీ–లింక్ చేయబడిన సంస్థలు– సిద్దార్థ మెడికల్ కాలేజ్, విజయవాడ, యూనివర్సిటీ జనరల్ హాస్పిటల్, విజయవాడ, యూనివర్సిటీ జనరల్ హాస్పిటల్, మంగళగిరి, మంగళగిరి హాస్పిటల్ మంగళగిరి, రూరల్ హెల్త్ సెంటర్, నిమ్మకూరు, యార్లగడ్డ వెంకన్న చౌదరీ అంకాలజీ వింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్, చినకాకాని, గుంటూరు జిల్లా, యూనివర్సిటీ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్, విజయవాడ మరియు స్కూల్ ఆఫ్ నర్సింగ్, మంగళగిరి . మన రాష్ట్రంలో ఈ హెల్త్ యూనివర్సిటీ పెట్టిన తరువాత, 1988 లో తమిళనాడులో ఎం .జి.ఆర్.యూనివర్సిటీని, 1998లో మహారాష్ట్ర ప్రభుత్వం కూడ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పెట్టుకొని ముందుకు పోయాయి. అయితే ఆ యూనివర్సిటీ వాళ్లు ఇటువంటి కాలేజీలను అటాచ్ చేసుకోకపోవడం వల్ల వారంతా చాల ముందు పోయి, యూనివర్సిటీలను అభివృద్ధి చేసుకొన్నట్లుగా మేము అబ్జర్వ్ చేయడం జరిగింది. కాబట్టి మనం కూడ ఈ యొక్క ఇనిస్టిట్యూషన్స్ డెవలప్‌చేసేందుకు, అలాగే యూనివర్సిటీని ఒక క్రమపద్ధతిలో అటానమస్‌గా చేయడం వల్ల వాటి యొక్క యాక్టివిటీస్‌ను ఇంప్రూవ్ చేయడం కోసం, ఇప్పుడు నేను చెప్పిన ఇన్‌స్టిట్యూషన్స్‌ను యూనివర్సిటీ పరిధి నుండి డీ–లింక్ చేస్తూ ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. ఇలా చేయడం వల్ల ముఖ్యంగా యూనివర్సిటీలో మెడికల్ ఎడ్యుకేషన్ యొక్క కర్రికులమ్ గాని, రీసెర్చ్ యాక్టివిటీస్‌లో గాని ఎగ్జామినేషన్ ప్యాట్రన్‌లో గాని యూనివర్సిటీ చాల ఈజీగా అకడమిక్ మ్యాటర్స్‌ను డీల్ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. తద్వారా యూనివర్సిటీ అన్ని విషయాల్లోకి ముందుకు వెళ్లగల్గుతుంది. గతంలో విద్యుత్, వాటర్ ఛార్జెస్ పే చేయడంలో ఇతర అలవెన్సులు ఇవ్వడంలోనూ కొంచెం ఇబ్బందిగా ఉండేది . ఈ విధంగా యూనివర్సిటి పరిధి నుండి ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌ను డీ–లింక్ చేయడం వల్ల ఆలస్యం లేకుండా పే చేయవచ్చు . సీనియార్టీ విషయంలో కూడ చాల వరకు ఇబ్బందులు తొలగి, అటు యూనివర్సిటీ కాని, ఇటు ఈ ఇనిస్టిట్యూషన్స్ కానివ్వండి డెవలప్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి , ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా తమరి ద్వారా గౌ.సభ్యుల్ని కోరుతున్నాను.

డా. ఎం . తిప్పేస్వామి (పలమనేరు) : అధ్యక్షా, గౌ.మంత్రిగారు బిల్లు యొక్క ఉద్దేశ్యాల గురించి చెపుతూ, సిద్దార్థ మెడికల్ కాలేజిని, అదే విధంగా యూనివర్సిటీకి ఇప్పటి వరకు అనుబంధంగా ఉన్న ఇన్‌స్టిట్యూషన్స్‌ను డీ–లింక్ చేసి, గవర్నమెంట్ కంట్రోల్‌లోకి తీసుకొని వస్తున్నాం చెప్పారు. అయితే నేను మీ ద్వారా మంత్రిగారిని అడిగేదేమిటంటే, it shall be deemed to have come into force with effect from the 22nd day of December, 2000. అధ్యక్షా, ఈ రోజున మీరు బిల్లు ప్రవేశపెట్టారు. గత డిసెంబరు 22వ తేదీ నుండి ఎఫెక్ట్‌లోకి వచ్చే విధంగా బిల్లులో ఎందుకు మెన్షన్ చేశారు? ఈ అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పటి నుండి అని ఎందుకు మెన్షన్ చేయలేదు. రెట్రాస్పెక్టివ్‌గా అమలు చేయడానికి కారణం ఏమిటి?

అధ్యక్షా, ఒక సారి గతంలోకి వెళ్లితే, ఆనాడు అంటే 2-4-1986వ సం. లో హెల్త్ యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టినపుడు ఇదే సభలో చాల మంది గొప్పగా చెప్పారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు కాని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కోటేశ్వరరావుగాని రాష్ట్రంలో హెల్త్ యూనివర్సిటీ వస్తే చాల బాగుంటుందని, ప్రపంచంలోనేనే కాకుండా భారతదేశంలో కూడ మన రాష్ట్రంలోనే మెడికల్ ఎడ్యుకేషన్ బాగుంటుందని చెప్పడం జరిగింది. అయితే బిల్లులో చాల లొసుగులు ఉన్నాయి, కాబట్టి బిల్లును సెలక్టు కమిటీకి పంపవలసిందిగా, ఆ రోజున సుందరరామిరెడ్డిగారు, రాజేశ్వరంరావుగారు, వేంకటేశ్వరరావుగారు, ఓంకార్‌గారు చెప్పారు. అదే విధంగా, ఛాన్సలర్‌గా సి.ఎం . ఉంటే బాగుండదు, గవర్నర్ గాని, గవర్నర్ చేత నియమించబడిన వ్యక్తిని గాని నియమిస్తే బాగుంటుందని , అదే విధంగా వైస్ ఛాన్సలర్ గా మాత్రం ఎవరినైనా పెట్టుకోండని సూచించారు. వాటన్నింటిని కాదని, ఆనాడు బిల్లును సమగ్రంగా చర్చించకపోవడం వల్ల, సెలక్టు కమిటీకి పంపకపోవడం వల్ల , ఆరోజున గౌ.సభ్యుల సూచనల్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లనే , ఆనాడు బిల్లులోని లోపాలను సరిదిద్దకపోవడం వల్లనే ఈ రోజున తిరిగి ఆయా ఇన్‌స్టిట్యూషన్స్‌ను డీ-లింక్ చేస్తూ ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకొనిరావలసి వచ్చింది. అదే మాదిరిగా ఈ రోజున కూడ మనం ఏమైన తొందరపడుతున్నామా? దానిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ బిల్లులో రెండు, మూడు విషయాలున్నాయి. ఈ అమెండ్‌మెంట్ బిల్లు తీసుకొని రావడం వల్ల ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉంటుందా? ఉంటే, దాని యొక్క మెమోరాండాన్ని మాకు ఎందుకు సబ్మిట్ చేయలేదు? మెడికల్ కాలేజీలు గాని, టీచింగ్ హాస్పిటల్స్ కాని డీ-లింక్ చేసినందు వల్ల ప్రభుత్వానికి ఎటువంటి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉండదని అంటున్నారు. అటువంటప్పుడు మీరు మాకు మెమోరాండమ్ ఎందుకు ఇవ్వలేదని నేను మంత్రిగారిని అడుగుతున్నాను .

సా.5.30

అధ్యక్షా, దీనిలో రాష్ట్రం in order to improve the standard of medical education అంటే అర్థం ఇప్పటికే స్టాండర్డ్ తక్కువగా వుందనా? లేక మెడికల్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ తక్కువనా, లేకపోతే మిగతా కాలేజీలతో కంపేర్ చేస్తే సిద్ధార్థ మెడికల్ కాలేజ్ లో స్టాండర్డ్స్ తక్కువగా వుందా తెలియజేయమలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా విచారకరం .ఒక్క సిద్ధార్థలోనే కాదు ఆంధ్ర రాష్ట్రంలోని ఏ మెడికల్ కాలేజీ వాళ్లను చూసినా, ఎక్కడికి వెళ్లినా చాలా దుర్భరమైన పరిస్థితి వుంది. ప్రొఫెసర్స్ లేరు,అసిస్టెంట్ ప్రొఫెసర్స్ లేరు, టీచింగ్ స్టాఫ్ లేరు, నాన్‌టీచింగ్ స్టాఫ్ లేరు. ఈ విధంగా మెడికల్ కాలేజీలలో స్టాండర్డ్ తగ్గిపోయి, దిగజారి పోయిందంటే అది చాలా భయంకరంగా వుంది. వేరే రాష్ట్రా లకు పోయినట్లయితే, నువ్వు ఆంధ్రాకు చెందిన వాడివా, అయ్యో పాపం అనే స్థితి ఈనాడు వుంది. మనకు సరైన ఎక్విప్‌మెంట్ లేదు. నేను కూడా ఒక డాక్టరుని కనుక చెపుతున్నాను. నేను ఒకరిని విమర్శించడానికి గాను ఏదో ఒకటి చెప్పడం లేదు. ఎందుకంటే మంత్రి గారూ డాక్టరే, నేనూ డాక్టరునే కనుక చెప్పడం జరుగుతోంది.

డా. ఎస్. అరుణ ః- అధ్యక్షా,ఇది డీలింకింగ్ ఆఫ్ ది యూనివర్సిటీ కాలేజ్ డిమాండు మీద మాట్లాడుతున్నాము. మెడికల్ ఎడ్యుకేషన్ గురించిగానీ, వాటి స్టాండర్డ్స్ గురించి గాని కాదు. వారు వేరే విధంగా అడిగినట్లయితే దానికి నేను ఆన్సర్ చేస్తాను. That is not the question here.

డా ఎం. తిప్పే స్వామి ః- అధ్యక్షా, మంత్రి గారు దీనిని ఎందుకు why are you delinking this to improve the standard of medical education అన్నారు. అందువల్ల చెప్పాను. ఒక మాట అడిగాను. ఈ రోజు పరిస్థితులు ఎలా వున్నాయో మంత్రి గారికి తెలుసు. మెడికల్ కాలేజీల పరిస్థితి ఎలా వుంది? చదువు ఎలా వుంది? ప్రొఫెసర్స్ ఎలా వున్నారు? విద్యార్థులు ఎలా వున్నారు అన్న విషయాలు వారికీ తెలుసు. కేవలం నేను వృత్తి అనే బాధతో చెప్పాను గానీ, ఒకరిని కించపరచాలనీ, లేకపోతే మంత్రి గారిని , ప్రభుత్వాన్ని ఏమీ అనలేదు. తరువాత మంత్రి గారు ఇంకోటన్నారు. To have the uniformity in examination pattern. నేను ముందరే చెప్పాను. ఈ బిల్లు 1986 సంవత్సరంలో పెట్టినప్పుడు చాలా

జాగ్రత్తగా ఆలోచించండని , ఇంకొక సారి సెలక్ట్ కమిటీకి పంపండని అన్నారు. ఆనాడా మాటను పెడచెవిని పెట్టారు. అందుకే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చింది. తరువాత చెపుతూ యింకోటన్నారు, మెడికల్ ఎడ్యుకేషన్ కరికులం అండ్ స్టాండర్డ్ ఆఫ్ ది రీసర్చ్ అన్నారు. ఇప్పటికే మెడికల్ కాలేజీలన్నీ కూడా now they are under the control of NTR University ఇంక రిక్రూటింగ్ మెడికల్ స్టూడెంట్స్ విషయం, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ స్టాండర్డ్స్ గానీ, సిలబస్ గానీ మైయిన్టైన్ చేస్తున్నాయి మంత్రి గారు ఎడ్యుకేషన్ స్టాండర్డ్ కోసము, యూనిఫామిటీ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కోసము, తదితర విషయాల కోసం డీ లింకింగ్ యిస్తున్నాము. స్టాండర్డ్స్ పెట్టడానికి ప్రొలాంగ్ చేస్తున్నామన్నారు. మరి చివరిగా నేను అడిగేది మెడికల్ క్లాసెస్ తీసి వేసి, అన్ని రకాలైన టీచింగ్ క్లాసెస్ తీసి వేసిన తరువాత మిగిలిందేమిటి? Uniform pattern of examination system ముగిస్తే మంచిదా ఏమిటి? కాలేజీలు, హాస్పటల్స్, టీచింగ్ క్లాసెస్, మంగళూర్ హాస్పటల్ పోయాయి. ఇక మిగిలిందేమిటి? కేవలం ఎగ్జామినేంషన్స్ కండక్ట్ చేయడం తప్ప మరేమీ లేదు. కాబట్టి ఫస్ట్ స్టెప్ తీసుకుని , రెండవ స్టెప్ తీసుకుని ఎన్‌టిఆర్ యూనివర్శిటీని మూసి వేసే ఆలోచనేమైనా వుందా? తరువాత ఫైనాన్షియల్ కమిట్ మెంట్ గూర్చి చెబుతాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ) ః- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రవేశపెట్టిన ఎల్‌వి బిల్ 19 ఆఫ్ 2001 ను నేను మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను. వైద్య విద్య ప్రమాణాలు మెరుగుపరచడానికి సకాలంలో పరీక్షలు నిర్వహించడానికి, వైద్య విద్యా పాఠ్య ప్రణాళికలు ఏక రూపత సాధించడానికి , కార్యక్రమాలన్నిటినీ సరిగా నిర్వహించడానికి రాష్ట్రంలోని అన్ని మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఒకే రూఫ్ క్రిందికు తీసుకు రావడాని అకడమిక్ మాటర్స్ పై కాన్‌స్టిట్యూట్ చేయడానికి ఎన్‌టిఆర్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ గురించి సిద్ధార్థ అనబంధ మెడికల్ కళాశాలను మినహాయించి డైరెక్టర్ ఆఫ్‌ం మెడికల్ ఎడ్యుకేషన్ తీసుకు రావడం చాలా అబినదందనీయం . అంతే కాకుండా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న డాక్టర్లకు కొన్ని అపోహలున్నాయి. ప్రమోషన్‌గానీ, సీనియారిటీ గానీ, ఇంక్రిమెంట్స్ గానీ, రిటయిర్‌మెంట్ బెనిఫిట్స్ గానీ ఇతర ఉద్యోగులలో సమానంగా పని చేయడానికి తీసుకు వచ్చిన ఈ బిల్లును నేను మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను. అంతేగాకుండా ప్రాపర్టీస్, అస్సెట్స్, రైట్స్ , సిద్ధార్థ మెడికల్ కాలేజీ దాని అనుబంధ సంస్థ నుంచి ఈ ప్రభుత్వానికి చెందుతాయి యూనివర్శిటీ ఎంప్లాయిాన్స్ తాత్కాలికంగా డిప్యుటేషన్‌లో తీసుకోబడతారు. అంతేగాకుండా, టెంపొరరీ ఎంప్లాయిాస్‌ని టర్మినేట్ చేయరు? క్వాలిఫికేషన్, లెన్త్ ఆఫ్ సర్వీస్, నెసిసిటీని బట్టి అబ్సార్బ్ చేయబడతారు. ఏరూపంలో ఎందులో పరిశీలించినా ఈ బిల్లు చాలా అత్యుత్తమంగా వుంది అపోజిషన్ పార్టీ ఆలోచించకుండా ఏదో ఇబ్బందులను పెట్టాలని కాకుండా బిల్లును ఏకగ్రీవంగా సమర్థించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎస్. అరుణ ః- అధ్యక్షా,డాక్టరు గారు చెప్పారు. మీరు యూనివర్శిటీని మూసివేస్తారాని అడిగారు. అది చాలా విచారకరం . డాక్టరయి వుండి అటువంటి కంపారిజన్ తెలియకిండా ఆ మాటలు మాట్లాడటం చాలా విచారకరం . ఎందుకంటే వారు చెప్పారు. మీరు అప్పుడే తెలుసుకోలేరా అని బికాజ్ డాక్టరు చెప్పినట్లు మనం చూసినట్లయితే ఇది ప్రపంచంలోనే first university of its own kind. ఎన్‌టిఆర్ గారి మానస పుత్రిక ఇది. మనని చూసే ప్రపంచం అంతా నేర్చుకుంటున్నది. ఇతర రాష్ట్రాలు మనని చూసే తెలుసు కుంటున్నాయి. దీనిని మనం 1986 లో పెట్టాము. మిగతా రాష్ట్రాలు 1988-96 లలో పెట్టాయి మన యొక్క ఎక్స్‌పీరియన్స్‌ను వాళ్లు గైన్ చేసుకుని మెడికల్ ఎడ్యుకేషన్ అన్ని చోట్లా మన రాష్ట్రం లోనే కాదు, యావద్భారత దేశంలోనే ఎడ్యుకేషన్ పెట్టబడిందని మీకు తెలుసు. మనని మనం ఇంప్రూవ్ చేసుకొనడానికి ముందుకు వెళ్లాలన్న ఆలోచనతో ఈ యూనివర్శిటీని ఎన్‌టిఆర్ గారు పెట్టడం జరిగింది. దానికి ఒక కాలేజ్ ఆఫ్ ఇండియన్ మెడికల్ సైన్సెస్ వుంటే బాగుంటుందని కొంతవరకు మనం యటాచ్ చేశాము. కానీ దాని ఇబ్బందులను గ్రహించిన తమిళనాడు వారు అందరూ కూడా ఏమీ లేక ప్యూర్‌గా ఒక యూనివర్శిటీని పెట్టుకుని దానిద్వారా ముందుకు వెళ్లి మెడికల్ ఎడ్యుకేషన్ ఇంప్రూవ్ చేశారు. యూనిఫార్మిటీ ఆఫ్ కరికులం తీసుకు వచ్చారు. తద్వారా స్టాండర్డ్స్ ముందుకు వెళ్లాయి, మన రాష్ట్రంలో ఇది బర్డెన్ అవడం వల్ల మనకు కొన్ని యిబ్బందులు కలిగాయి. అది వాస్తవం . అప్పటిలో ఇది వారికి తెలియదు as to how to

improve the standard of medical education వరుసగా డీలింక్ చేసుకుంటు మొదట 1996 లో కొన్ని హాస్పటల్స్‌ను, 1998లో కొన్ని హాస్పటల్స్‌ను డీలింక్ చేశాము. వారి అడ్మినిస్ట్రేషన్ గవర్నమెంట్‌కు హ్యాండోవర్ చేయడం జరిగింది. మిగతా రాష్ట్రాలలో చూసినట్లయితే ఎన్‌జిఆర్ఐ కర్ణాటక లో , అలాగే రాజీవ్ గాంధీ యూనివర్శిటీ వాళ్లు చేసిన పరిధిని మనం యిప్పుడు తీసుకిని ఎక్స్‌పీరియన్స్‌ను గైన్ చేసుకుని ముందు ముందు రాబోయే కాలంలో మన రాష్ట్రంలో కూడా మెడికల్ ప్రమాణాలను ఇంప్రూవ్ చేసుకోవాలని తప్ప డాక్టర్లను, యూనివర్శిటీని తీసి వేసే ఉద్దేశ్యం లేదు. డాక్టరు గారికి ఈ విషయాలు తెలుసు. రాబోయే కాలంలో యూనివర్శిటీ works in a very efficient way and improves the standard of medical education. దానికోసం దీనిని తెచ్చాము. కొత్తగా ఇన్‌స్టిట్యూషన్స్ అన్ని సరిగా లేకుండా వుంటే డెవలప్ కాకపోతే గవర్నమెంట్ పరిధిలోకి వస్తాయి . ఎటువంటి ప్రాబ్లమ్ లేకుండా దీనిని ఇంప్రూవ్‌మెంట్ చేయడం కోసం డిఎమ్ఇ క్రిందకు మార్చడం వల్ల ఎటువంటి ఇబ్బందులుండవని తెలియజేస్తున్నాను. దీనిపై డాక్టరు గారు తమ అభిప్రాయాలను విత్ డ్రా చేసుకుని బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

డా జి. ఉమ :- అధ్యక్షా, హెల్త్ మినిష్టర్ గారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లు చాలా చక్కగా వుంది. ఈ రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా విజయవాడ దగ్గర వున్నటువంటి ఈ సిద్ధార్థ మెడికల్ కాలేజ్ గానీ, అనుబంధ హాస్పటల్స్ గానీ, అలాంటి యూనివర్శిటీ గానీ ఈ రోజు డీలింక్ చేయాలనే ఆలోచన కేవలం అక్కడ వున్నటువంటి యూనివర్శిటీని, అలాగే అక్కడ వున్నటువంటి హాస్పటల్‌ను అభివృద్ధి పరచాలన్న ఆలోచనతో చేయడం జరిగింది. కాబట్టి ఇది చక్కటి ఆలోచనగా భావిస్తున్నాను.
సా 5 . 40

ముఖ్యంగా అక్కడ ఉన్న హాస్పిటల్స్ అన్ని కూడా గత కొద్ది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని పరిస్థితి ఉండి ఈరోజు అక్కడ ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్, విజయవాడ, మంగళగిరి శానిటోరియం తిరిగి తమ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయనే నమ్మకం ఈరోజు ఉంది . ఎగ్జామినేషన్స్ ప్యాట్రన్‌గానీ ఎకడమిక్ కురిక్యులం గానీ యూనిఫాంగా అన్ని కాలేజీలలోనూ, టీ చింగ్ హాస్పిటల్స్‌తో సమానంగా తేవాలనే ఆలోచనతో తీసుకుని వచ్చిన బిల్లు కాబట్టి నిజంగా ఇంత మంచి ఆలోచనతో చేసింది . యూనివర్సిటీ కూడా ఎకడమిక్ విభాగంలో చాలా చక్కగా పనిచేయడానికి ఒక అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నది . ఈ రోజు రాష్ట్రంలో ఉన్న గవర్నమెంట్ కాలేజీల నుండి ఉత్తీర్ణత పొందిన డాక్టర్లందరూ ఎంతో గర్వంగా ఆంధ్ర నుండి డాక్టరు కావడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నారు . ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన డాక్టర్లకు వీరు ఏమాత్రం తీసిపోని విధంగా ఇక్కడ ఉన్న గవర్నమెంట్ ఇనిస్టిట్యూషన్స్ పనిచేస్తున్నాయి . విద్యా ప్రమాణాలు ఏ విధంగానూ తక్కువగా లేవని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

DR. N. SUDHAKER RAO (Chennur) : First of all, for having brought this Bill, I thank the Hon'ble Chief Minister and the Hon'ble Minister for Medical and Health. But, this Bill, I feel, should have been brought long back. I am agreeing with the view of the Minister in connection with this Bill and I request all the Hon'ble Members of this august House to unanimously pass this Bill. This Bill is meant not only for Vijayawada, but also for other medical institutions in the State. This Bill enables to improve the standards of medical education and to have uniformity in the examination pattern, medical education curriculum and conduct of research activities etc. By virtue of this bill, all the medical institutions can be brought under one roof. This Bill also enables the University to concentrate on academic matters and other matters. The credit goes to the Telugu Desham Party Government for having started the NTR University of Health Sciences first time in the country. Thank you for giving me this opportunity.

డా . ఎం తిప్పేస్వామి : అధ్యక్షా, గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారు చెబుతూ ఖచ్చితంగా యన్ టి రామారావు యూనివర్సిటీ మూసేది లేదని అన్నారు . చాలా సంతోషం . వారికి ధన్యవాదాలు . తరువాత ఎంత సేపు మాట్లాడినా

కూడా బిల్స్ మీద మాట్లాడినా కూడా నేను తెలుగులోనే మాట్లాడాను గాని నా ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు . డిసెంబరు 20 వ తేదీ నుండి ఎందుకు పెట్టారు ఎప్పుడు బిల్ పాస్‌చేస్తే ఆరోజు నుండి తీసుకోవాలిగానీ పాత డేటు ఎందుకు పెట్టారో నాకు మంత్రిగారు జవాబు ఇవ్వలేదు . రెండవది మీద్వారా అడుగుతున్నాను . మీ గుండెల మీద చేయి వేసుకుని చెప్పండి . మీరు చదువుకున్నప్పుడు స్టాండర్డ్ ఏవిధంగా ఉంది ఈరోజు స్టాండర్డ్ ఏవిధంగా ఉంది ? మీరు, నేను విద్యార్థులుగా వున్నప్పటి స్టాండర్డ్ ఈరోజు ఖచ్చితంగా లేదని చెబుతున్నాను . మీరు ఏమంటారో తెలియదు గానీ ఖచ్చితంగా లేదు .

DR. S. ARUNA: As I have already stated, so as to de-link the Siddartha Medical College, Vijayawada and its attached institutions from the purview of N.T.R. University of Health Sciences, the said amendment is brought to the Section 8 of the N.T.R. University of Health Sciences Act, 1986. తరువాత డాక్టరుగారు చెబుతున్నారు అప్పటికీ ఇప్పటికి విద్యా ప్రమాణాలు పడిపోయాయని అంటున్నారు . ఖచ్చితంగా నేను చెబుతున్నాను మా పిల్లలు చదువుతున్నారు నాకంటే చాలా ముందు వున్నారు They are more specialised and I am very happy about that. వీటిని ఇంకా ముందుకు తీసుకుని పోవడం గురించి, విద్యావిధానం ఇంప్రూవ్ చేయడం కోసం దీనిని ఇంట్రడ్యూస్ చేయడం జరిగిందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

MR. DEPUTY SPEAKER: The question is:

"That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2001 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

## CLAUSE 2

DR. S. ARUNA: I beg to move:

"That in item (c) of sub-clause (2) of Clause 2, the words "in the service of the University" shall be omitted"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That in item (c) of sub-clause (2) of Clause 2, the words "in the service of the University" shall be omitted"

(Pause)

The motion was adopted and the amendment was carried.

Now, The question is:

Clause 2 as amended do stand part of the Bill

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. DEPUTY SPEAKER: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House:

Now the Question is :

That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill

DR. S. ARUNA: I beg to move:

:That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2001 be passed"

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2001 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 3. 2001, ఆంధ్ర ప్రదేశ్ ప్రాచీన చారిత్రక స్మారక చిహ్నాలు, పురావస్తు స్థలములు, అవశేషముల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 18/2001)

SRI KARANAM SRIHARI: I beg to move:

"That the Andhra Pradesh Ancient and Historical Monuments and Archaeological Sites and Remains (amendment) Bill, 2001 be taken into consideration"

MR. DEPUTY SPEAKER: Motion moved. The Minister should explain the salient features of the Bill.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ఇది చాలా స్మాల్ అండ్ సింపుల్ బిల్లు . ఇందులో సేలియంట్ ఫీచర్స్ పెద్దగా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన అవసరం లేదు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : బేసిక్‌గా ముందు ఒరిజినల్ బిల్ ఉద్దేశ్యాలు చెప్పండి . తరువాత ఎమెండ్‌మెంట్ గురించి చెప్పండి .

శ్రీ కడియం శ్రీ హరి : ఆంధ్రప్రదేశ్ ఏన్షియంట్ అండ్ హిస్టారికల్ మాన్యుమెంట్స్ అండ్ ఆర్కియోలాజికల్ సైట్స్ అండ్ రిమెయిన్స్ యాక్ట్, 1960 ప్రకారం ఏన్షియెంట్ మాన్యుమెంట్స్ గాని హిస్టారికల్ మాన్యుమెంట్స్ ప్రిజర్వ్ చేయడానికి ప్రొటెక్ట్ చేయడానికి యాక్ట్ 7 ఆఫ్ 1960 సెక్షన్ 2 ప్రకారం 100 సంవత్సరాల పైబడిన మాన్యుమెంట్స్ ప్రిజర్వ్

చేస్తున్నాము, ప్రొటెక్ట్ చేస్తున్నాము . ఇందులో ఎమెండ్‌మెంట్ 75 సంవత్సరాల పైబడిన మాన్యుమెంట్స్ ప్రొటెక్ట్ చేయడానికి ఇందులో ఎమెండ్‌మెంట్ చేస్తున్నాము . ఇది చాలా చిన్న ఎమెండ్‌మెంట్ . ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎం . బుధప్రసాద్ (అవనిగడ్డ) : గౌరవ అధ్యక్షా, ఆంధ్రప్రదేశ ప్రాచీన, చారిత్రక స్మారక చిహ్నములు, పురావస్తు స్థలములు మరియు అవశేషముల చట్టము, 1960, 2వ పరిచ్ఛేదములో సవరిస్తూ 75 సంవత్సరములు మించిన పురావస్తు స్థలములు మరియు అవశేషములు పరిరక్షించడానికి గౌరవ మంత్రిగారు బిల్ ప్రవేశపెట్టారు . భారతప్రభుత్వ విద్యా సాంస్కృతిక శాఖవారి అభ్యర్థన మేరకు ఈ సవరణ ప్రవేశపెడుతున్నట్లు తెలియజేశారు .

సా.5.50

గతంలో వున్న చట్టం ప్రకారం 100 సంవత్సరాలకు పైబడిన ప్రాచీన చారిత్రక స్మారక చిహ్నాలు, పురావస్తు స్థలాలను పరిరక్షించే అవకాశం వుంది. నేటి సవరణ ద్వారా 75 ఏళ్లకు పైబడిన వాటిని పరిరక్షించడానికి అవకాశం కలుగుతుంది. ఈ బిల్లు ఉద్దేశ్యం మంచిదే, ప్రతి ఒక్కరూ స్వాగతించవలసిందే. కాని మనం చట్టాలను చేసుకుపోతున్నాము, వాటి అమలు విషయంలో అణు మాత్రమైనా శ్రద్ధను చూపించడం లేదు. 1960 చట్టాన్ని అనుసరించి ఇప్పటి వరకు 500 మాన్యుమెంట్స్‌ను రాష్ట్ర పురావస్తు శాఖ గుర్తించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం 150 ప్రదేశాలను నేషనల్ మాన్యుమెంట్స్‌గా మన రాష్ట్రంలో గుర్తించడం జరిగింది.

అయితే వాటి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు మాత్రం ఏమీ లేవని చెప్పడానికి నేను చింతిస్తున్నాను. ఎందుకంటే, నేను చాలా కట్టడాలను, ప్రత్యేకించి బౌద్ధ స్థూపాలను చూడడం జరిగింది. ఆ కట్టడాల దగ్గర ఒక నోటీసు బోర్డు వుంటుంది. 'ఆ కట్టడాలను ఎవరైనా చెడగొట్టినా, దుర్వినియోగం చేసినా, వారు 1960 చట్ట ప్రకారం శిక్షార్హులు' అని వ్రాసి వుంటుంది. కాని చాలా కట్టడాలు ఆక్రమణలకు గురవుతున్నాయి అలాగే శిల్పాలను ఎత్తుకుపోతున్నారు. మా దివి సీమలోని ఘంటశాలలో ఒక బౌద్ధ మ్యూజియం వుంది. అది కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వుంది. ఆ గ్రామంలో, అక్కడ జరిగిన త్రవ్వకాలలో లభించిన శిల్పాలను, నాణాలను చాలా కాలం ఆ గ్రామస్థులు సంరక్షించి, తరువాత ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. తరువాత ప్రభుత్వం వారు అక్కడ ఒక భవనాన్ని నిర్మించారు.

కాని దురదృష్టవశాత్తు, ఆ భవనం తయారైనా, ఈ రోజు వరకు కూడా దానిని ప్రారంభించలేదు. నేను కూడా చాలా సార్లు కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖాధికారులను కలిసి దానిని ప్రారంభించమని కోరినప్పటికీ కూడా ఫలితం లేకపోయింది. ఈ లోపు, ఇటీవల 2 నెలల క్రితం, ఆ మ్యూజియంలో పాలరాతి బౌద్ధ విగ్రహం దొంగిలించబడింది. కాని ఆ విగ్రహం దొంగిలించబడితే, పురావస్తు శాఖ ఏ మాత్రం కూడా ప్రతిస్పందించలేదు.

నేను ఆ గ్రామానికి వెళ్లి, అక్కడ పరిస్థితిని తెలుసుకుని జిల్లా ఎస్.పి.గారి దృష్టికి తీసుకెళితే, ఆయన కూడా స్వయంగా వచ్చి విచారణను ప్రారంభించారు కాని, పురావస్తు శాఖ వారు మాత్రం వచ్చి పోలీసు యంత్రాంగానికి ఏ మాత్రం సహకారాన్ని అందించని పరిస్థితి అక్కడ ఏర్పడింది. అలాగే, ఈ రోజు వరకు దర్యాప్తు జరుగుతోంది కాని ఆ విగ్రహం యొక్క ఆచూకీ తెలియని పరిస్థితి ఏర్పడింది.

అలాగే ప్రకాశం జిల్లాలో చందవరం అనే గ్రామం వుంది. మధ్య ప్రదేశ్‌లోని సాంచి స్థూపం తరువాత దక్షిణ భారతదేశంలోని పెద్ద బౌద్ధ స్థూపం చందవరంలో వుంది. అక్కడ గత 6 నెలల్లో 3 సార్లు బౌద్ధ శిల్పాల దొంగతనం జరిగింది.

దీనివల్ల మన చారిత్రక శిల్పాలను కాపాడుకోవడానికి మనం ఏ మాత్రం శ్రద్ధ చూపించడం లేదని అర్ధమవుతోంది. ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు తెలుస్తోంది. మొదటిసారిగా దొంగతనం జరిగినపుడే కళ్లు తెరచి భద్రతా చర్యలను తీసుకొని వుంటే, మరలా మరలా దొంగతనాలు జరిగి అపురూప శిల్పాలు పోయి వుండేవి కాదు. దీనినిబట్టి మన ప్రభుత్వానికి పురావస్తు సంపదను కాపాడాలనే ధ్యేయం వున్నట్లుగా కనిపించడం లేదు.

ఈ పరిస్థితులలో మనం చట్టాలను చేసి లాభం ఏముందో ఆలోచన చేసుకోవలసిన అవసరం వుంది. అంతేకాకుండా మన చారిత్రక కట్టడాలు, దేవాలయాలు వున్నాయి. మా ప్రాంతంలో, దివిసీమలో, శ్రీకాకుళం ఆంధ్రుల తొలి రాజధాని. ఆ రాజధానిలో ఒక పేరుపొందిన దేవాలయం వుంది. అది ఆంధ్ర మహా విష్ణువు దేవాలయం. అక్కడ ఒక మండపం కూడా వుంది. అక్కడ శ్రీకృష్ణ దేవరాయలు నిద్రించాడని, అపుడు శ్రీ మహా విష్ణువు ఆయనకు కలలో కనిపించి, ఆయనను ఆముక్త మాల్యద అనే గ్రంధాన్ని వ్రాయమని కోరారని, అపుడు ఆముక్త మాల్యద గ్రంధానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అందరూ చెబుతూ వుంటారు. అటువంటి మండపాన్ని ఈనాడు కూలదోయడం జరిగింది.

నేను ఎందుకు చెబుతున్నానంటే, మీరు చట్టాన్ని తీసుకువస్తున్నారు. వాటిని పరిరక్షించడంలో మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. ఈ చట్టంలో ఆర్ధిక వివరణలో, 'బిల్లులో నిబంధనలను అమలు పరచడంలో ఎటువంటి ఆర్ధిక ప్రమేయాలు వుండవు' అని చెప్పారు. ఒక కట్టడాన్ని పరిరక్షించాలంటే, వాచ్‌మెన్‌ను పెట్టాలి, ఆ ప్రదేశం చుట్టూ రక్షణగా ఫెన్సింగ్‌ను వెయ్యాలి, శిధిల భాగాలను బాగు చేయాలి, వాటి పరిరక్షణకు ఒక నోటీసు బోర్డును పెట్టాలి. ఇవన్నీ చేయాలంటే నిధులు వుండాలి. నిధులను కేటాయించకుండా, అదనపు ఖర్చు వుండదని ఈ బిల్లును సవరించుకుంటే చాలా హాస్యాస్పదంగా వుంటుంది.

సరియైన చర్యలను చేపట్టకుండా, పురావస్తు సంపదగా ప్రకటిస్తే దానివల్ల ఉపయోగం వుండదు. 75 సంవత్సరాలకు తగ్గిస్తూ ఈ బిల్లును తీసుకురావడం చాలా హర్షదాయకం. కాని నిధులను కేటాయించాలి. సింపుల్‌గా చేస్తున్నామని కాకుండా ప్రభుత్వం దృష్టిని దీని మీద సారించి, పురావస్తు సంపదను మనం పరిరక్షించుకోవాలని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : గౌరవ సభ్యులు బుద్ధ ప్రసాద్‌గారు చెప్పినట్లుగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ అండ్ ప్రిజర్వేషన్ కోసం బడ్జెట్‌ను పెంచడం జరిగింది. గతంలో రు.4.25 కోట్లు మాత్రమే బడ్జెట్ వుంటే, ఈసారి ఇంకొక రు.1.25 కోట్లను పెంచడం జరిగింది. ప్రత్యేకంగా ఏన్షెంట్ మాన్యుమెంట్స్‌ను ప్రొటెక్ట్ అండ్ ప్రిజర్వ్ చేయడానికి ఈ రు.1.25 కోట్లను వినియోగించుకోబోతున్నాము. మరొకసారి గౌరవ సభ్యులకు తెలియజేసేది, ఇంతవరకు, 100 సంవత్సరాలకు పైబడిన మాన్యుమెంట్లను ప్రొటెక్ట్ చేస్తున్నాము. అలా కాకుండా ఇప్పుడు 75 సంవత్సరాలకు దానిని తగ్గించి, కేవలం ఇంపార్టెంట్ మాన్యుమెంట్లను, సైట్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకువస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Ancient and Historical Monuments and Archaeological Sites and Remains (Amendment) Bill, 2001 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

## Clauses

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister to move the Motion for passing the Bill.

SRI KADIAM SRIHARI : Sir, I beg to move:

"That the Andhra Pradesh Ancient and Historical Monuments and Archaeological Sites and Remains (Amendment) Bill, 2001 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is :

"That the Andhra Pradesh Ancient and Historical Monuments and Archaeological Sites and Remains (Amendment) Bill, 2001 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## సభా కార్యక్రమము

MR.DEPUTY SPEAKER: Short discussion on supply of drinking water to twin cities is postponed to tomorrow. Now, Statement by the Minister for Home.

శ్రీ డి.నాగేందర్ ః సర్, వారు స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు నాకు ఒక చిన్న అవకాశాన్ని ఇవ్వండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః నేను స్టేట్‌మెంట్ ఇవ్వక ముందే మీరు లేచారెందుకు?

శ్రీ డి.నాగేందర్ ః ఇది స్టేట్‌మెంట్‌కు సంబంధించింది కాదు. సర్, 14వ తేదీన అసెంబ్లీ సమావేశాలు మొదలైనపుడే ఈ జంట నగరాలకు సంబంధించిన మంచి నీటి విషయంలో మేము, ఇతర పార్టీల వారు కూడా 304 ఇవ్వడం జరిగింది. ఆ రోజు నుంచీ ఈ రోజు వరకూ ఎజెండాలో అది రావడం జరుగుతోంది. జంట నగరాల ప్రజలకు నీరు వస్తోందని మేము రోజూ నిరీక్షిస్తున్నాము. ఈ రోజు షార్ట్ డిస్కషన్ వస్తుందని చెబితే మేము, ముఖ్యమంత్రిగారూ, మంత్రిగారూ ఏమి సమాధానం చెబుతారోనని ఎదురు చూస్తూ, దానిపై చర్చకు ఎదురు చూస్తున్నాము.

ఇక్కడ ముఖ్యమంత్రిగారు లేరు, మంత్రిగారు మంచిగా పడుకుని లేచి ఇప్పుడు వచ్చారు. మా పరిస్థితి ఏమిటి? మా జంటనగరాల ప్రజల మంచినీటి విషయంలో ఇంత సవతి తల్లి ప్రేమ ఎందుకో చెప్పండి మీరు.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ ః నాగేందర్ గారూ, మీరు హాయిగా పడుకుని ఇప్పుడు వస్తున్నట్లున్నారు. నేను స్పీకర్ గారికి చెప్పాను. హైదరాబాదు సిటీ మంచి నీటి విషయం గురించి రేపు మాట్లాడతామని వారికి అపీల్ చేయడం జరిగింది.

MR.DEPUTY SPEAKER: One thing. That particular matter is listed for discussion today only and it is postponed to tomorrow only. అంతే తప్ప, ఇంతకు ముందు ఎప్పుడో వచ్చిందని కాదు.

శ్రీ డి.నాగేందర్ : ఆ 'రేపు' ఎప్పుడు వస్తుందో మాకు తెలియదు. ప్రతిరోజూ 304 రేపు, రేపు అనుకుంటూ వస్తున్నాము. ఆ 'రేపు' అంటే ఎప్పుడో చెప్పండి. తేదీ గురించి చెప్పండి. మాకు చాలా ఇబ్బందికరంగా వుంది. మేము తిరగలేకపోతున్నాము. మాకు హైదరాబాదు సిటీలో మంచి నీరు లేదు.

جناب ڈی ناگیندر- صاحب آپ کو معلوم ہونا چاہیئے حیدر آباد سٹی کی عوام جو پانی کی قلّت کی طرف سے جتنے تکالیف اٹھا رہے ہیں، آپ کو معلوم ہونا چاہیئے- آپ ایک ذمہ دار منتری ہے- میں آپ سے Request کر رہا ہوں صاحب- آپ کے ذریعہ میں منتری جی سے Request کرونگا کے کل بھی لیں گے یا نہیں، کب لیں گے آپ یہ تو بتایئے؟ کم سے کم کل آپ 304 کے بعد لیجیے- کل صبح 304 کے بعد لیجیے صاحب- یہ بہت بڑا Problem ہے- حیدر آباد سٹی کے عوام پانی کے لئے بہت پریشانی میں ہیں- کل صبح بحث کے لئے لیجیے-

సా. 6.00

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అది రేపు తప్పకుండా వస్తుంది.

శ్రీ ఎన్.యం.డి. ఫరూక్: తమరు చెప్పారు కదా, రేపు సాయంత్రంలోపల చెబుతాను.

శ్రీ డి.నాగేందర్: ఇప్పుడు చీఫ్‌విప్ వచ్చారు. ఆయన రిక్వెస్ట్ చేశారు. రేపు 304 తరువాత సిటి డ్రింకింగ్‌వాటర్ తీసుకుందాం, వర్కింగ్‌లంచ్ ఎరేంజ్ చేద్దామని అన్నారు. రేపు వర్కింగ్ లంచ్ పెట్టి అలా తీసుకోండని అన్నారు. Sir, it is a very important issue. ఈ రోజు ఇది రానందుకు నేను వాకౌట్ చేసి పోతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు రేపు మాట్లాడండి. It will come up for discussion tomorrow. You can have a very good discussion tomorrow.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మీ లీడర్ కూర్చున్నారు. వారంతా కూర్చున్నారు. ఆయన ఒక్కరే వాకౌట్ ఎలా చేస్తారు? మీ పార్టీకి మీకొక లీడర్‌షిప్ ఉంది. ఆయన ఒక్కరే అలిగిపోతానంటే ఎలా?

## హోం శాఖామంత్రి స్టేట్‌మెంటు

## అనంతపురం జిల్లా, పెద్ద పాపూరు మండలం, చిన్న యక్కలూరు గ్రామంలో జరిగిన హత్యల గురించి

25.3.2001 తెల్లవారు జాము 2 గంటల ప్రాంతంలో బచ్చల పెద్దిరెడ్డి వర్గానికి చెందిన డి. పెద్దరామన్న కుమారుడు పెద్ద గంగయ్య మరియు 32 మంది చిన్నయక్కలూరు గ్రామ వాస్తవ్యులు పాత ముఠా కక్షల కారణంగా, తమ పొలాలకు నీరు పెట్టి నిద్రిస్తున్న గొల్లచౌడప్ప తండ్రి పెద్ద ఓబులేసు మరియు గొల్ల చిననారాయణ తండ్రి చిన నాగప్పఅను బచ్చల శేషారెడ్డి వర్గీయులను కత్తులతో పొడిచి చంపినారు.

డి.ఓబులేసు ఫిర్యాదు మేరకు, మచ్చుకోట పోలీసు స్టేషనులో ఒక కేసును క్రైం .నెం .18/2001 అండర్ సెక్షన్ 147, 148, 447, 302 మరియూ 149 ఐ.పి.సిగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనంతపురం ఎస్.పి మరియు ఇతర అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, గ్రామంలో ఒక పోలీస్ పికెట్‌ను ఏర్పాటుచేసి, ముద్దాయిలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పరచారు. బచ్చల పెద్దిరెడ్డికి మరియు బచ్చల శేషారెడ్డికి గల పాత ముఠా కక్షలే ఈ హత్యలకు కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నిద్రపోతున్న వారు తెల్లవారు జాము 2 గంటల ప్రాంతంలో లేచారని అన్నారు. ఇదంతా వారి క్రిందే ఉంది. గొల్ల చౌడప్ప, గొల్ల చిననారాయణ వారు యువకులు. వీరికి ఎక్కడా కూడా ప్రత్యక్షంగాకానీ, పరోక్షంగాకానీ ముఠాకక్షలతో సంబంధంలేదు. ప్రమేయం లేదు. ఊళ్లలో ఉన్నవారు ఒకసారి ఒకరికి, ఇంకోసారి ఇంకొకరిటి ఓటు వేస్తారు. గతంలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేశారు. మొన్న ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేశారు. వారి మరణానికి ఇదే కారణం . ఇది ఫ్యాక్ట్. ఇదే అడుగుతున్నాను.

MR.DEPUTY SPEAKER:There will not be discussion on the statement. If you want , you can ask some clarification.

( అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఇదే అడుగుతున్నాను. మంత్రిగారు కాయిన్‌లోని ఒకవైపును మాత్రమే చూశారు. దయచేసి వినమని చెప్పండి.ఫ్యాక్ట్ చూడాలి. వారికి వృద్ధులయిన తల్లిదండ్రులు ఉన్నారు. కష్టపడి పనిచేసే స్టేజ్‌లో లేరు. కాబట్టి దయచేసి వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించమనండి. వారిది చాలా బీద కుటుంబం . రెండవది ఈ కల్‌ప్రిట్స్‌ని అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాలని అన్నారు. ఇది ఎంతటి దయనీయమయిన పరిస్థితి అంటే, వాళ్ల కల్‌ప్రిట్స్ పోలీసులకు ఫోన్ చేసి చెప్పారు. మేము చంపాము, పొండని అన్నారు. ఇలా పోలీసులకి కల్‌ప్రిట్స్‌కి ఎంతటి అవినాభావ సంబంధం ఉందో అర్థం చేసుకోవాలి. That is how police are in nexus with the culprits. వారే ఫోన్ చేసి చెప్పినా ఇంకా పట్టుకోలేదు. అంటే ఇంతకన్నా దురదృష్టకరం ఏమిటి? దయచేసి వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని అంటున్నాను......

( అంతరాయం )

ఇంతవరకూ 4 బిల్లులు చేశాము. నాకు ఒక అనుమానం వచ్చింది. ఈ రోజో, రేపో 31వ తేదీ లోపల ఎలిమినేషన్ ఆఫ్ కాంగ్రెస్‌అని ఏమయినా ఇంట్రడ్యూజ్ చేస్తున్నారా? ఎక్కడ చూసినా కాంగ్రెస్‌వారిని ఒక పద్ధతి ప్రకారంగా ఎలిమినేట్ చేస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌: గౌరవసభ్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే కాంట్రాడిక్షన్ ఉంది. ఒకవైపు ఎలాంటి ముఠా కక్షలు లేదు. నిద్రపోతున్న వ్యక్తులను చంపారని అన్నారు. రెండవ వైపు కాంగ్రెస్‌పార్టీ వర్కర్స్ గురించి చెప్పారు. ఒకవైపు గ్రామంలో ఉన్న తగాదాల మూలంగా వారు చనిపోయారని చెప్పే సారాంశాన్నిబట్టి అర్థమవుతుంది. పోలీస్ యాక్షన్‌అని అన్నారు. వీరే చెప్పారు. వారు పోలేదు, వారి తరఫున డిలే అయ్యిందా? వీరిని ఎందుకు అరెస్ట్ చేయలేదనేది త్వరగా కనుక్కోవడం జరుగుతుంది. ఎక్స్‌గ్రేషియాకి సంబంధించి అడిగారు. ఈ ముఠా తగాదాలలో చనిపోతే పోలీసు కేసులలో ఎప్పుడూ ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన సంధర్భాలు లేవు. ఆ విధంగా అది సాధ్యం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి: ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం అనేది పూర్తి విచక్షణతో కూడుకొని ఉంది. ఎవరికయినా ఇవ్వవచ్చు. ఎవరికయినా రావచ్చు. కాంగ్రెస్‌పార్టీవారు కాబట్టి ముఠాకక్ష ముద్ర వేసి ఈ విధంగా చేయడం భావ్యం కాదు. వీరికి ఎటువంటి సంబంధం లేదు. వీరు ఇంతకుముందు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మొన్ననే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన మాట నిజమే. ఆ దుర్ధతో వారిని ఎలిమినేట్ చేశారు. దయచేసి ఆ ముద్ర తో ఆ కుటుంబంవారిని అనాధలుగా చేయవద్దు. నా మనవి ఏమంటే, రాజకీయాలకు అతీతంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి సహాయం చేయాలి. ఎప్పటిలోగా వారిని అరెస్ట్ చేస్తారు. ఈ రెండు విషయాలు ఖచ్చితంగా క్లారిఫై చేయమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌: వారిని ఖచ్చితంగా అరెస్ట్ చేయడం జరుగుతుంది. నేరం చేసిన ఏ వ్యక్తిని వదిలేది లేదు. ఎక్స్‌గ్రేషియా సాధ్యం కాదు. నేను కలెక్టర్‌గారితో ఈ విషయంలో మాట్లాడతాను. ఎందుకంటే వారిది పేద కుటుంబం, వారి మీద ఆధారపడినవారు ఉన్నారని చెప్పారు. కాబట్టి సాధ్యమయినంతవరకూ సోషల్ బెనిఫిట్, మిగతావి ఏమయితే ఉన్నాయో, అవి జరిగేటట్లు ఖచ్చితంగా ప్రయత్నం చేస్తాను.

MR.DEPUTY SPEAKER: Now discussion on Social Welfare Group of Demands.

## 2001-201 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

## సాంఘిక సంక్షేమం మరియు తదితర అభ్యర్థనలపై చర్చ

(కొనసాగింపు)

డా. యం. తిప్పేస్వామి : ప్రభుత్వం వారు ఒక వ్యూహాపత్రం రిలీజు చేస్తామన్నారు. Andhra Pradesh is the pioneer in the country in the implementation of protective as well as developmental programmes for Scheduled Castes and Scheduled Tribes. ఇది వ్యూహాపత్రం కాబట్టి ఊహగా ఉండకుండా ఉండాలని అంటున్నాను. 1991 సెన్సెస్ ప్రకారంగా, మన రాష్ట్ర జనాభా 6,65,00,000 అయితే, అందులో ఎస్.సిలు 1,05,00,000. అంటే 15.93 శాతం .ఎస్.టిలు 41,99,000. అంతే 6.51 శాతం . 2000 వరకూ వస్తే, ఎస్.సి, ఎస్.టిలు కలిపి 25 నుండి 30 శాతం వరకూ ఉంది. సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగారు చెబుతూ, నా ప్రభుత్వం ఎస్.సిల సంక్షేమం కోసం కట్టుబడి ఉంది. చాలా కార్యక్రమాలు చేపట్టాము. చేపడుతున్నాము. అందుకోసం 597.87 కోట్లు కావాలని డిమాండ్ చేసాము. ఎడ్యుకేషన్,economic development, welfare programmes, social security, ఈ విధంగా రకరకాలుగా విభజించి ఒక్కో శాఖ ద్వారా ఒక్కో ఐటెం క్రింద ఏమి చేస్తున్నాము, ఏ విధంగా ఎస్.సిలను అభివృద్ధి చేస్తున్నది చెప్పడం జరిగింది. ముఖ్యమయిన విషయం ఏమంటే, ఎడ్యుకేషన్‌కి సంబంధించి మంత్రిగారు చెప్పారు. మేము ఎస్.సి, ఎస్.టిల కోసం ఎడ్యుకేషన్

ఇంప్లిమెంట్ కోసం చాలా కార్యక్రమాలు చెపట్టాము. హాస్టల్స్, స్కాలర్‌షిప్స్, వైట్‌కార్డ్ డిస్ట్రిబ్యూషన్ , ఏపి స్టడీ సర్కిల్, ఏపి రెసిడెన్షియల్ స్కూల్స్ మెదలయినవి చేపట్టాము. వీటి ద్వారా వీరి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నామని అన్నారు.
సా. 6.10

రాష్ట్ర లిట్రసీ రేటు 44 శాతం ఉండగా అందు ఎస్.సి లిట్రసీరేటు 31.56 శాతం ఉంది. ప్రభుత్వం 2005 సంవత్సరం నాటికి వంద శాతం విద్యని యింప్రూవ్ చేస్తామని, అది సాధించి తీరుతామని అంటున్నారు. కానీ ఎడ్యుకేషన్ రేటు 31.56 శాతం ఉంది. అందు 51.48 శాతం డ్రాపవుట్స్ ఉంటే, వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఎస్.సి.ల్లో నూటికి నూరు శాతం ఎట్లా అమలు చేస్తారని అడుగుతున్నాను. ఏవిధంగా అది సాధ్యమౌతుందని ప్రశ్నిస్తున్నాను.

మన రాష్ట్రములో 1640 బాలుర, 570 బాలికల హాస్టళ్లు ఉన్నాయి. సగానికి పైన హాస్టళ్లు అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటిలో ఎటువంటి సౌకర్యాలు లేక విద్యార్థులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మెయిన్‌టెనెన్స్ సరిగా లేక ఈగలు, దోమలు ఉండే పరిస్థితులున్నాయి. 1215 పక్కా బిల్డింగ్స్ ఉన్నాయి. 995 బిల్డింగ్స్ సక్రమంగా లేవు. పక్కా భవనాలు లేని చోట భయంకరమైన పరిస్థితులున్నాయి. బిల్డింగ్స్ నిర్మాణములో అవినీతి చోటుచేసుకొని ఉంది. క్రొత్తగా కట్టిన బిల్డింగ్స్‌లో నీరు కారడం, గోడల పెచ్చులు ఊడిపోవడం జరుగుతున్నాయి. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని హాస్టళ్ల మెయిన్‌టెనెన్స్ పై శ్రద్ధ చూపాలని కోరుతున్నాను.

కాస్మోటిక్స్, సోప్ తదితరాలకు విద్యార్థినులకు ఇచ్చే రూ. 20లు నెల నెలా ఇవ్వక ఆరేడు నెలలకు ఒక పర్యాయం ఇచ్చే విధంగా ప్రభుత్వం దిగజారి పోయింది. ఇవి విద్యార్థులకు సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల వారుఇబ్బందులకు గురౌతున్నారు. ప్రతి నెలా మంజూరైయ్యేట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. హాస్టల్ విద్యార్థులకు ఏదేని జబ్బు చేసినప్పుడు హాస్టల్ వార్డెన్ డాక్టరుకి చూపించేందుకు అయ్యే ఖర్చు భరించడానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బుని సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడి కొన్ని కొన్ని సందర్భాలో చనిపోవడం జరుగుతోంది. మొన్నీ మధ్య ఒక గిరిజన విద్యార్థికి సరైన మెడికల్ ఫెసిలిటీలు లభ్యం కాకపోవడం వల్ల చనిపోవడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే మెడికల్ బిల్స్ నిమిత్తం అయ్యే వ్యయాన్ని హాస్టల్స్‌కి రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

హాస్టల్స్‌లో చదివే 8,9,10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం సమయాల్లో ట్యూషన్ చెప్పించడానికి వచ్చే ట్యూటర్స్‌కి నెలకు రూ.5 వందలు ఇవ్వాలి. అది ఇవ్వక పోవడం అన్యాయమని తెలియజేస్తూ, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలంటే తప్పకుండా ట్యూషన్స్ చెప్పించాలి. ట్యూటర్స్‌కి సక్రమంగా సొమ్ము ఇచ్చినప్పుడే వారు శ్రద్ధ తీసుకొని విద్య బోధించడానికి అవకాశం ఉంటుందని తెలిజేస్తూ న్నాను.

హాస్టల్ వార్డెన్స్‌లో అవినీతి ఎక్కువగా ఉంది. ప్రతి వార్డెన్, అధికారులకు నెలకు 5 వందల నుండి వెయ్యి రూపాయల వరకు ఇచ్చే పరిస్థితులు ఉన్నాయి. హాస్టల్ విద్యార్థుల నోరు కొట్టి వార్డెన్లు తమ పై అధికారులకు ఇస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకొంటోంది. కాబట్టి హాస్టళ్ల లో ఉన్న అవినీతిని వెంటనే ఆపడానికి తగు చర్యలు గైకొనాలని మంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రీ మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్, కా లేజీ బాయస్‌కి ఇచ్చే స్కాలర్‌షిప్స్, బుక్ అలవెన్స్ ఫర్ మెడికల్ డాక్టర్స్, పాలిటెక్నిక్ వారికి ఇచ్చే స్కాలర్‌షిప్స్ రకరకాలుగా ఉన్నాయి. బడ్జెటులో వీటికి సరైన కేటాయింపులు చేయలేదు. ఈ కార్యక్రమం పేరుకు మాత్రమే కొనసాగుతోందని తెలియజేస్తున్నాను. Sanction of full mess charges for S.C. boarders in college attached hostels. Reimbursement of tution fees to S.C. students in reputed schools and colleges.

Scholarships to P.G. students. వీటన్నిటిలో 2001-02 సంవత్సరానికి పూర్తిగా బడ్జెటు కేటాయించలేదు. ఈ సంవత్సరం ఇవి ఇస్తారా ? లేదా ? చెప్పాలని కోరుతున్నాను.

ఎస్.సి.ల ఎకనామిక్ డెవలప్‌మెంట్ కోసం కట్టుబడి ఉన్నామని, అనేక చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వం చెప్పింది. ఎస్.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ప్రతి జిల్లాలో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని, కంప్యూటర్ ట్రెయినింగ్, ఎస్.సి. ఉమెన్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, తదితర కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. వీటిని పరిశీలించినట్లయితే భయంకరమైన పరిస్థితులున్నాయి. ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌లో ఉన్నంత అవినీతి ప్రపంచములో మరెక్కడా లేదు. ప్రభుత్వం ద్వారా కొన్న భూములు సేద్యానికి పనికి రావు. వీటికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఈ అవినీతి కార్యక్రమాల గురించి మారెప్ప గారు ప్రస్తావించగా 'చల్లప్ప కమీషన్' వేశారు. అది ఏమైంది? దానిని యింప్లిమెంట్ చేశారా ? ఈ కమిటీ కథా కమామీషు ఏమిటో చెప్పాలని కోరుతున్నాను. దీని రిపోర్టు వెంటనే బయట పెట్టి అవినీతికి పాల్పడ్డ అధికార్లపై వెంటనే చర్యలు తీసుకొని శిక్షించాలని కోరుతున్నాను. ఎస్.సి. లకు సంబంధించిన భూములలో వ్యవసాయం చేయడానికి డబ్బు కేటాయించి, అభివృద్ధి చేస్తున్నామని చెప్పడం జరుగుతోంది. 1999-2000 సంవత్సరానికి రూ.52 కోట్లు ఖర్చు చేయగా, 2000-01 సంవత్సరానికి గాను ఒక్క పైసా ఖర్చు చేయలేదు. ఈ సంవత్సరం రూ. 80 లక్షలు కేటాయించారు. దీంట్లో, కనీసం 8 రూపాయలైనా ఖర్చు చేస్తారో లేదో నాకైతే నమ్మకం లేదు. ఈ 8 సంవత్సరాల్లో 1లక్షా, 31వేల రూపాయలు వెచ్చించి వారు కొన్నారు. అంటే ఒక్కో ఎకరానికి కేవలం రూ.50 లు అని చెపుతున్నారు. ప్రభుత్వం ఎస్. సి. అభివృద్ధికి కేవలం రూ.50లులనే కేటాయిస్తున్నది. ఈ సొమ్ముతో ఎస్.సి.ల అభివృద్ధి ఎట్లా సాధ్యమౌతుందని అడుగుతున్నాను. ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ పేరుకు మాత్రమే ఉందని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు బడ్జెటులో ప్రతిపాదిస్తున్నట్లు చెపుతున్నారు. డబ్బులు రిలీజ్ చేయడం లేదు. భూములు కొనడం జరగడం లేదని తెలియజేస్తున్నాను. 5 సంవత్సరాలకు ఒక కోటి రూపాయలు రిలీజ్ చేసిన మనం కొన్నది, కొనబోయేది రూ.250లు పెట్టి వెట్ ల్యాండ్ కొంటే 500 ఎకరాల డ్రై ల్యాండ్ వస్తుంది. రాష్ట్రములో ఉండే ఒకటిన్నర కోట్ల ఎస్.సి లకు కేవలం ఒక కోటి రూపాయలు మాత్రమే రిలీజ్ చేయడం దారుణమని తెలియజేస్తున్నాను. దళితులను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. బడ్జెటులో ఏదైతే చెపుతున్నారో అది రిలీజ్ చేయాలని కోరుతున్నాను.
సా. 6.20

అధ్యక్షా, ఇంకొక ముఖ్యమైన విషయం హేబిటేషను. దళితుల కోసం ఎస్సి, ఎస్టిల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని, వాళ్లు బాగుండాలని, కాలనీలు బాగుండాలని అంటారు గానీ, హౌసు సైట్సు ఎలాట్‌మెంటు కోసం పోయిన సంవత్సరం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఒక్క హౌసునివ్వలేదు. ఈ సంవత్సరం కూడా అంతే. దీని కోసం ఒక్క రూపాయిని కూడా కేటాయించలేదు. ఇది అన్యాయం. కాబట్టి వెంటనే హౌస్ సైట్సును కొనుగోలు చేసి, ఈ వర్గాల వారికి కేటాయింపు చేయాలని కోరుతున్నాను.

కమ్యూనిటీ హాల్సు అన్నారు. కాని ఎక్కడా కేటాయించలేదు. అలాగే ఎరక్షన్ ఆఫ్ అంబేద్కర్ స్టాట్యూస్ అన్నారు. దీనికి అంతకు ముందు రూ.11 లక్షలు కేటాయిస్తే, పోయిన సంవత్సరం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈసారి మాకు నమ్మకం లేదు. పేరుకి మాత్రం విడుదల చేస్తారు, వాస్తవానికివ్వరు. ఇలా ప్రతిదానిలో అన్యాయం జరుగుతోంది. మరో భయంకరమైన విషయం ఏమిటంటే, అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేదు. వాటికి రక్షణ కల్పించండి. కల్ప్రిట్స్ అంబేద్కర్ విగ్రహాలకు హాని తలబెడితే వారిని కఠినంగా శిక్షించండి. అంబేద్కర్ గారి విగ్రహాలకు కేటాయించిన రూ.40 లక్షలూ చాలా తక్కువ. ఈ ఎమౌంటును ఇన్‌క్రీజ్ చేయాలి.

మరొక భయంకరమైన విషయమేమిటంటే, 20 –30 ఏళ్ల కిందట ఇందిరాగాంధీ గారి టైములో, ఎన్టీ రామారావు గారి టైములో పేదవారికి హౌసు సైట్సు ఇస్తూ రూ.800 లేక రూ.1,000 లోన్సుగా ఇచ్చారు. ఇప్పుడు వాటికి వడ్డీతో సహా రూ.8 వేలు కట్టాలని, లేకపోతే ఇల్లు వేలం వేస్తామని అంటున్నారు. కట్టకపోతే జైళ్లకు పంపిస్తామని అంటున్నారు. మీ ద్వారా అడుగుతున్నాను, అధ్యక్షా, ఇది న్యాయమా? ఎప్పుడో 20 – 30 ఏళ్ల క్రితం ఇచ్చిన దానికిప్పుడు వడ్డీ కట్టమంటున్నారు. కోట్లాది రూపాయలు ఎస్ఎఫ్సిలో ధనవంతులు తీసుకుని ఎగ్గొడుతూ వుంటే వారిని అడగలేరు. పేదవారి హౌస్ సైట్సుకి లోను ఇచ్చి, ఏళ్లు దాటేకి ఇప్పుడు కట్టమంటే ఎంత పొరబాటు? ఎస్ఎఫ్సిలో గాని, ఇంకోచోట గాని ఇండస్ట్రియలిస్టులు కోట్లాది రూపాయలు కుంభకోణాలు చేసి ఎగ్గొడుతున్నారు. అటువంటి వారిని పట్టుకోండి. బాకీలు వారివి వసూలు చేయండి. పేదవాళ్లను ఇబ్బంది పెట్టడం తప్పు అని మనవి చేస్తున్నాను.

ఇక వెల్ఫేర్. దీనిలో చాలా అన్యాయం జరుగుతోంది. ఎస్సి అభివృద్ధి కోసం, రక్షణ కోసం చాలా పెట్టాము. చట్టాలున్నాయి. మెషినరీ ఉంది. ఎప్పుడు ఎవరికి అన్యాయం జరిగినప్పటికీ దానికి బాధ్యుల్ని కఠినంగా శిక్షించాలని అంటున్నారు. నేను విన్నవించుకునేది, సివిల్ రైట్స్ ప్రొటెక్షను యాక్టు ఉంది. ఎస్సి ఎట్రాసిటీస్ యాక్టు ఉంది. ఇవేమీ అమలులోకి రావడం లేదు. దీని వల్ల దళితులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఇటువంటివి జరగడానికి వీలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, చాలా ఊళ్లల్లో వీరిని దేవాలయాలలోకి రానివ్వడం లేదు. ఏ ఊరికి పోయినా, చిన్నచిన్న గ్రామాలలో కూడా దళితులకు త్రాగడానికి ఒక గ్లాసు, మిగతా వారికి ఒక గ్లాసు హోటల్సులోనూ, ఇతర స్థలాలలోనూ పెడుతున్నారు. ఇంత డిస్క్రిమినేషను ఉన్నప్పటికీ ఇది ప్రభుత్వ దృష్టికి రాలేదా? చట్టాలైతే ఉన్నాయి. అమలు చేయడానికి బాధ్యత ఎస్పి గారికి, కలెక్టరు గారికే ఉందా? ఇంటిలిజెన్సు వర్గాలున్నాయి. వాటి ద్వారా సమాచారాన్ని తెప్పించుకుని ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయి. ఇటువంటి వి సహించరాని దారుణాలని మనవి చేస్తున్నాను. వీటికి అడ్డుకట్ట వేయాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి వీటిని కర్బ్ చేయాలని కోరుతున్నాను.

తదుపరి, జస్టిస్ పున్నయ్య గారి కమిషను వేశారు. వారు రాష్ట్రం అంతా పర్యటించారు. పర్యటించి నూటికి నూరు శాతం సమాజంలో అన్టచ్‌బిలిటీ ఉందని గ్రహించి వారు ఆశ్చర్యపోయారు. వారు పత్రికా ముఖంగా పబ్లిక్‌గా ప్రకటనలు కూడా ఇచ్చారు. కడప జిల్లాలో, చిత్తూరు మండలంలో కూడా చాలాసార్లు ఇటువంటి సంఘటనలు జరిగాయి. మీ దృష్టికి కూడా వచ్చింది. ప్రతిచోట అన్టచ్‌బిలిటీ ఉంది. జస్టిస్ పున్నయ్య గారు మరి మీకు రిపోర్టు ఇచ్చారా లేదా? ఇస్తే ఏమయింది? దానిని అమలు చేస్తారా? దయచేసి ఆలోచించాలి. పున్నయ్య గారి కమిషను రిపోర్టే కాదు, ఎస్సి హౌస్ కమిటీ రిపోర్ట్సు మీద ప్రభుత్వం ఏ విధంగాను చర్య తీసుకోకుండా బుట్ట దాఖలు చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అన్టచ్‌బిలిటీ పోవాలి. గ్రామాలలో ద్వంద్వ విధానం పోవాలి. దళితులకు అందరితో సమానంగా హక్కులు ఇచ్చి, వాటిని కాపాడి, ఇంప్లిమెంటు చేయాలని కోరుతున్నాను.

ఇక సోషల్ సెక్యూరిటీ. దీనిలో చాలా ఉన్నాయి. విక్టోరియా మెమోరియల్ హోల్, ఆనంద నిలయం, హోం ఫర్‌ద ఏజ్డ్ ఉన్నాయి. వీటిలో ఎ.పి. సోషల్ వెల్ఫేర్ ఫండు ఉంది. వాలంటరీ ఆర్గనైజేషన్సుకి కొంత వరకూ ఫండు ఇస్తున్నారు. ప్రభుత్వం వీటి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను.

ముఖ్యమైనది స్పెషల్ కాంపోనెంటు. కేంద్రం గాని, రాష్ట్రం గాని దళితులను అభివృద్ధి చేయాలంటే ఒక్కటే మార్గమున్నది. ప్రభుత్వం కేటాయించే బడ్జెటులో 15 శాతం వీరికి కేటాయించాలి. కేటాయించి వీరికి ఖర్చు చేయాలనే నిబంధన ఉంది. సెంట్రల్

గవర్నమెంటు స్పెషల్ అసిస్టెన్సు ఇస్తున్నారు. స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ కింద రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటులో 15 శాతం విధిగా వీరికి ఖర్చు చేయాల్సి వుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఎస్సి, ఎస్టి లకు ఎంత అన్యాయం జరుగుతోందంటే, ప్రభుత్వం 15 శాతం కాదు కదా, కేవలం 2 శాతం మాత్రమే వీరికి ఖర్చు చేస్తున్నది. ఉదాహరణకు 1998-99లో రూ.4,678 కోట్లు టోటల్ అవుట్‌లే అయితే, దానిలో రూ.510కోట్లు దీనికి ప్రపోజ్ చేశారు. కాని ఖర్చు చేసింది కేవలం రూ.268 కోట్లు. 1999-2000లో రూ.5,079 కోట్లు టోటల్ అవుట్‌లే అయితే రూ.545 కోట్లు ప్రపోజ్ చేశారు, ఖర్చు చేసింది, రూ.189 కోట్లు మాత్రమే. ఈ మాదిరిగా కేటాయించింది పూర్తిగా వారికి ఖర్చు చేయడం లేదు. ఈ విధంగా అన్యాయం జరుగుతోంది. 2001లో రూ. 2,228 కోట్లు అవుట్ లే అయితే, రూ.217 కోట్లు మాత్రమే ఎస్సి లకు ఇచ్చారు. అంటే కేవలం 2 శాతం మాత్రమే. ప్రభుత్వం దగ్గర దగ్గరగా రూ.1,061 కోట్లు ఎస్సిలకు ఇవ్వవలసింది మోసం చేశారు. ఇవ్వలేదు. సంవత్సరానికి ఎస్సిలకు రూ.వెయ్యి కోట్ల వరకూ ఇవ్వవలసింది, వేరే ఇతర కార్యక్రమాలకు, నీరు-మీరు, జన్మభూమి వంటి వాటికి ఖర్చు చేస్తున్నారు. ఎస్సిలకు చెందవలసిన ఈ డబ్బును ఈ విధంగా జన్మభూమి వంటి కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు. ఇంత దారుణం ఎక్కడా ఉండదు. ఎస్సి లకు కేటాయించిన డబ్బు ఈ విధంగా జన్మభూమికి, ఓవర్ బ్రిడ్జీలకు, ప్లైఓవర్సుకు ఖర్చు చేస్తున్నారు. ఈ మాదిరిగా ఒక్కొక్క సంవత్సరానికి రూ. వెయ్యి కోట్లు వెల్ఫేర్‌కు కేటాయించవలసింది దుర్వినియోగం అవుతోంది. ప్రతి జిల్లాలో కలెక్టరు నెలకొకసారి సమీక్ష చేయాలి. ప్రతి డిపార్టుమెంటు 15 శాతం డబ్బు ఎస్సి వెల్ఫేర్‌కు ఖర్చుచేయాలని చెప్పాలి. అది జరగడం లేదు. కలెక్టరు గాని, మరొకరు గాని ఎస్సిలకు సంబంధించిన నిధులను వారికి ఖర్చు చేయకపోవడం వల్ల కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి, కాబట్టి ఆలోచించండి.

సా.6-30

ప్రభుత్వం వారు స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ మీద దృష్టి పెట్టాలని విన్నవించుకొంటున్నాను. ఈ సంవత్సరం టోటల్ ఔట్‌లేలో 15 శాతం ఖచ్చితంగా ఎస్.సి.లకు ఖర్చు పెట్టాలని ఈ సభ ద్వారా సమాధానం చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత సంవత్సరం ఎస్.సి.లకు సంబంధించిన కార్యక్రమాలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఎస్.సి.లకు ఇళ్లు కాని హౌసెస్ కనస్ట్రక్షన్సు కాని , ఎస్.సి. ఫైనాన్సు కార్పొరేషన్ కాని ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా అన్యాయం చేయడం జరిగింది. ఈ సంవత్సరం స్కాలర్‌షిప్పుకు కేటాయింపులు లేవు మంత్రిగారికి బాగా తెలుసు. ఈ ధోరణి మంచిది కాదు. ప్రభుత్వం ఈ ధోరణి విడనాడి దళితులకు కేటాయించిన డబ్బు దిగమింగకుండా డైవర్టు చేయకుండా ఎస్సిలకు కేటాయించిన డబ్బు మొత్తం ఎస్సిలకే ఖర్చు పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం వారు 40 వేల దాకా బాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయని ప్రభుత్వం వారు చెప్పారు. ప్రభుత్వం వారు ఒక్క సంవత్సరం లోపల 40 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని కోర్టుకు తెలియచేశారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయిన ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. కోర్టుకు ప్రభుత్వం వారు హామీ ఇచ్చి కూడా ఎస్సిలను మోసం చేశారంటే ఇది చాలా అన్యాయం . ఈ 40 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎయిడెడ్ కాలేజీలలో లెక్చరర్ 1780 పోస్టులు వుంటే వాటిని ఎస్సిలకు ఇవ్వకుండా ఆ కాలేజీ యాజమాన్యాలు వాళ్ల బంధువులకు, మిత్రులకు, వాళ్ల కులస్తులకు ఇస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వు క్లియర్ కట్‌గా ఉన్నా దానిని ఉల్లంఘించి ఎయిడెడ్ కాలేజి వాళ్లు ఎస్సిలకు అన్యాయం చేస్తు న్నారు. దీని విషయంలోప్రభుత్వ వారు చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ మధ్యనే ప్రభుత్వం వారు జూనియర్ కాలేజిలలో, డిగ్రీ కాలేజిలలో కాంట్రాక్టు బేసెస్‌లో లెక్చరర్సును తీసుకోవాలని ఒక స్కీమ్ పెట్టి వేలాది మంది లెక్చరర్సును భర్తీ చేయడం జరిగింది. దీనిలో రిజర్వేషన్సు లేవు ఎస్సిలకు అర్హత ఉన్నా కూడా పరపతి , బలం లేని దానివలన లెక్చరర్సు ఉద్యోగాలు రాలేదు. కాంట్రాక్టు లెక్చరర్సులో ఎస్సిలకు చాలా అన్యాయ జరిగింది. దానిని వెంటనే సరిదిద్దాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విద్యా వాలంటరీలు కూడా చైర్మన్ బంధువులకు, మిత్రులకు వాళ్లకే ఇస్తున్నారు. వేలాది మంది ఎస్సి యువతీయువకులు బాధపడుతున్నారు వాళ్లను పట్టించుకొనే నాథుడే లేడు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా ఈ ప్రభుత్వం దీనతిదీనంగా ఎస్సిలకు మోసం చేస్తున్నారని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

కాంట్రాక్టు బేసిస్‌లో డాక్టర్సును, ఇంజనీర్సును అందరిని రిక్రూట్ చేస్తున్నారు, అక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషన్సు లేవు. ఎస్‌సిలలో డాక్టర్సు ఎంతోమంది ఉన్నారు, వాళ్లకి ఉద్యోగాలు లేవు. కాంట్రాక్టు బేసెస్‌లో ఉద్యోగాలను భర్తీ చేయడం రిజర్వేషన్ పాటించకపోవడం వలన ఎస్‌సిలకు చాలా అన్యాం జరుగుతావున్నది. ఈ పద్ధతి వెంటనే నిలుపదల చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంగన్‌వాడీ టీచర్సులో కూడా ఎక్కడా రిజర్వేషన్సు లేవు, వాటర్ షెడ్ ఛైర్మన్స్ 6,750 వుంటే అందులో 4 శాతం ఎస్‌సిలు ఉన్నారని మంత్రిగారు అన్నారు అది కూడా తప్పే, ఒక్క శాతం కూడా లేరు. దాంట్లో రిజర్వేషన్సు పాటించడంలేదు. వన సంరక్షణ సమితులలో రిజర్వేషన్ పాటించడం లేదు. మున్సిపాలిటీస్, దేవాలయాలు, ఆర్‌టిసి, నీటి షాపింగ్ కాంప్లెక్స్‌లలో 50 శాతం రిజర్వేషన్ చేయాలని నిబంధన ఉన్నా ఎక్కడా ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. సిఎంఇపై, పిఎంఆర్‌పై ఇది డబ్బుకు సంబంధించిన వ్యవహారం దీనికి ఎక్కడ రిజర్వేషన్ పాటించడం లేదు. చాలామంది యువతియువకులు నష్టపోతున్నారు. మాకు రాజ్యాంగం ఇచ్చిన హక్కును మాకు ఇవ్వమని అడుగుతున్నాము. ఎవరి బిక్ష కాదు , ఎవరి ధర్మంకాదు రాజ్యాంగం ప్రసాదించిన హక్కుని ఉల్లఘిస్తున్నారు, హరిస్తున్నారు, మోసం చేస్తున్నారు. ప్రభుత్వం నిబంధనలను ప్రక్కకు పెట్టకుండా ఖచ్చితంగా దళితులకు న్యాయం చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్, మేజర్ ఇండస్ట్రీస్ , ప్రయివేటు సెక్టారులో ఎస్‌సిలకు పూర్తిగా న్యాయం చేయడం లేదు. ఎక్కడెక్కడ అవకాశం ఉన్నదో అన్ని చోట్ల కూడా దళితులకు అన్యాయం జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి జనాభా పెరిగింది. ఎక్కడైనా కూడా జనాభా ప్రకారం రిజర్వేషన్సు ఉంటాయి. ఉదాహరణకు నాగాలాండ్‌లో ఎస్‌సిలకు 30 శాతం రిజర్వేషన్ ఉన్నది. ఇప్పుడు మన రాష్ట్ర జనభా పెరిగింది కాబట్టి ఎస్‌సిలకు 15 శాతం కాకుండా 19 శాతం అదే విధంగా ఎస్‌టిలకు 10 శాతం దగ్గర, దగ్గర 30 శాతం దాకా ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్ పెంచాల్సిన అవసరం ఉన్నదని చెప్పి ఈ సభ ద్వారా ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా నిర్లక్ష్య చేయకుండా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం వారు ప్రతి దానిని ప్రయివేటు పరం చేస్తున్నారు దాని వలన రావలసిన రిజర్వేషన్ తగ్గిపోయి దళితులను మోసం చేస్తున్నారు. ఈ నెల 31 లోపల ఒక బిల్లు తీసుకొచ్చి ప్రయివేటు సంస్థలలో రిజర్వేషన్ కల్పించే మాదిరిగా ఏర్పాటు చేయమని చెప్పి అందులో ప్రభుత్వం ముందుకు రావలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రాంటు ఇన్ ఎయిడ్ కాలేజీలు, అంగన్‌వాడీ టీచర్సు, వాటర్ షెడ్సు, విద్యావాలంటరీస్‌లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్నికోరుతున్నాను. చివరిగా ఎస్‌సిలకు బడ్జెటు చాలా తక్కువగా ఉన్నది. 597.87 లక్షల ఎస్‌సిలకు, 320.85 లక్షల ఎస్‌టిలకు ఇద్దరకు కలిపి 2 వేల కోట్ల రూపాయాలు సపరేటుగా బడ్జెట్ కేటాయించి దళితుల పట్ల చిత్తశుద్ది వుందని అనుకోవాలని లేకపోతే లేదని చెప్పే అవకాశం ఉంది . కాబట్టి వెంటనే బడ్జెట్‌ను పెంచి దళితులకు న్యాయం చేయమని కోరుతూ ఇంత సమయాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

సా 6.50

جناب سید سجاد- اسپیکر صاحب میں آپ کے ذریعہ ایوان اسمبلی میں ماینارٹی ویلفر کی جانب حکومت کی توجہ مبذول کروانا چاہتا ہوں- گذشتہ سال 2001-2000ء میں اقلیتوں کی فلاح و بہبود کے لئے 32 کروڑ روپیئے کے منجملہ صرف 11 کروڑ روپیئے دیئے گئے- اقلیتی مالیاتی کارپوریشن کے لئے 13 کروڑ روپیئے مختص کئے لیکن صرف 5 کروڑ روپیئے ہی جاری کئے گئے- 2001ء میں اقلیتی پرارٹی سیلف ایمپلائمنٹ اسکیم کے تحت جولون دیناتھا آج تک کسی کو ایک پیسہ بھی نہیں دیا گیا - اور اسکے لئے کوئی سینکشن (منظور) نہیں کئے گئے- پوسٹ میٹرک اور پری میٹرک اسکالر شپس جو گذشتہ سال ایک کروڑ پچیس لاکھ روپیئے بجٹ میں رکھے گئے تھے لیکن صرف دس لاکھ روپیئے دیئے گئے- اردو اکیڈمی کے لئے 75 لاکھ روپیئے بجٹ کے اندر رکھے گئے لیکن 25 لاکھ روپیئے دیئے گئے - اور اردو اکیڈمی کے ذریعہ جو اسکولس چلتے ہیں اس کے لئے فرنیچر وغیرہ اور دیگر دوسرے سامانوں کے لئے ایک کروڑ روپیئے رکھے گئے لیکن اس کے لئے 40 لاکھ روپیئے دیئے گئے- پرائمری ایجوکیشن اردو اکیڈمی میں کوئی پیسے نہیں دیئے گئے - اردو اکیڈمی کے اندر جو دھاندلیاں چل رہی ہیں میں آپ کے ذریعہ حکومت کی توجہ چاہتا ہوں- 25 کمپیوٹر سنٹرس ریاست بھر میں قائم کئے گئے، لیکن ان کمپیوٹرس سنٹرس پر جو کمپیوٹرس، فرنیچر اور ایرکنڈیشنرس خانگی کمپنی سے لئے گئے- چیرمین سید شاہ نورالحق قادری اور ڈائریکٹر/سکریٹری ایم-اے متان کی جانب سے 30% کمیشن لیا گیا ہے- ہم اس کا ثبوت ایوان اسمبلی میں دینے کے لئے تیار ہیں- اور اس معاملہ میں 60 لاکھ روپیوں کا غبن کیا گیا- اس کے لئے کوئی ٹنڈر کال نہیں کیا اور نہ ہی بورڈ کی میٹنگ سے Approval لیا گیا- ان دھندلیوں پر پردہ ڈالنے کے لئے اور چیف منسٹر کی سستی سیاسی شہرت حاصل کرنے کے لئے تلگو اور انگریزی رپورٹرس کو ہر ماہ اردو اکیڈمی سے تنخواہ دی جاتی ہے تا کہ چیرمین اردو اکیڈمی اور سکریٹری اردو اکیڈمی کی تائید کے بیانات تلگو اخبارات میں شائع کریں- اسی طرح چیف منسٹر کی خوشنودی حاصل کریں- اردو اکیڈمی اردو والوں کا نہیں بلکہ تلگو والوں کا اکھاڑہ بن چکا ہے- روزانہ صرف تلگو رپورٹرس کو لنچ کروایا جاتا ہے، بند لفافے دیئے جاتے ہیں- اردو اکیڈمی کے زیر اہتمام 24/ جولائی 2000ء میں ایک مخدوم ایوارڈ دیا گیا - اس ایوارڈ کے لئے چیرمین صاحب نے جن ناموں پر غور کیا ہے وہ خواجہ شوق، علی احمد جلیلی اور سعید شہیدی کے تھے- تینوں ناموں کو کس نے طے کیا، کس بنیاد پر طے کیا گیا؟ چیرمین صاحب نے سات رکنی کمیٹی کے گھرے گھر جاکر پیروی کی اور خواجہ شوق کو یہ ایوارڈ دیا گیا- یہ ایوارڈ جوبلی ہال میں دیا گیا جو ایک لاکھ پر مشتمل تھا لیکن اردو اکیڈمی نے اس تقریب پر 6 لاکھ روپیئے خرچ کیا- تمام تفصیلات کی مانگ کی جائے کیونکہ تقریب پر صرف ڈیڑھ لاکھ روپیئے خرچ کئے گئے- اردو اکیڈمی کے زیر اہتمام بسٹ ٹیچر اور بسٹ اسٹوڈنٹ ایوارڈ کی خدمات پر من مانے ایوارڈ 19/ اگست 2000ء کو پریہ درشنی ہال باغ عامہ میں دیئے گئے- اس تقریب کے لئے اردو اکیڈمی کے خزانے سے 10 لاکھ روپیئے نکالے گئے جبکہ اس تقریب پر پانچ لاکھ روپیئے کا خرچہ ہوا اور پانچ لاکھ روپیئے غبن کئے گئے، تحقیقات و تفصیلات مانگی جائے - ماہ جون 2000ء میں اردو اکیڈمی کی جانب سے بے سہارا طلباء و طالبات کیلئے اسکالر شپ، تعلیمی وظائف فارمس کی اجرائی عمل میں آئی - ہزاروں بچے اپنے کتابوں کی خریدی کے

لئے اسکالرشپ درخواستیں اکیڈمی میں داخل کئے نو مہینے گزر گئے اور یہ معصوم بچوں کو وعدے اور تاریخیں دیئے گئے- نوماہ کے عرصہ کے بعد ان 30 ہزار درخواستوں میں سے صرف چھ ہزار درخواستیں منظور کئے گئے - چیرمین اردو اکیڈمی، ڈائریکٹر اردو اکیڈمی اور تلگو دیشم کے لیڈروں نے چوبیس ہزار بچوں کے ساتھ اور ان کی غریبی کے ساتھ نوماہ تک کھلواڑہ کیا - اردو اکیڈمی کے زیر اہتمام 104 اردو اوپن اسکول چلائے جارہے ہیں جسمیں ساٹھ اسکول ٹھیک چل رہے ہیں، ماباقی 44 اردو اوپن اسکول کا وجود ہی نہیں ہے - چیرمین صاحب کے فرزند ہر ماہ 20 اسکولوں کی تنخواہیں لیتے ہیں - اور ماباقی 24 اسکول صرف فائیل پر ہیں- ڈائریکٹر ایم اے متان اور دیگر کی تقسیم میں ہے- تحقیقات ضروری ہے - اردو اوپن اسکول کے نام پر ہر ماہ ساٹھ لاکھ روپیئے

..... شور .....

اس میں بھی اعتراض ہے کیا مینار یٹی ویلفر کے بارے میں بھی نہیں بولنا - مینار یٹی ویلفر کے بارے میں بھی نہیں بولنا- اس کے لئے بھی ٹائیم نہیں ہے کیا؟

آپ پہلے پیسے نہیں دیتے اور جو بھی دیئے وہ چوراں کھا جارہے ہیں. پورے پیسے چوراں کھا جارہے ہیں-

چیف منسٹر این چندرابابو نائیڈو کی جانب سے سال گذشتہ ایک کروڑ روپیئے اردو اکیڈمی کو دیئے گئے تاکہ اردو میڈیم اسکولوں کو مالی امداد کی جائے. 800 اسکولوں کو ایک کروڑ روپیئے جاری کئے گئے جسمیں سے 200 اسکولوں کی بوکس درخواستیں بنائی گئیں اور 20 لاکھ روپیئے کا غبن کیا گیا- یہ فنڈ انفرا اسٹیر کچر کے لئے تھا. من مانی درخواستیں وصول کی گئیں، لاکھوں کی دھندلیاں کی گئیں، بورڈ سے بھی منظوری (Approval) نہیں لیا گیا اور نہ ہی حکومت کو حسابات پیش کئے گئے. اس کی مکمل تحقیقات اور تفصیلات عوام کے سامنے لائی جائے. دھاندلیوں کا کوئی پرسان حال نہیں ہے. کمپیوٹر سنٹرس پر ابھی تک 80 افراد کا تقرر کیا گیا. فی کس چالیس، پچاس اور ساٹھ ہزار روپیئے لئے جارہے ہیں. کرپشن اردو اکیڈمی میں عام ہو گیا ہے. کوئی بھی کام بغیر کرپشن کے نہیں ہوتا. کڑپہ میں کل ہند مشاعرہ کس بنیاد پر پانچ لاکھ کے خرچے سے منعقد کیا گیا. پانچ لاکھ روپیئے اردو اکیڈمی کے اکاونٹ سے نکالے گئے اور کڑپہ میں مشاعرہ کیا گیا. کس کی اجازت سے کیا گیا؟ بورڈ کا Approval نہیں لیا گیا جو من مانی کیا جارہا ہے. اردو ڈپلوما اور ٹرانسلیشن کورس میں دھندلیاں؛ جرنلسٹ فنڈس میں دھندلیاں؛ بوکس درخواستیں؛ تمام لائبریاں اور کمپیوٹر سنٹرس میں نئے فرنیچر کی خریدی میں دھندلیاں اور نئے ٹنڈر کی خریدی میں لاکھوں کی دھندلیاں تحقیقات. مشاعرے، سیمنار، جلسے، کنونشن اور مختلف تنظیموں کو اردو اکیڈمی مالی امداد کرتی ہے. سینکڑوں بوکس درخواستوں پر فنڈس کی منظوری تحقیقات ضروری ہے. اسی طریقے سے اردو اکیڈمی کے چیرمین جو گاڑی میں پھرتے ہیں، میں آج یہاں ان سے پوچھنا چاہتا ہوں اکیڈمی میں اس سے پہلے انصر بیگ تھے، چندر سری واستو تھے لیکن اردو اکیڈمی

کی آج اپنی ایک ذاتی گاڑی ہے لیکن اس گاڑی سے ہٹ کر اردو اکیڈمی کے چیرمین ایک ذاتی گاڑی خرید کر اردو اکیڈمی کو کرائے پر دیئے ہیں۔ بیس ہزار روپئے ماہانہ لیتے ہیں۔ اور عوام میں اپنے آپ کو یہ ظاہر کرنے کی کوشش کرتے ہیں کہ میں منسٹر ہوں اور منسٹروں کی گاڑیوں پر جس طرح ایک Blue لائٹ لگائی جاتی ہے ان کی پر بھی Blue لائٹ ہے۔ اور اردو اکیڈمی سے 20 ہزار روپئے لیتے ہیں۔ اور کمشنر پولیس یہ کہتے ہیں کہ سوائے منسٹروں کے کوئی سیرن نہیں بجا سکتے۔ ان کی گاڑی کے سواء اور کوئی سیرن کو استعمال نہیں کرسکتے لیکن یہ صاحب موصوف سیرن بجاتے ہیں اور عوام کو بتانا چاہتے ہیں کہ میں چیف منسٹر کا نور نظر ہوں اور چیف منسٹر میرے سے شفقت کرتے ہیں۔ اسی لئے عوام میں Cabinet رینک کے وزیر کا عہدہ ظاہر کرنے کی کوشش کرتے ہیں اور اپنے فرزند کو اردو اکیڈمی میں .P.A کا رتبہ دیتے ہوئے مہینے کو پانچ ہزار روپئے تنخواہ اٹھاتے ہیں۔ میں حکومت سے آپ کے ذریعہ پوچھنا چاہتا ہوں کے پہلے تو آپ پیسے نہیں دیتے اور جب دیتے ہیں تو اس کی آڈٹ کروائی جائے، حسابات پوچھے جائیں۔ اس طرح ہر طریقے سے اردو اکیڈمی میں دھاندلیاں ہورہی ہیں۔ نہ اردو اکیڈمی میں ایوارڈ دینے کی کمیٹی ہے، نہ جرنلسٹوں کی کمیٹی ہے اور اردو اکیڈمی کے چیرمین من مانی کررہے ہیں۔ اور کئی واقعات ہیں ہم آپ کے سامنے لانا چاہتے ہیں لیکن یہاں اوقات کی تنگی کی وجہ سے میں آپکے سامنے نہیں لاسکتا۔ یہی نہیں اسی ہال کے اندر، ایوان اسمبلی کے اندر چیف منسٹر صاحب نے حالیہ اگسٹ کے اندر جو بارش ہوئی تھی دس دس ہزار روپئے فلڈ متاثرین کو میناریٹی فینانس کارپوریشن ذریعہ سے دینے کا اعلان کیا اور میناریٹی منسٹر میونسپل کارپوریشن نے بھی اعلان کیا - لیکن ہم بار بار میناریٹی کارپوریشن کو فون کرتے ہیں تو کہتے ہیں ہمارے پاس بجٹ نہیں ہے- چیف منسٹر صاحب ایوان میں اعلان کرتے ہیں دس دس ہزار روپئے غریبوں کو لون دیں گے، لیکن آج چھ مہینے ہوگیا ایک روپیہ بھی لون نہیں دیا گیا- اس کے بعد کہا گیا کہ بیوہ عورتوں کو بھی لون دیا جائے گا لیکن ان بیوہ عورتوں کو بھی لون نہیں دیا گیا- تو میں آپ کے ذریعہ حکومت سے پوچھنا چاہتا ہوں کہ کب تک میناریٹیز کے ساتھ کھلواڑ کرتے رہیں گے- ہمیشہ بار بار منسٹر صاحب اور چیف منسٹر صاحب نے خود اعلانات کئے کے دس دس ہزار روپئے لون دینگے، لیکن میناریٹی فینانس ہم کو ایک روپیہ بھی دینے کے لئے تیار نہیں ہے- آندھرا پردیش اوپن اسکول کو بیس لاکھ روپئے دینے کا وعدہ کیا گیا تھا لیکن گزشتہ سال ایک پیسہ بھی ریلز نہیں کیا گیا- Construction of urdu Bhavans کے لئے چار کروڑ روپئے دینے کا اعلان کیا گیا لیکن گزشتہ سال صرف دو کروڑ روپئے ریلز کئے گئے اور شہر حیدرآباد جو آندھرا پردیش کا صدر مقام وہاں صرف ایک ہی شادی خانہ خلوت میں ہے، دو سال سے آج تک اس کی تعمیر نہیں ہوئی- حیدرآباد کے غریب عوام شادی کرنا چاہتے ہیں لیکن وہاں تعمیر مکمل نہیں ہوئی ہے- میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کے فوری اس کی تعمیر کروائیں- اور یہی نہیں دائرۃالمعارف جو عربی کا بہت بڑا ادارہ ہے- جو حیدرآباد کے اندر عثمانیہ یونیورسٹی کے پاس ہے- جہاں سے کئی لاکھ عربی کے اسکالرس وہاں سے نکل چکے ہیں- اس کا فینانشیل اسٹیٹس نہایت ہی خراب ہو چکا ہے حکومت اس ادارہ کو صرف پچاس لاکھ روپئے دے رہی ہے - میں آپ

کے ذریعہ حکومت سے مطالبہ کرنا چاہتا ہوں 4 کروڑ روپئے کم سے کم اس کو دیا جائے۔ وقف بورڈ کو آپ چار کروڑ روپئے دینے کا اعلان کئے لیکن گزشتہ سال کچھ بھی نہیں دیا گیا۔ لیکن ویزاگ کے اندر سید علی اسحاق مدنی کی جو درگاہ ہے وہاں پانچ ہزار تین سو ساٹھ ایکڑ کا

----- شور -----

آپ وہ کان کو لگائیے۔ کان کو لگائیے۔ آپ کے وہپ سن رہے ہیں۔

مقدمہ جو وقف بورڈ نے سپریم کورٹ میں جیت لیا۔ اسکے باوجود حکومت کیوں پیسے نہیں دے رہی ہے۔ آپ کیوں حکومت کے دباؤ میں آکر اس اسکیم کو کیوں قبول کئے۔ اسکیم وقف بورڈ کے لئے 35% اور جو قبضہ دار ہے انکو 35% اور حکومت 30% کمیشن لینا چاہتی ہے۔ حلوائی کی دوکان پر ماموں کی فاتحہ دینے کی بات ہو رہی ہے۔ میں آپ سے پوچھنا چاہتا ہوں تین سو ستر ایکڑ زمین HNCPL کو دیئے اور دو سو باسٹھ ایکڑ NTPC کو دیئے۔ آپ حکومت سے پیسے لینا بند کیجئے اور پوری پانچ ہزار تین سو ایکڑ زمین اپنے قبضہ میں لیجئے۔ اور اس ناجائز اسکیم سے کیسے پیسے لئے، اور اسے حج ہوز میں لگایا گیا۔ حکومت بار بار اعلان کرتی ہیکہ ہم حج ہوز میں دس کروڑ روپئے لگائے ہیں۔ حج ہوز میں حکومت اپنا ایک پیسہ بھی نہیں لگائی۔ جو درگاہ ویزاگ کے اندر سید اسحاق مدنی صاحب کی ہے اس کے پیسے لے کر حج ہوز کو بنایا گیا۔ لیکن آج ہماری وقف کی پراپرٹی کو بیچ کر اس میں بھی حکومت کمیشن لینا چاہتی ہے تو یہ اقلیتوں کے ساتھ ناانصافی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرنا چاہتا ہوں کہ آپ یہ جو معاملہ ہماری زمین کے ساتھ کیئے اسے ہمارے آباواجداد نے وقف کیا ہے اسے ہم اقلیتوں کو واپس کیجئے۔ ہم لوگ جو تعلیم کے اندر بلکل Backward ہیں اسے استعمال میں لا کر ہم لوگ تعلیم حاصل کر سکتے ہیں۔ ہمارے غریب بچوں کے لئے مدد کی جاسکتی ہے۔ اور حیدرآباد میں ایک وقف کی زمین پر پولیس ٹارکس فورس آفس ہے، جسکا آٹھ سال سے کرایہ نہیں دیا جارہا ہے۔ آٹھ سال سے پولیس ہماری کروڑوں کی جائیداد پر قابض ہے جس کا کرایہ آٹھ ہزار روپئے طے کیا گیا تھا اور آٹھ سال سے پولیس اسکا کرایہ باقی ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کے آپ خالی کیجئے۔ اقلیتی غریب بچوں کے لئے وہاں ہاسٹل قائم کیا جاسکتا ہے۔ ٹارکس فورس آفس آپ کہیں بھی قائم کر سکتے ہیں۔ کہیں بھی کچھ بھی کر سکتے ہیں، لیکن اقلیتوں کی جو وقف جائیداد فوراً اس کو خالی کیجئے یا اسکا کرایہ فوری دیجئے۔ مہنیہ کو آٹھ ہزار روپئے اسکا کرایہ طے کیا گیا۔ لیکن آج تک ایک پیسہ بھی کرایہ اس کو نہیں دیا گیا۔ حج کمیٹی میں صرف مسلم ارکان اسمبلی کو لیجئے۔ لیکن یہ وہاں نہیں کیا جاتا۔ مسلم ارکان اسمبلی کو نہیں لیا جاتا، تلگو دیشم کے جو بے روزگار ہیں ان کو روزگار کے لئے حج کمیٹی کا ممبر بنایا گیا۔ اور ایک رپورٹ جو پٹو سوامی

کمیشن رپورٹ ہے۔ آج تک پڑوسوامی کمیشن کی رپورٹ میں اقلیتوں کے ریزرویشن کی تائید کے لئے ہم حکومت سے بار بار درخواست کرتے رہے ہیں۔ اقلیتیں تعلیم کے میدان میں پچھڑے ہوئے ہیں، معاشی میدان میں پچھڑے ہوئے ہیں۔ انکو ریزرویشن چاہیئے تعلیم کے میدان میں، ملازمتوں میں ان کو انکے حقوق ملنے کے لئے پڑوسوامی کمیشن کی رپورٹ کوایوان میں لایا جائے۔ یہی نہیں مینا ریٹی کمیشن قائم کیا گیااسکو قانونی پاور دیئے گئے۔ لیکن اس کے بعد آج تک ایک ایوان اسمبلی میں ایک رپورٹ بھی پیش نہیں کی گئی ہے۔ اقلیتیں کس حال میں ہیں، تعلیم کے میدان میں کس حال میں ہے اور معاشی میدان میں کس حال میں ہے۔ لیکن ان کی آج ایک رپورٹ بھی ایوان اسمبلی میں پیش نہیں کی گئی۔ میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ ہم بار بار توجہہ دلارہے ہیں کہ مینا ریٹی کمیشن کی رپورٹ کوایوان میں لایا جائے اوراس پر بحث کیا جائے۔ مینا ریٹی کی کیا حالت ہے۔ آج مینارٹیز کے لئے آپ سیکولرازم کا دعوی کرتے ہیں لیکن مینار یٹز کے لئے عملی اقدامات نہیں کرتے۔ لیکن مینارٹیز کے لیئے ہمیشہ باتیں کرتے ہیں لیکن عملی اقدام نہیں کرتے۔ ایک اسکیم کے تحت پرانے شہر کی ترقی کے لئے ایک کروڑروپیئے دینے کااعلان کیا گا لیکن آج تک ایک پیسہ ء بھی جاری نہیں کیا گیا۔ مسلمانوں کوزیزویشن دینے کے بارے میں پہلے ہی آپ سے کہا تھا کہ مسلمانوں کوریزرویشن چاہیئے۔ ہم لوگ ریزرویشن چاہیئے اورایک بات ہے کہ ہم غربت کی نچلی سطح پر رہ رہے ہیں۔ اردو کواٹھارہ ضلعوں میں دوسری سرکاری زبان کا درجہ دیا گیا لیکن ہم چیف منسٹر صاحب کے پاس جاکر درخواست نہیں دے سکتے، کوئی پولیس اسٹیشن میں جاکر درخواست نہیں دے سکتا، حتی کے ایوان اسمبلی کے اندر بھی اردو کا ٹرانسلیٹر نہیں ہے۔ ہم کئی بار اسپیکر صاحب کو توجہہ دلائے کہ اردو کا ٹرانسلیشن یہاں ہمارے لئے کوئی کرنے والا نہیں ہے۔ آپ ہمارے اردو کے کوئی بھی لوگوں کی بھرتی کیجئے۔ یہاں اردو کا کوئی رپورٹر نہیں ہے۔ ہم کئی باراس بارے میں توجہہ دلائے۔ اورمیں آپ سے پھرایک باراپیل کرتاہوں کہ فرقہ پرست طاقتیں اقلیتوں کوڈرانا چاہتے ہیں اور کرپشن کے معاملہ میں BJP صدر ملوث ہے، اسکے بعد قرآن کو دہلی میں جلایا گیا، اسکے بعد حیدرآباد میں قرآن کی عظمت کی بے حرمتی کی گئی لیکن میں حکومت سے اپیل کرتاہوں کے آپ ملک کی حفاظت کے لئے BJP سے تائیدواپس لیجئے۔ اور اس طریقے سے مائنارٹیز کوBJP، RSS ، وشواہندوپریشد اور بجرنگ دل خوف زدہ نہیں کرسکتے۔ ہم بھی ہندوستان میں تیس کروڑ ہیں، ہمارے بھی حقوق ہیں، ہمارے بھی احساسات ہیں۔ لیکن ہم کو چھیڑا جارہاہے، بار بار ہم کو للکارنے کی کوشش کررہے ہیں لیکن ہم ان کی للکارنے میں آنے والے نہیں۔ ہم ان سے گھبرانے والے،ڈرنے والے نہیں۔ لیکن پھر بھی آپ سے مطالبہ کرتے ہیں کہ آپ ملک کی حفاظت کے لئے ملک کی عزت کے لئے اور ملک کی ایک ایک انچ زمین کی حفاظت کے لئے ان غداروں سے آپ کو تائید کوواپس لینا پڑے گا - میں آپ سے پھر بھی اوربار بار اپیل کرتاہوں کے آپ اردو کے لئے اعلانات کرتے ہیں لیکن اردوٹیچرس کے کئی عہدے آج بھی خالی ہیں۔ اردو کے لئے آپ اعلان کرتے ہیں لیکن ایک پیسے بھی نہیں دیتے۔ میں آپ سے اپیل کرتاچاہتاہوں کہ آپ اردو کے ساتھ انصاف کیجئے اور عملی اقدامات کیجئے۔ جوبات کرنے کا آپ نے مجھے موقع دیئے ہیں اسکے لئے میں آپ کاشکریہ ادا

کرتاہوں- بیناریٹی کیساتھ عملی اقدامات کیجئے-    میں آپ کا شکریہ ادا کرتاہوں- لیکن بینارٹز کے ساتھ عملی اقدامات کیجئے-
میں آپ کا شکریہ ادا کرتاہوں

--- شور ----

آپ بیٹھے آپ اپنی پارٹی کے کرپشن کو چھپانے کے لئے ہماری کلام مجید کو جلائے ہمارے کو خوف زدہ کرنا چاہتے ہیں-

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్ (మహరాజ్‌గంజ్) ః అధ్యక్షా, ఇప్పుడు విహెచ్‌పి గురించి ఏమి అవసరం వచ్చింది, బిజెపి గురించి ఏమి అవసరం వచ్చింది, ఆర్‌ఎస్‌ఎస్ గురించి ఏమి అవసరం వచ్చింది? మైనారిటీ వెల్ఫేర్ గురించి మాట్లాడుతున్నపుడు ఆ సబ్జెక్ట్ మీదే మాట్లాడవచ్చు కదా. మీ అనుమతి లేకుండా వేరే విషయాలు మాట్లాడుతున్నారు. ఆయన ఆవిధంగా మాట్లాడితే మేము కూడా అదేవిధంగా మాట్లాడవలసి వస్తుంది. మొత్తం అక్కడి నుంచి ఇక్కడి వరకు చెప్పవలసి వస్తుంది. సబ్జెక్ట్ మీద మాట్లాడమని చెప్పండి .

శ్రీ గద్దె బాబూరావుః అధ్యక్షా, సజ్జద్‌గారు చాలా ఫాస్ట్‌గా, స్పీడ్‌గా మాట్లాడుతున్నారు. ఆయన స్పీడ్‌ను ఇంటర్‌ప్రిటర్ అందుకోలేకపోతున్నాడు . మాకు కూడా అర్థం కాని పరిస్థితి వుంది. కాబట్టి ఆయన కొంచెం స్లో గా మాట్లాడితే అందరికీ బాగుంటుంది.

Explain کرنے کے لئے بازو یوسف علی صاحب ہیں انہوں پوراسن رہے ہیں-

اسپیکر صاحب پہلے ہم بینارٹیز کے بارے میں بولنے کا موقع نہیں ملتا، ہم کو بولنے دیجئے ہمارے بہت سے مسائل ہیں- ہمارے کو کہیں ملازمت نہیں ملتی، ہمارے کو فینا نشیل ایڈ نہیں ملتی اور ہمارے پر ظلم ہوتا ہے- ظلم کے لئے تو ہم کو ایوان میں بولنا پڑے گا- جو ہم کو چن کر بھجاتے ہیں ان کی نمائیندگی کرتے ہیں- تو میں آپ کا شکریہ ادا کرتا ہوں - لیکن پھر بھی آپ سے اپیل کرتا ہوں کے بینار یٹی کے معاملات میں عملی اقدامات کریں میں آپ کے ذریعہ حکومت کی توجہ چاہتا ہوں - جو موقعہ آپ مجھے دیئے ہیں میں اسکا شکریہ ادا کرتا ہوں-

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, జనాభాలో 52శాతం వున్నటువంటి బి.సి. ల సంక్షేమానికి సంబంధించి రూ.292 కోట్లు కేటాయించారు. ఇది బడ్జెట్‌లో 0.83శాతం మాత్రమే . రాష్ట్రంలో బి.సి. ల జనాభా నాలుగు కోట్లు వుంది. దీన్ని బట్టి ఒకసారి కాలిక్యులేట్ చేస్తే మనిషికి రూ. 73 లు వస్తుంది, ఇది ప్రభుత్వం వాళ్ల సంక్షేమానికి ఇచ్చే డబ్బు . బి.సి. జనాభా అధికంగా వుంది కాబట్టి ఒక వెయ్యి కోట్ల రూపాయలు వారి సంక్షేమం కోసం కేటాయించి వుంటే బాగుండేది. ఇంత తక్కువ కేటాయింపులు చేసి బి.సి. లను ఉద్ధరిస్తామని పాలకులు చెబితే, మన సంక్షేమం కొరకు ప్రభుత్వం చేస్తున్నదాని వల్ల నిజంగా మేలు జరుగుతోందని బి.సి .లు కచ్చితంగా మోసపోతున్నారు. గతంలో గ్రామాలలో ఒక నానుడి వుండేది. '' ఒక చిన్న సల్లముంతలో పాశం వండి శతకోటి లింగాలకు నైవేద్యం పెడితే మోక్షం వస్తుందని'' చెప్పినట్లుగా , బి. సి. ల జనాభాను బట్టి కాకుండా ఇంత తక్కువ కేటాయింపులు చేసి వాళ్లను ఉద్ధరిస్తున్నామంటే ఎలా? పేద వర్గాల గురించి ప్రభుత్వం విజ్ఞతతో ఆలోచించాలి.

రా.7.00

వారికి ఆ ఆలోచన లేకపోవడం , చదువు లేకపోవడం, సామాజికంగా వెనుకబాటుతనంతో వుండడం మొదలైన కారణాలవల్ల వారు అనేక వెతలకు గురి అవుతున్న పరిస్థితి వుంది. 2000- 2001 సంవత్సరానికి గాను 2 లక్షలమంది విద్యార్థులు ఉపకార వేతనం కోసం దరఖాస్తులు చేయగా 80 వేలమందికి మాత్రమే యిచ్చాము. ఇంకా తమాషా ఏమిటంటే వెనుకబడిన తరగతులకు సంబంధించిన బడ్జెట్‌లో 1999-2000 సంవత్సరానికి గాను రు. 3 కోట్ల 25 లక్షలు గ్రాంట్ వచ్చిందని, దానికి యుటిలైజేషన్ సర్టిఫికేట్ యివ్వనందున మరలా ఆ గ్రాంట్ కూడా రాకుండా పోయిందనేది అంటున్నారు. అది నిజమా, కాదా, మంత్రిగారు జవాబు వివరంగా చెప్పవలసిన అవసరం వుంది. రెవిన్యూ మంత్రిగారే సభలో వున్నారు. ఫైనాన్స్ మంత్రిగారు కూడా వుంటే బాగుండేది. 2001 - 2002 సంవత్సరానికి రు. 6 కోట్లు కేటాయించారు. ఇందులో రు. 4 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది . గౌరవ వెనుకబడిన తరగతుల శాఖ మంత్రిగారు నోట్ చేసుకుంటున్నారు. ఇంతకుముందే వారికి చెప్పాను,

11 వేలమంది అర్హత కలిగిన విద్యార్థులు మా నల్గొండ జిల్లాలో స్కాలర్‌షిప్ కొరకు అప్లయ్ చేస్తే , వారికి రు. 2 కోట్లు అవసరం వుంటే, రు. 97 లక్షలు మాత్రమే వచ్చింది. అంటే నాలుగువేల మంది విద్యార్థులకు మాత్రమే, అంటే సగం కంటే తక్కువ మందికి మాత్రమే వచ్చింది. మీరు యివ్వలేదని నేను అనడం లేదు. మీరు యిచ్చింది ఏ మేరకు కూడా సరిపోలేదు. దరఖాస్తు చేసిన వారందరూ స్కాలర్‌షిప్ పొందలేని పరిస్థితి వుంది. ఈ విషయాలన్నింటిని గురించి ఆలోచించవలసిన అవసరం వుందా, లేదా? మన చట్టసభలో వున్న కొంతమంది మిత్రులు వెనుకబడిన వర్గాలకు సంబంధించిన వారు వేసిన వోట్లతో యిక్కడకు రావడం జరిగింది. వెనుకబడిన తరగతులకు చెందిన 52 శాతం పబ్లిక్‌ను తరువాత విస్మరించడం జరుగుతోంది. మరలా ఎన్నికల టైమ్ రాగానే ముందుగా గుర్తు వచ్చేది ఎవరయ్యా అంటే వెనుకబడిన వర్గాల వారే. వెనుకబడిన వర్గాలను బాగా మచ్చిక చేసుకొని వీరిని దువ్వే కార్యక్రమంలో పాలకవర్గం వుంటోంది. ఇది అన్ని రకాలుగా క్షమించరాని విషయంగా వుంది. దీన్ని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. వీరికి సంబంధించి ఆదరణ క్రింద రు. 680 కోట్లు ఖర్చు చేసి '',తరతరాలుగా చిన్న చిన్న వృత్తులు చేసుకొని జీవించే వారిని మేము ఉద్ధరిస్తాము. మీ జీవన విధానం మెరుగుపడుతుంది. మీ జీవనమార్గం మరొకరకంగా సాగుతుంది. కొత్త యుగంలో, స్వర్ణాంధ్రలో అడుగుపెట్టండి. విజన్ 2020 చూడబోతున్నారు'' అన్నారు. రు. 680 కోట్లు కేటాయించారు కదా, నిజంగానే అలా చేస్తారని మేమంతా అనుకున్నాము. తీరా చూస్తే యిప్పటివరకు ఖర్చు చేసింది ఎంత అంటే , 1998 నుండి యిప్పటివరకు రు. 138 కోట్ల 40 లక్షలు మాత్రమే. ఆ డబ్బు ఖర్చు చేసి 10 లక్షల మందికి పనిముట్లు యిస్తామని అన్నారు. కానీ యిచ్చింది 5 లక్షల 40 వేల మందికి మాత్రమే. ఇచ్చిన పనిముట్లు కూడా స్వర్ణాంధ్ర తీసుకురావడానికో, విజన్ 2020 వైపు పయనించడానికో పనికివచ్చేవి మాత్రం కాదు. కల్లు గీసే వారికి ఒక మోకు, రెండు మొండి కత్తులు యిచ్చారు. గొర్రెలు కాసుకునే వారికి మందు లేదు. సైకిల్ గంట కొట్టుకుంటూ గొర్రెలు కాసుకుంటాడు కాబట్టి సైకిలు, రెండు పాల డబ్బాలు యిచ్చారు. వృత్తిని వెక్కిరించే విధంగా వున్నాయి ఆదరణ క్రింద యిచ్చే పనిముట్లు. దీనిలో మోసం జరిగిందని చెబితే, మోసానికి సంబంధించి నిజమేనని ప్రభుత్వం ఒప్పుకుంది. స్వయంగా ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. వీరికి ఉపయోగపడడం లేదని ఒప్పుకోవడం జరిగింది. ఈ రకంగా అధ్వాన్న పరిస్థితి వుంది. ఈ రకంగా ఎంతకాలం వీరిని మభ్యపెట్టగలం అనేది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది.

విశ్వవిద్యాలయ గ్రాంట్స్‌కు సంబంధించి రు. 11 కోట్లు వీరికి కేటాయిస్తామని చెప్పి చేయలేదు. కాగితం మీదనే వున్నాయి తప్ప వారికి చేరలేదు. 2001 - 2002 సంవత్సరానికి సంబంధించి రు. 6.81 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇచ్చినప్పుడు కదా వారికి లాభం ఒనకూడేది. మాటలు కోటలు దాటతాయి కానీ డబ్బు మాత్రం ట్రెజరీ నుండి ఒక్క పైస కూడా బయటకు పోదు. అక్కడే గట్టిగా వుంటుంది. కేటాయింపులు ఈ రకంగా వుంటున్నాయి. ప్రభుత్వం ఈ విషయం ఆలోచించాలి. మనం రోజూ పారదర్శకత గురించి చెబుతున్నాము. ప్రజలు వాచ్ చేస్తున్నారని అంటున్నాము. ప్రజలు ఎటువైపు ఆలోచిస్తున్నట్లు? 2000 - 2001 సంవత్సరంలో రు. 50 లక్షలు కేటాయించారు, విద్యార్థులకు సప్లయ్ చేసే పుస్తకాల కోసం . వారు డబ్బు అందలేదని అంటున్నారు. ప్రింటింగ్ ప్రెస్ పరిస్థితి చూస్తే అది దివాలాలో వుంది. ఈ సంవత్సరం కేటాయింపే తక్కువ అనుకుంటూ వుంటే 2001 -2002 సంవత్సరంలో కూడా రు. 50 లక్షలే కేటాయించారు. వీరికి సంబంధించి 2001-2002 సంవత్సరంలో కొత్త హాస్టల్స్ మాట లేనేలేదు. మరొకవైపు పిఏసి వారు వీరిని పిలిచి 2000-2001 సంవత్సరపు వివరాలను అడుగుతే , వారి బడ్జెట్ గురించి రు . 115 కోట్లు అని చెప్పారు. అణగారిన వర్గాల వారి పిల్లలు చదువుకునే హాస్టల్స్ అద్దె భవనాల్లో ఏరకమైన సౌకర్యాలు లేకుండా వుంటున్నాయి. వారు అనేక వెతలకు, యిబ్బందులకు గురియగుచున్నారు. వీరి గురించి ఏమయినా ఖర్చు చేశారా అంటే ఒక్క రూపాయి కూడా ప్లాన్ బడ్జెట్‌లో విడుదల కాలేదు. నాన్‌ప్లాన్‌కు సంబంధించి ఆఖరి క్వార్టర్ యింకా విడుదల కాలేదు. ఇంత దయనీయ పరిస్థితి వున్నందుకు ఈ ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాలి. ఇదేదీ ఆలోచించకుండా వారికి ఏదేదో చేస్తామంటే, ఎలా చేస్తారో అర్థం కాదు.

ఇప్పుడే మిత్రులు చెప్పినట్లుగా' పుట్టుస్వామి కమిషన్' వేశారు . నిజమే అనుకున్నాము. ప్రభుత్వానికి అంచనా దొరకడం లేదు. వెనుకబడిన వర్గాల వారు ఎంతమంది వున్నారో తెలీడం లేదు. నివేదిక వచ్చాక మంచి ప్లాన్ ఆలోచిస్తారని అనుకున్నాము. పోయిన సంవత్సరం కూడా ఎక్స్‌టెన్షన్ తీసుకున్నారు, యిప్పటికి ఏడు సంవత్సరాలు అయింది. ఒక్క చిన్న రికమండేషన్ కూడా చేయలేదు. వెనుకబడిన వర్గాలకు సంబంధించిన వారి బాగోగుల గురించి ప్రభుత్వం ఎప్పుడు ఆలోచిస్తుంది? ఆ నివేదిక ఎప్పుడు వస్తుంది? అర్థం కాని పరిస్థితి వుంది. దీని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా, లేదా? వెనుకబడిన వర్గాలకు చెందిన జనాభాలోని మెజారిటీ ప్రజలను గురించి మనం చర్చించాము. వారే చేనేత కార్మికులు. వారి పరిస్థితి అరణ్య రోదనగా వుంది. అరణ్యంలో రోదిస్తే పెద్దపులులు తింటాయి. ఇక్కడ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. కేవలం కాగితాలమీదనే కేటాయింపులు వుంటున్నాయి. గొర్రెల పెంపకందార్లకు సంబంధించి వారి జనాభా గణనీయంగా వుంది. మేకలు బాగా లేవని, వాటి బదులు గొర్రెల అభివృద్ధి పథకం అని పెట్టి, రు. 83 కోట్లు గత సంవత్సరం కేటాయించారు. ఆ యొక్క రు. 83 కోట్లు వస్తాయేమో, గొర్రెలు కొనుక్కోని బాగుపడతారని మేమంతా అనుకున్నాము. తీరా చూస్తే ఆ రకంగా జరగలేదు. నేను వున్న జిల్లా కదా అని ముందుగా నల్గొండ జిల్లా గురించి కనుక్కున్నాను. రు. 10 కోట్లు మాత్రమే రాష్ట్రానికంతటికి విడుదల చేస్తారట. మ న జిల్లాకు కూడా ఎంతో కొంత రావచ్చునని అన్నారు. ఏ ఒక్క లబ్దిదారునికి కూడా ఈ పథకం క్రింద గొర్రెలను యివ్వలేని నిస్సహాయ పరిస్థితిలో ఈ ప్రభుత్వం వుంది. ఎంత మోసగిస్తోంది? కసాయివాడు గొర్రెల గొంతులు కోస్తే, ఈ ప్రభుత్వం గొర్రెల పెంపకందార్ల గొంతులను కోస్తున్నది. అంతే తప్ప పైసా విడుదల చేయలేని పరిస్థితి వుంది.

గీత కార్మికుల విషయం మనవి చేస్తాను. సంబంధిత మంత్రిగారు సభలో లేరు. వారు ఎంతో కాలం పోరాటం చేసి సాధించిన హక్కు ఎక్స్‌గ్రేషియా. దీని క్రింద కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. కానీ వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించకుండా ఎన్నో కేసులు పెండింగ్‌లో వున్నాయి. కోట్ల రూపాయలు చెల్లించవలసి వున్నది. ఆఖరికి వచ్చేవరకు ' ఆపద్బంధు ' క్రింద పెడతామని, దాని నుండి డబ్బు వస్తుందని అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదాల కారణంగా చనిపోయిన వారు సుమారు రెండు వేలమంది దాకా వున్నారు. ప్రభుత్వం ఆపద్బంధులో కలుపుతామని అంటుంది. వీరు పోరాటం చేసి సంపాదించిన హక్కు ఎక్స్‌గ్రేషియా. వీరి వల్ల ప్రభుత్వానికి రెవిన్యూ వస్తోంది. కానీ వీరి పరిస్థితి మాత్రం అరణ్య రోదనగా వుంది. గీత కార్మికులకు సంబంధించి మంత్రిగారు, ప్రభుత్వం ఆలోచించాలి. గీత కార్మికులను ఉద్ధరించడం కోసం గీత ఫెడరేషన్ ఒకటి ఏర్పాటు చేశారు. వారికి ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి దీన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కల్లు గీసే సందర్భంగా ప్రమాదవశాత్తు చేతులు విరిగిన వారికి, చెట్టు మీద నుండి పడి ప్రాణాలు పోగొట్టుకున్న వారికి సహాయం చేయడం కోసం నిర్దేశించిన ఫెడరేషన్ యిది. దానినుండి డబ్బు ఎవరు తీసుకున్నారనేది నిన్న, మొన్న పేపర్లలో వచ్చింది.
రా.7.10

ఒక కోటీ 50 లక్షల రూపాయలను కంచె చేను మేసిన విధంగా స్వాహా చేయడం జరిగింది. గాదె క్రింద పందికొక్కులు గాదెలోని ధాన్యం అంతా తిన్నట్లుగా అధికారులే స్వాహా చేశారు. ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాలి. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాలి. ఈ విషయం నేను చెప్పడం కాదు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన వారు వివరాలతో సహా యిచ్చినట్లుగా చెప్పారు. ఏ రకంగా ప్రజాధనం దుర్వినియోగం అయిందనేది వారు చెప్పడం జరిగింది. ఎటువంటి పక్షపాత ధోరణి అవలంబించడం జరిగిందో కూడా వారు చెప్పారు. కానీ దాన్ని గురించి పట్టించుకున్న వారే లేరు.

రజకుల విషయం తీసుకుందాం . వీరు చాలా పేదవారు. బట్టలు ఉతకడం వల్ల వీరు అనేక జబ్బులకు గురియై , మందులకు నోచుకోక చనిపోతున్న దయనీయ పరిస్థితి వుంది. వారికి ప్రభుత్వం 2000-2001 సంవత్సరానికి సంబంధించి కేటాయింపులు ఏమీ చేయలేదు. 2001-2002 సంవత్సరానికి సంబంధించి రు. 1 కోటి 71 లక్షలు యిస్తుందట. ఏరకంగా

యిస్తారనేది చెప్పలేదు. ఇప్పటివరకు అసంపూర్తిగా వున్న దోభీఘాటాలను పూర్తి చేయలేదు. గ్రామ పంచాయతీలకు, మునిసిపాలిటీలకు ప్రభుత్వం డైరెక్షన్ యివ్వవలసిన అవసరం వుంది. వారికి నీరు లేదు. బట్టలు ఉతకడానికి సౌకర్యాలు లేవు. బట్టలు తెల్లగా వుతక్కపోతే దొరలు వూరుకోరు. కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల వారు రజకులను వెలి వేసిన చరిత్ర ఆంధ్రదేశంలో వుంది. ఎన్నో వెతలకు గురి అవుతున్న వీరిని పట్టించుకోవడం లేదు ప్రభుత్వం .

నాయి బ్రాహ్మలకు సంబంధించి 2000-2001 సంవత్సరానికి రు. 72 లకక్షలు కేటాయించారే గాని ఒక్క బుడ్డ పైసా కూడా ఖర్చు చేయలేదు. జుట్టు కత్తిరించుకుని బ్రతికే వీరికి మీరు సాలీనా రు. 2,500 పన్ను వేస్తున్నారు. ఇది ఎంత లజ్జాకరమైన పరిస్థితో ఆలోచించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వీరు యిచ్చింది లేదు కానీ, జుట్టు కత్తిరించినందుకు సంవత్సరానికి రు. 2500 కట్టాలట. ఇంతకంటే బాధ్యతా రాహిత్యం ఏమయినా వుందా? సమాజంలో గణనీయమైన సంఖ్యలో వున్న బిసిలు అనేక సామాజిక అవమానాలకు, బాధలకు గురి అవుతున్నారు. వీరి గురించి ఆలోచించవలసిన అవసరం వుందా, లేదా అనేది చెప్పవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వృత్తిపన్ను పేరుతో వీరు కడుతున్నారు, కావాలంటే వివరణ యిస్తాను. దీన్ని గురించి పరిశీలన చేయవలసిందిగా కోరాము. ఇంతకుముందు శాసనసభలో కూడా చెప్పాను. రికార్డ్స్ వెరిఫై చేయండి. మంత్రిగారు పరిశీలన చేస్తామని అన్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వుంది. బిసిలు ఎంతో ఆందోళనతో వున్నారు. వంటగదిలో కరివేపాకుకు ఎంత ప్రాధాన్యత వుంటుందో, సమాజంలో బిసిలకు కూడా అంతే ప్రాధాన్యత వుంటోంది. కరివేపాకు లేకపోతే అమ్మ వంట చేయదు. తక్కువగా వుంటే బాధపడుతుంది. కానీ తినేటప్పుడు ఏరివేస్తారు. అదే విధంగా ఎన్నికలప్పుడు మాత్రమే వీరిని గురించి ఆలోచిస్తారు. కానీ ఆ తరువాత వారు జ్ఞాపకం రాని పరిస్థితి వుంది. చరిత్ర వాస్తవాలు చెప్పే రోజు వస్తుంది. చరిత్ర ప్రశ్నించే రోజు వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరువవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, యస్సిల పరిస్థితి చూద్దాము. యస్సిలను గురించి కూడా మిత్రులు చెప్పారు. యస్సిలు ఈ సమాజాన్ని సుందరవనంగా తీర్చిదిద్దడం కోసం శ్రమిస్తున్నారు. వారే ఛండాలులుగా పిలువబడుతున్నారు. వీరికి ఎన్నో రకాల సామాజిక అవమానాలు ఎదురవుతున్నాయి. వీటికి సంబంధించి ' జస్టిస్ పున్నయ్య కమిషన్' కొన్ని వందల స్పెసిఫిక్ ఉదంతాలను చెప్పింది. అవి పత్రికల్లో కూడా వచ్చాయి. వాటికి సంబంధించి ప్రభుత్వం వెంటనే రియాక్ట్ కావలసిన అవసరం వుంది. గత ప్రభుత్వాలను విమర్శించడం సబబు కాదు. వారిని విమర్శించి మీరు అధికారంలోకి వచ్చారు. మీరు ఏమి చేస్తున్నారు? జస్టిస్ పున్నయ్య గారు స్పెసిఫిక్ ఉదంతాలు చెప్పినా అందులో ఏ ఒక్కరినయినా మీరు శిక్షించారా? దళితులకు న్యాయం జరగడం కోసం చట్టపరంగా చర్యలు తీసుకున్నారా అని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రభుత్వం వారి ఉద్ధరణే తన ప్రధాన కర్తవ్యమని అంటూ వుంటుంది. ఏమి వుద్ధరిస్తున్నారు మీరు? వారిని దేవాలయాలకు రానివ్వడం లేదు. సమాజంలో ఎక్కడో దూరంగా వారికి ఇళ్లస్థలాలు యిస్తున్నారు. సోదరుడు బైరెడ్డి రాజశేఖర రెడ్డి రాయలసీమలో యింకా రెండు గ్లాసుల సిస్టం వున్నట్లుగా చెప్పాడు. ఇంకా అనేక విషయాలు జస్టిస్ పున్నయ్య కమిషన్ చెప్పింది. ఇంకా ఎంతకాలం కొనసాగుతుంది ఈ రెండు గ్లాసుల విధానం? ఎందుకు అపహాశ్యం చేస్తారు ఈ దళితులను? ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం వుందా, లేదా? వీరి అభివృద్ధికి సంబంధించి నేను మా జిల్లాను ఉదాహరణగా చెప్పగలను. 1997-98 సంవత్సరంలో నల్గొండ జిల్లాలోని యస్సి కార్పొరేషన్కు రు. 75 లక్షలు , నిర్వహణకు, యస్సిలను బాగుచేయడానికి కలిపి యిచ్చారు. 1998-99 సంవత్సరంలో రు. 45 లక్షలే యిచ్చారు. 1999-2000 సంవత్సరంలో , 2000-2001 సంవత్సరంలో సింగిల్ నయాపైస కూడా యివ్వలేదు. వాస్తవమా, కాదా? వాస్తవాలు వినడానికి వెగటుగా వుంటాయి. దళితులను ఉద్ధరిస్తున్న తీరును అర్థం చేసుకోండి. పెద్దలు హోం మంత్రిగారు సభలో వున్నారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు లేరు.

సోషల్ వెల్ఫేర్ పద్దులకు సంబంధించి డబ్బు ట్రెజరీలో ఆగదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిస్తుంది, మీరు యిబ్బందిపడవలసిన అవసరం లేదు. దానికి సంబంధించిన జీవో యంయస్ నం . 88 ని మీరు ఎందుకు ఎబెయన్స్‌లో పెట్టారు? అందువల్ల దళిత విద్యార్థులు అనేక చిక్కుల్లో పడవలసి వస్తోంది. వారి మీద మీకు ప్రేమ వుంది. ఎటువంటి ప్రేమ అంటే సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. ఎందుకు జీవో ఎబెయన్స్‌లో పెట్టారో కారణాలు చెప్పవలసిన అవసరం వుంది. యస్‌సిలకు సంబంధించి ముందడుగు పేరుతో యిస్తామని అంటున్నారు. ఆ ముందడుగు ఎక్కడికి పోయిందో గాని యింతవరకు కనబడలేదు. లబ్దిదారులు లేరు. ఎప్పటివరకు యిస్తారో తేదీ అయినా ప్రకటించండి. ముందడుగు క్రింద లబ్దిదారులను గుర్తించారా? దళితులకు సంబంధించి ఈరకంగా మోసం చేయకండి అని తమ ద్వారా కోరుతున్నాను.

గృహ నిర్మాణానికి సంబంధించి రామారావు గారు పక్కా గృహనిర్మాణం ప్రవేశపెట్టినట్లుగా చెబుతారు. మీ కేటాయింపులు చూసినట్లయితే గత సంవత్సరం రు. 404.4 కోట్లు కేటాయించారు. తమరు ఖర్చు చేసింది మాత్రం రు. 225.24 కోట్లు మాత్రమే . ఇదంతా పేపర్ మీద ఖర్చే. నా నియోజకవర్గంలో ఇల్లు కట్టిన వాడికి డబ్బు యివ్వకపోతే చెప్పులు అరిగిపోయేలా తిరుగుతున్నాడు. మంత్రిగారు విజిట్ చేస్తానంటే చూపించడానికి నేను సిద్ధంగా వున్నాను. కేటాయింపులతో ప్రజలను మోసం చేయకండి, యిబ్బంది పెట్టకండి. దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎంఎల్‌ఏలతో, ఆఫ్ ది రికార్డ్ యిల్లు కట్టిన తరువాత కానీ డబ్బు రాదని అధికారులు చెబుతున్నారు. వీరిని మభ్యపెట్టడానికి మీరు చూస్తున్నారు. ఇవన్నీ ఆలోచించకపోతే ప్రజలు మనలను క్షమిస్తారా? మైనారిటీస్‌కు సంబంధించి , నా నియోజకవర్గంలో జరిగిన యిన్సిడెంట్ చెబుతాను. మైనారిటీస్‌కు షాదీకానా కోసం రు. 7 లక్షలు యిచ్చారు. ఇంకా ఫ్లోరింగ్, రోడ్ కొన్ని పనులు చేయవలసి వుంది. ఇంకా రు. 3 లక్షల వరకు అవసరం అవుతుంది. జిల్లా కలెక్టర్ గారికి ఒకటికి పది సార్లు చెప్పాము. మైనారిటీస్ షాదీకానా అంటూ పేపర్లలో పెద్ద ఫోటోలతో వస్తూ వుంటుంది. మంత్రిగారికి చెబితే చేస్తామంటారు. ఇప్పటికైనా డబ్బు కేటాయించి పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు గారు నక్రెకల్ వచ్చారు. ఆయన సభలోనే అందరిముందు ప్రకటించారు ' మీ అందరికీ ఉర్దూ మీడియం స్కూల్ యిస్తున్నాను, పొండి ' అన్నారు. అది ఎక్కడికి పోయిందో కాగితం మీద కూడా దొరకడం లేదు. గత బడ్జెట్ లో చెప్పాను. ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాను. మీరు చెప్పిన మాట మీరు నిలబెట్టుకోండి. మేము మాట్లాడితే నెగిటివ్‌గా కనబడుతుంది.
రా.7.20

మీరు శంకరులుకాదు వాగ్దానం చేస్తే మరచిపోవడానికి, మీరు చంద్రబాబునాయుడుఅని అన్నాను. అది ఏమయ్యిందో ఇప్పటి వరకూ అర్థం కాలేదు. దాని స్వరూపం రాలేదని ఆలోచించాలి. మహిళల పరిస్థితి పెద్దలు హోమ్ మినిస్టర్‌గారు వినాలి. మాదంతా అరణ్యరోదనా? నూటికి సగం మంది మహిళలు మీద హింస రోజురోజుకూ పెరిగిపోతోంది. వీటిని ఎలా నిరోధిస్తారు? అలా చేయకుంటే మొత్తం చరిత్ర మనలను క్షమించదు. మనం రోజు రోజూ పారదర్శకతఅని అంటున్నాము. మహిళలు కొంత మందిని కూర్చోబెడితే వారికి లాభం జరగదు. వారికి సంబంధించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇక అంగన్‌వాడీ సమస్య గురించి చెబుతాను. భారత ప్రభుత్వం ఇస్తోంది. వారు ఇచ్చే డబ్బు మనం ఇస్తున్నాము. కొద్దోగొప్పో మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి ఇబ్బందిపెడుతున్నారని అంటే, వారిని గుర్రాలతో తొక్కించాము. లాఠీచార్జ్ చేయించాము. అనేక ఇబ్బందులు పెట్టించాము. గౌరవ హోమ్ మినిస్టర్‌గారికి ఈ విషయం తెలుసు. బడ్జెట్‌ని కంట్రోల్ చేయమనండి. వారంతా తమ డబ్బు తమకు రావడానికి చూడమని అన్నారు. ఈ విషయాన్ని ఆలోచించమనండి. వారివి వారికి ఇప్పించండి.

తెనాలిలో జరిగిన సంఘటన ఇది. 17 సంవత్సరాల యు.సుజాతని కిడ్నాప్ చేశారు. ఏమయ్యిందో తెలియదు. ఎక్కడుందో తెలియదు. విశాఖపట్టణం జిల్లా చింతపల్లి సమీపంలో కె.డిపేట అక్కడ యాసిడ్ పోసిన సంఘటన హోమ్ మినిస్టర్‌గారికి చెప్పాము. వారు ఇనీషియేట్ తీసుకుని అక్కడకి వచ్చారు. అది కూడా కార్యరూపం దాల్చలేదు. దానికి కొన్ని

ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. కనీసం మెడికల్ ఫెసిలిటి సక్రమమయిన పద్ధతిలో ఇప్పించండి. దానికి కూడా ఇబ్బందులు పెడుతున్నారు. మహిళలకు సంబంధించి అనేక రకాల సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా దళితులు అనేక రకాల అవమానాలకు గురవుతున్నారు. కులం పేరుతో బూతు మాటలతో వారిని అబ్యూజ్ చేస్తున్నారు. దానిని పట్టించుకునే నాధుడు లేరు. ఇది ఆలోచించకపోతే, ఏ విధంగానూ చరిత్ర క్షమించదు. ఇప్పుడున్న పరిస్థితిలో ప్రభుత్వం అన్ని రకాలుగా ఒక విషన్ ఉందని చెబుతోంది. ఆ విషయంలో ముందుకు పోవాలంటే, ముఖ్యంగా అది 20 సంవత్సరాల కోసం పెడతారో, ఒక్క సంవత్సరం కోసమో ఆలోచించమనండి. ఎప్పటికప్పుడు మానిటరి చేయమనండి. స్ట్రీమ్‌లైన్ చేస్తామన్నారు. వీరి మీద జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు చూడమనండి. అభివృద్ధి కోసం చూడమనండి.

ఈ విషయంలో పాజిటివ్‌గా స్పందించి బడ్జట్ అలొకేషన్, మిగతా విషయాలు ఆలోచించాలని కోరుతున్నాను. మరొక ముఖ్యమయిన విషయం . ఎస్‌సిలకు సంబంధించి రెసిడెన్షియల్ , ఆశ్రమ పాఠశాలలు పెట్టారు. అందులో 70 శాతం అడ్మిషన్స్ ఉన్నాయి. అక్కడొక మహాతల్లి రంజీవిఆచార్య ఉన్నారు. మొత్తం రు.80 లక్షల కుంభకోణం ఉందని అన్నారు. ఆ కారణంగా మంత్రిగారు ఒక ఆర్డర్ వేశారు. అది సరిగ్గా లేదని ఆమె దానిని కూడా ఖాతరు చేయలేదు. మంత్రిగారు దానికి వైస్‌ఛైర్మన్, ఆవిడ ఛైర్మన్. ఈ పరిస్థితిలో దళితులకు సంబంధించి ఏమి ఆలోచిస్తాము. దళితుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు. రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించి అన్ని పోస్టులు భర్తీ చేయాలి. బడికి పోదాంరా, చదువుకుందాంరా మొదలయినవి అన్నీ చేసే ముందు మన రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈ పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదు.

డబ్బు మిగులుతోంది. అంతా పూజ చేసే పరిస్థితి ఉండరాదు. డబ్బు ఎందుకు మిగులుతోంది. దళితులను తగిన విధంగా ఆదుకోవడం లేదు. ఈ విషయంలో స్పందించాలి. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్.ఎమ్. జియాఉద్దీన్ (గుంటూరు-1) : అధ్యక్షా, ఈ రోజు మైనారిటి వెల్ఫేర్ గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మైనారిటీల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈనాడు ప్రజల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా జన్మభూమి స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకోసం వినూత్న పథకాలను మైనారిటీల సంక్షేమం కోసం రోషణీ మొదలగు పథకాలను ప్రవేశపెట్టారు. ఈనాడు రాష్ట్రంలో ఉర్దూని రెండవ అధికార భాషగా దాదాపు 12 జిల్లాల్లో అమలుచేయడం జరిగింది. మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించిన గ్రాంట్ గతంలో రు.50 కోట్ల నుండి రు. 80 కోట్లకు పెంచడం జరిగింది. ఈ బడ్జట్‌లో రు.35 కోట్లు మంజూరు చేయడం జరిగింది. మైనారిటీల సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కోసం బడ్జట్ శాంక్షన్ చేస్తున్నారు. కానీ అమలుచేయడంలో కొంత లోపం జరుగుతోంది.

ఈ బడ్జట్‌ను కనీసం ఈ కార్యక్రమాలన్నీ పూర్తి చేయడం కోసం రు. 100 కోట్లకు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో దాదాపు 2,000 మందికి పైగా ఉర్దూ టీచర్లకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. మసీదులు మరమ్మత్తులు చేయడం కోసం కేటాయించిన రు. 1.00 కోటి, దానిని రు.5.00 కోట్లకు పెంచడం జరిగింది. ఒక్కో మసీదుకి రు.35,000లతో మరమ్మత్తులుచేయడం కోసం మంజూరు చేస్తున్నారు. ఆ గ్రాంటును కనీసం రు.50,000లకు పెంచితే బాగుంటుంది. మైనారిటి విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరుగుతోంది.

ఈనాడు రాష్ట్రంలో దాదాపు 304 ఉర్దూ షాదీఖానాలు నెలకొల్పడం జరిగింది. ఈ ప్రభుత్వం రు.25కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకూ 101 షాదీఖానాలు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన షాదీఖానాలు సగం నిర్మాణంలోనే

ఆగిపోయాయి. వాటి నిర్మాణం కూడా పూర్తి అవ్వాలంటే, కనీసం రు. 15.00 కోట్లు మంజూరు చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు రాష్ట్రంలో ఉర్దూ మీడియంలో 4 రెసిడెన్షియల్ స్కూల్స్, 4 జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. మైనారిటీల కోసం 3 పాలిటెక్నిక్ కాలేజీలు, 4 ఐటిఐ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు హైదరాబాదులో మౌలానా అబ్దుల్ కలాంఆజాద్ యూనివర్సిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు మైనారిటీల కోసం బిఇడి కాలేజీలు, మెడికల్ కాలేజీలు మంజూరు చేయడం జరిగింది. మైనారిటి మహిళల కోసం ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రవేశపెట్టడం జరిగింది. ఉర్దూ తెలిసిన వ్యక్తులను అధికార భాషా సంఘంలో సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతోంది.

రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం దాదాపు 12 జిల్లాల్లో మైనారిటి వెల్ఫేర్ ఆఫీసులను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో వీరి సంక్షేమం కోసం, వీరి సమస్యల పరిష్కారం కోసం మైనారిటి వెల్ఫేర్ కమిటికి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో నిర్మించే పక్కా గృహాల నుండి మైనారిటీ వర్గాల కోసం ప్రత్యేకంగా 20 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఈనాడు భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ముఖ్యమంత్రి కూడా ఈ మైనారిటీల అభివృద్ధి కోసం ఇన్ని కార్యక్రమాలు చేయలేదు. గత 40 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల కోసం చేయని అభివృద్ధి కార్యక్రమాలు ఈనాడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మైనారిటీల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది.

రా. 7.30

ఈనాడు మైనారిటీ సోదరులు శ్రీ చంద్రబాబునాయుడుగారికి , తెలుగుదేశం పార్టీకి ఎంతో ఋణపడి వుంటారు . ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అట్టడుగువర్గాలకు – ఎస్సి, ఎస్టి, బిసి. , మైనారిటీల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం పాటుపడుతున్నదని తెలియచేసుకుంటున్నాను . ఈనాడు మైనారిటీలను అభివృద్ధి చేసిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే దక్కుతుంది . తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని మీకు తెలియచేసుకుంటున్నాను . ఈనాడు మైనారిటీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేసినందుకు చంద్రబాబునాయుడుగారికి, మైనారిటీ సోదరుల తరపున నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను . భారతదేశంలో, ఏరాష్ట్రంలో లేని విధంగా ఈనాడు మన రాష్ట్రంలో, మా ప్రభుత్వం ముస్లింల మతసంబంధమైన విషయంలో కూడా ఎంతో అభివృద్ధిచేశారు . హజ్ ఏర్పాట్లు చేశారు . దేశంలో వున్న వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు ప్రతిసంవత్సరం మక్కా, సౌదీ అరేబియా వెళ్లుతుంటారు . హజ్ యాత్రికుల సౌకర్యం కోసం అన్ని సౌకర్యాలు కల్పించడానికి మన ప్రభుత్వం 10 కోట్లుతో ఏర్పాటుచేయడం జరిగింది . ఈనాడు 2001 సంవత్సరంలో మొన్న వెళ్లే హజ్ యాత్రికుల సౌకర్యం కోసం – హైదరాబాదులోని హజ్ యాత్రికులకోసం 50 లక్షల రూపాయలు ఖర్చుచేయడం జరిగింది .

శ్రీ డి .ఎస్ . రెడ్యానాయక్ : ఉర్దూలో మాట్లాడండి?

శ్రీ జియావుద్దీన్ : అధ్యక్షా, నేను లౌకిక ప్రజాస్వామ్య దేశంలో, భారతదేశ వాసిని . ★★• నేను ఉర్దూలో మాట్లాడడానికి .....

(Interruption by Sri Syed Sajjad)

• Expunged as ordered by the Chair.

ఛైర్మన్ ః మెంబర్సు కు బాధ కలిగించేటట్లు మాట్లాడవద్దు ....

శ్రీ సయ్యద్ సద్జాద్ ః ఎక్సుపంజ్ కరో ....

ఛైర్మన్ ః ఆ పదా లు రికార్డ్సు నుంచి తీయబడింది .....

శ్రీ జియావుద్దిన్ః నాకు వేరే ఉద్దేశ్యం కాదు . నా మాతృభాష తెలుగు . మాది తెలుగుదేశం . తెలుగు గడ్డ మీద పుట్టాను . తెలుగు బిడ్డను.....నేను వేరే ఉద్దేశ్యంతో మాట్లాడడం లేదు . మామూలుగా ...

శ్రీ సయ్యద్ సజ్జాద్ ః స్పీకర్ సార్ ....

ఛైర్మన్ ః ఇట్ ఈజ్ ఆల్‌రెడి ఎక్సుపంజ్డ్ – సజ్జాద్‌గారూ రికార్డు నుంచి తీసివేశాను ..

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సార్, భాష అనేది ఒక వ్యక్తియొక్క భావాన్ని తెలియచేస్తుంది . తనయొక్క భాషలో మాట్లాడతాను అనుకుంటె, తెలుగులో ఈజీగా ఎక్సుప్రెస్‌చేస్తాను అనే ఉద్దేశ్యం తప్ప ఇంకొకటి కాదు . దానిని వక్రీకరించి ఇంకోరకంగా మాట్లాడడం బాగాలేదు . ఉర్దూ పాకిస్తాన్‌లో పుట్టలేదు . మనదేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో పుట్టింది . ఎవ్రివేర్ ...

సయ్యద్ సజ్జాద్ ః స్పీకర్‌సార్ .....

డా . వై .ఎస్ .రాజశేఖరరెడ్డి ః సభ్యుడు మాట్లాడినప్పుడు అది భావం ఎట్లా వచ్చిందంటె, నేని ఇక్కడ తెలుగు మాట్లాడతాను . ఇది భారతదేశం . ఉర్దూ మాట్లాడడం లేదు . అనే పద్ధతిలో మాట్లాడారు . ఇది చాలా తప్పు అధ్యక్షా – చాలా తప్పు . ఈ దేశంలో ఉర్దూ మాట్లాడేవారందరూ పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన వారు కాదు . The Member has to withdraw as to what he has said in the best interests of tradition

ఛైర్మన్ ః ఆల్‌రెడి రిమూవ్డ్ .

డా . వై . ఎస్ . రాజశేఖరరెడ్డి ః ఆయన తెలుగులో మాట్లాడవచ్చు .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః స్పీకర్‌సార్, ఇది లాంగ్వేజికి సంబంధించిన సమస్య తప్ప ఇంకొకటి కాదు . భావం అనేది ఒక్కటే . మొత్తం ప్రపంచంలో అత్యధికులు మాట్లాడుతున్న భాష మనదేశంలో పుట్టింది అధ్యక్షా . ఈ గడ్డ మీద పుట్టింది . It is our language. We are proud to say that it is our language. We love Urdu language.

శ్రీ ఎం . ధర్మారావు(హనుమకొండ) ః నాకు అవకాశం ఇవ్వండి? ....

SRI T.DEVENDER GOUD: In what way he is concerned? సభ్యుడు తనకు వచ్చిన భాషలో మాట్లాడతారు . ఆ భావం ఎక్సుప్రెసేచేయడం ఇబ్బంధి వుంటుంది . తెలుగులో ఫ్రీగా మాట్లాడగలుగుతాను అనే భావన

–What is a language? It is nothing but communication. The Member can communicate better in Telugu language when compared to Urdu language. దానిని వక్రీకరించి, ఆ విధంగా అనవసరంగా ఇబ్బంధి పెట్టవద్దు .

డా . వై .ఎస్ .రాజశేఖరరెడ్డి : శ్రీ దేవేందర్ గౌడుగారు మాట్లాడిన దానికి నేను అభ్యంతరం చెప్పడం లేదు . కాని, మాతృభాష తెలుగు, నేను మహ్మదీయుడనైనా తెలుగులోనే మాట్లాడతాను అన్నారు . అభ్యంతరం లేదు . I really agree with what Sri Devender Goud has said. Perfectly alright. కాని, నేను ఇక్కడ ఉర్దూ మాట్లాడలేను ఎందుకంటె, ★★-- అని మాట్లాడడం, ఈ దే శంలో ఉర్దూ మాట్లాడేవారు అందరిని అగౌరవపరచినట్లు అవుతుంది . ఉర్దూ భారతదేశంలో పుట్టింది . ప్రతి ఒక్కరూ భారతీయుడు కాదు అనడానికి వీలు లేదు . Member will have to categorically withdraw as to what he has said in the best intereste of the tradition and seculariam . రికార్డుల నుంచి తొలగించండి? మెంబరు విత్‌డ్రా చేసుకుంటె బాగుంటుంది .

**రా.7.40**

CHAIRMAN: I have already expunged from the records. జియావుద్దీన్‌గారు మీరు మాట్లాడండి.

శ్రీ డి.శ్రీనివాస్ : ఒక నిమిషం సార్.....

ఛైర్మన్ : కూర్చోండి..

SRI D.SRINIVAS: This is a very sensitive issue. హోంమినిస్టర్‌గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. I am coming to the point. Kindly hear me.

CHAIRMAN: Please resume your seat.

శ్రీ డి. శ్రీనివాస్ : దయచేసి వినండి సార్ .హోమ్ మినిస్టర్‌గారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ హౌజ్‌లో ఏది మాట్లాడినా, that will go into the records. మనం ఏ భావంతో మాట్లాడుతున్నామో విశ్లేషించుకోవడానికి అవకాశం ఉండదు. That goes into the records. ఆయన సదుద్దేశ్యంతోనే అని ఉండవచ్చు. దురుద్దేశ్యంతో అనకపోయి ఉండవచ్చు. ఉర్దూ భాషను కేవలం ముస్లింలే మాట్లాడరు. మిగతా ప్రజలు కూడ మాట్లాడుతారు. కాబట్టి, it is a better tradition, it is a better convention. I request the Hon'ble Member to withdraw the words.

CHAIRMAN: I have already removed those words from the records.

శ్రీ డి. శ్రీనివాస్ : రిమూవ్డ్‌కి , పర్సనల్ విత్‌డ్రాయల్‌కి, there is lot of difference. ప్రజలందరూ విన్నారు సార్. Let him withdraw. మీకు, ఆయనకే వదలివేస్తున్నాను.

CHAIRMAN: I have already removed those words from the records. Now, there is no point in asking him to withdraw those words.

SRI T.DEVENDER GOUD: It is not a question of withdrawal. You please give a chance for our Member. అతను ఏ భావంతో మాట్లాడారో చెప్పుకోనీయండి. అతను ఆ విషయం చెప్పకపోతే, క్లారిటీ లేకుండా పోతుంది. అతను పొరపాటు చేసినట్లు అవుతుంది. Let him first explain. You first give him an opportunity to speak.

CHAIRMAN: What the Member has said, I have already expunged it.

SRI T.DEVENDER GOUD: First of all, let him clarify. You give him an opportunity.

శ్రీ ఎస్.ఎం . జియాపుద్దీన్ : అధ్యక్షా, నేను ఆ ఉద్దేశ్యంతో అనలేదు.

جناب ضیاءالدین- ارے صاحب بٹھو جی- بیٹھےء آپ - آپ بیٹھےء میں بول رہا ہوں- میں بول رہا ہوں سنو-

---شور---

بٹھو جی سجاد صاحب- بیٹھےجی---شور--- اردو ایسا زبان ہے-

جناب دیویندر گوڑ- نہیں نہیں نہیں ان کا مطلب یہ ہیکہ میں اردو میں فری بات نہیں کر سکتا- ہندوستان پاکستان سب جگہ پر اردو میں بات کرتے ہیں- مگر میں اردو میں بات کرنے میں دقت محسوس کرتا ہوں، انکا وہ مطلب کو آپ سمجھنا چاہے -

---شور---

---

ఛైర్మన్ :తెలుగులోచెప్పండి.

جناب ضیاءالدین- اردو بہت میٹھی زبان ہے ادھیکشا- اردو سکینڈ لینگویج ہے صاحب- اسپیکر صاحب میں اردو کے بارے میں بولا تو غلط سمجھ رہے ہیں- اسپیکر صاحب میں بولا سو........ بات کرتا ہوں میں صاحب- ہماری زبان تلگو ہے-

అధ్యక్షా, నేను ఎవరిని కించపరచాలనే ఉద్దేశ్యంతో మాట్లాడలేదు. నేను ఎవరినీ బాధ పెట్టాలనే ఉద్దేశ్యంతో మాట్లాడలేదు. ఈ విషయంలో ఎవరూ బాధపడవలసిన అవసరం లేదు. ఉర్దూ అనేది రెండవ భాష . మన భారతదేశంలోనే కాకుండా,

ప్రపంచంలోనే ఈ భాషకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మన ప్రభుత్వం కూడ ఈ భాషను అభివృద్ధి చేయడం కోసం మన రాష్ట్రంలో 12 జిల్లాల్లో ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తించింది. దాని కోసం 15 కోట్ల రూ.లు మంజూరు చేయడం అయింది.

అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం రోష్నీ పథకాన్ని ప్రవేశపెట్టింది. మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా డైరక్టుగా లోన్స్ ఇవ్వడం, అదే విధంగా ఆదరణ పథకం ప్రవేశపెట్టడం , ఆటోనగర్‌లో షాపింగ్ క్లాంపెక్స్‌లు నిర్మించడం, వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్స్ ఓపెన్ చేయడం, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరుగుతున్నది. ఈ పథకాలన్నీ అమలుచేయడం కోసం గతంలో ఇచ్చిన టోటల్ గ్రాంటు రూ 42 కోట్ల 32 లక్షలు మంజూరు చేసినప్పటికీ, మొత్తం నిధుల్ని విడుదల చేయలేదు. కాబట్టి మంజూరు చేసిన మొత్తాన్ని పూర్తిగా విడుదల చేస్తే బాగుంటుంది. ఈనాడు రాష్ట్రంలో వక్ఫ్‌కు చెందిన 1,45,185 ఎకరాల భూమి ఉండగా, అందులో 84,064 ఎకరాలు కబ్జాకు గురయింది. మిగిలిన 61,121 ఎకరాల భూమిని పరిరక్షించాలి. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకుగాను ఒక ప్రత్యేక కమీషనరేట్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని నేను మీకు తెలియచేసుకొంటున్నాను. వక్ఫ్ బోర్డుకు సంబంధించి 3622 ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. అధ్యక్షా, జిల్లాల్లో వక్ఫ్ ఆస్థుల పరిరక్షణ బాధ్యతను ఒకరో ఇద్దరో ఇన్‌స్పెక్టర్లు నిర్వహిస్తున్నారు. సిబ్బంది కొరత వల్ల వక్ఫ్ ఆస్థులపై సరైన పర్యవేక్షణ లేదు. కాబట్టి సిబ్బందిని పెంచవలసిన అవసరం ఉంది. 1995 నుండి 2000 సంవత్సరం వరకు ఈ మధ్య కాలంలో ప్రభుత్వం దాదాపు 15 కోట్ల రూ.లు వెచ్చించి వక్ఫ్ సంస్థలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అని నేను మీకు తెలియచేసుకొంటున్నాను. అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో 12 జిల్లాల్లో ఉర్దూ భాషను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా గుర్తించబడింది. అదే విధంగా ప్రభుత్వం ఉర్దూ అకాడమిని ఏర్పాటు చేయడం జరిగింది. ఉర్దూ అకాడమి కూడ ఉర్దూ భాషను అభివృద్ధి చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఉర్దూ మీడియం విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం, ఉర్దూ గ్రంథాలయాలకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం, నిరక్షరాస్యతను నిర్మూలించడం కోసం ఓపెన్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షా, ఈనాడు రోష్నీ స్కీమ్‌లో భాగంగా ఉర్దూ అకాడమీ 16 కంప్యూటర్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అట్లాగే ఈనాడు ఉర్దూ భాషను అభివృద్ధి చేయడం కోసం మన ప్రభుత్వం 1999-2000 వ సంవత్సరంలో 1 కోటి 56 లక్షల రూ.లను శాంక్షన్ చేయగా అందులో 1 కోటి 15 లక్షల రూ.లను మంజూరు చేయడం జరిగింది. ఇంకా 39 లక్షల రూ.లు రిలీజ్ చేయవలసి ఉంది. ఆ అమౌంట్‌ను కూడ విడుదల చేస్తే బాగుంటుంది. 2001-02 వ ఆర్థిక సంవత్సరంలో 2 కోట్ల 93 లక్షల రూ.లు శాంక్షన్‌కాగా, అందులో 1 కోటి 85 లక్షల రూ.లు రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా 1 కోటి 28 లక్షల రూ.లు రిలీజ్ చేయవలసి ఉంది ఆ అమౌంట్‌ను రిలీజ్ చేయవలసిన అవసరం ఉంది. ఉర్దూ భాషాభివృద్ధికి కనీసం 10 కోట్ల రూ.లు అయినా మంజూరు చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ బి. రాజయ్య (పరకాల) : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దుల మీద మాట్లాడే భాగ్యం నాకు కలుగచేసినందుకు మీకు నా ్ర పత్యేకమైనటువంటి కృతజ్ఞతాభివందనాలు .

అధ్యక్షా , రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల జనాభా 1991 జనాభా లెక్కల ప్రకారం, 1 కోటి 05 లక్షల 92 వేలు .

అంటే 15.93 శాతం జనాభా ఉంది. అంటే దగ్గరదగ్గరగా 16 శాతం ఉంది. కాబట్టి రాజ్యాంగం ప్రసాదించిన 15 శాతం రిజర్వేషన్ శాతాన్ని 16 శాతానికి పెంచి, రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని నేను ప్రతిపాదిస్తున్నాను.

**రా. 7.50**

ఈ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల జనాభా 1991 జనాభా లెక్కల ప్రకారం ఒక కోటి 5 లక్షల 92 వేలు. అంటే 15.93 శాతం వున్నది ఈ పరిస్థితి ఆలోచిస్తే 16 శాతం ఈ జనాభా లెక్కలలో వున్నటువంటి ఈ కులానికి మన రాజ్యాంగం

ప్రసాదించిన ఈ వరం ఏదైతే వుందో ఈఅది 15 శాతం తోబాటు 16 శాతం రిజర్వేషను కల్పిస్తే బాగుంటుందని నేను ప్రతిపాదిస్తున్నాను. షెడ్యూల్డ్ కులాల సంక్షేమం గురించి ప్రభుత్వం యొక్కలక్ష్యం, విద్యా వ్యాప్తి, అభివృద్ధి, హాస్టల్ , ఉపకార వేతనం షెడ్యూల్డ్ కులాల వారిపై అత్యా చారాల నిర్మూలన, రిజర్వేషను విధానాన్ని అమలు పరచడం, బ్యాక్ లాగ్ పోస్టులను నింపడం, అదే విధంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కొరకు షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సహకార సంస్థలను ఏర్పాటు చేసిన విధానం ఎంతో చక్కనిది. అదే విధంగా షెడ్యూల్డ్ కులాల కొరకు ప్రభుత్వం కేటాయించిన పద్దులు 1996-97 లో రూ. 354.30 కోట్లు అయితే, 2000-02 నాటికి రూ.597.87 కోట్లు మళ్లీ కేటాయించారు. దానిలో రూ. 434. 90 కోట్లు కేవలం విద్య గురించి కేటాయించినందున నేను సాంఘిక సంక్షేమం శాఖ మంత్రి గారిని అభినందిస్తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రి గారు దళితుల మీద వున్న ప్రేమతో వారి దారిద్ర్యాన్ని రూపుమాపాలని, అట్టడుగున వున్న, పేదరికంలో వున్న వారిని ముందుకు తీసుకు రావాలన్న ఉద్దేశ్యంతో మరియు వాళ్లలో అక్షరాస్యతను పెంచాలనీ , వాళ్లు వైజ్ఞానికంగా ముందుకు పోవాలన్న ఉద్దేశ్యంతో ఈ సారి రూ. 434.90 కోట్లు కేటాయించారు. వారిని అభివృద్ధి చేయాలని చూశారు. ఇది ఎంతో ముదావహమయినది. అలాగే మూడవ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు స్కాలర్‌షిప్స్ యిచ్చారు. 1000 గృహాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా 10 వ తరగతి నుంచి మార్చి 2000 వరకు సగటు 54.48 షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు 51.89 శాతం ఉత్తీర్ణులైనారు. అది చూస్తే , స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 36 సంవత్సరాలుగా ఏక ధాటిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను చూసినట్లయితే గతంలో ఆ కులాల వారికి హాస్టల్ వసతులు లేక అట్టడుగున వున్న పల్లె ప్రాంతం పేదరికంలో , అంటరానితనం, వున్నటువంటి ఈ దళిత వర్గాలు చదువు కోవాలంటే పాఠశాలలు లేక, తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో , పట్టణ ప్రాంతాలలో మాత్రమే విద్య నేర్చుకునే పరిస్థితి ఆ రోజు వుండేది. ఈ రోజు చిన్న గ్రామాలు అయినప్పటికీ కూడా విద్యను అభ్యసించాలని, ముందుకు పోవడానికి గాను సమాజాన్ని దృష్టిలో వుంచుకుని టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్.టి.రామారావు గారు హాస్టల్స్‌ను ప్రవేశ పెట్టించారు. ప్రతి ఒక్కరికి విద్య రావాలని చేపట్టిన కార్యక్రమాలలో హాస్టల్స్ యొక్క సంఖ్య 2,210 ఉండగా అందులో బాలురకు 1640 , బాలికలకు 570 వసతి గృహాలు వున్నాయి. మళ్లీ బడికి పోవాలనే కార్యక్రమం క్రింద 4,10,471 మందికి శిక్షణ యివ్వడం జరిగింది. అందులో 3,19,980 విద్యార్థులు కొనసాగించడం జరుగుతున్నది అదే విధంగా ఈ రోజు ప్రభుత్వం యిచ్చినటువంటి పాఠశాలలు వచ్చీ రాని చదువు కాకుండా పరిపక్వమైన విద్య రావాలన్న ఉద్దేశ్యంతో ఈ రోజు బేగం పేట పబ్లిక్ స్కూల్, రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో ఈ రోజు అక్కడ ఒక్కొక్క విద్యార్థి చదువుకోవాలంటే సంవత్సరానికి రూ. 30 వేలు చెల్లించ వలసి వున్నప్పటికీ అందులో అడ్మిషన్ దొరకడం కష్టసాధ్యం అయింది.

ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు పోయి, విద్యార్థులు ఇంగ్లీషు భాషలో ఉత్తీర్ణులు కావాలని, బేగం పేట పబ్లిక్ స్కూల్ లో ఒక పరీక్ష నిర్వహించి దాని ద్వారా సెలక్షన్ అయిన విద్యార్థులకు అడ్మిషను ఇస్తున్నది. ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో యిక్కడ పబ్లిక్ స్కూల్స్‌లో 392 మంది విద్యార్థులు చేరి విద్య అభ్యసిస్తున్నారు. అదే కాకుండా బ్రైట్ బాయిస్ స్టూడెంట్స్ క్రింద మరి ఉన్నత కులాలకు చెందిన పిల్లలు మంచి పాఠశాలల్లో చదువుకొని ముందుకు పోవడం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం గత సంవత్సరం బ్రైట్ బాయిస్ స్టూడెంట్స్ ని ప్రతి జిల్లాలో ఒక 60, 70 విద్యార్థుల చొప్పున , సంవత్సరానికి రూ. 20 వేలు యిచ్చి, వాళ్లను చదివించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారికి దక్కిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో స్టడీ స్కూల్స్ ఏర్పాటు చేసి ఆల్ ఇండియా సర్వీసెస్ కోచింగ్ యిచ్చి హైదరాబాదు, అదే విధంగా విశాఖపట్టణంలో కోచింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి, అక్కడున్నటువంటి వాళ్లకు బుక్స్ కొనుక్కునే ఆర్థిక పరిస్థితి లేకపోతే వాళ్లకు హాస్టల్స్‌ను ఏర్పాటు చేసి విద్య అభ్యసింప చేయడం, అలాగే ఈ స్టడీ సర్కిల్స్‌లో ఐఏఎస్, ఐపిఎస్, అదేవిధంగా గ్రూప్ వన్ సర్వీసెస్‌ను విద్యను అభ్యసించే ఏర్పాటు చేసి ,దానిలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన దానిలో 284 మంది ఎంపిక కావడం జరిగింది . ఇందులో ఐఏఎస్‌లుగా 23 మంది, ఐపిఎస్‌లుగా 34 మంది, ఇద్దరు ఐఎఫ్ఎస్‌లు అదే విధంగా 225 సెంట్రల్ సర్వీసెస్‌తో బాటు, గ్రేడ్ వన్ ఆఫీసరు ఆ స్థాయికి రావడం జరిగింది. అంటే గతంలో వున్నటువంటి పరిస్థితి ఈ రోజు చూసినట్లయితే టిడిపి ప్రభుత్వం పేదరికంలో వున్న దళితులను ముందుకు తీసుకు పోవాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన కార్యక్రమాలివి అని మనవి చేస్తున్నాను.

అలాగే మెస్ చార్జెస్ 3 వ తరగతి నుంచి రూ. 200 నుంచి రూ.270 వరకు పెంచారు. ఈ రోజు ధరలు పెరిగిన పరిస్థితిని ఆలోచించినట్లయితే ఇంకా దీనిని రూ. 300 లకు పెంచితే బాగుంటుందని మీతో మనవి చేస్తున్నాను. అదేవిధంగా 8 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు రూ.230 నుంచి 330 వరకు వున్నాయి. దానిని రూ. 400 లకు పెంచితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. అదే విధంగా 1998 లో బలహీన వర్గాల గృహ నిర్మాణ స్థలాల ఎంపిక గురించి ఆలోచిస్తే గతంలో వున్నటువంటి ప్రభుత్వాలు ఆ గ్రామంలో గవర్నమెంట్ భూములు వున్నప్పుడు వాళ్లకు ఇళ్ల స్థలాలు యిచ్చే కార్యక్రమం వుండేది. ఈ రాష్ట్రంలో రూ. 61.83 కోట్లతో 10,24,170 ఇళ్ల స్థలాల సేకరణ చేసి ప్రభుత్వం పక్కా ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి ఈ స్థలాలు కొనడం జరిగింది. ప్రభుత్వం పట్టా సర్టిఫికెట్స్ యిచ్చే కార్యక్రమం ఒకటి. నేను ఈ మధ్య 10 జిల్లాలను తిరగడం జరిగింది. అక్కడ భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం భూములను, గవర్నమెంట్ భూములకు పట్టాలు యిచ్చే పరిస్థితి గతంలో వుండేది. ఈ మధ్య కాలంలో ల్యాండ్ సెటిల్ మెంట్ యాక్ట్ క్రింద విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్టణాలలో చూసిన పరిస్థితి ఆలోచించినట్లయితే అప్పుడు ఉన్నటువంటి గవర్నమెంటుకు సంబంధించిన భూమి ఒక ఆసామీకి పట్టా యిచ్చినట్లయితే మళ్లీ కొద్ది కాలం తరువాత అతనికి యిచ్చినట్లు తెలియకుండా అక్కడ వున్నటువంటి అధికారులు మళ్లీ యితరులకు పట్టాలు యిచ్చిన సందర్భాల మూలంగా మర్డర్స్ జరిగే పరిస్థితి వుంది. వీటిని పరిశీలన చేయడం జరిగింది. అక్కడ వున్నటువంటి జిల్లా కలెక్టరు చెప్పినటువంటి దానిని చూస్తే కలెక్టరు గారు ఆలోచించినటువంటి విధానం ఉండ కూడదు. ఈ నాడు ప్రభుత్వం ల్యాండు పర్చేజ్ స్కీము క్రింద బీద వాళ్లకు దళితులకు కొని యిచ్చే భూములు వున్నాయి కాబట్టి వాళ్లకు కొని యిచ్చి, తగాదాలు రాకుండా చూడాలని చెప్పిన పరిస్థితి వుంది. ఆరోజు నుంచి చాలా వరకు అధికారులు అలాంటి దానిని నిర్మూలన చేసి, ఇద్దరికి ఇవ్వకుండా ఒక్కరికి యిస్తే ఎలావుంటుంది, ఏ విధంగా చేస్తే బాగుంటుంది అన్న విధానంతో అధికారులు పనిచేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

1983-84 సంవత్సరంలో ఈ యొక్క హాస్టల్స్ వుండటం మూలంగా పిల్లలకు సరి అయిన విద్య రావడం లేదన్న ఉద్దేశ్యంతో ఆరోజు వున్నటువంటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు నిర్ణయం తీసుకుని ఈ రాష్ట్రంలో 203 రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పడం జరిగింది. అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో 78,650 మంది విద్యార్థులు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చేరి చక్కటి ఆరోగ్యంతోబాటు చక్కటి విద్య అభ్యసించి వాళ్లు అన్ని రంగాలలో ముందుకు పోయే పరిస్థితి , ఏర్పాటు చేయడానికి కారణం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారేనని మనవి చేస్తున్నాను. ఈ రోజు సహకార ఆర్థిక సంస్థల ద్వారా గతంలో వున్న పరిస్థితి చూసుకుంటే గతంలో ఎస్.సి కార్పొరేషన్ యిచ్చినటువంటి మార్జిన్ మనీ , బ్యాంకు యొక్క దయాదాక్షిణ్యాలతో ఎవరికి నచ్చిన వారికి వారు అప్పు యిచ్చే పరిస్థితి వుండేది. నేను ఒక పల్లె ప్రదేశానికి చెందిన వాడిని కాబట్టి నాకు తెలుసు. ఈ రోజు అటువంటిది లేకుండా ఈ సంస్థలకు పటిష్టమైన నిధులు మంజూరు చేసి దాని ద్వారా జిల్లా కలెక్టరు యిచ్చిన ఆదేశాల మేరకు పేదరికంలో వున్న దళితులను ముందుకు తీసుకు పోవాలన్న విధంగా చేపట్టిన కార్యక్రమాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు, 3 లక్షలు, 4 లక్షలు వరకు కూడా బ్యాంక్ ప్లస్ మార్జిన్ మనీతో అప్పులు యిచ్చి వాళ్లను ఆదుకోవడమనే పరిస్థితి ఏర్పడింది.

రా.8.00

శ్రీ బి. రాజయ్యః ఈనాడు రు.17.53 కోట్లు ఎస్.సి మహిళలకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గ్రూప్స్ క్రింద ఇవ్వడం జరిగింది. 7,469 గ్రూప్‌ల మహిళలు ఈనాడు ముందుకు రావడం జరిగింది. 2000-2001 సంవత్సరంలో 91,735 మంది లబ్ధిదారులకు రు.1,02,12,000 వ్యయంతో కావలసిన గ్రూప్‌లకు ప్రభుత్వం సహకారం అందచేయడం జరిగింది. అదేకాకుండా, ఈ రోజు పల్లె ప్రాంతాలలో వారికి భూమి ఉంటే ధైర్యం . పేదరికంలో ఉన్న దళితులకు కొందరికి ప్రభుత్వం ఇచ్చిన భూములు లేకపోవడంవల్ల వ్యక్తిగతంగా ముందుకుపోలేకపోతున్నారనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మధ్య కాలంలో పథకాలన్నీ చేపట్టి ముఖ్యంగా 1982 నుండి మొదలయిన ఈ స్కీమ్స్‌లో 41,240 ఎకరాల భూమిని రు.92.55 కోట్లతో

కొనుగోలు చేసి 33,650 మంది లబ్ధిదారులకు అందచేయడంవల్ల వారికి మనోధైర్యాన్ని కలగచేసినవారయినారు. ఈ ప్రభుత్వం ఎన్నడూ, ఎక్కడా లేని విధంగా, ఈ రాష్ట్రంలో 1,31,491 మంది లబ్ధిదారులకు నీటి సౌకర్య నిమిత్తం జీవనాధార భావులు త్రవ్వించి వాటికి కరెంటు సౌకర్యం మొదలయినవి యుద్ధప్రాతిపదికన కల్పించారు. వ్యక్తిగతంగా వారు ముందుకు ఎదగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో చేసిన కార్యక్రమాలన్నీ అతి ముఖ్యమయినవి. ఈ సంవత్సరం దాదాపు రు.18,000, రు.20,000ల వరకు ఒక ఎకరం కొనిచ్చే కార్యక్రమాన్ని 30,000 మంది వరకూ పరిమితిని పెంచడం జరిగింది. ఈ రోజు ఎన్ఎస్ఎఫ్‌డిసి ద్వారా పేదవారికి బ్యాంకువలు ముందుకు రాకుండా అప్పువలు ఇవ్వలేదనే ఉద్దేశ్యంతో, పూర్తి సహకారంతో ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఎన్ఎస్ఎఫ్‌డిసి క్రింద 71,408 మంది నిరుపేద విద్యార్థులకు అప్పులు ఇవ్వడం జరిగింది.రు.182.37 కోట్లు ఈ రాష్ట్రంలో ఇవ్వడం జరిగింది. ఈ భారతదేశంలో దక్షిణాది రాష్ట్రాల్లోఉన్న, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు ఈ నాలుగు రాష్ట్రాలలో ఎవరు నాలుగు సంవత్సరాలూ చేపట్టని కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టారు. మన రాష్ట్రంలో చూసినట్లయితే,

| | |
|---|---|
| 1995-96 | రు.98.64 కోట్లు |
| 1996-97 | రు. 104.28 కోట్లు |
| 1997-98 | రు. 118.87 కోట్లు |
| 1998-99 | రు. 131.00 కోట్లు |
| 1999-00 | రు. 93.31 కోట్లు విద్యార్థులకు ఇస్తే, కర్ణాటకలో చూసినట్లయితే, |
| 1995-96 | రు. 43 కోట్లు |
| 1996-97 | రు. 47.99 కోట్లు |
| 1997-98 | రు. 74.76 కోట్లు |
| 1998-99 | రు. 46.96 కోట్లు |
| 1999-00 | రు. 50.05 కోట్లు ఇవ్వడం జరిగింది. |

ఇక తమిళనాడు చూసినట్లయితే,

| | |
|---|---|
| 1995-96 | రు. 32.00 కోట్లు |
| 1996-97 | రు. 12.43 కోట్లు |
| 1997-98 | రు. 23.04 కోట్లు |
| 1998-99 | రు. 21.69 కోట్లు |
| 1999-00 | రు. 24.87 కోట్లు ఇవ్వడం జరిగింది. |

ఈ విధంగా భారతదేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఈ రాష్ట్రంలో చంద్రబాబునాయుడుగారి నేతృత్వంలో దళితులకు ఇచ్చిన కార్యక్రమాలను చూస్తే తెలుస్తుంది.

CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 8.30 a.m.

(Then the House adjourned at 8.05 p.m. to meet again on, i.e. Wednesday, 28th March, 2001 at 8.30 a.m. )

---